సత్యమేవ జయతే

సాక్షి



'పేద ప్రజల ఆరోగ్యమే నాకు మహాభాగ్యం. రాజీవ్ ఆరోగ్యశ్రీ సంజీవనిలా పనిచేస్తోంది. ఈ తృప్తి చాలు'

WWW.SAKSHI.COM

పేజీలు: 18+32 పేజీల ఆదివారం అనుబంధం | వెల: ₹ 7.00 | సంపుటి: 17 | సంచిక: 196

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | MUMBAI | BANGALORE | CHENNAI | DELHI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL



హరియాణాలో కాంగ్రెస్!

బీజేపీ హ్యాట్రిక్ కలలు కల్లలే
ఎగ్జిట్ పోల్స్ ఏకగ్రీవ జోస్యం

హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ కలలకు కాంగ్రెస్ గండి కొట్టడం ఖాయమని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. శనివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించనుందని ఇండియాటుడే మొదలుకుని పీపుల్స్ పల్స్ దాకా అన్ని పోల్స్ ముక్త కంఠంతో పేర్కొన్నాయి. జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్సీ–కాంగ్రెస్ సంకీర్ణం ఆధిక్యం సాధిస్తుందన్నాయి. 6లో

కశ్మీర్‌లో ఎన్సీ–కాంగ్రెస్‌కి మొగ్గు

'హైడ్రా'కు చట్టబద్ధత

- ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం
- జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలతో ప్రత్యేక అధికారాలు.. ఆ చట్టంలోని 374–ఏను సవరిస్తూ 374–బీ ఏర్పాటు
- కార్పొరేషన్, కమిషనర్‌పై ప్రభుత్వానికి పూర్తి అధికారం 2లో

రీజనల్ రింగ్.. మరింత లాంగ్!

- 200 కిలోమీటర్లను మించనున్న రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం
- రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక అలైన్‌మెంట్‌లో పలు జలాశయాలు 5లో

సొసైటీలో 'సభ్యత్వ' బేరం!

జూబ్లీహిల్స్ సొసైటీలో భాగం కండి అంటూ సొసైటీతో సంబంధం లేని ఫ్లాట్ల అమ్మకాలు.. రూ.వందల కోట్ల స్కామ్ అంటూ ఆరోపణలు 14లో

కాలకేయ ముఠాలా మారారు



రాష్ట్ర ప్రభుత్వం ఏ మంచి కార్యక్రమం చేపట్టినా అడ్డుపడుతున్నారు

బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ మండిపాటు

వారి ఫామ్‌హౌస్‌ల కోసం మూసీ వాసులను కవచంగా వాడుకుంటున్నారు.. ప్రజల ఆస్తి తగ్గుతుంటే.. మీ ఆస్తులెలా పెరిగాయి?

మూసీ నిర్వాసితులను అనాథలను చేయం.. అండగా ఉంటాం..వారికి అంబర్‌పేట పోలీస్ అకాడమీ, మలక్‌పేట రేస్‌కోర్స్ స్థలాల్లో ఇళ్లు కట్టిస్తాం

గన్‌ఫౌండ్రీ (హైదరాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మంచి చేసేందుకు ఏ కార్యక్రమం చేపట్టినా కొందరు కాలకేయ ముఠాలా అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. వాళ్లు గత పదేళ్లలో వందల ఎకరాల్లో ఫామ్‌హౌస్‌లు నిర్మించుకుంటే.. నిరుపేద ప్రజలు మాత్రం మురుగునీరు, కలుషిత వాతావరణంలో నివసిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం మూసీ నిర్వాసితులకు అన్నివిధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి (కాకా) 95వ జయంతి వేడుకలను నిర్వహించారు. సీఎం రేవంత్ ఈ కార్యక్రమంలో పాల్గొని

మిగతా 2వ పేజీలో ▶

మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్!



రైతుల రుణమాఫీకి పైసల్లేవుగానీ లక్షన్నర కోట్లతో మూసీ ప్రాజెక్టా?: కేటీఆర్ 2లో

జానీ మాస్టర్‌కు షాక్..




నేషనల్ అవార్డు నిలిపివేత

- అవార్డుల కమిటీ ప్రకటన
- పోక్సో చట్టం కింద కేసు నమోదైన నేపథ్యంలో నిర్ణయం 14లో









హామీల అమలు కోసం 'ఆశ'ల బతుకమ్మ



ఎన్నికల్లో ఆశావర్కర్లకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ శనివారం సిద్దిపేట పట్టణంలో ఆశావర్కర్లు వినూత్న రీతిలో నిరసన తెలిపారు. గంగమ్మ దేవాలయం నుంచి కోమటిచెరువు కట్ట వరకు ర్యాలీగా చేరుకుని బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. కనీస వేతనం రూ.18 వేలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. - సిద్దిపేట జోన్

గాంధీభవన్‌లో..



గాంధీభవన్‌లో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణభవన్‌లో..



తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా బతుకమ్మ పండుగను నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చి ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. ఎమ్మెల్సీ వాణీదేవి, పద్మా దేవేందర్‌రెడ్డి, గొంగిడి సునీత పాల్గొన్నారు.

పూలను పూజించే గొప్ప సంస్కృతి మనది: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



వేడుకల్లో సతీమణి కావ్యరెడ్డితో కలిసి పాల్గొన్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

బంజారాహిల్స్: ప్రపంచంలోనే పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ ప్రజలదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఖైరతాబాద్ బీజేపీ ఆధ్వర్యంలో బంజారాహిల్స్ రోడ్ నం.2లోని సాగర్ సొసైటీ మైదానంలో శనివారం ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో ఆయన సతీసమేతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ...బతుకమ్మ ఆడుతూ మహిళలు కష్టాలన్నీ మరిచిపోతారని, రజాకార్ల కాలంలో కూడా వారు పెట్టే హింసలను, కష్టాలను మరిచిపోయేందుకు ఆడబిడ్డలు బతుకమ్మ ఆడేవారన్నారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి సతీమణి కావ్యరెడ్డి బతుకమ్మలకు పూజలు చేసి కార్యకర్తలతో కలసి బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, సీనియర్ నేత వీణారెడ్డి, మేచినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కొండా సురేఖకి అండగా ఉన్నాం

ఈసారి మహిళా సంఘాల సభ్యులకే బతుకమ్మ చీరలు: పొన్నం



సాక్షి, హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ తాను అన్న మాటలను ఉపసంహరించుకున్న తరువాత కూడా చర్చ కొనసాగించడం అనవసరమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో చిట్‌చాట్ చేస్తూ పలు అంశాలపై స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకోవాలని నాగార్జున ఫ్యామిలీ కోరిన మేరకు మంత్రి వెంటనే స్పందించి తాను చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించారని గుర్తు చేశారు. ఆ అంశం అంతటితో ముగిసిపోయిందని, పీసీసీ అధ్యక్షుడు కూడా సమస్య సద్దుమణిగిందని చెప్పిన తరువాత కూడా మాట్లాడటం శోచనీయమని అన్నారు. కొండా సురేఖ ఇబ్బంది పడ్డప్పుడు మాట్లాడనోళ్లు ఇప్పుడు మాట్లాడుతున్నారని ఆరోపించారు. సురేఖ ఒంటరి కాదని, బలహీన వర్గాల మంత్రికి తామంతా అండగా ఉన్నామని అన్నారు. కేంద్రం నుంచి పైసా తేలేని వారు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, బాధ్యత గల ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వానికి మంచి సలహాలు ఇవ్వాలన్నారు. ఈ సంవత్సరం మహిళా సంఘాల సభ్యులకు మాత్రమే బతుకమ్మ చీరలు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటికే బతుకమ్మ చీరలకు రూ. 150 కోట్లు విడుదల చేసినట్లు తెలిపారు. విద్యార్థి సంఘం నాయకుడిగా రెసిడెన్షియల్ విద్యాసంస్థల సమస్యలపై సీఎం, డిప్యూటీ సీఎంతో చర్చించానని, వారు సానుకూలంగా స్పందించారని పొన్నం వెల్లడించారు.

'హైడ్రా'కు చట్టబద్ధత

ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలిపిన గవర్నర్

- జీహెచ్ఎంసీ చట్టానికి సవరణలతో ప్రత్యేక అధికారాలు
- ఆ చట్టంలోని 374–ఏను సవరిస్తూ 374–బీ ఏర్పాటు
- కార్పొరేషన్, కమిషనర్‌పై ప్రభుత్వానికి పూర్తి అధికారం
- ఆక్రమణలను అడ్డుకొనేందుకు ఈ ఏజెన్సీకి అధికారమిస్తూ నిర్ణయం
- తక్షణమే అమల్లోకి కొత్త చట్టం.. ● వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఆర్డినెన్స్‌కు ఆమోదం



సాక్షి, హైదరాబాద్: 'హైదరాబాద్ విపత్తుల నిర్వహణ, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ (హైడ్రా)కు విస్తృతాధికారాలు కల్పిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. దీనితో ఇకపై 'హైడ్రా' చేపట్టబోయే కార్యకలాపాలకు చట్టబద్ధత లభించనుంది. 'హైడ్రా' చట్టబద్ధతపై హైకోర్టు పలుమార్లు ప్రశ్నలు లేవనెత్తిన నేపథ్యంలో.. ప్రభుత్వం స్పందించి ఆర్డినెన్స్‌ను రూపొందించింది. ఇప్పటివరకు హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్‌కు ఉన్న పలు అధికారాలను ప్రభుత్వం ఈ ఆర్డినెన్స్‌తో తన అధీనంలోకి తీసుకుంది. అయితే 'హైడ్రా' ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివృత్తి చేశారని, దీనితో గవర్నర్ ఆమోద ముద్ర వేశారని అధికారవర్గాలు తెలిపాయి.

తక్షణమే అమల్లోకి..

హైదరాబాద్‌లో ప్రభుత్వ స్థలాల పరిరక్షణ.. చెరువులు, కుంటలు, పార్కులు, ఆటస్థలాలు వంటివి కబ్జా అవకుండా కాపాడటంతోపాటు ప్రకృతి వైపరీత్యాల సమయంలో రక్షణ చర్యలు, భారీ వర్షాల సమయంలో ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకుని క్రమబద్ధీకరించడం, అగ్నిమాపక శాఖ సేవలకు ఎన్వోసీ జారీచేయడం తదితర లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం జూలై 19న జీవో ఎంఎస్ నంబర్ 99 ద్వారా 'హైడ్రా'ను ఏర్పాటు చేసింది. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలో ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. హైడ్రా ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ విభాగం, విపత్తు నిర్వహణ విభాగాలు ఇప్పటికే పనిచేస్తున్నప్పటికీ.. తాజాగా ఆర్డినెన్స్ ద్వారా కీలక అధికారాలను అప్పగించారు. ఈ సవరించిన జీహెచ్ఎంసీ చట్టం తక్షణమే అమల్లోకి వచ్చిందని అధికారులు తెలిపారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ ఆర్డినెన్స్‌కు ఆమోదం తెలపనున్నట్టు వెల్లడించారు.

ప్రపంచంలో ఉత్తమ నివాసయోగ్య నగరంగా..

రాష్ట్రంలో పన్ను రాబడి, జీఎస్డీపీలో మూడో వంతు ఆదాయ వనరు అయిన హైదరాబాద్ ప్రపంచంలోని ఉత్తమ నివాసయోగ్య నగరాల్లో ఒకటిగా అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీలు గుర్తించాయని గెజిట్ నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనలో, ఈజ్ ఆఫ్ లివింగ్‌తోపాటు ఆర్థిక, పారిశ్రామిక కార్యక్రమాల్లో హైదరాబాద్ పేరెన్నికగన్నదని తెలిపింది. వివిధ ప్రగతిశీల విధానాల ద్వారా ఈ ఆకర్షణను కొనసాగించడానికి హైదరాబాద్ పాలనా యంత్రాంగం ప్రయత్నిస్తోందని వివరించింది.

ప్రత్యేక ఏజెన్సీ ఆవశ్యకత ఉందంటూ..

ఇటీవలి భారీ వర్షాలు, వరదలు హైదరాబాద్ నగరం దుర్బల పరిస్థితికి అద్దం పట్టాయని ప్రభుత్వం ఆర్డినెన్స్‌లో పేర్కొంది. ఆకస్మిక పరిస్థితులు, విపత్తుల కోసం ప్రత్యేక ఏజెన్సీల అవసరం ఉందని.. ప్రకృతి వైపరీత్యాలు, విపత్తుల నిర్వహణ కోసం సమర్థమైన స్థితిస్థాపక వ్యవస్థలను అమలు చేయడానికి ఈ ఏజెన్సీలను ఉపయోగించుకోవచ్చని తెలిపింది. జీహెచ్ఎంసీ మరింత విస్తృతంగా పనిచేయడానికి, అధికారాలను బలోపేతం చేయడానికి ఈ ఏజెన్సీల ఆవశ్యకత ఎంతో ఉందని వివరించింది. ఆక్రమణలకు గురయ్యే చెరువులు, కుంటలు వంటి నీటి వనరులు, గ్రీనరీ, బహిరంగ ప్రదేశాలు, కమ్యూనిటీ ఆస్తులు మొదలైన విలువైన వాటి రక్షణకు సంబంధించి ప్రత్యేక ఏజెన్సీ అవసరం ఉందని స్పష్టం చేసింది. ఈ క్రమంలో జీహెచ్ఎంసీకి అవసరమైన సామర్థ్యాన్ని అందించడానికి 'గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) చట్టం –1955'కు అవసరమైన సవరణలు చేయడం తప్పనిసరని తెలిపింది. ఈ ఆర్డినెన్స్‌ను 'గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సవరణ) ఆర్డినెన్స్– 2024'గా పేర్కొంది.

కొత్తగా 'సెక్షన్ 374–బీ'ని చేరుస్తూ ఆర్డినెన్స్

ఆర్డినెన్స్‌తో జీహెచ్ఎంసీ చట్టం–1955లో కొత్తగా 374–బీ సెక్షన్‌ను చేర్చారు. ఈ సెక్షన్ ప్రకారం.. కార్పొరేషన్, ప్రభుత్వ ఆస్తులను రక్షించే అధికారం పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి వెళ్తుంది. కార్పొరేషన్, కమిషనర్‌లకు సంబంధించిన అధికారాలను ఎవరైనా అధికారికి, లేదా ఏజెన్సీకి అప్పగించడానికి అవకాశం ఉంటుంది. ఒక రకంగా ప్రస్తుతం జీహెచ్ఎంసీ కమిషనర్‌కే పరిమితమైన అధికారాలన్నీ ఇకపై ప్రభుత్వానికి సంక్రమిస్తాయి. తద్వారా రోడ్లు, డ్రెయిన్లు, వీధులు, జల వనరులు, ఖాళీ స్థలాలు, పబ్లిక్ పార్కులు మొదలైన ఆస్తుల పరిరక్షణ వంటివాటి ఆక్రమణలు, విపత్తుల నుంచి రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు చేపడుతుందని ఆర్డినెన్స్‌లో పేర్కొన్నారు.

కాలేజీలా.. మురికి కూపాలా?

శ్రీచైతన్య, నారాయణ కాలేజీలపై తెలంగాణ మహిళా కమిషన్ ఆగ్రహం

- వివిధ శాఖలు ఇచ్చిన అనుమతులపై ఆరా



కాలేజీల్లో తనిఖీ నిర్వహిస్తున్న శారద

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలోని కార్పొరేట్ ప్రైవేటు జూనియర్ కాలేజీలు భారీగా ఫీజులు దండుకుంటూ హాస్టళ్లలో విద్యార్థినులకు కనీస వసతులు కల్పించకపోవడంపై తెలంగాణ మహిళా కమిషన్ తీవ్ర ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద ఇటీవల రెండు కార్పొరేట్ జూనియర్ కాలేజీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శ్రీచైతన్య జూనియర్ కాలేజీ (మాదాపూర్ ఐఐటీ గర్ల్స్ క్యాంపస్), నారాయణ జూనియర్ కాలేజీ (బాచుపల్లి ఐఐటీ గర్ల్స్ క్యాంపస్)లను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి అక్కడి విద్యార్థినులతో మాట్లాడారు. ప్రధానంగా ఆయా కాలేజీల్లో వాష్‌రూమ్‌లు, మంచినీటి వసతి అత్యంత దుర్భరంగా ఉన్న విషయాన్ని ప్రత్యక్షంగా గుర్తించి యాజమాన్యాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

పబ్లిక్ టాయిలెట్ల కంటే అధ్వానంగా...

రెండు కాలేజీల్లోనూ వందలాది మంది విద్యార్థినులు ఉండగా వారి సంఖ్యకు తగినన్ని వాష్‌రూమ్‌లు లేకపోవడం, మంచినీటి వసతి ప్రాంగణం దుర్గంధం వెదజల్లుతుండటంపై నేరెళ్ల శారద తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. డార్మిటరీలు అపరిశుభ్రంగా ఉన్నాయని, చాలా వాష్‌రూమ్‌లకు తలుపులు లేవని పలువురు విద్యార్థినులు ఆమెకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ రెండు కాలేజీలకు ఎలాంటి అనుమతులు ఇచ్చారో పూర్తిస్థాయి నివేదిక సమర్పించాలని జీహెచ్ఎంసీ, అగ్నిమాపక, ఆహార భద్రత విభాగం, ఇంటర్ బోర్డు కమిషనర్‌కు తెలంగాణ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నేరెళ్ల శారద నోటీసులిచ్చారు. ఎలాంటి ఇబ్బందులున్నా తనకు ఫిర్యాదు చేయాలని సూచిస్తూ ఫోన్ నంబర్‌ను విద్యార్థినులకు ఇచ్చారు.

మూసీ బ్యూటిఫికేషన్ కాదు.. లూటిఫికేషన్!

- కందుకూరు రైతు మహాధర్నాలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్
- ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామన్నారు.. ఉన్న ఇళ్లు కూలగొడుతున్నారని విమర్శ



కందుకూరు రైతు మహాధర్నాలో మాట్లాడుతున్న కేటీఆర్

సాక్షి, రంగారెడ్డి జిల్లా: రైతులకు రుణమాఫీ చేసేందుకు పైసల్లేవుగానీ.. రూ.1.50 లక్షల కోట్లతో మూసీ సుందరీకరణ చేస్తారా అని సీఎం రేవంత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు మండిపడ్డారు. ప్రజలకు సంక్షేమ పథకాలు ఇస్తే కమీషన్లు రావని.. అదే మూసీ ప్రాజెక్టు అయితే రూ.30 వేల కోట్లు దోచుకోవచ్చని ప్లాన్ వేశారని ఆరోపించారు. ఇది మూసీ బ్యూటిఫికేషన్ కాదని, పెద్ద లూటిఫికేషన్ అని విమర్శించారు. పార్టీ పెద్దలకు కమీషన్లు పంపి కుర్చీని కాపాడుకోవటం కోసమే మూసీ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారని ఆరోపించారు. "పైసలు కావాలంటే నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలు చందాలు వేసుకుని ఇస్తాం. రాహుల్‌గాంధీకి పంపి కుర్చీని కాపాడుకో.. అంతేకానీ పేదల జోలికి రావొద్దు. నీ కళ్లు చల్లబడతాయంటే మా ఇళ్లు కూల్చు. కానీ పేదల ఇళ్లను కూలగొట్టవద్దు. ముందు రెడ్డికుంటలోని మీ ఇంటిని, దుర్గంచెరువులోని మీ అన్న ఇంటిని కూల్చు" అని రేవంత్‌కు సవాల్ చేశారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల కేంద్రంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన మహాధర్నాలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

"సిగ్గు, శరం ఉన్నవాళ్లకు మనం మర్యాద ఇవ్వాలి. ఈ సీఎంకు అలాంటివి ఏమీ లేవు. కేసీఆర్ రుణమాఫీ చేసిన వాళ్లను కూడా మళ్లీ రుణం తెచ్చుకోండి మాఫీ చేస్తాం అని ఎన్నికల ముందు రేవంత్‌రెడ్డి చెప్పారు. డిసెంబర్ 9వ తేదీనే రుణమాఫీ చేస్తానన్నారు. పది నెలలైంది. ఇప్పటికీ పైసా రుణం మాఫీ కాలేదు. ఎన్నికల ముందు ఎక్కడ దేవుడు కనిపిస్తే.. ఆ దేవుళ్ల మీద ఒట్లు వేశారు. ప్రజలనే కాదు దేవుళ్లను మోసం చేశారు. చిట్టినాయుడు కట్టేటోడు కాదు.. కూలగొట్టేటోడు. రైతుబంధు లేదు, రైతు భరోసా లేదు. పెద్ద మనుషులు, మహిళలకు పింఛన్లు అన్నారు. లేవు. మహిళలకు బతుకమ్మ చీరలు వచ్చాయా? పండుగ పండుగలా ఉందా? ఇందిరమ్మ ఇళ్లు కడతా అంటే ఓట్లు వేశారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత ఉన్న ఇళ్లు కూలగొడుతున్నారు. ఇలా అన్ని వర్గాలను మోసం చేశారు.

బ్రదర్స్‌కు దోచిపెట్టేందుకే..

మేం ఏడేళ్లపాటు కష్టపడి ఫార్మాసిటీ కోసం రైతుల నుంచి 14 వేల ఎకరాలు సేకరించాం. ఈ సర్కారు ఫోర్త్ సిటీ కోసం ఒక్క ఎకరా కూడా సేకరించలేదు. ఫార్మా సిటీ భూములనే ఫోర్త్ సిటీ కోసం వాడే ప్రయత్నం చేస్తున్నారు. అది ఫోర్త్ సిటీ కాదు. రేవంత్‌రెడ్డి ఫోర్ బ్రదర్స్ సిటీ. వాళ్లు రైతులను బెదిరించి అసైన్డ్ భూములను లాక్కుంటున్నారు. ఫార్మా సిటీ రద్దు కాలేదని కోర్టుకు చెప్తున్నారు. బయట మాత్రం ఫోర్త్ సిటీ అంటున్నారు. ఫోర్త్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ దందాకు ప్రయత్నం చేస్తున్నారు. ఫోర్త్ సిటీ పేరుతో చేస్తున్న డ్రామాలపై రైతులు కోర్టుల్లో కేసులు వేయాలి. వారికి బీఆర్ఎస్ లీగల్‌సెల్ అండగా నిలుస్తుంది. రీజనల్ రింగ్‌రోడ్డు అలైన్‌మెంట్ మార్చేందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారు. అస్మదీయులకు కాంట్రాక్ట్ కట్టబెట్టేందుకే అలా వ్యవహరిస్తున్నారు. రేవంత్ ఓ రియల్ ఎస్టేట్ బ్రోకర్‌లా పనిచేస్తున్నారే తప్ప.. సీఎంలా పనిచేయటం లేదు.

ఎవరినీ వదిలిపెట్టేది లేదు..

మూసీ గబ్బు అంతా సీఎం, మంత్రుల మెదళ్లలోనే ఉంది. వారి గబ్బు మాటలను ఇక వదిలేది లేదు. నాపై అడ్డగోలుగా మాట్లాడిన మంత్రిని వదిలిపెట్టను. క్రిమినల్ కేసుతో పాటు పరువు నష్టం దావా కూడా వేస్తా. గతంలో ప్రతిపక్షంలో ఉన్నారని ఏది మాట్లాడినా పెద్దగా పట్టించుకోలేదు. ఇకపై వారిని వదిలేది లేదు. మోదీనే ఏం చేసుకుంటావో చేసుకో అన్నోళ్లం. ఈ చిట్టి నాయుడు ఎంత?" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఈ ధర్నాలో ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.

సీఎంకు బతుకమ్మ అంటే గిట్టదా?

"ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి సీఎంకు మనసు రావడం లేదా? పండుగ పూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కాచెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాలా? పల్లెల్లో బ్లీచింగ్ పౌడర్ కొనడానికి, చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి. రాష్ట్ర పండుగను నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం?బతుకమ్మ చీరలను రద్దు చేశారు. బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా?"

- 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు




వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షల విరాళాన్ని శనివారం సీఎం రేవంత్‌కు అందజేస్తున్న ఎస్ఆర్ఆర్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు అల్లూరి శ్రీనివాస్, పరుచూరి మురళీకృష్ణ, కేఎస్ రామారావు, ఎం.చంద్రారెడ్డి

'మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధికోసమే కాంగ్రెస్‌పై విమర్శలు'

సాక్షి, హైదరాబాద్: మహారాష్ట్రలో జరిగిన సభలో తెలంగాణ ప్రభుత్వంపై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్నారని మండిపడ్డారు. మహారాష్ట్ర ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీని బీజేపీ, బీఆర్ఎస్ లక్ష్యంగా చేసుకున్నాయన్నారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే దేశవ్యాప్తంగా రైతు రుణాలను మాఫీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పదేళ్ల పాలనలో అన్నదాతలకు పైసా రుణమాఫీ చేయని ప్రధాని, తెలంగాణ ప్రభుత్వాన్ని విమర్శించడం హాస్యాస్పదమని శనివారం సీతక్క ఓ ప్రకటనలో మండిపడ్డారు.

- దేవాదాయశాఖలో దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు ఎట్టకేలకు పదోన్నతులు లభించాయి. 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్‌-3 ఈవోలుగా పదోన్నతులు కల్పించారు. ఈ మేరకు శనివారం సచివాలయంలో వారికి దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పదోన్నతి పత్రాలు అందజేశారు.

కాలకేయ ముఠాలా మారారు



రవీంద్రభారతిలో జరిగిన వెంకటస్వామి జయంతి కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి పొన్నం, ఎమ్మెల్యే వివేక్, ఎంపీ మల్లు రవి తదితరులు

▶ మొదటి పేజీ తరువాయి

మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..

"ప్రజాప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటుందే తప్ప అన్యాయం చేయబోదు. కొందరు వ్యక్తులు తమ ఫామ్ హౌస్‌లను రక్షించుకోవడం కోసం మూసీ నిర్వాసితులను ఒక రక్షణ కవచంలా వాడుకుంటున్నారు. వారి కుట్రలను అర్థం చేసుకోవాలి. మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అనాథలను చేయదు. వారికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసే బాధ్యత ప్రభుత్వానిదే. మూసీ రివర్, బఫర్ జోన్లలో ఉన్న నిరుపేదలను ప్రభుత్వం ఆదుకుంటుంది. పేదలకు మేలు చేసే విషయంలో విపక్ష నేతలతో సహా ఒక కమిటీ వేస్తాం. పేదలకు మేలు జరిగేలా తగు సూచనలు చేయాలి. బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సచివాలయానికి రావాలి. వారితోపాటు నేను, డిప్యూటీ సీఎం, అధికారులు కూర్చుందాం. మూసీ ప్రణాళికలపై చర్చిద్దాం. ప్రజలకు ఇళ్లు ఇస్తే మేలు జరుగుతుందా? లేక డబ్బు లిస్తే మేలు జరుగుతుందా అనే విషయాలపై ఆలోచిద్దాం.

మూసీని కాపాడుకోవాలి: మూసీ నది, చెరువులు, కుంటలు చివరకు నాలాలను సైతం ఆక్రమించారు. ఇలాగే వదిలేస్తూ.. మూసీ నదిని మూసేద్దామా? గుజరాత్‌లో సబర్మతి నదిని నరేంద్ర మోదీ ప్రక్షాళన చేస్తే చప్పట్లు కొట్టిన బీజేపీ నాయకులు.. మూసీ ప్రక్షాళన అంటే మాత్రం ఎందుకు సహకరించడం లేదు?

ఆస్తుల లెక్కలు చూద్దామా?

తెలంగాణ ప్రజల ఆస్తులు తగ్గుతుంటే.. గత ప్రభుత్వంలోని వారి ఆస్తులు ఎలా పెరిగాయి? 2004లో కేసీఆర్, 2005లో హరీశ్‌రావుల ఎన్నికల అఫిడవిట్ల నుంచి.. ఇప్పటి వాళ్ల ఆస్తుల వివరాలను చూద్దామా. కొందరు సోషల్ మీడియాతో అధికారంలోకి రావాలని కలలు కంటున్నారని, వారంతా చర్లపల్లి జైలుకు వెళ్లడం ఖాయం.

నిర్వాసితులకు మలక్‌పేట, అంబర్‌పేటల్లో ఇళ్లు

మూసీ నిర్వాసితులకు మంచి జీవితాన్ని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. మలక్‌పేట్‌లో ఉన్న రేస్‌కోర్స్, అంబర్‌పేటలో ఉన్న పోలీస్ అకాడమీలను హైదరాబాద్ శివార్లకు తరలిస్తాం. ఈ ప్రాంతాల్లో మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టిద్దాం. కేటీఆర్, హరీశ్‌రావులకు నిజంగా పేదలపై ప్రేమ ఉంటే.. వారికి ఉన్న వందల ఎకరాల ఫామ్‌హౌస్‌ల నుంచి కొన్ని ఎకరాలను నిరుపేదలకు పంచి ఇవ్వాలి. బీఆర్ఎస్ పార్టీ ఖాతాలో రూ.1,500 కోట్లు ఉన్నాయి. అందులో నుంచి రూ.500 కోట్లు పేదలకు ఇవ్వొచ్చుకదా! బీఆర్ఎస్ హయాంలో కేవలం రూ.17 వేలకోట్లు రుణమాఫీ చేస్తే మేం నెల రోజుల్లోనే రూ.18 వేల కోట్ల రైతు రుణమాఫీ చేశాం. రైతులెవరూ రోడ్ల మీదికి రావొద్దు. ఏవైనా సమస్యలుంటే కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తే సమస్య తీరిపోతుంది.."అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

'కాకా'ఆశయాలను కొనసాగిస్తాం

తెలంగాణ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన అతి కొద్ది మందిలో కాకా వెంకటస్వామి ఒకరని సీఎం రేవంత్ కొనియాడారు. కాకా పేదల మనిషని, 80 వేల మందికి పైగా నిరుపేదలకు ఇళ్లు ఇప్పించిన, సింగరేణి సంస్థను కాపాడి కార్మికులకు అండగా నిలిచిన గొప్ప వ్యక్తి ఆయన అని చెప్పారు. గత ప్రభుత్వం కాకా జయంతిని అధికారికంగా జరపకుండా విస్మరించిందని విమర్శించారు. తాము కాకా ఆశయాలను కొనసాగిస్తామన్నారు. బలమైన లక్ష్యాలు ఉంటే పేదరికం, కులం అడ్డంకులు కావని కాకా నిరూపించారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం జి.వెంకటస్వామిపై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి, గడ్డం వినోద్, నాగరాజు, ఎమ్మెల్సీ కోదండరామ్, ఎంపీలు అనిల్‌కుమార్ యాదవ్, మల్లు రవి, గడ్డం వంశీకృష్ణ, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్ద దీక్ష చేస్తా

- రాహుల్ ఇంటి ముందు దీక్ష చేస్తానన్న హరీశ్ వ్యాఖ్యలకు జగ్గారెడ్డి కౌంటర్
- కేసీఆర్ గుండెను తొమ్మిదిన్నరేళ్లు ఫ్రిజ్‌లో పెట్టారా అని ప్రశ్న



సాక్షి, హైదరాబాద్: రుణమాఫీపై రాహుల్ గాంధీ ఇంటి ముందు దీక్ష చేస్తానన్న మాజీ మంత్రి హరీశ్‌రావు సవాల్‌కు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే టి.జగ్గారెడ్డి కౌంటర్ ఇచ్చారు. 'నువ్వు దీక్షకు వెళ్లిన రోజే నేను కేసీఆర్ ఫామ్‌హౌజ్ ముందు దీక్ష చేస్తా'నని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రైతు రుణమాఫీకి ఆగస్టులో రూ. 18 వేల కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంకో రూ. 12 వేల కోట్లు ఇవ్వాల్సి ఉందని, చిన్న చిన్న సమస్యలతో ఆగిందని అన్నారు. 18 వేల కోట్లు మాఫీ అయినా.. పదేపదే హరీశ్ మాట్లాడటం సమంజసం కాదన్నారు. ఆర్థిక శాఖను దివాలా తీయించి, రూ.7 లక్షల కోట్ల అప్పులు మిగిల్చింది మీరేనని ధ్వజమెత్తారు. ఇన్ని అప్పులు ఉండి కూడా రూ. 18 వేల కోట్లు రైతులకు ఇచ్చామని, 2014, 2018లలో లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి నాలుగు వాయిదాలతో ఐదేళ్ల కాలం గడిపారని అన్నారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడు నెలలకే మాఫీ చేసినట్లు పేర్కొన్నారు. రుణమాఫీపై చర్చకు సిద్ధమైతే కేసీఆర్, హరీశ్, కేటీఆర్ రావాలని, మా వైపు సీఎం రేవంత్, మంత్రులు వస్తారని అన్నారు. రైతు రుణమాఫీపై కేసీఆర్‌ను చర్చకు ఒప్పించాలని, తాను సీఎం రేవంత్‌రెడ్డిని ఒప్పిస్తానని అన్నారు. కేసీఆర్‌ది రైతు గుండె అంటున్న మీరు తొమ్మిదిన్నరేళ్లు ఆ గుండెను ఫ్రిజ్ లో పెట్టారా అని ప్రశ్నించారు. కేసీఆర్‌ది రైతు గుండె అయితే.. మల్లన్నసాగర్ రైతులను పోలీసులతో కొట్టించినప్పుడు, ఖమ్మం రైతులకు బేడీలు వేసినప్పుడు ఆ గుండె ఏమైందని ప్రశ్నించారు. ప్రజలను మోసం చేసిన కేసీఆర్ కుటుంబానికి రాహుల్ ఇంటి ముందు దీక్ష చేసే హక్కులేదన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజలను మోసం చేసినందుకు తానే కేసీఆర్ ఫామ్‌హౌస్ దగ్గర దీక్ష చేస్తానని జగ్గారెడ్డి చెప్పారు.



ఒక చోట ఎగ్జిట్ పోల్స్‌లో మరోచోట రియల్ పోల్స్‌లో గెలిచినా బాపుండు!

'డీఎస్సీ'కి నకిలీల బెడద!

తప్పుడు స్థానికతతో ధ్రువపత్రాలు సమర్పిస్తున్న పలువురు అభ్యర్థులు

సాక్షి, హైదరాబాద్: ఉపాధ్యాయ నియామక పత్రాల అందజేత ప్రక్రియ గందరగోళానికి దారితీస్తోంది. ప్రభుత్వం ప్రకటించినట్లు ఈ నెల 9న నియామక పత్రాలు అందిస్తారో లేక వాయిదా వేస్తారోననే సందేహాలు అభ్యర్థుల్లో వ్యక్తం అవుతున్నాయి. చాలా మంది అభ్యర్థులు నకిలీ స్థానికత పత్రాలు సమర్పిస్తున్నట్లు ఫిర్యాదులు వస్తుండటంతో వాటిని పరిశీలించాకే నియామక పత్రాలు ఇవ్వాలని అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఎక్కడ ఏ పొరపాటు జరిగినా న్యాయ సమస్యలు వస్తాయని ఉన్నతాధికారులు భావిస్తున్నారు.

అడ్డదారిలో సర్టిఫికెట్లు..: టీచర్ పోస్టును ఎలాగైనా చేజిక్కించుకోవడానికి అన్ని జిల్లాల్లోనూ అభ్యర్థులు నకిలీ స్థానికతతో సర్టిఫికెట్లు తెస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఒక్కో పోస్టుకు ముగ్గురు చొప్పున రాష్ట్ర అధికారులు మెరిట్ లిస్టును జిల్లాలకు పంపగా అందులో ఎవరి లోపాలు ఏమిటని అభ్యర్థులు పరస్పరం కూపీ లాగుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఒకరిపై మరొకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. నిబంధనల ప్రకారం ఒకటి నుంచి ఏడో తరగతి వరకు అభ్యర్థి నాలుగేళ్లు ఎక్కడ చదివితే అక్కడే స్థానికతగా పరిగణిస్తారు. గతంలో నాలుగు నుంచి పదో తరగతి వరకు నాలుగేళ్లు పరిగణనలోకి తీసుకొనేవాళ్లు. ఉన్నత క్లాసులు ఉంటాయి కాబట్టి ప్రభుత్వం వద్ద ఆ రికార్డు తప్పకుండా లభించే వీలుండేది. కానీ ఇప్పుడు ఒకటి నుంచి ఏడో తరగతి నిబంధన ఉండటంతో ఏదో ఒక స్కూల్ నుంచి అభ్యర్థులు ధ్రువీకరణ తెస్తున్నారు. దీన్ని పరిశీలించేందుకు విద్యాశాఖ వద్ద సరైన రికార్డులు కూడా ఉండటం లేదు. కరోనా వ్యాప్తి అనంతరం చాలా వరకు ప్రైవేటు ప్రాథమిక స్కూళ్లు మూతపడటం వల్ల వాటిల్లో చదివిన విద్యార్థుల రికార్డులు ప్రభుత్వం వద్ద పక్కాగా లేవు. దీన్ని అవకాశంగా తీసుకున్న అభ్యర్థులు నకిలీ సర్టిఫికెట్లు తెస్తున్నారని అధికారులకు అందుతున్న ఫిర్యాదులనుబట్టి తెలుస్తోంది. మరోవైపు ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోటాలోనూ నకిలీ సర్టిఫికెట్లు వస్తున్నాయనే ఫిర్యాదులు వస్తున్నాయి. సాధారణంగా ఇవి అధికారికంగా వచ్చే ధ్రువపత్రాలు కావడంతో పెద్దగా ఇబ్బంది ఉండదని అధికారులు భావించగా చాలాచోట్ల అనర్హులు ఈ పత్రాలు తీసుకురావడం గందరగోళానికి దారితీస్తోంది.

మోసాల్లో మచ్చుకు కొన్ని ..

- ఆదిలాబాద్ జిల్లాలో ఓ అభ్యర్థి ఎస్టీటీ కేటగిరీలో ర్యాంకు సాధించాడు. ఉట్నూర్‌లోని ఓ ప్రైవేటు స్కూల్లో ప్రాథమిక విద్యాభ్యాసం చేసినట్లు స్థానికత సర్టిఫికెట్ జత చేశాడు. అయితే ఆ సర్టిఫికెట్‌తో బోనఫైడ్, ఇతర సర్టిఫికెట్లను అధికారులు పోల్చి చూడగా అడ్మిషన్ నంబర్, పుట్టిన తేదీ, తండ్రిపేరు తప్పుగా ఉన్నాయి. దీన్ని నిలదీసిన అధికారులకు తన దగ్గరున్న మరో స్థానికత ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాడు. దీనిపై ఇతర అభ్యర్థులు ఫిర్యాదు చేశారు.
- ఆదిలాబాద్ పట్టణంలో మరాఠీ మీడియంలో ఎస్జీటీ పోస్టుకు ఎంపికైన ఓ మహిళా అభ్యర్థి స్థానికంగానే చదువు పూర్తిచేసినట్లు సర్టిఫికెట్లు సమర్పించింది. అయితే అవి నకిలీవని, ఆమె మహారాష్ట్రలో చదివిందంటూ మరో అభ్యర్థి ఫిర్యాదు చేశారు. దీంతో డీఈవో నుంచి రిజిస్టర్ తెప్పించి అధికారులు పరిశీలించగా అభ్యర్థి ఇంటిపేరు, తండ్రిపేరు కొట్టేసి ఉన్నట్లు గుర్తించారు.
- వరంగల్ జిల్లాలో ఓ అభ్యర్థి స్థానికంగా చదివినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌పై కొందరు అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. అయితే ఆ పాఠశాల రికార్డులు తెప్పించాలని అధికారులు ప్రయత్నించగా అది ఎప్పుడో మూతపడటంతో రికార్డులు దొరకలేదు.
- మెదక్ జిల్లా హవేలీ ఘనపురం మండలానికి చెందిన భార్యాభర్తలిద్దరూ ప్రభుత్వ శాఖలోనే ఉద్యోగం చేస్తున్నారు. భార్యకు డీఎస్సీలో ర్యాంకు రావడంతో ఈడబ్ల్యూఎస్ కోటా కింద ధ్రువీకరణ పత్రం సమర్పించింది. ఇద్దరి వార్షికాదాయం రూ. లక్షల్లో ఉన్నప్పుడు ఆర్థికంగా ఎలా వెనుకబడి ఉన్నారని ఇతర అభ్యర్థులు ఫిర్యాదు చేశారు. దీంతో ఆ అభ్యర్థి సర్టిఫికెట్ల పరిశీలనను అధికారులు ఆపేశారు.
- కోల్చారం మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు ఈడబ్ల్యూఎస్ కోటా కింద ర్యాంకు వచ్చింది. ఆమె భర్త ప్రభుత్వ ఉద్యోగి. దీంతో ఆమె తన తండ్రి పేరుతో ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్ సమర్పించింది. నిబంధనల ప్రకారం భర్త ఆదాయం ప్రకారం సర్టిఫికెట్ ఉండాలనేది ఇతర అభ్యర్థుల అభ్యంతరం. దీనిపై అధికారులు విచారణకు ఆదేశించారు.

ఉత్తమ్‌ను పరామర్శించిన భట్టి

సాక్షి, హైదరాబాద్: నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆయన సోదరిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శనివారం పరామర్శించారు. ఉత్తమ్ కుమార్‌రెడ్డి తండ్రి పురుషోత్తమ్‌రెడ్డి ఇటీవల మరణించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో విదేశీ పర్యటనలో ఉన్న భట్టి విక్రమార్క శుక్రవారం రాత్రి నగరానికి తిరిగి వచ్చారు. శనివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఇంటికి వెళ్లి, పరామర్శించడంతోపాటు పురుషోత్తమ్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

కనీ విని ఎరుగని 80% వరకు
భారీ తగ్గింపు అమ్మకం
ఫ్యాక్టరీ నుండి నేరుగా బ్రాండెడ్ దుస్తులు మరియు షూస్ హోటల్ ది వెస్టిన్
హైదరాబాద్ మైండ్‌స్పేస్ నందు తాత్కాలిక అమ్మకం కేవలం 3 రోజులు పాటు మాత్రమే
దుస్తుల పరిశ్రమలో సంభవించిన భారీ నష్టాల వలన, ప్రపంచ వ్యాప్తంగానున్న మా ఫ్యాక్టరీ అవుట్‌లెట్స్ మూసి వేయబడ్డాయి. అందుకని ఇపుడు మా ఫ్రెష్ కలెక్షన్స్-2023 స్టాకును 80% వరకు తగ్గింపుతో కేవలం 3 రోజుల పాటు విక్రయిస్తున్నాము. ప్రపంచ వ్యాప్తంగా మా అమ్మకాలు భారీ విజయం సాధించిన తర్వాత ఇప్పుడు ఇండియాలో తొలిసారిగా హైదరాబాద్ నగరంలో ప్రారంభించాం. ప్రసిద్ధ బ్రాండ్ల దుస్తులు & షూస్ ఈ త్రైండి భారీ తగ్గింపుతో అమ్మకం. మెన్స్ షర్ట్లు కేవలం రూ.1200/-, లేడీస్ కుర్తీ కేవలం రూ.800/-, పిల్లల దుస్తులు కేవలం రూ.300-600/-, లేడీస్ విన్స్ గార్మెంట్స్ కేవలం రూ.300-600/-, మెన్స్ టీ-షర్ట్లు కేవలం రూ.600-800/-, మెన్స్ బ్రాండెడ్ జీన్స్ కేవలం రూ.1500/-, లేడీస్ బ్రాండెడ్ జీన్స్ కేవలం రూ.600/-, 35 పైగా కౌంటర్లలో 30000+ దుస్తులు ప్రదర్శించబడుచున్నవి. ప్రత్యేక కౌంటర్‌గా మెన్స్ బూట్లు అన్ని ఇంటర్నేషనల్ బ్రాండ్లు & మిక్స్ బ్రాండ్లు కూడా అనేక రకాలు లభిస్తాయి. ది వెస్టిన్ హైదరాబాద్ మైండ్‌స్పేస్, రాహేజా ఐటి పార్క్, హైటెక్ సిటీ, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500081 నందు అమ్మకం కేవలం 3 రోజులు మాత్రమే - 06 నుండి 08 అక్టోబర్ 2024. సమయం ఉ॥ 10 గంటల నుండి రా॥ 9 గంటల వరకు, ప్రవేశం & పార్కింగ్ ఉచితం.
Advertisement

కోర్టుల్లో సరిపడా సిబ్బందిని నియమిస్తాం

- హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవి



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు జడ్జి జస్టిస్ మాధవీదేవి

చివ్వెంల (సూర్యాపేట): రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కోర్టులకు నూతన భవనాల నిర్మాణానికి స్థలాలు కేటాయించామని, త్వరలోనే కోర్టుల్లో సరిపడా సిబ్బందిని నియమిస్తామని హైకోర్టు న్యాయమూర్తి, సూర్యాపేట జిల్లా పోర్టు పోలియో జడ్జి జస్టిస్ టి.మాధవీదేవి చెప్పారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. అనంతరం బార్ అసోసియేషన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, యువ న్యాయవాదులు జ్యుడీషియల్ డిపార్ట్‌మెంట్‌లో జడ్జీలుగా ఎంపిక కావడానికి కృషిచేయాలని సూచించారు. యువ న్యాయవాదులు సీనియర్ల నుంచి నేర్చుకోవాల్సిన అంశాలపైనే కాకుండా కోర్టు విషయాలపై హైకోర్టులో జరిగే లైవ్‌లపైనా దృష్టిపెట్టాలన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో సూర్యాపేట జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రతిసారీ గుర్తింపు పొందుతోందని చెప్పారు. సూర్యాపేట జిల్లా కోర్టులో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని పేర్కొన్నారు. తుంగతుర్తిలో కోర్టు నిర్మాణం చేపట్టాలని సంబంధిత బార్ సభ్యులు పోర్టు పోలియో జడ్జి దృష్టికి తీసుకెళ్లారు. అంతకుముందు జస్టిస్ మాధవీదేవి సూర్యాపేట మండలం పిల్లలమర్రి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోర్టు పోలియో జడ్జికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలెక్టర్, ఇతర అధికారులు స్వాగతం పలికారు. జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది శాలువాలు, పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన జడ్జి ఎస్.గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీవాణి, హుజూర్‌నగర్ సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్ కుమార్, సూర్యాపేట జూనియర్ సివిల్ జడ్జీలు కె.సురేశ్, జె.ప్రశాంతి, కోదాడ జూనియర్ సివిల్ జడ్జిలు భవ్య, మారుతి ప్రసాద్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి దపుకు మల్లయ్య, సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.







పునరుత్థానమును జీవమును నేనే;
నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రదుకును.
– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు ఆశ్వయుజ మాసం, **తిథి:** శు. చవితి పూర్తి (24 గంటలు), **నక్షత్రం:** విశాఖ రా.10.04 వరకు, తదుపరి అనూరాధ, **వర్జ్యం:** రా.2.21 నుండి 4.01 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.11 నుండి 4.59 వరకు, **అమృతఘడియలు:** ప.12.23 నుండి 2.11 వరకు.

సూర్యోదయం : 5.54
సూర్యాస్తమయం : 5.44
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

గుర్మీత్ రామ్ రహీమ్ (డేరా చీఫ్) రాయని డైరీ

మాధవ్ శింగరాజు


మనుషులు ఎవరి పని వాళ్లు చూసుకుంటే లోకంలో ఇన్ని తిప్పలు, తలనొప్పులు ఎందుకుంటాయి?! జైళ్లు, జైలు శిక్షలు : ఆశ్రమాలు, ప్రవచనాలు ఎందుకు అవసరమౌతాయి?!

పెరోల్‌పై నేను బయటికి వచ్చినప్పుడు ఉత్తర ప్రదేశ్‌లోని బాగ్‌పత్ డేరా ముందు నా దర్శనం కోసం వేచివుండే భక్తులకైనా, హర్యానాలోని సునేరియా జైల్లో నాతో కలిసి రోజూ ఆడి, పాడుతుండే నా తోటి ఖైదీలకైనా నేనెప్పుడూ ఒకేమాట చెబుతుంటాను... "మీరు ప్రశాంతంగా ఉండండి, మీ పక్కవారిని ప్రశాంతంగా ఉండనివ్వండి" అని.

అప్పుడు వాళ్లు – "మరైతే గురూజీ, పక్కవాళ్లు మన ప్రశాంతతలో వేలు పెట్టినప్పుడు మనమెలా ప్రశాంతంగా ఉండగలం? వాళ్లనెలా ప్రశాంతంగా ఉండనివ్వగలం?" అంటారు!

అర్థవంతమైన ప్రశ్న.

అయితే అర్థవంతమైన ప్రశ్నకు గురూజీ స్థానంలో ఉన్న వాళ్లు ఇచ్చే సమాధానం కూడా ఆ ప్రశ్న లాగే అర్థవంతంగా ఉన్నంత మాత్రాన సరిపోదు. అర్థమయ్యే విధంగానూ ఉండాలి. ఎందుకంటే అర్థవంతమైనవన్నీ అర్థమవ్వాలని లేదు కదా!



భక్తులకు, ఖైదీలకు ఒకే రకమైన సందేహం వచ్చిందంటే ఆ సందేహం అర్థవంతమైనది మాత్రమే కాకుండా న్యాయమైనది కూడా అయి ఉంటుంది. బాగ్‌పత్‌లో భక్తులు నా ఖైదీలు. సునేరియాలో ఖైదీలు నా భక్తులు. కనుక నా భక్తులు, ఖైదీలు అడిగిన ఒకే రకం ప్రశ్నకు రెండు వేర్వేరు సమాధానాలు చెప్పే పని లేకపోవటం నాకున్న సౌలభ్యం.

"మొదటైతే ఎవరి పని వారు చూస్కోండి. పక్కవాళ్లొచ్చి మీ ప్రశాంతతలో వేలు పెట్టారా... అప్పుడు వాళ్ల పని కూడా చూస్కోండి..." అని చెబుతాను. ఆ మాట ఖైదీలకు గొప్ప హుషారునిస్తుంది. కానీ భక్తులకు ఎనలేని విచారం కలిగిస్తుంది. "అలా చేయవచ్చునా గురూజీ?" అని అడుగుతారు.

"వినండి... వినండి... 'వాళ్ల పని కూడా చూస్కోండి' అంటే అర్థం... 'వాళ్ల పని వాళ్లకు గుర్తు చేయండి' అనే తప్ప, 'వాళ్ల పని పట్టండి' అని కాదు..." అని విచారపడ్డ భక్తులకు, హుషారెత్తిన ఖైదీలకు చెబుతాను.

బుధవారం ఉదయం పెరోల్ మీద సునేరియా జైలు నుండి బయటికి వచ్చాను. "కాస్త భద్రంగా ఉండండి గుర్మీత్‌జీ..." అన్నారు రోహ్‌తక్ డివిజనల్ కమిషనర్ సంజీవ్ వర్మ. భద్రం అంటే... పెరోల్ ముగిసే వరకు హర్యానాలో కనిపించొద్దని!

కమీషనర్‌లే కాదు, జైలు అధికారులు కూడా నా కోసం చాలా చేస్తుంటారు. ఈసారి నాకు పెరోల్ తెప్పించటం కోసం వాళ్లే కొన్ని కారణాలు వెతికి పెట్టారు.

"సరిగ్గా ఎన్నికల ముందు పెరోల్ అంటే బయట గొడవ చేసేస్తారు..." అన్నారు హర్యానా చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ పంకజ్ అగర్వాల్.

"కానీ అగర్వాల్‌జీ... అక్టోబర్ 5 గుర్మీత్‌జీ తండ్రి గారి వర్ధంతి. అదొకటే కాదు, ఆయన బంధువుల్లోని అత్యంత సన్నిహితులు ఒకరు తీవ్ర అస్వస్థతతో నేడో రేపో అన్నట్లు ఉన్నారు.." అని పంకజ్ అగర్వాల్‌ని ఒప్పించారు.

జైలు నుంచి నేను బయటికి వస్తున్నప్పుడు బిగించిన పిడికిళ్లను గాలిలో నా ముఖం వైపు విసురుతూ కొందరెవరో గర్జిస్తూ ఉన్నారు. "ఒక రేపిస్టుకు, హంతకుడికి, ఇరవై ఏళ్లు జైలు శిక్ష పడిన దోషికి ఇలా ఎన్నిసార్లు పెరోల్ ఇస్తారు? అసలు అతడు జైలు నుంచి బయటికి వస్తున్నాడా? బయటే ఉండి అప్పుడప్పుడూ జైలుకు వెళ్లొస్తున్నాడా?" అని ఈ వ్యవస్థను నిలదీస్తున్నారు!

"అటువైపు వెళ్లకండి గుర్మీత్‌జీ..." అని మళ్లొకసారి హెచ్చరికగా అన్నారు కమిషనర్.

కొన్నిసార్లు చట్టమే ఎక్కువ మానవీయంగా ఉంటుంది మనుషుల కంటే!

"ధన్యవాదాలు కమిషనర్..." అన్నాను చేతులు జోడించి.


చట్టమే తన పని తాను చేసుకుపోతుంటే... ఈ మనుషులకు ఏమైంది... ఎవరి పని వాళ్లు చూసుకోటానికి?!!

ఎవరికోసం ఈ అవతారం?

జనతంత్రం



వర్ధెల్లి మురళి



భారతీయ జనతా పార్టీ వారు ఉత్తర భారతదేశాన్ని తమ కంచుకోటగా భావించుకుంటారు. ఆ కోట బీటలు వారుతున్న ఆనవాళ్లు ఇప్పుడు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఆ ప్రాంతంలో రాజకీయంగా నష్టం జరిగితే దానిని పూడ్చుకోవడానికి కొత్త ప్రాంతాలకు విస్తరించాలి. ఇది కాషాయ దళానికి తక్షణ కర్తవ్యం. ఉత్తరాదిన బలపడటం కోసం మూడు దశాబ్దాల కిందనే మతాన్ని రాజకీయాల్లోకి లాగిన ఘనత ఆ పార్టీదే! అదే వ్యూహంతో దక్షిణాది విస్తరణకు కమల దళం అడుగులు వేస్తున్నది. కర్ణాటక, తెలంగాణాల్లో దాని ఎత్తుగడలు ఒకమేరకు ఫలించాయి. సుదీర్ఘ పోరాటం తర్వాత కేరళలో ఆ పార్టీ వోటు బ్యాంకు చెప్పుకోదగినంత పెరిగింది. ఆంధ్ర, తమిళనాడు మాత్రమే ఇంకా కొరకరాని కొయ్యలుగా మిగిలాయి.

ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించినంత వరకు కమల దళాలను కూరలో కరివేపాకులా చంద్రబాబు వాడేసుకుంటున్నారని బీజేపీలో చాలామంది బాధపడుతుంటారు. చంద్రబాబుకు ఆయన మామగారైన ఎన్టీరామారావు 'జామాతా దశమగ్రహం' అనే పేరును ఖాయం చేశారు. ఈ దశమ గ్రహానికి ఉపగ్రహం మాదిరిగా పరిభ్రమిస్తున్న కారణంగా స్వయం ప్రకాశితం కాలేక పోతున్నామని 'ఒరిజినల్ పరివార్' (ఓపీ బ్యాచ్) చింతాక్రాంత మవుతున్నది. వ్యక్తిగత పొరపొచ్చాల వల్ల మధ్యలో రెండు పార్టీలు దూరమైన ఓ రెండేళ్లు తప్పితే రాష్ట్ర బీజేపీలో ఎప్పుడూ 'యెల్లో పరివార్' (వైపీ బ్యాచ్)దే పైచేయి.

ఇటీవల చంద్రబాబు సాక్షాత్తూ శ్రీ వేంకటేశ్వరుని ప్రసాదాన్నే రాజకీయాల్లోకి లాగడం, ఫలితంగా ఆయనపై సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేయడం తెలిసిన సంగతులే. తెలుగుదేశం పార్టీ నాయకులెవరూ సుప్రీం వ్యాఖ్యలపై స్పందించలేదుకానీ బీజేపీ అధ్యక్షురాలి హోదాలో ఉన్న వైపీ బ్యాచ్ నాయకురాలు మాత్రం తీవ్ర ఆవేదనకు గురయ్యారు. న్యాయమూర్తుల కామెంట్లనే ఆమె తప్పుపట్టారు. తిరుమల లడ్డూ ప్రసాదంపై చంద్రబాబు అవాంఛనీయ వ్యాఖ్యలు చేసిన సందర్భాన్నీ, సన్నివేశాన్నీ కూడా గమనించాలి.

కూటమి అధికారంలోకి వచ్చి వంద రోజులు గడిచినా ఒక్క హామీని పట్టాలెక్కించకపోవడం... వరద నివారణ చర్యల్లో వైఫల్యం... వరద బాధితుల సహాయ చర్యల్లో చేతులెత్తేసిన సందర్భం. మూడు కూటమి పార్టీలు ముచ్చటగా జరుపుకున్న శతదినోత్సవ వేడుక ఆ సన్నివేశం. కనుక తిరుమలేశుడి లడ్డూ ప్రసాదాన్ని రాజకీయాల్లోకి లాగాలనుకోవడం కూటమి ఉమ్మడి వ్యూహంగానే భావించవలసి ఉంటుంది. ఆ వ్యూహం గొంతుకలో పచ్చి వెలక్కాయ పడ్డట్టుగా న్యాయమూర్తుల వ్యాఖ్యలు ఉండటంతో వైపీ బ్యాచ్ బీజేపీకి బీపీ పెరిగిపోయింది.

చంద్రబాబుపైనే పూర్తిగా ఆధారపడటం, ఆయన పల్లకీని నిరంతరం మోయడం పట్ల బీజేపీలో భిన్నాభిప్రాయాలున్నాయి. రాష్ట్ర బీజేపీలో చంద్రబాబు స్వయంగా ప్రవేశపెట్టిన వైపీ బ్యాచ్ (యెల్లో పరివార్)కు యథాతథ స్థితి పట్ల అభ్యంతరాలేమీ లేవు. ఒరిజినల్ పరివార్ (ఓపీ బ్యాచ్) మాత్రం పార్టీ సొంతంగా ఇంకొంత బలం పుంజుకుంటేనే చంద్రబాబు దగ్గర కూడా గౌరవం లభిస్తుందనీ, లేకుంటే ఉపగ్రహం మాదిరిగానే మిగిలిపోతామనీ హైకమాండ్ దగ్గర వాదిస్తున్నది. తెలుగుదేశం పార్టీతో పొత్తును కొనసాగించినా సొంత బలం పెంచుకొని ఎక్కువ స్థానాలను దక్కించుకోవలసిన అవసరం జాతీయ నాయకత్వానికి కూడా ఉన్నది. సొంత బలం పెంచుకోవడానికి వారి దగ్గరున్న ప్రణాళిక పాత మంత్రమే! మత విశ్వాసాలను ఆలంబన చేసుకోవాలి.

వైపీ బ్యాచ్ నాయకత్వం కింద ఉన్న రాష్ట్ర బీజేపీతో ఈ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని హైకమాండ్ అభిప్రాయపడి ఉండవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కలిగిన వాడు, దాదాపు 13 శాతం జనాభా ఉన్న సామాజికవర్గానికి చెందిన వ్యక్తి, సినిమాల్లో మాదిరిగా వేషాల్నీ, సంభాషణల్నీ అవలీలగా మార్చగలిగినవాడు వారి దృష్టిలో పడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలాకాలంగా బీజేపీ అధిష్ఠానానికి విధేయుడిగా ఉంటున్నారు. ఇంక కావలసిందేముంది? వీరవైష్ణవావతారం సిద్ధమైంది. శ్రీమహావిష్ణువు అవతారాలన్నీ ధర్మ సంస్థాపనార్థం సంభవించి కర్తవ్యం పూర్తికాగానే ఆయనలోనే ఐక్యమైపోయాయని చదువుకున్నాము. కానీ కమలం పార్టీ సృజించిన ఈ కొత్త వీరవైష్ణవమూర్తి వచ్చే ఎన్నికల కర్తవ్యానికి ముందుగానే అదే పార్టీలో విలీనమయ్యే అవకాశాలున్నాయని విశ్వసనీయ సమాచారం.

చంద్రబాబుపైనే పూర్తిగా ఆధారపడటం, ఆయన పల్లకీని నిరంతరం మోయడం పట్ల బీజేపీలో భిన్నాభిప్రాయాలున్నాయి. రాష్ట్ర బీజేపీలో చంద్రబాబు స్వయంగా ప్రవేశపెట్టిన వైపీ బ్యాచ్ (యెల్లో పరివార్)కు యథాతథ స్థితి పట్ల అభ్యంతరాలేమీ లేవు. ఒరిజినల్ పరివార్ (ఓపీ బ్యాచ్) మాత్రం పార్టీ సొంతంగా ఇంకొంత బలం పుంజుకుంటేనే చంద్రబాబు దగ్గర కూడా గౌరవం లభిస్తుందనీ, లేకుంటే ఉపగ్రహం మాదిరిగానే మిగిలిపోతామనీ హైకమాండ్ దగ్గర వాదిస్తున్నది. తెలుగుదేశం పార్టీతో పొత్తును కొనసాగించినా సొంత బలం పెంచుకొని ఎక్కువ స్థానాలను దక్కించుకోవలసిన అవసరం జాతీయ నాయకత్వానికి కూడా ఉన్నది. సొంత బలం పెంచుకోవడానికి వారి దగ్గరున్న ప్రణాళిక పాత మంత్రమే! మత విశ్వాసాలను ఆలంబన చేసుకోవాలి.

వైపీ బ్యాచ్ నాయకత్వం కింద ఉన్న రాష్ట్ర బీజేపీతో ఈ ఎజెండాను ముందుకు తీసుకెళ్లడం సాధ్యం కాదని హైకమాండ్ అభిప్రాయపడి ఉండవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు కలిగిన వాడు, దాదాపు 13 శాతం జనాభా ఉన్న సామాజికవర్గానికి చెందిన వ్యక్తి, సినిమాల్లో మాదిరిగా వేషాల్నీ, సంభాషణల్నీ అవలీలగా మార్చగలిగినవాడు వారి దృష్టిలో పడ్డారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ చాలాకాలంగా బీజేపీ అధిష్ఠానానికి విధేయుడిగా ఉంటున్నారు. ఇంక కావలసిందేముంది? వీరవైష్ణవావతారం సిద్ధమైంది. శ్రీమహావిష్ణువు అవతారాలన్నీ ధర్మ సంస్థాపనార్థం సంభవించి కర్తవ్యం పూర్తికాగానే ఆయనలోనే ఐక్యమైపోయాయని చదువుకున్నాము. కానీ కమలం పార్టీ సృజించిన ఈ కొత్త వీరవైష్ణవమూర్తి వచ్చే ఎన్నికల కర్తవ్యానికి ముందుగానే అదే పార్టీలో విలీనమయ్యే అవకాశాలున్నాయని విశ్వసనీయ సమాచారం.

సినీనటుడు కావడం వల్ల పొరుగు రాష్ట్రమైన తమిళనాడులోనూ ఆయన సేవలు వాడుకోవాలని బీజేపీ పెద్దల ఆలోచన. తమిళనాడులో అన్నామలై పాదయాత్ర చేసి పార్టీకి కొంత ఊపు తెచ్చినా ఆశించిన స్థాయిలో ఫలితం కలుగలేదు. బీజేపీ సొంతంగా ఏపీలో బలపడటం సహజంగానే చంద్రబాబుకు ఇష్టం ఉండకపోవచ్చు. కానీ ఆయనక్కూడా మరో దారి లేదు. వంద రోజుల్లోనే ప్రభుత్వ ప్రతిష్ఠ కనీవినీ ఎరుగని రీతిలో దిగజారింది. ఈ మాట ప్రతిపక్షం వాళ్లు చెప్పడం కాదు. తెలుగుదేశం పార్టీకి వీరవిధేయులుగా ఉన్నవారు, సోషల్ మీడియా వేదికగా ఆ పార్టీ కోసం ఎన్నికల యుద్ధం చేసినవారు కూడా తీవ్రంగా విమర్శిస్తున్నారు. వారు చేస్తున్న ట్వీట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో సంచలనంగా మారుతున్నాయి.

ఇకముందు తెలుగుదేశం పార్టీ పరిస్థితి నానాటికీ దిగజారుడే తప్ప మెరుగయ్యే అవకాశం లేదు. ఉద్యోగుల బదిలీల్లో, ఇసుక దోపిడీలో, లిక్కర్ దుకాణాల పేరుతో పిండుకుంటున్న లంచాల ఫలితంగా ఇప్పటికే పార్టీ జెండా అవినీతి కంపు కొడుతున్నది. ఒక్క వాగ్దానం అమలు కాలేదు. ఈ రకమైన ట్రాక్ రికార్డుతో వారు జనం ముందుకు వెళ్లగలిగే పరిస్థితి రానున్న రోజుల్లో సాధ్యం కాకపోవచ్చు. అటువంటప్పుడు మత విశ్వాసాలు రెచ్చగొట్టే పార్టీ వెంట నడవడం గుడ్డిలో మెల్ల కదా!

పవన్ కల్యాణ్ ధరించిన కొత్త అవతారాన్ని చంద్రబాబే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాడనుకోవాలి. కాకపోతే తిరుమల లడ్డూ ప్రసాదం ప్రతిష్ఠను పణంగా పెట్టి ఆయన ఆ టెంకాయను కొట్టారు. కూటమి సమావేశంలో చంద్రబాబు కల్తీ వ్యాఖ్యలు చేసిన మూడోరోజే పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష – కాషాయ వస్త్రధారణ ప్రారంభమైంది. స్క్రిప్టు చేతిలో సిద్ధంగా ఉంటే సినిమా చకచకా తీసేయవచ్చని ప్రసిద్ధ దర్శకులు చెప్పే మాట ఇక్కడ కూడా రుజువైంది.

ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకుని ఆయన విరమించారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ 'సనాతన ధర్మం' అనే మాటను హిందూ మతానికి పర్యాయపదంగానే ఆయన వాడారు. 'నేను ముమ్మాటికీ సనాతన హిందువునే. నా ప్రాణాన్ని అడ్డుపెట్టయినా సనాతన ధర్మాన్ని కాపాడుకుంటాను. దానికోసం నా రాజకీయ హోదాను, పదవిని, అధికారాన్నే కాదు... నా ప్రాణాల్ని కోల్పోవడానికి సిద్ధమ'ని గంభీరంగా ప్రకటించారు. గతంలో సనాతన ధర్మాన్ని విమర్శించిన ఉదయనిధి స్టాలిన్‌పై పేరు చెప్పకుండా నిప్పులు చెరిగారు.

పవన్ కల్యాణ్ తన ప్రాణాలు బలిపెట్టడానికి కూడా సిద్ధపడిన 'సనాతన ధర్మం' అంటే ఏమిటన్న ప్రశ్న సాధారణ ప్రజల మెదళ్లను ఇప్పుడు తొలుస్తున్నది. ఆయన ఉపన్యాసమంతా గమనిస్తే హిందూ మతావలంబనే సనాతన ధర్మాన్ని పాటించడం అని భావిస్తున్నట్టుగా ఉన్నది. భారతీయ తాత్విక ధారలో ఎక్కడ కూడా ఇటువంటి ప్రస్తావన లేదని పలువురు పండితుల అభిప్రాయం. అపౌరుషేయాలుగా, సకల శాస్త్రాలకు మాతృశాస్త్రంగా భారతీయులు పరిగణించే వేదాల్లో సనాతన ధర్మం అనే మాటను ఎక్కడా వాడలేదని చెబుతారు. బౌద్ధ సాహిత్యంలో ఏది సత్యమో అది సనాతనం... అంటే శాశ్వతమైనదనే ప్రస్తావన ఉన్నదట! అంటే ఉషస్సు సత్యం. సూర్యుడు సత్యం. చంద్రుడు సత్యం, గ్రహగతులు సత్యం కనుక అవి సనాతనం, అంటే శాశ్వతమని అర్థం.

అట్లాగే సత్య వాక్కు కూడా! వర్ణాశ్రమ ధర్మం పేరుతో మానవ అసమానతలకు పెద్దపీట వేసి, స్త్రీ స్వాతంత్ర్యాన్ని నిరాకరించిన మనుస్మృతిలో కూడా సత్యవాక్పాలనే సనాతన ధర్మమనే ప్రస్తావన ఉన్నది. మహాభారత యుద్ధానంతరం అంపశయ్య మీదున్న భీష్మాచార్యుని దగ్గర రాజధర్మాన్ని తెలుసుకోగోరిన పాండవులు ఆయన చెంతకు వచ్చారట! పరిపాలకులు ప్రజా సంక్షేమాన్ని కనిపెట్టి ఉండటం సనాతనమని భీష్ముడు వారికి ఉపదేశించాడట! వ్యాస భారతంలో ఈ ప్రస్తావన ఉన్నదని ఇటీవల 'ఫ్రంట్‌లైన్' ప్రచురించిన ఓ వ్యాసంలో రచయిత ఉటంకించారు.

సత్యం సనాతనం, అంటే శాశ్వతం. ధర్మం యుగాన్ని బట్టి,

పవన్ కల్యాణ్ ధరించిన కొత్త అవతారాన్ని చంద్రబాబే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాడనుకోవాలి. కాకపోతే తిరుమల లడ్డూ ప్రసాదం ప్రతిష్ఠను పణంగా పెట్టి ఆయన ఆ టెంకాయను కొట్టారు. కూటమి సమావేశంలో చంద్రబాబు కల్తీ వ్యాఖ్యలు చేసిన మూడోరోజే పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష – కాషాయ వస్త్రధారణ ప్రారంభమైంది. స్క్రిప్టు చేతిలో సిద్ధంగా ఉంటే సినిమా చకచకా తీసేయవచ్చని ప్రసిద్ధ దర్శకులు చెప్పే మాట ఇక్కడ కూడా రుజువైంది.

ప్రాయశ్చిత్త దీక్షను తిరుమలలో శ్రీవారి దర్శనం చేసుకుని ఆయన విరమించారు. ఈ సందర్భంగా తిరుపతిలో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడుతూ 'సనాతన ధర్మం' అనే మాటను హిందూ మతానికి పర్యాయపదంగానే ఆయన వాడారు. 'నేను ముమ్మాటికీ సనాతన హిందువునే. నా ప్రాణాన్ని అడ్డుపెట్టయినా సనాతన ధర్మాన్ని కాపాడుకుంటాను. దానికోసం నా రాజకీయ హోదాను, పదవిని, అధికారాన్నే కాదు... నా ప్రాణాల్ని కోల్పోవడానికి సిద్ధమ'ని గంభీరంగా ప్రకటించారు. గతంలో సనాతన ధర్మాన్ని విమర్శించిన ఉదయనిధి స్టాలిన్‌పై పేరు చెప్పకుండా నిప్పులు చెరిగారు.

పవన్ కల్యాణ్ తన ప్రాణాలు బలిపెట్టడానికి కూడా సిద్ధపడిన 'సనాతన ధర్మం' అంటే ఏమిటన్న ప్రశ్న సాధారణ ప్రజల మెదళ్లను ఇప్పుడు తొలుస్తున్నది. ఆయన ఉపన్యాసమంతా గమనిస్తే హిందూ మతావలంబనే సనాతన ధర్మాన్ని పాటించడం అని భావిస్తున్నట్టుగా ఉన్నది. భారతీయ తాత్విక ధారలో ఎక్కడ కూడా ఇటువంటి ప్రస్తావన లేదని పలువురు పండితుల అభిప్రాయం.

కాలాన్ని బట్టి సామాజిక కట్టుబాటు కోసం ఏర్పడిన నియమావళి. ఈ ప్రజాస్వామిక యుగంలో ధర్మం అనేది రాజ్యాంగబద్ధమైంది. మన రాజ్యాంగం మత ప్రసక్తి లేని లౌకికత్వానికి కట్టుబడింది. అట్లాగే ప్రజా సంక్షేమాన్ని ధ్యేయంగా ప్రకటించింది. పౌరుల హక్కులకు పట్టం కట్టింది. ఇప్పుడు ఈ సనాతన ధర్మం రాజ్యాంగ ధర్మానికి భిన్నమైనదా? ఎందు కంటే, సనాతన ధర్మంపై న్యాయస్థానాలు చిన్నచూపు చూస్తున్నాయని కూడా తిరుపతి సభలో పవన్ కల్యాణ్ అభియోగాన్ని మోపారు. పైగా అన్యమతాలకు కొమ్ము కాస్తున్నాయని కూడా న్యాయస్థానాలపై ఆయన విమర్శలు చేశారు.

భారత రాజ్యాంగాన్ని నిర్వచించడం, దాని ఆదర్శాలను నిలబెట్టడం రాజ్యాంగ బద్ధంగా ఏర్పడిన న్యాయస్థానాల విధి. అటువంటి న్యాయస్థానాలకు స్వమతం ఏమిటి? అన్యమతం ఏమిటి? ఇదేమి అభియోగం? రాజ్యాంగాన్ని పక్కనపెట్టి సనాతన ధర్మాన్ని క్రోడీకరిద్దామా! ఇప్పుడు బీఫ్ తిన్నారనే అభియోగాలతో వీరహిందువులంతా కొందరిని వెంటాడి వేటాడి వధిస్తున్నారు. ఇది సనాతనమా? వేదకాలంలోని ముని వాటికల్లో పశుమాంస భక్షణ ఆమోదయోగ్యమే కదా!

రుగ్వేద కాలంలో వసుక్ర రుషి దేవేంద్రుడిని ఇలా ప్రార్థించాడట! "ఓ ఇంద్రుడా! నీ కొరకు రుత్వికులు వేగంగా మత్తెక్కించే సోమాన్ని సిద్ధం చేస్తున్నారు. నీవు సోమాన్ని తాగుతున్నావు. వారు నీ కొరకు వృషభాన్ని వండుతున్నారు. నీవు ఆహారాన్ని తింటున్నావు" – ఈ రుగ్వేద శ్లోకాన్ని మహాపండిత రాహుల్ సాంకృత్యాయన్ తన 'రుగ్వేద ఆర్యులు' పుస్తకంలో ఉటంకించారు. కనుక ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు వగైరా ధర్మాధర్మ విచికిత్సలన్నీ కాలానుగుణంగా మారుతూ వస్తున్నాయి. ఈ కాలానికి రాజ్యాంగమే భారతీయ ధర్మశాస్త్రం. సత్యం ఒక్కటే శాశ్వతం. ప్రజా సంక్షేమం కూడా సనాతనమని మహాభారతం చెబుతున్నది. మన రాజ్యాంగం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసింది. హిందూ ధర్మ రక్షణే సనాతన ధర్మ రక్షణగా భావిస్తే అందుకోసం చాలామంది స్వాములున్నారు. శంకర పీఠాలతో సహా బోలెడన్ని పీఠాలున్నాయి. అదనంగా రాజకీయ పీఠాధిపతులెందుకు? ప్రజల్లో తమ హక్కుల పట్ల చైతన్యం పెరిగిన ప్రతిసారీ, సమాన అవకాశాల కోసం ముందుకొస్తున్న ప్రతి సందర్భంలో పెత్తందారీ ప్రవక్తలు వారి స్వార్థచింతనకు మత విశ్వాసాల ముసుగు తొడిగి ముందుకు తోస్తున్నారు. ప్రజా చైతన్యాన్ని పక్కదారి పట్టిస్తున్నారు. ప్రజలారా... తస్మాత్ జాగ్రత్త!!

vardhelli1959@gmail.com

మానవ తాత్వికతకు దర్పణం

బాలగోపాల్ 2009 అక్టోబర్ 8న మరణించి ఇప్పటికి పదిహేనేళ్లు గడుస్తున్నా ఆయన ప్రాసంగికత కాలగమనాన్ని తట్టుకొని స్థిరంగా నిలబడే ఉన్నది. మనిషి ఉనికి, తాత్విక అర్థం, స్థూలంగా మానవ జీవితపు అంతరార్థం ఆయన వివరించినంత లోతుగా తెలుగునాట మరొకరు విశదీకరించలేదన్నది అతిశయోక్తి కాదు. అంతరాలు నిండిన, అసమానతలతో కూడుకున్న సమాజం మనుషులకు వైకల్యంతో కూడిన ప్రాపంచిక దృక్పథాన్ని మాత్రమే అందించగలదనీ... సమానత్వ ప్రాతిపదికన, మనుషులను మనుషులుగా చూడగలిగే మానవీయ దృక్కోణాన్ని సంకల్పపూర్వకంగా అలవర్చుకోవాల్సిందనీ బాలగోపాల్ నొక్కి వక్కాణించాడు. వైయక్తిక సంకల్పమే కాదు, సామాజిక ఆచరణ కూడా అంతే అవసరం అన్నాడు. ఈ సమానత్వ ప్రాపంచిక దృక్కోణాన్ని, మానవ ఆచరణను... సామాజిక నీతి నియమాలు, నిబంధనలు ఎంతగా ప్రభావితం చేస్తాయో కూడా తన రచనల ద్వారా వివరించాడు.



బాలగోపాల్

ఒక్క మానవ తాత్వికతను మాత్రమే కాదు, దాని సామాజిక చలన సూత్రాలను, సామాజిక ఉద్యమాలలో దాని మూలాలను విశ్లేషించి విడదీయరాని సంబంధాన్ని నెలకొల్పిన ఉద్యమకారుడు కూడా ఆయనే. తన జీవితాన్ని ఈ సామాజిక తాత్విక దృక్పథానికి ఒక తిరుగులేని ప్రయోగశాలగా మార్చిన అరుదైన వ్యక్తి.

సంక్లిష్టమైన భారత సామాజిక జీవితంలో అసమానతలు భిన్న పాయలుగా మన జీవితంలో పెనవేసుకు పోయిన విషయం తెలిసిందే. అయితే ఈ అసమానతలను రూపుమాపటానికి చైతన్యపూరితంగా మనం చేయవలసిన కృషిని తను జీవించి ఉన్నంతకాలం మనకు తన జీవిత ఆచరణ ద్వారా మార్గదర్శనం చేశాడు. 2024 ఆగస్ట్ 1న సుప్రీంకోర్టు వెలువరించిన ఎస్సీ వర్గీకరణ తీర్పులో సైతం ఆయన వాదనలను ఉటంకించటం దీనికి ఒకానొక ఉదాహరణ మాత్రమే. దళితులలో దళితులు అన్న పదం వాడగలిగిన ఏకైక వ్యక్తి ఆయన. వివక్ష ఎక్కడున్నా, ఏ రూపంలో ఉన్నా తన సూక్ష్మ పరిశీలన ద్వారా దానిని పసి గట్టి ఆ వివక్ష తాత్విక మూలాల్ని సమాజానికి విశదపరిచిన వ్యక్తి బాలగోపాల్. వివక్ష అసలు అర్థం అసమానతేననీ, అది అసమానతను అనుభవిస్తున్న వర్గాల్లో సైతం ఆచరణలో ఉండగలదనీ, అక్కడ కూడా మనం సమానత్వ ప్రాతిపదికనే ఆ సమస్యను పరిష్కరించాల్సి ఉంటుందనీ ఎలుగెత్తినవాడు ఆయన.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న దారుణ మారణకాండను చూసినప్పుడు ఇంత అమానవీయమైన హింసకాండకు కారణాలను ఆయన మనకు ఒక కొత్త కోణంలో, మానవీయ కోణంలో ఆవిష్కరించేవాడు అని మనం గుర్తు తెచ్చుకోకుండా ఉండలేము. తొలి రోజుల్లో వర్గ సిద్ధాంతపు ఆలోచనా ధోరణికి కొంత ప్రభావితమైనా మానవత్వపు విస్తృత పరిధి ఒక సిద్ధాంత చట్రంలో ఇమిడేది కాదనీ, మానవత్వానికి నిర్వచనం మానవత్వంతో మాత్రమే ఇవ్వగలమనీ తన కార్యాచరణ ద్వారా గ్రహించిన ఆయన చివరికంటా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ మానవతను మానవీయ దృక్కోణంలోనే విస్తరించాడు. ప్రభుత్వం చేసే హింస మాత్రమే కాదు, దానికి తిరుగుబాటుగా వచ్చే ప్రతిహింస సైతం మానవత్వానికి జవాబు దారీగా ఉండాలనీ, అలా కాని పక్షంలో అలాంటి ఉద్యమాలన్నీ రాజ్యానికి మరో అనుకరణ మాత్రమే కాగలవనీ వివరించాడు బాలగోపాల్.

అధికారం కేవలం రాజ్యం వద్దనో, ప్రభుత్వం వద్దనో మాత్రమే కాదు... సామాజిక ధోరణులలో, సంస్కృతులలో సైతం ఆధిపత్యాలు ఉండగలవనీ... ప్రజా జీవితంలో సైతం అసమానతలతో కూడిన సమాజాన్ని కొనసాగించడానికి అవసరమైన అధిపత్యాలు ఉండగలవనీ వాటికి వ్యతిరేకంగా కూడా పోరాటం చేయటం హక్కుల ఉద్యమపు బాధ్యత అని తెలుగు రాష్ట్రాలలోనే కాదు, దేశమంతా కాలికి బలపం కట్టుకొని ప్రచారం చేసిన వ్యక్తి బాలగోపాల్. ఆయన ఈరోజు లేకపోవచ్చు కానీ ఆయన తాత్విక దృక్పథం ఆయన రచనల ద్వారా అందుబాటులోనే ఉన్నది. తెలుగు సమాజం ఎదుర్కొంటున్న అనేక సామాజిక, సాంస్కృతిక, పర్యావరణ సమస్యలకు ఆయన రచనలలో పరిష్కారాలు లభించగలవు. అధికారాన్ని సందేహించనివారు హక్కుల కార్యకర్తలు కాజాలరు అన్న మాట ఆయనలోని నిండైన మానవత్వాన్ని ఆవిష్కరిస్తుంది. మానవీయ సమాజం కోసం, ప్రజాస్వామిక విలువల కోసం కృషి చేయడమే ఆయన జీవితాచరణ ద్వారా నిర్దేశించిన ఏకైక కర్తవ్యం.

– టి.హరికృష్ణ, మానవ హక్కుల వేదిక

(నేడు హైదరాబాద్‌లో బాలగోపాల్ 15వ సంస్మరణ సదస్సు)

దామగుండాన్ని కాపాడుకుందాం!

"**వి**కారాబాద్ జంగల్ కీ హవా–లాఖోం మరీజోంకా దవా" అంటూ తన గాలితోనే రోగులను బతికించుకున్న వికారాబాద్–అనంతగిరి అడవుల్లోని దామగుండం ప్రాంతం ప్రత్యక్షంగా ప్రమాదపు అంచుకు చేరుకుంది. వేలాది వైద్య మొక్కలతో పాటు సహజ సిద్ధ అటవీ క్షేత్రానికి, మూసీ–ఈసీ–కాగ్నా నదులకు జన్మనిచ్చి, రాష్ట్ర రాజధాని దాకా ప్రాణవాయువులు పంచే ప్రాంతం... ఇప్పుడు తానే ప్రాణభయంతో కొట్టుమిట్టాడుతోంది. పదివేల కిలోమీటర్ల నుండి ఒక లక్ష కిలోమీటర్ల దూరం దాక పయనించగల నావికాదళ రాడార్ స్టేషన్ నిర్మాణపనుల కోసం జనవరి 2024లోనే అటవీ భూములను రాష్ట్ర ప్రభుత్వం లాంఛనంగా ఈస్టర్న్ నావల్ కమాండ్‌కు అప్పగించడంతో ప్రజల్లో ఆందోళన మొదలైంది. వాద–ప్రతివాదాలు తీవ్రమైనాయి. 2,900 ఎకరాల అటవీ ప్రాంతాన్ని, లక్షలాది చెట్లను, జీవవైవిధ్యాన్ని, 20 గ్రామాలకు చెందిన (5 తండా లతో సహా) దాదాపు 60 వేల మందిని ప్రత్యక్షంగా, లక్షలాది మందిని పరోక్షంగా బాధింపజేస్తున్న ఈ పరిణామాలపై లోతైన చర్చ జరగాలి. నిజమైన ప్రజాభిప్రాయం బయటకు రావాలి. సత్యాసత్యాలను వెలుగులోకి తెచ్చేందుకు అక్టోబర్ 6న దామగుండంలో 'బహుజన బతుకమ్మ' నిర్వహించబడుతుంది.



ఈ సందర్భంగా 'దామగుండాల నువ్ సల్లగుండాలా' అంటూ అరుణోదయ విమలక్క, రాకేష్‌ల బృందం పాడిన పాటను ఇక్కడే స్వామీజీ చేతుల మీదుగా విడుదల చేస్తారు. దామగుండం పరిరక్షణ జేఏసీ, బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో పార్టీలు, సంస్థల కతీతంగా 'దామగుండం అటవీ ప్రాంతాన్ని, ప్రజలను, జీవ జాతులను, రక్షించుకోవడం' లక్ష్యంగా పాల్గొనా లని విజ్ఞప్తి చేస్తున్నాం.

సముద్ర జలాల్లో పయనిస్తున్న జలాంతర్గాములకు సంకేతాలు పంపడానికి తూర్పు నావికా రక్షణ విభాగం ఆధ్వర్యంలో నిర్మించ తలపెట్టే రాడార్ స్టేషన్ ఇన్ని వివాదాల మధ్య నిర్మించడమే దేశ రక్షణ రీత్యా సరైంది కాదు. ఈ అటవీ క్షేత్రంలోనే 1997 నుండి ఆశ్రమం నిర్మించుకుని, అన్నదానాలతో ప్రజలకు సుపరిచితులైన సత్యానందస్వామి 'ఎప్పుడో జరగబోతుందన్న యుద్ధ అవసరాల కోసం, ప్రతిరోజూ ప్రజలను యుద్ధ నష్టాల్లో ముంచడం ఎలా సరైంద'ని ప్రశ్నిస్తున్నారు. 12 లక్షల చెట్ల నరికివేత గురించి కోర్టు అఫిడవిట్‌లోనే ఉంది. వీరు, ఇప్పుడు 1,93,552 చెట్లు మాత్రమే నరికివేసి ప్రతిగా 17 లక్షల చెట్లు పెంచుతామంటున్నారు. వేల ఏండ్లుగా పెరుగుతున్న సహజ అడవులకు ఇది సరితూగుతుందా?

ఎత్తయిన భాగం కావాలంటే టవర్లతో ఎంత ఎత్తున్నయినా నిర్మించుకునే ప్రత్యామ్నాయ అవకాశాలున్నప్పుడు సహజ సిద్ధమైన అడవిని ఎందుకు విధ్వంసం చేస్తారని పర్యావరణవేత్తలు ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రశ్నలు లేవనెత్తిన వారిని, దేశ ద్రోహులు, చైనా ఏజెంట్లు అంటూ దుష్ప్రచారం చేస్తున్నారు. వేల కిలోమీటర్లు ప్రయాణించగల ఎలక్ట్రో మ్యాగ్నెటిక్ ఫ్రీక్వెన్సీ 70 కిలోమీటర్ల దూరంలోనే ఉన్న హైదరాబాద్ నగరంపై, చుట్టుపక్కల గ్రామాలపై, జలరాశులపై, ప్రభావం చూపదా? ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ చిప్కో ఉద్యమం గురించి ప్రభుత్వం మరచిపోరాదు.

– దామగుండాల పరిరక్షణ జేఏసీ, బహుజన బతుకమ్మ నిర్వహణ కమిటీ

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

రీజనల్ రింగ్.. మరింత లాంగ్!

200 కిలోమీటర్లను మించనున్న రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం

- రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక అలైన్‌మెంట్‌లో పలు జలాశయాలు
- గూగుల్ మ్యాప్ ఆధారంగా చేసిన ఆ అలైన్‌మెంట్ ఖరారు దాదాపు అసాధ్యమే..
- జలవనరులను తప్పించేలా మార్పులు చేస్తే.. మరో 10– 12 కిలోమీటర్లు పెరగనున్న నిడివి... కనీసం రూ.1,200 కోట్లకుపైగా అదనపు భారం పడే చాన్స్

సాక్షి, హైదరాబాద్: రీజనల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం నిడివి 200 కిలోమీటర్లను మించిపోనుంది. జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) చేపట్టిన పరిశీలనను కాదని రాష్ట్ర ప్రభుత్వం విడిగా రూపొందించిన అలైన్‌మెంట్, దానిలో మార్పులు చేయాల్సిన పరిస్థితులే దీనికి కారణం. గతంలో ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో ఢిల్లీకి చెందిన కన్సల్టెన్సీ సంస్థ పరిశీలన చేపట్టి మూడు వేర్వేరు అలైన్‌మెంట్లను రూపొందించగా.. అందులో 189.425 కిలోమీటర్ల నిడివి ఉన్న మూడో అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దాన్ని ఎన్‌హెచ్‌ఏఐ ఆమోదించేలోగా లోక్‌సభ ఎన్నికలు రావడంతో పెండింగ్‌లో పడింది. తర్వాత రోడ్డు నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం మనసు మార్చుకుంది. సొంతంగా దక్షిణ భాగం రింగ్‌రోడ్డును చేపట్టేందుకు సిద్ధమైంది. ఈ మేరకు ఇటీవల ముఖ్యమంత్రితో జరిగిన సమావేశాల్లో అలైన్‌మెంట్‌పై చర్చలు జరిగాయి. కొన్ని కన్సల్టెన్సీ సంస్థల సాయంతో గూగుల్ మ్యాప్‌ల ఆధారంగా ప్రాథమికంగా ఓ అలైన్‌మెంట్‌ను అధికారులు సిద్ధం చేశారు. గతంలో ఢిల్లీ కన్సల్టెన్సీ రూపొందించిన అలైన్‌మెంట్‌లో చాలా మార్పులు చేస్తూ, కొత్త ప్రాంతాల మీదుగా రింగ్‌రోడ్డు కొనసాగేలా రూపొందించారు. దానితో దక్షిణభాగం నిడివి 194 కిలోమీటర్లకు చేరింది. అయితే అది క్షేత్రస్థాయి పరిశీలనతో రూపొందించినది కాకపోవటంతో పలు లోపాలు ఉండిపోయాయి. ఆ అలైన్‌మెంట్‌ను ఉన్నది ఉన్నట్టుగా ఖరారు చేసే పరిస్థితి లేదు. జలాశయాలు, రిజర్వాయర్లు, గుట్టలు, వాగులు, వంకల మీదుగా దాన్ని రూపొందించడమే కారణం. ఇప్పుడు ఇలాంటి వాటన్నింటినీ తప్పిస్తూ.. తుది అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాల్సి ఉంటుంది. దీనితో నిడివి మరో 12 కిలోమీటర్లకుపైగా పెరుగుతుందని అంచనా. ఈ లెక్కన రీజనల్ రింగ్‌రోడ్డు దక్షిణ భాగం నిడివి 200 కిలోమీటర్లను దాటిపోతుందని అంటున్నారు.

రూ.1,200 కోట్లు అదనపు వ్యయం

ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కొత్త అలైన్‌మెంట్‌ను ఖరారు చేసే పనిలో ఉంది. ఇటీవలే 12 మంది అధికారులతో కమిటీని కూడా ఏర్పాటు చేసింది. 194 కిలోమీటర్ల ప్రాథమిక అలైన్‌మెంట్‌ను ఆధారంగా చేసుకుని.. క్షేత్రస్థాయిలో పర్యటించి తుది అలైన్‌మెంట్‌ను సిద్ధం చేయనున్నారు. ఈ క్రమంలో ప్రాథమిక అలైన్‌మెంట్‌లోని లోపాలను సరిదిద్దితే.. రోడ్డు నిడివి పెరగనుంది. దీనితో రోడ్డు నిర్మాణ వ్యయం రూ.1,200 కోట్ల నుంచి రూ.1,500 కోట్ల మేర పెరుగుతుందని అంచనా వేస్తున్నారు.

ఆమన్‌గల్ ఆవలి నుంచి..

ఎన్‌హెచ్‌ఏఐ రూపొందించిన అలైన్‌మెంట్ ఆమన్‌గల్ పట్టణం ఇవతలి నుంచి ఖరారైంది. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని మార్చి ఆమన్‌గల్ పట్టణం అవతలి నుంచి అలైన్‌మెంట్‌ను రూపొందిస్తున్నట్టు తెలిసింది. ఆ పట్టణం పూర్తిగా రీజనల్ రింగురోడ్డు లోపలికి రానుంది. ఇక చేవెళ్ల మండలం పరిధిలోని ఆలూరు –కిష్టాపూర్ గ్రామాల సమీపంలో హైదరాబాద్–బీజాపూర్ హైవేను క్రాస్ చేసేలా ఎన్‌హెచ్‌ఏఐ అలైన్‌మెంట్ ఉండగా.. ఇప్పుడు మన్నెగూడ వద్ద క్రాస్ చేసేలా మార్పు చేస్తున్నట్టు సమాచారం. ఇలా మరెన్నో మార్పులు జరుగుతున్నట్టు తెలిసింది. ఇందుకోసం ప్రాథమిక అలైన్‌మెంట్ స్థానంలో.. మరో తాత్కాలిక అలైన్‌మెంట్‌ను కొత్తగా రూపొందించినట్టు సమాచారం.

గతంలోనూ ఇలాగే..

ఢిల్లీకి చెందిన కన్సల్టెన్సీ సంస్థ అలైన్‌మెంట్‌ను రూపొందించకముందు, రాష్ట్ర ప్రభుత్వం అ . దీనంలో ఎన్‌హెచ్ విభాగం ఓ ప్రాథమిక అలైన్‌మెంట్‌ను రూపొందించింది. అప్పట్లో కూడా అధికారులు గూగుల్ మ్యాపుల ఆధారంగా దాదాపు 182 కిలోమీటర్ల నిడివితో దాన్ని రూపొందించారు. మర్రిగూడ మండలం శివన్నగూడలో ఉన్న రిజర్వాయర్ మధ్యలోంచి రోడ్డును నిర్మించేలా సిద్ధం చేశారు. దీనితో ఆ రిజర్వాయర్ సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురయ్యారు. రిజర్వాయర్‌ను ఆసరా చేసుకుని సాగు భూముల్లోంచి అలైన్‌మెంట్ మార్కింగ్ చేసిన అంశాన్ని.. ఢిల్లీకి చెందిన కన్సల్టెన్సీ ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు క్షేత్రస్థాయిలో సర్వే చేసి.. అక్కడికి రెండు కిలోమీటర్ల దూరం నుంచి కొత్త అలైన్‌మెంట్ రూపొందించారు. ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితే మళ్లీ ఎదురవుతోంది.


రిజర్వాయర్ మీదుగా వేసిన అలైన్‌మెంట్

ప్రస్తుతం జలాశయాల మీదుగా..



ఇది దక్షిణ రింగురోడ్డు ప్రారంభ ప్రాంతం. ఉత్తర రింగ్ ప్రారంభయ్యే సంగారెడ్డి పట్టణం చేరువలోని గిర్మాపూర్ వద్ద దక్షిణ భాగం రింగురోడ్డు అనుసంధానమయ్యే చోటు ఇది. ఇక్కడ ఢిల్లీకి చెందిన కన్సల్టెన్సీ సంస్థ రూపొందించిన అలైన్‌మెంట్ ప్రారంభంలోనే ఓ లూప్ తరహాలో అర్ధచంద్రాకారంలో వంపు తిరిగి (లేత నీలిరంగు గీత) మొదలవుతుంది. దీన్ని లోపంగా భావించారో, మరేమోగానీ.. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రాథమిక అలైన్‌మెంట్‌లో దాన్ని (ముదురు నీలిరంగు) స్ట్రెయిట్ లైన్‌గా మార్చారు. నిజానికి అక్కడ పెద్ద చెరువు ఉంది. కొండాపూర్ మండలం తొగర్‌పల్లి పెద్దచెరువు పరీవాహక ప్రాంతాన్ని తప్పించేందుకు ఢిల్లీ కన్సల్టెన్సీ లూప్‌లో అలైన్‌మెంట్ రూపొందించింది. ప్రభుత్వ అలైన్‌మెంట్‌లో దాన్ని నేరుగా ఉండేలా మార్చటం వల్ల చెరువు పరీవాహక ప్రాంతం మీదుగా రోడ్డు వస్తుంది, అలాగే నిర్మించాలంటే ఎలివేటెడ్ విధానాన్ని అనుసరించాలి. అది భారీ ఖర్చుతో కూడిన వ్యవహారం. ఇక మర్రిగూడ మండలం కిష్టరాయునిపల్లి వద్ద ఓ రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదన ఉంది. దాన్ని తప్పించేందుకు ఢిల్లీ సంస్థ ఆ ప్రాంతంలో వంపు తిరుగుతూ అలైన్‌మెంట్‌ను రూపొందించింది. ప్రభుత్వ అలైన్‌మెంట్‌లో దాన్ని కూడా నేరుగా మార్చటం వల్ల.. ప్రతిపాదిత రిజర్వాయర్ భూముల్లోంచి రోడ్డు నిర్మించాల్సి వస్తుంది. అది కుదిరే పనికాదు. లేదా అతి భారీ ఫ్లైఓవర్లు కట్టాల్సి వస్తుంది. దక్షిణభాగం పొడవునా పలుచోట్ల ఇదే పరిస్థితి ఉండటంతో.. ప్రాథమిక అలైన్‌మెంట్‌కు మార్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొంది.


తొగర్‌పల్లి పెద్దచెరువు

వన్ ఫ్యామిలీ.. 20 గిన్నిస్‌లు!

పటాన్‌చెరు: కొన్నేళ్ల వ్యవధిలో ఒకటి కాదు.. రెండు కాదు.. ఏకంగా 20 గిన్నిస్ రికార్డులను నెలకొల్పి హైదరాబాద్‌కు చెందిన ఓ కుటుంబం అసాధారణ ఘనతను సొంతం చేసుకుంది. 17 గిన్నిస్ రికార్డులను తమ పేరిట లిఖించుకున్న గీతం డీమ్డ్ వర్సిటీ పూర్వ విద్యార్థిని శివాలి జోహ్రి శ్రీవాస్తవ, ఆమె తల్లిదండ్రులు కవిత, అనిల్ తాజాగా 18, 19, 20 వ గిన్నిస్ రికార్డులు సాధించి చరిత్ర సృష్టించారు. 3,400 ఒరిగామి నెమళ్లు, 4,400 ఒరిగామి చొక్కాలు, 3,200 ఒరిగామి పందుల బొమ్మ లను ఒకేచోట ఏర్పాటు చేసి అతిపెద్ద ప్రదర్శన నిర్వహించారు. ఇందుకు సంబంధించిన వీడియోలను ఆ కుటుంబం గిన్నిస్ సంస్థకు పంపగా వాటిని ఆ సంస్థ రికార్డులుగా అధికారికంగా నిర్ధారించింది. ఈ మేరకు గీతం యాజమాన్యం శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. గతంలో శివాలి కుటుంబం చేతితో తయారు చేసిన కాగితపు బొమ్మలు, క్విల్డ్ పూలు, ఒరిగామి వేల్స్, పెంగ్విన్‌లు, సిట్రస్ పండ్లు మరికొన్నింటితో సహా వివిధ ప్రదర్శనలతో 17 గిన్నిస్ రికార్డులను సాధించింది. మొత్తం 20 గిన్నిస్ రికార్డులను సాధించిన శివాలి, ఆమె తల్లిదండ్రులను గీతం హైదరాబాద్ అదనపు వీసీ ప్రొఫెసర్ డి.ఎస్.రావు, విభాగాధిపతులు అభినందించారు.


శివాలి జోహ్రి

ఫిలిప్పీన్స్‌కు మన బియ్యం

ఆ దేశ వ్యవసాయశాఖ మంత్రితో మంత్రి ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్



సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ఉత్పత్తి అయిన బియ్యాన్ని ఫిలిప్పీన్స్ దేశానికి పంపించే ప్రక్రియకు పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తొలి అడుగు వేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం ప్రతి ఏటా సగటున 70 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉత్పత్తి అవుతున్నాయి. ఇందులో రాష్ట్ర అవసరాలకు 24 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం వినియోగించుకొంటుండగా, మిగతా మొత్తాన్ని ఎఫ్‌సీఐకి లెవీ కింద పెడుతున్నారు. కాగా ఈ ఏడాది నుంచి రాష్ట్రంలో నాణ్యమైన సన్నబియ్యం ఉత్పత్తి పెంచాలని నిర్ణయించిన నేపథ్యంలో నేరుగా విదేశీ ఎగుమతులపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ దృష్టి పెట్టింది. నాణ్యతా కారణాల వల్ల ఫిలిప్పియన్లు గత కొన్నేళ్లుగా భారతదేశం నుంచి బియ్యాన్ని దిగుమతి చేసుకోవడం నిలిపివేశారు. ఈ నేపథ్యంలో శనివారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులపై ఆ దేశ వ్యవసాయ మంత్రి రోజేర్స్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఫిలిప్పీన్‌లకు ప్రతి సీజన్‌లో 3 టన్నుల వరకు బియ్యం ఎగుమతి చేసే అవకాశాలపై చర్చించారు. ఇద్దరు మంత్రుల చర్చలు స్నేహపూర్వక, సానుకూల వాతావరణంలో సాగాయి. తెలంగాణ రాష్ట్రంలో బియ్యం నాణ్యత గణనీయంగా మెరుగుపడినందున ఎగుమతి కోసం ప్రాథమికంగా చర్చలు జరిపినట్లు మంత్రి ఉత్తమ్ 'సాక్షి'కి తెలిపారు. త్వరలో ఈ విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తానని, అనంతరం ఫిలిప్పీన్స్ వెళ్లి నేరుగా ఆ దేశంతో చర్చలు జరుపనున్నట్లు చెప్పారు. అది కార్యరూపం దాల్చితే తెలంగాణ పౌర సరఫరాల శాఖకు ఇది మరో మంచి అవకాశం కానుంది.

'స్థానిక' పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత


- ఆర్డినెన్స్ ద్వారా చట్టానికి సవరణ తెచ్చేందుకు సర్కార్ నిర్ణయం

సాక్షి, హైదరాబాద్: ఇకపై గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి ఇద్దరు పిల్లల నిబంధన అనేది వర్తించదు. వచ్చే స్థానిక ఎన్నికల్లో ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలున్నా.. సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలుగా పోటీచేసేందుకు అవకాశం లభించనుంది. ప్రస్తుతం ఈ విషయంలో ఆర్డినెన్స్ ద్వారా వెసులుబాటు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. సంబంధిత చట్ట సవరణకు ఓ బిల్లును తయారు చేసినా ఇప్పుడు శాసనసభ సమావేశాలు లేకపోవడంతో ఆర్డినెన్స్ రూపంలో పంచాయతీరాజ్ చట్టానికి సవరణ తీసుకురానున్నారు. ప్రస్తుతం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వద్ద ఈ ఆర్డినెన్స్ పరిశీలనలో ఉన్నట్టు అధికారవర్గాల సమాచారం. ఈ ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం లభించాక.. సవరణకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు వెలువడనున్నాయి. పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఉండగా.. 2019లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఈ నిబంధనను ఎత్తివేస్తూ చట్టసవరణ చేసి, సంతాన పరిమితి లేకుండా గత ప్రభుత్వం పోటీకి అవకాశం కల్పించింది. దీంతో ఆ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన లేకుండానే పట్టణ స్థానికసంస్థల ఎన్నికల్లో పోటీకి వీలు ఏర్పడిన విషయం తెలిసిందే. కాగా, త్వరలోనే గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో.. ఈ ఎన్నికలకు కూడా ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. 1995లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టంతో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అర్హత విషయంలో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉండాలన్న నిబంధనను విధించారు.

సీఎం రేవంత్ చొరవతో స్వదేశానికి గల్ఫ్ బాధితుడు



సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో గల్ఫ్ నుంచి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్న నిర్మల్‌జిల్లా వాసి రాథోడ్ నాందేవ్ శనివారం తన కుటుంబ సభ్యులతో కలసి సీఎంను ఆయన నివాసంలో కలుసుకుని కృతజ్ఞతలు తెలిపారు. నిర్మల్ జిల్లా ముథోల్ మండలం రూవి గ్రామానికి చెందిన గిరిజన యువకుడు రాథోడ్ నాందేవ్ ఇంటిపని వీసాపై కువైట్ వెళ్లాడు. అరబ్బు యజమాని అతన్ని కువైట్ నుంచి అక్రమంగా సౌదీకి తరలించి ఒంటెల కాపరి పని చేయించాడు. యజమాని హింసను తట్టుకోలేకపోతున్నానని, నిత్యం నరకం అనుభవిస్తున్నానని, ఎడారి నుంచి రక్షించండి అంటూ రాథోడ్ నాందేవ్ ఆగస్టులో సీఎం రేవంత్‌ను వేడుకుంటూ పంపిన ఒక సెల్ఫీ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. సీఎం ఆదేశాల మేరకు తెలంగాణ జీఏడీ ఎన్నారై శాఖ అధికారులు కువైట్, సౌదీ అరేబియా రెండు దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో, అక్కడి సామాజిక సేవకులతో, ఢిల్లీలోని విదేశాంగ శాఖతో సమన్వయం చేసి నాందేవ్‌ను రక్షించి స్వదేశానికి వచ్చేలా చేశారు. ముఖ్యమంత్రిని కలసిన వారిలో రాథోడ్ నాందేవ్‌తో పాటుగా మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి, కాంగ్రెస్ ఎన్నారై సెల్ నాయకులు మంద భీంరెడ్డి, చెన్నమనేని శ్రీనివాసరావు, స్వదేశ్ పరికిపండ్ల, నంగి దేవేందర్ ఉన్నారు.





'ఊపిరితిత్తు'లకు చిల్లు!

అమెజాన్ అతలాకుతలం...

- ఎండుతున్న ప్రధాన నదులు
- బ్రెజిల్‌లో కనీవినీ ఎరగని కరువు
- రికార్డు ఎండలు, కార్చిచ్చులు
- వాతావరణ మార్పులే కారణం

అమెజాన్. ఈ పేరు వింటూనే సతత హరితారణ్యాలు, అపారమైన జీవవైవిధ్యం, అంతులేని జలవనరులు గుర్తుకొస్తాయి. ప్రపంచానికే ఊపిరితిత్తులుగా అమెజాన్‌కు పేరు. కానీ వాటికిప్పుడు నిలువెల్లా చిల్లులు పడుతున్నాయి. ప్రపంచ నదుల్లోకెల్లా పెద్దదైన అమెజాన్ క్రమంగా కుంచించుకుపోతోంది. దాని ప్రధాన జల వనరులైన అతి పెద్ద ఉపనదులన్నీ కనీవినీ ఎరగనంతగా ఎండిపోతున్నాయి. అమెజాన్ పరీవాహక ప్రాంతాల్లో ప్రధాన దేశమైన బ్రెజిల్‌లో ఈ ధోరణి కొట్టిచ్చినట్టుగా కన్పిస్తోంది. ఈ పరిణామం పర్యావరణవేత్తలనే గాక ప్రపంచవ్యాప్తంగా సైంటిస్టులను కూడా ఎంతగానో కలవరపెడుతోంది...

– సాక్షి, నేషనల్ డెస్క్

ఎండి పగుళ్లిచ్చిన నేల. నీటిచుక్క ఆనవాలు కూడా లేని తీరాల్లో బారులు తీరిన బోట్లు. కొంత కాలంగా బ్రెజిల్‌లోని ప్రధాన నదులన్నింట్లోనూ కన్పిస్తున్న దృశ్యాలివి. ఒకవైపు రికార్డు స్థాయి ఎండలు. మరోవైపు తీవ్ర వర్షాభావ పరిస్థితులు. వీటి దెబ్బకు ఈ సీజన్లో దాదాపుగా ప్రతి నదీ రికార్డు స్థాయిలో కుంచించుకుపోయింది. రాజధాని బ్రెజీలియాతో పాటు పలు ప్రధాన నగరాలు వరుసగా 140 రోజులుగా వాననీటి చుక్కకు కూడా నోచుకోని పరిస్థితి! దేశంలో 60 శాతానికి పైగా వరుసగా రెండో ఏడాది కరువు గుప్పెట్లో చిక్కింది. గతేడాదితో పోలిస్తే పరిస్థితులు పెనం నుంచి పొయ్యిలోకి చందంగా విషమిస్తున్నాయి. ఫలితంగా 1950 తర్వాత అతి పెద్ద కరువుతో బ్రెజిల్ అల్లాడుతోంది. దీన్నిప్పటికే జాతీయ విపత్తుగా ప్రకటించారు. అమెజాన్ వర్షారణ్యాలకు పుట్టిల్లయిన బ్రెజిల్‌లో ఈ అనూహ్య పరిస్థితి సైంటిస్టులను ఆందోళనపరుస్తోంది.

అయ్యో.. రియో...

అమెజాన్ ఉపనదుల్లో అతి పెద్దదైన రియో నెగ్రో అయితే ఎన్నడూ లేనంతగా ఎండిపోయింది. నదిలో నీటిమట్టం కొద్ది నెలలుగా ఏకంగా రోజుకు ఏడంగుళాల చొప్పున తగ్గిపోతూ కలవరపెడుతోంది. దాంతో నలుపు రంగులో నిత్యం అలరించే అపార జలరాశి మాయమై ఏకంగా నదీ గర్భమే బయటపడింది. రియో నిగ్రోలో కలిసే సాలిమెస్ నదిదీ ఇదే దుస్థితి. దాని నీటిమట్టం ఈ నెలలో రికార్డు స్థాయికి పడిపోయింది. ఈ రెండు నదులు కలిసిన మీదట అమెజాన్‌గా రూపొందుతాయి. వీటిలో నిత్యం తిరగాడే రవాణా నౌకలు కొంతకాలంగా నదీగర్భాల్లోని విస్తారమైన ఇసుకలో కూరుకుపోయి కన్పిస్తున్నాయి. సాలిమెస్ తీరాన ఉండే టెఫ్ సరస్సులో కూడా నీళ్లు దాదాపుగా నిండుకున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే ఈ సరస్సు ఊహాతీతంగా చిక్కిపోయిన తీరు పర్యావరణ నిపుణులను కూడా ఆశ్చర్యపరుస్తోంది. గతేడాది రికార్డు ఎండలు, కనీవినీ ఎరగని కరువు దెబ్బకు ఈ సరస్సులో 200కు పైగా డాల్ఫిన్లు మృత్యువాత పడ్డాయి. ఈసారి పరిస్థితి మరింత ఘోరంగా ఉండనుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కొద్ది రోజులుగా కనీసం రోజుకొకటి చొప్పున డాల్ఫిన్లు మరణిస్తున్నాయి. మరో నెలన్నర దాకా ఎండల తీవ్రత ఇలాగే ఉంటుందని, ఫలితంగా బ్రెజిల్ చరిత్రలోనే తొలిసారిగా జల వనరుల్లో అత్యధికం పూర్తిగా ఎండిపోయినా ఆశ్చర్యం లేదని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.



జూన్ 19వ తేదీన నీటితో కళకళలాడుతున్న రియో నెగ్రో నది



సెప్టెంబర్ 25న దాదాపుగా ఎండిపోయి కళావిహీనంగా మారిన వైనం

దారుణ పర్యవసానాలు

బ్రెజిల్‌లో నదులు, సరస్సులు అడుగంటితే పర్యవసానాలు దారుణంగా ఉండనున్నాయి. ఆహారం మొదలుకుని రవాణా దాకా అన్నింటికీ వీటిపైనే ఆధారపడే స్థానికుల పరిస్థితి దయనీయంగా మారుతుందన్నారు అమెజాన్ పర్యావరణ పరిశోధన సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆంధ్రే గుయ్‌మేర్స్. ఇలాంటి పరిస్థితిని తన జీవితకాలంలో ఎన్నడూ చూడలేదని చెప్పుకొచ్చారు. నదీ ప్రవాహాలు దాదాపుగా ఎండిపోతున్న పరిస్థితులు చరిత్రలో బహుశా ఇదే తొలిసారని అభిప్రాయపడ్డారు. మరోవైపు తీవ్రమైన వేడి పరిస్థితులు అమెజాన్ అడవులతో పాటు పొరుగునే ఉన్న ప్రపంచంలోకెల్లా అతి పెద్ద చిత్తడి నేలలైన పంటనల్స్‌లో కూడా కార్చిచ్చులకు కారణంగా మారుతున్నాయి.

కారణమేమిటి?

కరువు పరిస్థితులకు దారి తీసే ఎల్ నినో గతేడాది బ్రెజిల్‌ను అల్లాడించింది.

- ఈ ఏడాది దాని తీవ్రత తగ్గినా దేశవ్యాప్తంగా వాతావరణంలో వేడి పరిస్థితులు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి.
- అట్లాంటిక్ మహాసముద్రంలో ఏర్పడ్డ అసాధారణ వేడి పరిస్థితులు సమస్యను మరింత పెంచుతున్నాయి.
- అమెజాన్ అంతటా విచ్చలవిడిగా కొనసాగుతున్న అడవుల నరికివేత తాలూకు దుష్పరిణామాలు ఇప్పుడు కొట్టొచ్చినట్టుగా కన్పిస్తున్నాయి.
- పచ్చదనం విపరీతంగా తగ్గిపోతుండటంతో ఎండలు పెరుగుతున్నాయి. వానల క్రమం కూడా తీవ్రంగా ప్రభావితమవుతోంది.
- అమెజాన్ బేసిన్‌లో గతేడాది వచ్చిన తీవ్ర కరువుకు వాతావరణ మార్పులే ప్రధాన కారణమని వరల్డ్ వెదర్ అట్రిబ్యూషన్ నెట్‌వర్క్ తేల్చింది.
- బ్రెజిల్‌లో జరుగుతున్నది ప్రపంచవ్యాప్త వాతావరణ మార్పుల తాలూకు స్థానిక ప్రభావమని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.



విషోరడ్స్ క్షిపణి పరీక్ష సక్సెస్

న్యూఢిల్లీ: అతి స్వల్ప శ్రేణి గగనతల క్షిపణి వ్యవస్థ(వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, విషోరడ్స్) పరీక్ష విజయవంతమైందని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీవో)శనివారం ప్రకటించింది. రాజస్తాన్‌లోని పోఖ్రాన్‌లో జరిపిన మూడు పరీక్షలు సక్సెస్ అయ్యాయని వెల్లడించింది. ఒక మనిషి మోసుకెళ్లే ఈ గగనతల రక్షణ వ్యవస్థను డీఆర్‌డీవో పరిశోధనాసంస్థలు, భారతీయ పరిశ్రమల సహకారంతో రీసెర్చ్ సెంటర్ ఇమారత్(ఆర్‌సీఐ) దేశీయంగానే అభివృద్ధి, రూపకల్పన చేసిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వివరించారు. నాలుగోతరం క్షిపణి పరీక్షను విజయవంతం చేసిన శాస్త్రవేత్తలు, నిపుణులను ఆయన అభినందించారు. ఇందులో మినీయేచర్డ్ రియాక్షన్ కంట్రోల్ సిస్టమ్స్(ఆర్‌సీఎస్), ఇంటిగ్రేటెడ్ ఏవియానిక్స్ వంటి విశిష్ట సాంకేతికతలు ఈ క్షిపణి సొంతమని తెలిపారు.

హరియాణాలో కాంగ్రెస్

బీజేపీ హ్యాట్రిక్ కలలు కల్లలే!

ఎగ్జిట్ పోల్స్ ఏకగ్రీవ జోస్యం ● కశ్మీర్లో ఎన్‌సీ–కాంగ్రెస్‌కి మొగ్గు

న్యూఢిల్లీ: హరియాణాలో బీజేపీ హ్యాట్రిక్ కలలకు కాంగ్రెస్ గండి కొట్టడం ఖాయమని ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి. శనివారం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించనుందని ఇండియాటుడే మొదలుకుని పీపుల్స్ పల్స్ దాకా అన్ని పోల్స్ ముక్త కంఠంతో పేర్కొన్నాయి. ఆ పార్టీ అలవోకగా మెజారిటీ మార్కును దాటేస్తుందని జోస్యం చెప్పాయి. ఆప్ సున్నా చుడుతుందని, ప్రాంతీయ పార్టీల్లో ఐఎన్‌ఎల్‌డీ 2 నుంచి 4, జేజేపీ ఒకటి నుంచి రెండు స్థానాలకు పరిమితమవుతాయని పేర్కొన్నాయి. ఇక జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్, కాంగ్రెస్ సంకీర్ణం ఆధిక్యం సాధిస్తుందని తెలిపాయి. ఆ కూటమికి మెజారిటీ రావచ్చని ఇండియాటుడే, పీపుల్స్ పల్స్ పేర్కొనగా అందుకు అతి సమీపానికి వస్తుందని చాలా పోల్స్ అంచనా వేశాయి. బీజేపీకి 20 నుంచి 35 స్థానాల వరకు రావచ్చని పేర్కొన్నాయి. ఎన్‌సీ ఏకైక పెద్ద పార్టీగా అవతరిస్తుందని అభిప్రాయపడ్డాయి. మరో ప్రాంతీయ పార్టీ పీడీపీకి 6 నుంచి గరిష్ఠంగా 18 స్థానాలిచ్చాయి. ఈ అంచనాలను



ఫక్తు టైంపాస్ వ్యవహారంగా ఆ పార్టీ నేత ఒమర్ అబ్దుల్లా కొట్టిపారేశారు. తమకు స్పష్టమైన మెజారిటీ ఖాయమన్నారు. బీజేపీ మాత్రం తామే అతి పెద్ద పార్టీగా అవతరిస్తామని ధీమా వెలిబుచ్చింది. జమ్మూకశ్మీర్‌లో సెప్టెంబర్ 18, 25, అక్టోబర్ 1న మూడు విడతలుగా పోలింగ్ జరిగింది. హరియాణాలో పోలింగ్ ప్రక్రియ శనివారం ఒకే విడతలో ముగిసింది. రెండు రాష్ట్రాల్లోనూ అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడవనున్నాయి.

హరియాణా

(మొత్తం సీట్లు 90, మెజారిటీ మార్కు 46)

ఎగ్జిట్‌పోల్	కాంగ్రెస్	బీజేపీ	ఇతరులు
ఇండియాటుడే-సీవోటర్	50-58	20-28	10-16
దైనిక్ భాస్కర్	44-54	15-29	5-16
రిపబ్లిక్-మార్టైజ్	55-62	18-24	5-14
పీపుల్స్ పల్స్	49-60	20-32	3-11
జిస్ట్-టీఐఎఫ్ రీసెర్చ్	45-53	29-37	4-8
పీమార్క్	56	31	3
ధ్రువ్ రీసెర్చ్	50-64	22-32	3-9
ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్	55	27	8

జమ్మూకశ్మీర్

(మొత్తం సీట్లు (ఐదుగురు నామినేటెడ్ ఎమ్మెల్యేలను మినహాయించి) 90, మెజారిటీ మార్కు 46)

ఎగ్జిట్‌పోల్	ఎన్‌సీ-కాంగ్రెస్	బీజేపీ	పీడీపీ	ఇతరులు
ఇండియాటుడే-సీవోటర్	40-48	27-32	6-12	6-11
దైనిక్ భాస్కర్	35-40	20-25	4-7	12-18
పీపుల్స్ పల్స్	46-50	23-27	7-11	4-6
యాక్సిస్ మై ఇండియా	35-45	24-34	4-6	9-23
రిపబ్లిక్-గులిస్తాన్	31-36	28-30	5-7	8-16
ఎన్డీటీవీ పోల్ ఆఫ్ పోల్స్	43	27	7	13

కశ్మీర్‌లో అప్పుడే ఐదుగురు ఎమ్మెల్యేలు

- నామినేట్ చేసిన లెఫ్టినెంట్ గవర్నర్
- ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే
- మోదీ సర్కారుపై విపక్షాల ధ్వజం

శ్రీనగర్: జమ్మూ కశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు ఇంకా కొలిక్కే రాలేదు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా జరగనే లేదు. అయినా అప్పుడే ఐదుగురు నేతలు నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్యేలుగా ఖరారైపోయారు. కేంద్ర హోం శాఖ సిఫార్సు మేరకు వారిని ఎమ్మెల్యేలుగా నామినేట్ చేస్తూ లెఫ్టినెంట్ గవర్నర్ నిర్ణయం తీసుకున్నారు. జమ్మూ కశ్మీర్‌లో హంగ్ అసెంబ్లీ ఏర్పడవచ్చన్న ఎగ్జిట్ పోల్స్ జోస్యం నేపథ్యంలో తొలి రెండు స్థానాల్లో నిలిచే పార్టీలకు మెజారిటీ సాధనకు వారి ఓట్లు అత్యంత కీలకం కానున్నాయి. దాంతో ఇది బీజేపీకే లాభిస్తుందంటూ విపక్షాలు ఆక్షేపిస్తున్నాయి. ప్రజాస్వామ్యాన్ని మోదీ సర్కారు ఖూనీ చేసిందని కాంగ్రెస్ తదితర పార్టీలు మండిపడుతున్నాయి. ఎన్నికల్లో ప్రజలివ్వబోయే తీర్పుకు గండి కొట్టేందుకే ఈ అడ్డగోలు నిర్ణయం తీసుకుందంటూ తీవ్రంగా తప్పుబడుతున్నాయి. నామినేటెడ్ ఎమ్మెల్యేలతో కలిపి జమ్మూ కశ్మీర్ అసెంబ్లీ బలం 95కు, మెజారిటీ మార్కు 48కి పెరుగుతాయి. ఇలా ఎమ్మెల్యేలను నామినేట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, దీనిపై న్యాయపరంగా పోరాడతామని కాంగ్రెస్ తదితర పక్షాలు అంటున్నాయి.

నస్రల్లా వారసుడూ మృతి?

- బంకర్లో ఉండగా ఇజ్రాయెల్ బాంబుల వర్షం
- అప్పట్నుంచీ జాడ లేని హషీం షఫియుద్దీన్
- ట్రిపోలీపై దాడుల్లో హమాస్ అగ్ర నేత కూడా హతం

జెరుసలేం/బీరూట్/టెహ్రాన్: ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో ఇటీవలే సారథి హసన్ నస్రల్లాతో పాటు పలువురు అగ్ర నేతలను కోల్పోయిన లెబనాన్ మిలిటెంట్ సంస్థ హెజ్‌బొల్లాకు దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. నస్రల్లా స్థానంలో సంస్థ పగ్గాలు చేపట్టిన ఆయన సోదరుడు హషీం షఫియుద్దీన్ కూడా ఇజ్రాయెల్ దాడులకు బలైనట్టు చెబుతున్నారు. దీన్ని అటు హెజ్‌బొల్లా గానీ, ఇటు ఇజ్రాయెల్ గానీ ధ్రువీకరించడం లేదు. అయితే శుక్రవారం బీరుట్ శివార్లలోని దాహియేపై ఇజ్రాయెల్ వైమానిక దళం చేసిన లక్షిత దాడుల అనంతరం ఆయన ఆచూకీ లేకుండా పోయినట్టు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ రాయిటర్స్ తదితర వార్తా సంస్థలు పేర్కొన్నాయి. అక్కడి బంకర్లలో హెజ్‌బొల్లా అగ్ర నేతలతో హషీం సమావేశమై ఉండగా పక్కా సమాచారం మేరకు ఇజ్రాయెల్ భారీగా బాంబుల వర్షం కురిపించిందని తెలిపాయి. నిరంతరాయంగా కొనసాగుతున్న దాడుల వల్ల సహాయక బృందాలేవీ ఆ ప్రాంతానికి చేరలేకపోతున్నట్టు వివరించాయి. ఈ దాడుల్లో హషీం తీవ్రంగా గాయపడ్డట్టు హెజ్‌బొల్లా వర్గాలను ఉటంకిస్తూ వార్తలొస్తున్నాయి. మరోవైపు లెబనాన్‌పై దాడులను శనివారం ఇజ్రాయెల్ మరింత తీవ్రతరం చేసింది. దక్షిణం వైపు నుంచి మొదలుపెట్టిన భూతల దాడులను కొనసాగిస్తూనే ఉత్తరాది నగరం ట్రిపోలీని కూడా వైమానిక దాడులకు లక్ష్యంగా చేసుకుంది. ట్రిపోలీలోని బెద్దావీ పాలస్తీనా శరణార్థి శిబిరంపై జరిగిన బాంబు దాడుల్లో హమాస్ సాయుధ విభాగమైన అల్ ఖసాం బ్రిగేడ్స్ చీఫ్ సయీద్ అతల్లాతో పాటు భార్య, ఇద్దరు కుమార్తెలు కూడా మరణించారు. దీన్ని హమాస్ కూడా ధ్రువీకరించింది. వెస్ట్‌బ్యాంక్‌లోని శరణార్థి శిబిరంపై జరిగిన బాంబు దాడుల్లో చనిపోయిన 18 మందిలో తమ కమాండర్ తుల్కరెమ్ కూడా ఉన్నట్టు పేర్కొంది. దక్షిణాన ఒడైసే నగరాన్ని ఆక్రమించేందుకు ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని హెజ్‌బొల్లా ఆరోపించింది. ఇప్పటిదాకా 2,000 మందికి పైగా సామాన్యులు దాడులకు బలయ్యారని పేర్కొంది.



హషీం

లెబనాన్-సిరియా సరిహద్దుపై బాంబుల వర్షం

లెబనాన్, సిరియాలను కలిపే కీలకమైన మస్నా బార్డర్ క్రాసింగ్‌ను ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు బాంబులతో విరుచుకుపడి నేలమట్టం చేశాయి. దారి పొడవునా ఎక్కడ చూసినా భారీ గోతులే దర్శనమిస్తున్నాయి. దాంతో రెండు దేశాల మధ్య రవాణా, రాకపోకలతో పాటు సర్వం స్తంభించిపోయింది. దాంతో దాడుల నుంచి తప్పించుకునేందుకు పొట్ట చేతపట్టుకుని సిరియాకు వెళ్తున్న లక్షలాది మంది లెబనీస్ పౌరులు సరిహద్దుల వద్దే పడిగాపులు కాస్తున్నారు. ఈ క్రాసింగ్ గుండా గత 10 రోజుల్లో కనీసం మూడున్నర లక్షల మంది సిరియాకు తరలినట్టు సమాచారం. ఇక్కడి రెండు మైళ్ల పొడవైన సొరంగం గుండా ఇరాన్ నుంచి హెజ్‌బొల్లాకు భారీగా ఆయుధాలు అందుతున్నాయని ఇజ్రాయెల్ చెబుతోంది. దీనికి అడ్డుకట్ట వేసేందుకే దాడులు చేసినట్టు వివరించింది.

ఇరాన్ అణు స్థావరాలపై దాడికే ఇజ్రాయెల్ మొగ్గు?

తనపై వందలాది క్షిపణులతో విరుచుకుపడ్డ ఇరాన్‌పై ఇజ్రాయెల్ ఎప్పుడు, ఎలా దాడి చేయనుందన్నది ఇంకా సస్పెన్స్‌గానే ఉంది. దీనిపై తమకు ఎలాంటి సమాచారమూ లేదని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ చెప్పారు. ఇరాన్‌లోని అణు స్థావరాలపై మాత్రం దాడులను సమర్థించబోమని ఆయన స్పష్టం చేయడం తెలిసిందే. కానీ వాటినే లక్ష్యంగా చేసుకోవాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పట్టుదలగా ఉన్నట్టు చెబుతున్నారు. అంతేగాక ఇరాన్ చమురు క్షేత్రాలపైనా బాంబుల వర్షం కురిపించే అంశాన్ని ఆయన తీవ్రంగా పరిశీలిస్తున్నట్టు చెబుతున్నారు. అదే జరిగితే పశ్చిమాసియాలోని దేశాలన్నీ తీవ్రంగా ప్రభావితమవుతాయని, యుద్ధం ఊహాతీతంగా విస్తరిస్తుందని ఆందోళన వ్యక్తమవుతోంది.

గాంధేయవాదిగా మారా!

ఉపా ట్రిబ్యునల్‌కు యాసిన్ మాలిక్ అఫిడవిట్



న్యూఢిల్లీ: 1994 నుంచి సాయుధ పోరాటాన్ని వదిలి, అహింసా విధానాన్ని అనుసరిస్తున్నట్లు వేర్పాటువాద జమ్మూకశ్మీర్ లిబరేషన్ ఫ్రంట్-యాసిన్(జేకేఎల్ఎఫ్-వై) నేత యాసిన్ మాలిక్ పేర్కొన్నారు. గాంధేయ మార్గంలో నిరసన తెలుపుతున్నట్లు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నివారణ చట్టం(ఉపా) ట్రిబ్యునల్‌కు సమర్పించిన అఫిడవిట్‌లో వివరించారు. యాసిన్ మాలిక్ సారథ్యంలోని జేకేఎల్ఎఫ్-వై 1990ల్లో కశ్మీర్ లోయలో సాయుధ పోరాటం సాగించింది. దీంతో, జేకేఎల్ఎఫ్-వైపై కేంద్రం నిషేధం విధించింది. ఈ నిషేధంపై సమీక్షించాలని కోరుతూ తాజాగా ప్రత్యేక ట్రిబ్యునల్‌లో ఈ మేరకు అఫిడవిట్ వేశారు. హింసను విడనాడి, శాంతియుత మార్గంలో సమైక్య, స్వతంత్ర కశ్మీర్ కోసం పోరాడాలని నిర్ణయించుకున్నానన్నారు. కాల్పుల విరమణ ప్రకటిస్తే కేసులను ఎత్తివేస్తామంటూ 1990ల్లో ఉన్నతాధికారులు తనకు హామీ కూడా ఇచ్చారని పేర్కొన్నారు. 1990లో శ్రీనగర్‌లో నలుగురు వైమానిక దళ సిబ్బందిని కాల్చి చంపిన కేసులో ప్రధాన ముద్దాయిగా ఉన్న యాసిన్ మాలిక్ ప్రస్తుతం తీహార్ జైలులో యావజ్జీవ కారాగారం అనుభవిస్తున్నారు.

బీజేపీతో ఎన్నికల అనంతరం పొత్తు ప్రశ్నే లేదు

ఎన్‌సీ చీఫ్ ఫరూక్ అబ్దుల్లా స్పష్టీకరణ



శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ఎన్నికల అనంతరం ప్రభుత్వం ఏర్పాటు కోసం బీజేపీతో పొత్తుపెట్టుకునే అవకాశాలను నేషనల్ కాన్ఫరెన్స్(ఎన్‌సీ)చీఫ్ ఫరూక్ అబ్దుల్లా కొట్టిపారేశారు. 'బీజేపీతో కలిసి నడువం. మా కూటమికి పడిన ఓట్లన్నీ బీజేపీకి వ్యతిరేకంగా పడినట్లే. ముస్లింలను బీజేపీ అనేక ఇబ్బందులకు గురిచేసింది. వాళ్ల దుకాణాలు, మసీదులు, బడులు, ఇళ్లను బుల్డోజర్లతో కూల్చేసింది. అలాంటి వాళ్లతో కలుస్తామని మీరెలా అనుకుంటారు? ముస్లింల కోసం బీజేపీ ఒక్క హామీ కూడా ఇవ్వలేదు. కేంద్ర మంత్రివర్గంలో ఒక్క ముస్లిం కూడా లేరు' అని అబ్దుల్లా మండిపడ్డారు. 'ముస్లింలు బీజేపీకి ఓటేస్తారని అనుకోను. అధికారంలోకి వస్తామనుకుంటే ఆ పార్టీ భ్రమల్లో ఉన్నట్లే లెక్క' అని వ్యాఖ్యానించారు. ప్రభుత్వం ఏర్పాటు కోసం ఇండియా కూటమి పార్టీలతో మాత్రమే సంప్రదింపులు జరుపుతామని కుండబద్దలు కొట్టారు. ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు బీజేపీతో ఎన్‌సీ తెరవెనుక మంతనాలు జరుపుతోందంటూ వస్తున్న వార్తలపై ఫరూక్ అబ్దుల్లా ఈ మేరకు వివరణిచ్చారు. ఎగ్జిట్ పోల్స్‌పై తనకు నమ్మకం లేదన్నారు.

జూడాల ఆమరణ దీక్ష ప్రారంభం



కోల్‌కతా: డిమాండ్లను 24 గంటల్లోగా పరిష్కరించాలంటూ పశ్చిమబెంగాల్ ప్రభుత్వాన్ని హెచ్చరించిన జూనియర్ డాక్టర్లు ప్రకటించిన విధంగానే శనివారం ఆమరణ దీక్షకు పూనుకున్నారు. ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించలేదని వారు తెలిపారు. పారదర్శకత కోసం తమ సహచరులు ఆరుగురు కూర్చునే దీక్షా శిబిరం వేదిక వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. హామీ ఇచ్చిన విధంగానే విధులకు హాజరవుతామని, అయితే అన్ని రకాల ఆహార పదార్థాలను తీసుకోబోమని చెప్పారు. ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో ట్రెయినీ వైద్యురాలి హత్యాచార ఘటన నేపథ్యంలో వైద్యులు ఆందోళన సాగిస్తుండటం తెలిసిందే.

శబరిమల దర్శనానికి ఇక ఆన్‌లైన్ బుకింగే

తిరువనంతపురం: కేరళలోని ప్రఖ్యాత శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో దర్శనాలకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ఏడాది అవకాశం కల్పించనున్నారు. వార్షిక మండల-మకరవిలక్కు యాత్రకు గడువు దగ్గర పడుతుండగా ముఖ్యమంత్రి కార్యాలయం(సీఎంవో) శనివారం ఈ మేరకు ప్రకటించింది. రోజుకు గరిష్ఠంగా 80 వేల మంది మాత్రమే స్వామి దర్శనానికి అనుమతిస్తామని తెలిపింది. వర్చువల్ క్యూ బుకింగ్ సమయంలోనే భక్తులు ప్రయాణ మార్గాన్ని కూడా ఎంపిక చేసుకోవచ్చు. తీర్థయాత్రకు జరుగుతున్న ఏర్పాట్లపై సీఎం విజయన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయాలు తీసుకున్నారని సీఎంవో వివరించింది. ఈసారి భారీ రద్దీని నియంత్రించే లక్ష్యంతోనే ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.

కాంగ్రెస్ వద్ద డ్రగ్స్ డబ్బు

- ఆ సొమ్ముతో ఎన్నికల్లో గెలిచేందుకు కుట్రలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మండిపాటు

వాషిం/థానే: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. ఆ పార్టీని అర్బన్ నక్సలైట్ల ముఠా నడిపిస్తోందని ఆరోపించారు. ప్రమాదకరమైన కాంగ్రెస్ ఎజెండాను ఓడించడానికి ప్రజలంతా ఏకం కావాలని పిలుపునిచ్చారు. పేదలను లూటీ చేయడం, స్వార్థ రాజకీయాల కోసం వారి సంక్షేమాన్ని పక్కనపెట్టడం కాంగ్రెస్‌కు అలవాటేనని మండిపడ్డారు. పేదలను ఎప్పటికీ పేదలుగా ఎలా ఉంచాలో ఆ పార్టీకి బాగా తెలుసని అన్నారు. ప్రజలంతా ఒక్కటైతే దేశాన్ని ముక్కలు చేయాలన్న ఎజెండా ముందుకు సాగదని కాంగ్రెస్ భయపడుతోందని చెప్పారు. అధికారం కోసం దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రధాని మోదీ శనివారం మహారాష్ట్రలో పర్యటించారు. వాషిం జిల్లాలో బహిరంగ సభలో పాల్గొన్నారు. పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. పీఎం–కిసాన్ సమ్మాన్ నిధి 18వ విడత సొమ్ము విడుదల చేశారు. 9.5 కోట్ల మంది రైతుల ఖాతాల్లోకి దాదాపు రూ.20,000 కోట్లు బదిలీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... మన దేశాన్ని ద్వేషించేవారితో కాంగ్రెస్ సన్నిహితంగా మెలుగుతోందని ధ్వజమెత్తారు. ఇటీవల ఢిల్లీలో రూ.వేల కోట్ల విలువైన మాదక ద్రవ్యాలు పోలీసులు స్వాధీనం చేసుకున్నారని, వీటిని వెనుక కాంగ్రెస్ నాయకుడొకరు కీలకంగా ఉన్నట్లు అనుమానాలు ఉన్నాయని తెలిపారు. యువతకు డ్రగ్స్ అలవాటు చేసి, ఆ డబ్బుతో ఎన్నికల్లో నెగ్గాలన్నదే కాంగ్రెస్ కుట్ర అని దుయ్యబట్టారు.

బంజారాలపై కాంగ్రెస్‌కు చిన్నచూపు

కాంగ్రెస్ పార్టీది మొదటినుంచీ విదేశీ ఆలోచన ధోరణేనని ప్రధాని నరేంద్ర మోదీ ఆక్షేపించారు. బ్రిటిష్ పాలన తరహాలో కాంగ్రెస్ కుటుంబం దేశంలో దళితులు, గిరిజనులు, వెనుకబడిన వర్గాలను ఏనాడూ సమానంగా చూడలేదన్నారు. కేవలం ఒక్క కుటుంబమే దేశాన్ని పరిపాలించాలన్నది కాంగ్రెస్ ఉద్దేశమని విమర్శించారు. బ్రిటిష్ పాలనలో బంజారా వర్గం ప్రజలు నిర్లక్ష్యానికి గురయ్యారని, దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక కాంగ్రెస్ పాలనలోనూ పరిస్థితి ఏమాత్రం మారలేదన్నారు. బంజారాలంటే కాంగ్రెస్‌కు ఎప్పటికీ చిన్నచూపేనని విమర్శించారు. పంట రుణాలు రద్దు చేస్తామంటూ కాంగ్రెస్ ఇస్తున్న హామీలు నమ్మి మోసపోవద్దని మహారాష్ట్ర రైతులను కోరారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న తెలంగాణలో పంట రుణాల మాఫీ కోసం ప్రజలు ఇప్పటికీ ఎదురు చూస్తున్నారని చెప్పారు.




శనివారం వాషింలో బంజారా విరాసత్ మ్యూజియం ప్రారంభం సందర్భంగా ఢంకా మోగిస్తున్న ప్రధాని మోదీ

హరియాణాలో 61% పైగా పోలింగ్

చండీగఢ్: హరియాణా అసెంబ్లీకి శనివారం జరిగిన పోలింగ్‌లో సాయంత్రం 5 గంటల సమయానికి 61%పైగా ఓటింగ్ నమోదైందని ఈసీ తెలిపింది. సాయంత్రం 6 గంటల సమయంలో కూడా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల క్యూలు కనిపిస్తున్నాయని, ఓటింగ్ శాతం పెరగనుందని పేర్కొంది. అత్యధికంగా నుహ్‌లో 68.28%, యమునానగర్‌లో 67.93% పల్వాల్‌లో 67.69%, జింద్‌లో 66.02%, సిర్సాలో 65.37% నమోదు కాగా, గురుగ్రామ్‌లో 49.92% మాత్రమే నమోదైనట్లు తెలిపింది. పోలింగ్ సమయంలో నుహ్, హిసార్, పానిపట్ జిల్లాల్లో చిన్నపాటి ఘర్షణలు జరిగినట్లు ఈసీ తెలిపింది. కేంద్ర మంత్రి, మాజీ సీఎం ఖట్టర్ కర్నాల్‌లో ఓటేశారు. డబుల్ ఒలింపిక్ పతక విజేత మనూ భాకర్ ఝజ్జర్ జిల్లా గోరియా గ్రామంలో తల్లిదండ్రులతో కలిసి వచ్చి మొదటిసారిగా ఓటు హక్కు వినియోగించుకున్నారు. బీజేపీకి చెందిన కురుక్షేత్ర ఎంపీ నవీన్ జిందాల్ గుర్రంపై వచ్చి ఓటేశారు. జులానా నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న వినేశ్ ఫొగాట్ చర్ఖి దాద్రి జిల్లా బలాలిలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఓటేయని గ్రామస్తులు

చర్ఖి దాద్రి జిల్లాలో రామల్వాస్ గ్రామస్తులు శనివారం పోలింగ్‌ను బహిష్కరించారు. గ్రామ పరిసరాల్లో కొనసాగే గనుల అక్రమ తవ్వకాలతో తమ జల వనరులు అడుగంటాయని, పర్యావరణానికి హాని కలుగుతోందని ఆరోపిస్తున్నారు. తవ్వకాలను అడ్డుకోవాలనే డిమాండ్‌తో వీరు ఓటేసేందుకు వెళ్లలేదు. ఓటర్లు ఎవరూ రాకపోయేసరికి గ్రామ పోలింగ్ బూత్‌లో సిబ్బంది అంతా సాయంత్రం వరకు ఖాళీగానే కూర్చున్నారు. అదే సమయంలో గ్రామస్తులు హుక్కా పీలుస్తూ, పేకాట ఆడుతూ సరదాగా కాలక్షేపం చేశారు.



నేను చూసుకుంటా!

- సిట్ విచారణకు వచ్చినప్పుడు అంతా ఒకటే మాట చెప్పాలి
- ఆ మేరకు అందరికీ ట్రైనింగ్ ఇవ్వండి
- 'సిట్'లో రాష్ట్రం తరఫున మనకు అనుకూలమైన వారినే నియమిస్తా
- అంతా వారు చూసుకుంటారు
- టీటీడీ అధికారులతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు


టీటీడీ అధికారులతో మాట్లాడుతున్న చంద్రబాబు

సాక్షి ప్రతినిధి, తిరుపతి/తిరుమల: తిరుమల లడ్డూ తయారీలో జంతువుల కొవ్వులు కలిశాయంటూ 'కొవ్వు ప్రకటన' చేసిన ఏపీ సీఎం చంద్రబాబుకు సుప్రీంకోర్టు షాకివ్వడంతో ఆయన వ్యూహం మార్చారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్‌ను పక్కనపెట్టిన అత్యున్నత న్యాయస్థానం సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో ఐదుగురు సభ్యుల బృందానికి విచారణ బాధ్యతలు అప్పగించిన సంగతి తెలిసిందే. ఈ బృందంలో సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ఇద్దరు, కేంద్ర ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ నుంచి ఒకరు ఉంటారని సుప్రీంకోర్టు పేర్కొంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు కొత్త వ్యూహానికి తెరతీశారు. ఇందులో భాగంగా శుక్రవారం తిరుమలలో స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం శనివారం టీటీడీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. 'తిరుమల లడ్డూ కోసం వినియోగించిన నెయ్యిపై మన స్టాండ్ ఏమిటో మీకు తెలుసు కదా. సీబీఐ ఆధ్వర్యంలో ఏర్పాటైన సిట్ బృందం విచారణకు వస్తే అంతా ఒకటే మాట మీద ఉండాలి. ఎవరూ నా మాటకు వ్యతిరేకంగా మాట్లాడొద్దు. అందరికీ ఈ మేరకు ట్రైనింగ్ ఇవ్వండి. ఆ బృందంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున మనకు అనుకూలమైనవారే ఉంటారు. ఆ ఇద్దరు అన్నీ చూసుకుంటారు' అని ముఖ్య అధికారులకు దిశానిర్దేశం చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ మేరకు సీఎం చంద్రబాబు తిరుమల పద్మావతి అతిథిగృహంలో ఐదుగురు ముఖ్య అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశం కారణంగానే షెడ్యూల్‌లో మార్పులు..

వాస్తవానికి శనివారం ఉదయం 7.35 గంటలకు వకుళమాత వంటశాల ప్రారంభం తర్వాత సీఎం చంద్రబాబు రేణిగుంట విమానాశ్రయానికి వెళ్లాల్సి ఉంది. అయితే సీబీఐ నేతృత్వంలో ఏర్పాటు కానున్న సిట్ బృందం తిరుమలకు వచ్చి విచారణ చేపట్టనున్న నేపథ్యంలో ఆయన టీటీడీ ముఖ్య అధికారులతో సమావేశం నిర్వహించారని చెబుతున్నారు. టీటీడీ అధికారులు, మార్కెటింగ్ సిబ్బందిని సిట్ ఏమడుగుతుంది? ఏం సమాధానం చెప్పాలి? ఎలా స్పందించాలి? అనే విషయాలపై సీఎం చంద్రబాబు ముఖ్య అధికారులకు సూచనలు, సలహాలు ఇచ్చినట్లు సమాచారం. సీఎం ఆదేశాల మేరకు టీటీడీ ఉన్నతాధికారులు సిబ్బందికి కూడా దిశానిర్దేశం చేస్తారని తెలుస్తోంది.

డిస్కంలను గాడిన పెట్టేందుకే జరిమానాలు

తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ టి.శ్రీరంగారావు

సకాలంలో ఏఆర్ఆర్, టారిఫ్ ప్రతిపాదనలు దాఖలు చేయట్లేదని విమర్శ



సాక్షి, హైదరాబాద్: రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లకు సకాలంలో వార్షిక ఆదాయ అవసరాల నివేదిక (ఏఆర్ఆర్), టారిఫ్ పిటిషన్లు దాఖలు చేయడం లేదని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి (టీజీఈఆర్సీ) చైర్మన్ టి.శ్రీరంగారావు విమర్శించారు. డిస్కంలను దారిలో పెట్టడానికే జరిమానాల విధానం అమల్లోకి తెచ్చామని చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన ఈఆర్సీ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుస్థిర ఆర్థిక, సామాజికాభివృద్ధికి ఇంధన రంగం పాత్ర కీలకమన్నారు. కేవలం టారిఫ్‌ను నిర్ణయించడమే ఈఆర్సీ బాధ్యత కాదని... వినియోగదారులందరికీ సరసమైన ధరలో విద్యుత్‌ను అందించడం, నాణ్యమైన విద్యుత్ అందేలా చూడటం కూడా తమ బాధ్యతని పేర్కొన్నారు. డిస్కంల పనితీరును మెరుగుపరచడంతో పాటు వాటిలో ఉన్న లోపాలను సరిచేస్తున్నామన్నారు. విద్యుత్ సంస్థలు దాఖలు చేసిన అన్ని పిటిషన్లపై సూచనలు, అభిప్రాయాలు తెలియజేయడానికి ఈనెల 11 దాకా గడువిచ్చామని, పిటిషన్లపై అధ్యయనం చేసి అభిప్రాయాలు తెలియజేయాలని కోరారు. ఏఆర్ఆర్‌తోపాటు పిటిషన్లపై ఈ నెల 21–25 దాకా బహిరంగ విచారణలు నిర్వహిస్తామన్నారు.

టారిఫ్ అమలును వాయిదా వేయాలి: పరిశ్రమల ప్రతినిధులు

డిస్కంలు ఏఆర్ఆర్, టారిఫ్ ప్రతిపాదనలను ఆలస్యంగా దాఖలు చేసినందున కొత్త టారిఫ్ అమలుకు ఐదు నెలలే గడువు ఉందని... వాటిని విచారణకు స్వీకరించరాదని ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ప్రతినిధులు కోరారు. ఏఆర్ఆర్‌పై అభ్యంతరాలు తెలపడానికి గడువు పెంచాలని మరికొందరు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగులపై పనిభారం తగ్గించడానికి తగిన నిర్ణయం తీసుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు సూచించగా స్థిర చార్జీలు పెంచాలనే నిర్ణయాన్ని అమలు చేయరాదని పరిశ్రమల ప్రతినిధులు కోరారు.

జీఎస్టీ పరిధిలో లేము.. రూపాయి పన్ను ఎగ్గొట్టలేము

- వైన్ షాపుల నుంచి పన్ను వసూలు చేశాకే సరుకు ఇస్తాం
- ఆ సొమ్మును ప్రభుత్వానికి చెల్లిస్తాం.. ఈ వెసులుబాటు వ్యాట్ చట్టం కల్పించింది
- రూ. 400 కోట్ల పన్ను ఎగవేత ఆరోపణలపై జీఎస్టీ విభాగానికి ఎక్సైజ్ శాఖ సమాధానం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ బ్రేవరేజెస్ కార్పొరేషన్ (టీజీబీసీఎల్) పరిధిలో ఎలాంటి పన్ను ఎగవేతకు ఆస్కారం లేదని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది. తాము ఒక్క రూపాయి కూడా నగదు లావాదేవీలు నిర్వహించట్లేదని.. మద్యం వ్యాపారుల నుంచి నేరుగా ఆర్థిక శాఖ ఖాతాలోకి నగదు జమ చేస్తున్నామని తెలిపింది. ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ పరిధిలో పన్ను ఎగవేతకు ఆస్కారం లేదని తేల్చిచెప్పింది. ఈ మేరకు రూ. 400 కోట్ల పన్ను ఎగవేతకు సంబంధించిన వివరాలను పంపాలని వస్తు సేవల పన్ను (జీఎస్టీ) శాఖ రాసిన లేఖకు ఇటీవల ఎక్సైజ్ యంత్రాంగం సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మద్యం వ్యాపారం జీఎస్టీ పరిధిలో లేదని... ఈ వ్యాపార లావాదేవీలపై విలువ ఆధారిత పన్ను (వ్యాట్)నే వసూలు చేస్తామని జీఎస్టీ శాఖకు పంపిన సమాధానంలో పేర్కొన్నట్లు ఎక్సైజ్ వర్గాలు చెప్పాయి. అలా వసూలు చేయడంలో లేదా మద్యం అమ్మకాలకు సంబంధించిన పన్నును ప్రభుత్వానికి చెల్లించడంలో ఒక్క రూపాయి కూడా ఎగ్గొట్టలేమని స్పష్టం చేసినట్లు చెబుతున్నాయి.

అన్ని వ్యాపారాల్లా కాదు..

జీఎస్టీ వసూలుకు సంబంధించి అన్ని వ్యాపారాల్లాగా మద్యం అమ్మకాలు ఉండవని ఎక్సైజ్ శాఖ తన సమాధానంలో పేర్కొన్నట్లు తెలిసింది. మద్యం తయారీదారులు సరఫరా చేసిన మద్యాన్ని బ్రూవరేజస్ కార్పొరేషన్ ద్వారా వైన్ షాపులకు అమ్ముతామని.. అలా విక్రయించే క్రమంలోనే రిటైలర్ల (వైన్‌షాప్స్) నుంచి మార్కెట్లో మద్యం అమ్మకపు రేటుకు పన్ను తీసుకుంటామని తెలియజేసింది. ఆ పన్ను పోను మద్యం అమ్మకాలపై వైన్ షాపు నిర్వాహకులకు కేవలం కమిషన్ ఇస్తామని... మార్కెట్లో మద్యం అమ్మే ధరపై జీఎస్టీ చెల్లించాలన్న వాదన సమంజసం కాదని వెల్లడించింది. ఈ మేరకు వైన్ షాపుల నుంచి పన్ను వసూలు చేసుకొని ప్రభుత్వానికి బ్రూవరేజస్ కార్పొరేషన్ చెల్లించే వెసులుబాటు వ్యాట్ చట్టం ద్వారా ఉందని తెలియజేసింది. తద్వారా కార్పొరేషన్ పన్ను ఎగవేసిందన్న వాదనలో వాస్తవం లేదని, నగదు లావాదేవీలే నిర్వహించని ప్రభుత్వ సంస్థ.. ప్రభుత్వానికి పన్ను ఎగవేసే వీలుండదని తెలిపింది.

తమకూ వివరాలు ఇవ్వాలన్న సీజీఎస్టీ..

బ్రేవరేజెస్ కార్పొరేషన్ సహా 72 కంపెనీలు రూ. 1,400 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడ్డాయని ఆరోపిస్తూ జీఎస్టీ శాఖ జూలైలో కేసులు నమోదు చేసింది. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పైనా కేసు పెట్టింది. మరోవైపు ఈ వ్యవహారానికి సంబంధించిన వివరాలను తమకు కూడా పంపాలని కేంద్ర వస్తు సేవల పన్ను (సీజీఎస్టీ) విభాగం ఇటీవల రాష్ట్ర జీఎస్టీ శాఖకు లేఖ రాసినట్లు తెలిసింది. అందులో తమకు కూడా రూ. 700 కోట్ల వాటా వస్తుందని ఆ లేఖలో పేర్కొన్నట్లు సమాచారం.

మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ కొత్త షోరూం ప్రారంభం


మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను ప్రారంభిస్తున్న మేయర్ అమర్ సింగ్

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వరంగల్ ప్రధాన రహదారి 13వ డివిజన్‌లో శనివారం కొత్తగా ఏర్పాటు చేసిన రాష్ట్రంలోని 22వ మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూంను పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్‌లు ప్రారంభించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ బీ బ్లాక్ అధ్యక్షుడు మేముల మహేశ్‌గౌడ్, స్థానిక కార్పొరేటర్ టి.ప్రసన్నలక్ష్మి, శ్రీధర్‌రెడ్డి, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు తుంగతుర్తి రవిలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మలబార్ గ్రూప్ చైర్మన్ ఎంపీ అహ్మద్ ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో మలబార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీటీడీ అన్న ప్రసాదంలో జెర్రి!

యాత్రి సముదాయం 2లో ఆందోళనకు దిగిన భక్తులు

నచ్చజెప్పే ప్రయత్నం చేసిన టీటీడీ


టీటీడీ అన్న ప్రసాదంలో జెర్రి

తిరుమల: టీటీడీ అందించే అన్నప్రసాదాన్ని పరమపవిత్రంగా భావిస్తారు భక్తులు. తినే ప్రతి ముద్దా స్వామి వారిని తలచుకుని ఆనందంగా స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తారు. అలాంటి శ్రీవారి అన్నప్రసాదంలో శనివారం జెర్రి ప్రత్యక్షం అవడంతో భక్తులు అవాక్కయ్యారు. తిరుమల లోని యాత్రి సముదాయం 2లో బసచేసే భక్తులకు టీటీడీ నిత్యం అన్నప్రసాదాలను పంపిణీ చేస్తుంది. నాణ్యమైన అన్నప్రసాదం అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని టీటీడీ ఈవో శ్యామలరావు అనేకసార్లు తెలిపారు. అయితే సీఎం చంద్రబాబు ప్రారంభించిన అధునాతన వంటశాలలో తయారు చేసిన పెరుగన్నంలో శనివారం జెర్రి ప్రత్యక్షం అయింది. జెర్రిని చూసిన భక్తుడు ఒక్క సారిగా అవాక్కయ్యాడు. తాను పీఏసీ–2లో తిన్నదానికి సాక్ష్యంగా వీడియోను సైతం చిత్రీ కరించారు. వివరాల్లోకి వెళితే.. శనివారం వరంగల్‌కు చెందిన చందు అనే భక్తుడు మిత్ర బృందంతో తిరుమలకు వచ్చాడు. తన మిత్రు లతో సహా మాధవం వసతి సము దాయంలో టీటీడీ అందిస్తున్న అన్నప్రసాదంలో శనివా రం మధ్యా హ్నం భోజనం చేసేందుకు వెళ్లా రు. సాంబార్ అన్నం తిన్న వెంటనే పెరుగు అన్నం వడ్డించారు. పెరుగన్నం తింటున్న సమయంలో ఆకులో జెర్రి ప్రత్యక్షం కావడంతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ప్రశ్నిస్తే సిబ్బంది దురుసుగా సమాధానం చెప్పడంతో భక్తులు అక్కడ నుంచి బయటకు వచ్చి మీడియాను ఆశ్రయించారు. అనంతరం చందు మీడియాతో మాట్లా డుతూ టీటీడీ భక్తులకు పంపిణీ చేసే అన్న ప్రసాదంలో జెర్రి కనపడడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం మారింది.. మంచి భోజ నం అందిస్తున్నామని ప్రచారం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది నిర్లక్ష్యంగా సమాధా నం చెబుతున్నారు. టీటీడీ అధికారులు వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అన్న ప్రసాదంలో జెర్రి పడిందన్నది దుష్ప్రచారం

మాధవ నిలయంలోని అన్నప్రసాదంలో తాము తిన్న అన్నప్రసాదంలో జెర్రి కనబడిందని ఒక భక్తుడు చేసిన ఆరోపణలు వాస్తవ దూరం అని టీటీడీ ఓ ప్రకటన విడుదల చేసింది. పెరుగు అన్నాన్ని కలపాలంటే ముందుగా వేడి చేసిన అన్నాన్ని బాగా కలియపెట్టి తరువాత పెరుగు కలుపుతారనీ, అటువంటప్పుడు ఏమాత్రం రూపు చెదరకుండా జెర్రి ఉండడం సాధ్యం కాదని, ఇది పూర్తిగా కావా లని చేసిన చర్యగా భావించాలని టీటీడీ పేర్కొంది.

కోర్టుకు హాజరై వెళ్తూ మళ్లీ చోరీ

ముగ్గురు మహిళల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు



దొంగతనానికి యత్నించిన మహిళల సీసీ పుటేజీ చిత్రం

మంచిర్యాలక్రైం: వివిధ దొంగతనాల కేసులో కోర్టులో హాజరయ్యేందుకు వచ్చి తిరిగివెళ్తూ మరోసారి చోరీకి పాల్పడి పోలీసులకు పట్టుబడ్డారు. మంచిర్యాల జిల్లాలో జరిగిన ఈ ఘటన వివరాలిలా ఉన్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలం ఇస్పెట్ గ్రామానికి చెందిన మాసు అన్నపూర్ణ, రాధ, శనిగరం పూలమ్మ అనే ముగ్గురు మహిళలు గతంలో వరంగల్‌లోని మట్టెవాడ, బెల్లంపల్లి వన్‌టౌన్, జమ్మికుంట పోలీసుస్టేషన్ల పరిధిలో దొంగతనాలకు పాల్పడి జైలుకి వెళ్లారు. బెల్లంపల్లి వన్‌టౌన్ పరిధిలో జరిగిన దొంగతనం కేసులో గత నెల 30న మంచిర్యాల జిల్లా కోర్టుకు హాజరయ్యారు. తిరిగి వెళ్తూ మంచిర్యాలలోని శ్రీవైష్ణవి జువెల్లరీ షాపులో ఆభరణాలు కొనుగోలుదారులుగా వెళ్లారు. అక్కడ వెండిపట్టీలు చూస్తూ రూ.45వేల విలువైన పది జతలు దొంగిలించారు. యజమాని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టి మహిళలు దొంగతనానికి పాల్పడినట్లుగా సీసీపుటేజీ ఆధారంగా గుర్తించారు. ప్రత్యేక బృందంతో ఇస్పెట్ గ్రామానికి వెళ్లి ముగ్గురిని అదుపులోకి తీసుకుని పట్టీలను రికవరీ చేశారు. ఈ మేరకు ఈ ముగ్గురిని రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు మీడియాకు వెల్లడించారు.



ఇంకా వన్‌వేలోనే రాకపోకలు

తెలంగాణ, ఏపీ సరిహద్దులో ఆగస్టు 31న తెగిన వంతెన

నెల రోజులు దాటినా ప్రారంభంకాని మరమ్మతు పనులు

కోదాడ రూరల్: హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారిపై తెలంగాణ–ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దులోని కోదాడ మండలం రామాపురం క్రాస్‌రోడ్ వద్ద ఇటీవల వర్షాల కారణంగా కోతకు గురైన వంతెన ఇప్పటికీ మరమ్మతుకు నోచుకోలేదు. దీంతో వాహనాలు ఇంకా వన్‌వేలోనే రాకపోకలు సాగిస్తున్నాయి. ఆగస్టు 31వ తేదీ రాత్రి కురిసిన భారీ వర్షాలు, వరదలకు పాలేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఆ వంతెన ఏపీలోని జగ్గయ్యపేట మండలం గరికపాడు వైపు దాదాపుగా 15 మీటర్ల మేర కోతకు గురైంది. దీంతో ఆ సమయంలో రెండు రోజుల పాటు రాకపోకలను నిలిపివేశారు. ఆ తర్వాత నుంచి ఇప్పటివరకు ఒక వైపు నుంచే వాహనాలు రాకపోకలు కొనసాగిస్తున్నాయి. రామాపురం క్రాస్‌రోడ్ నుంచి గరికపాడు చెక్‌పోస్టు వరకు వాహనాలు ఎదురెదురుగా ఒకే రోడ్డులో ప్రయాణించి.. వంతెన దాటిన తర్వాత విడివిడిగా రెండు వైపుల నుంచి వెళ్తున్నాయి. ఈ మార్గంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. అత్యంత రద్దీగా ఉండే ఈ మార్గంలో వంతెన తెగి నెలరోజులు గడిచినప్పటికీ జాతీయ రహదారి అధికారులు ఇంకా పనులు ప్రారంభించలేదు. పగటిపూట ఒకే మార్గంలో వెళ్తున్నప్పుడు ఇబ్బంది అనిపించడం లేదు కానీ రాత్రి సమయంలో ఎదురెదురుగా వస్తున్న వాహనాలతో ఆందోళన చెందాల్సి వస్తుందని వాహనదారులు అంటున్నారు.

బీఎస్సీ నర్సింగ్ అడ్మిషన్ కౌన్సెలింగ్ నోటిఫికేషన్ విడుదల

6 నుంచి 14వ తేదీ వరకు ఆన్‌లైన్ దరఖాస్తుకు అవకాశం

సాక్షి, హైదరాబాద్: బీఎస్సీ నర్సింగ్ కోర్సు మొదటి ఏడాది ప్రవేశాలకు కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం శనివారం నోటిఫికేషన్ విడుదల చేసింది. టీజీఈఏపీసెట్–2024లో అర్హత సాధించిన విద్యార్థులు నాలుగేళ్ల బీఎస్సీ నర్సింగ్ కోర్సులో ప్రవేశాలు పొందవచ్చు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆన్‌లైన్ పద్ధతిలో ఈ నెల 6వ తేదీ ఉదయం 9 గంటల నుంచి 14వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటు ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాలని వర్సిటీ అధికారులు స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు యూనివర్సిటీ వెబ్‌సైట్‌లో చూడాలని సూచించారు.

నీట్ కౌన్సెలింగ్‌లో ఈడబ్ల్యూఎస్ ఎందుకు అమలు చేయడం లేదు?

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

సాక్షి, హైదరాబాద్: వైద్య విద్యా కోర్సులు ఎంబీబీఎస్, బీడీఎస్, పీజీ 2024–25 అడ్మిషన్లలో అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఎందుకు అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా చోంగ్తు, కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ సంధ్యకు నోటీసులు జారీ చేస్తూ.. తదుపరి విచారణలోగా కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. 'నీట్ సీట్ల భర్తీలో అగ్రవర్ణ పేదలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయడం లేదు. ఈ రిజర్వేషన్ల అమలుకు మార్గదర్శకాలు రూపొందించాలని జనవరి 31న కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం లేఖ రాసినా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుకు వెంటనే మార్గదర్శకాలు రూపొందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలి' అని కామారెడ్డి శాసనసభ్యుడు కాటిపల్లి వెంకటరమణారెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై గత నెల సీజే ధర్మాసనం విచారణ చేపట్టగా.. మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎంసీఐ) మార్గదర్శకాల మేరకు వైద్య విద్యా కోర్సుల్లో సీట్ల భర్తీకి ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కోటా వర్తింపజేస్తామని హైకోర్టుకు రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ ఏడాది కౌన్సెలింగ్ సీట్ల భర్తీకి చర్యలు చేపడతామని స్పష్టం చేసింది. దీంతో గత నెల 20న పిటిషన్‌లో విచారణ ముగించింది. అయితే, కోర్టుకు తెలిపిన మేరకు నీట్ కౌన్సెలింగ్ కొనసాగుతున్నా ఈడబ్ల్యూఎస్ అమలు చేయడం లేదంటూ వెంకటరమణారెడ్డి ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఈ ధిక్కరణ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాస్‌రావు ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది బుచ్చిబాబు వాదనలు వినిపించారు.

బీటెక్‌లో సీట్ల పెంపును అమలు చేయలేదేం?

రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు..

సాక్షి, హైదరాబాద్: బీటెక్, బీఈలోని పలు కోర్సుల్లో సీట్ల పెంపు, కౌన్సెలింగ్‌కు సంబంధించి ఇచ్చిన ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో చెప్పాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. ఉన్నత విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ దేవసేన, రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యదర్శి శ్రీరామ్ వెంకటేశ్, టీజీ ఈఏపీ సెట్ కన్వీనర్‌లకు నోటీసులు జారీ చేసింది. రెండు వారాల్లోగా వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

సింగిల్ జడ్జి ఆదేశాలను కొట్టేసి..: బీటెక్, బీఈలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రొబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర కోర్సుల్లో సీట్ల పెంపుతోపాటు కొన్ని కోర్సులను ఇతర కోర్సుల్లో విలీనం చేసేందుకు అనుమతి నిరాకరిస్తూ గత నెల 23న ప్రభుత్వం జారీ చేసిన మెమోను పలు కాలేజీలు హైకోర్టులో సవాల్ చేశాయి. 11 పిటిషన్లతోపాటు మధ్యంతర అప్లికేషన్ దాఖలు చేశాయి. మధ్యంతర అప్లికేషన్‌పై విచారణ చేపట్టిన సింగిల్ జడ్జి.. ఇప్పటికే అడ్మిషన్ల షెడ్యూల్ పూర్తయినందున సీట్ల పెంపు, కొత్త కోర్సులపై ఉత్తర్వులు ఇవ్వలేమని కాలేజీలకు తేల్చిచెప్పారు. ఈ ఉత్తర్వులను సవాల్ చేస్తూ కాలేజీలు అప్పీల్ దాఖలు చేశాయి. దీనిపై విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ధర్మాసనం ... సింగిల్ జడ్జి ఆదేశాలను కొట్టేసి అప్పీల్ దాఖలు చేసిన కాలేజీల్లో పెంచిన సీట్లకు మాప్‌అప్ కౌన్సెలింగ్ నిర్వహించాలని గత నెల 9న ఆదేశించింది. అయితే ఈ తీర్పును అధికారులు అమలు చేయకపోవడంతో ఆయా కాలేజీలు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశాయి. దీంతో విచారణ చేపట్టిన సీజే ధర్మాసనం ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది.

పదేళ్లుగా బోర్డు మీటింగ్ నిర్వహించలేదా?



మంత్రి సీతక్క విస్మయం

ఎస్‌ఆర్‌డీఎస్ ఉద్యోగులకు భద్రత కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం

సాక్షి, హైదరాబాద్: సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీసెస్ (ఎస్‌ఆర్‌డీఎస్) ఉద్యోగులకు భద్రత కల్పించేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ హయాంలో పదేళ్లుగా బోర్డు మీటింగ్ నిర్వహించకపోవడం పట్ల ఆమె విస్మయం వ్యక్తం చేశారు. ఈ మీటింగ్ నిర్వహించకపోతే ఉద్యోగుల సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఎస్‌ఆర్‌డీఎస్‌లో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ పద్ధతిలో 3,700కు పైగా ఉద్యోగులు, టెక్నికల్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఆఫీసు సబార్డినేట్లు, ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు వంటి ఉద్యోగులున్నారు. శనివారం సచివాలయంలో జరిగిన బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆయా అంశాలపై చర్చించారు. 'మాది ఎంప్లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం. ఉద్యోగులు సంతోషంగా ఉంటేనే క్రియాశీలకంగా పని చేయగలుగుతారు. అప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు, ఉద్దేశాలు ప్రజలకు చేరుతాయి. పీఆర్ ఆర్డీ శాఖ ప్రజలు, ప్రభుత్వానికి అయువు పట్టు వంటిది' అని పేర్కొన్నారు. 'గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను పెంచే శాఖ మనది. అందుకే వీలైనంత మేర ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాం. అంతా చిరు ఉద్యోగులే కాబట్టి వారిని కాపాడాల్సిన బాధ్యత తమ ప్రభుత్వంపై ఉంది' అని ఆమె చెప్పారు.

కొత్త నేర చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

నూతన చట్టాలపై ఒక రోజు వర్క్ షాప్‌లో డీజీపీ జితేందర్

పాల్గొన్న పోలీస్ అధికారులు, న్యాయనిపుణులు



సాక్షి, హైదరాబాద్: కొత్త నేర చట్టాలపై పోలీస్ అధికారులు లోతైన అవగాహన పెంచుకోవాలని డీజీపీ డా.జితేందర్ అన్నారు. కొత్త చట్టాలపై అవగాహన పెరిగేందుకు నిరంతర వర్క్‌షాప్‌లు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మేరకు శనివారం ఆర్‌బీ వీఆర్‌ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన క్రిమినల్ చట్టాల అమలుపై వర్క్‌షాప్‌ను నిర్వ హించారు. కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి వచ్చి మూడు నెలలు అవుతున్న నేపథ్యంలో కొత్త చట్టాల అమలు, పురోగతి, క్షేత్ర స్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించేందుకు ఒక రోజు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. సీనియర్ పోలీసు అధికారులు, న్యాయ నిపుణులు, న్యాయ అధ్యా పకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, మూడు నెలలుగా క్షేత్ర స్థాయిలో ఎదుర్కొన్న సానుకూల అంశాలు, కొత్త చట్టాల ఆచరణలో ఇబ్బందులపై చర్చించేందుకు ఈ వర్క్‌షాప్ ఉపయోగపడుతుందన్నారు. తెలంగాణ పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాషా బిష్త్ మాట్లాడుతూ, కొత్త చట్టాలు సంక్లిష్టంగా ఉన్నాయని, తరచుగా జరిగే వర్క్‌షాప్‌లు ఇందుకు తగిన పరిష్కారాలు చూపుతాయని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారాలపై సీఐడీ డీజీ శిఖాగోయల్ మాట్లాడారు. కొత్త క్రిమినల్ చట్టాలపై రాజస్తాన్ మాజీ డీజీపీ, రిటైర్డ్ ఐపీఎస్ డీసీ జైన్ ఉపన్యాసం ఇచ్చారు. నల్సార్, ఇతర ప్రముఖ న్యాయ సంస్థల నుంచి వచ్చిన న్యాయ అధ్యాపకులు పలు అంశాలపై చర్చించారు. వర్క్‌షాప్‌లో ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, బెటాలియన్స్ అడిషనల్ డీజీ సంజయ్‌కుమార్ జైన్, గ్రేహౌండ్స్ అడిషనల్ డీజీ స్టీఫెన్ రవీంద్ర, ఏసీబీ డైరెక్టర్ తరుణ్ జోషి, సైబరాబాద్ సీపీ అవినాష్ మొహంతి, ఇతర సీనియర్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

ఐడియాథాన్-2024కు విశేష స్పందన

సాక్షి, హైదరాబాద్: స్థానిక సంస్థల అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేసే క్రమంలో తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ తలపెట్టిన ఐడియాథాన్-2024 కార్యక్రమానికి విశేష స్పందన వచ్చింది. ఆగస్టు 16న ఈ కార్యక్రమం పోస్టర్‌ను ఆవిష్కరించిన తర్వాత సెప్టెంబర్ 30వరకు సలహాలు, సూచనలు స్వీకరించింది. ఇందులోభాగంగా మొత్తం 1,100 సలహాలు, సూచనలు అందాయి. ఇందులో 47 ప్రెజెంటేషన్లు, 29 రకాల సలహాలున్నాయి. 12 సెక్టార్లలో ఈ సలహాలు సూచనలు అందాయి. వీటిని కేటగిరీల వారీగా విభజించి తెలంగాణ ఫైనాన్స్ కమిషన్ విజేతలను ఎంపిక చేయనుంది.

సలహాలు అందిన కేటగిరీలివే...

వ్యర్థాల నిర్వహణ, సౌర శక్తి, ఉద్యోగ, ఉపాధి కల్పన, స్మార్ట్ ఆర్థిక మండళ్లు, వ్యర్థాల నుంచి సంపద, డిజిటల్ వ్యాపార ప్రకటనలు– యూఎల్‌బీ, అధ్యయన పార్కులు, కంప్రెస్డ్ బయో గ్యాస్ స్టేషన్లు–(యూఎల్‌బీ), వ్యవసాయ పొలాలకు లేజర్ ఫెన్సింగ్, వృత్తి పన్ను, గ్రీన్ బాండ్స్ ఫర్ మున్సిపల్ గ్రీనరీ, డెట్‌లెస్ క్యాంపెయిన్ అండ్ కెపాసిటీ బిల్డింగ్ ఆన్ బడ్జెట్ ఆప్టిమైజేషన్.

సాక్షి హైదరాబాద్

ఆదివారం । 6 । అక్టోబర్ । 2024



పేట్లబురుజులో నిర్వహించిన ఉత్సవాల్లో దాండియా ఆడుతున్న కొత్వాల్ ఆనంద్

గరిష్ఠం/కనిష్ఠం
30.0/23.0

వాతావరణం
నగరంలో ఆదివారం ఆకాశం మేఘావృతమై ఉంటుంది. తేలికపాటి వర్షం కురిసే అవకాశముంది. గరిష్ఠంగా 30, కనిష్ఠంగా 23 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.



జాహ్నవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో..



నెక్లెస్ రోడ్డులో బతుకమ్మలతో సగర సంఘం మహిళలు



ఒక్కేసి పువ్వేసి చందమామా..

భాగ్య నగరంలో బతుకమ్మ వేడుకలు సంబరంగా కొనసాగుతున్నాయి. శనివారం పేట్లబురుజు సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ పోలీసు గ్రౌండ్‌లో నిర్వహించిన ఉత్సవాల్లో నగర కొత్వాల్ సీవీ ఆనంద్ తన సతీమణి లలితా ఆనంద్‌తో కలిసి దాండియా ఆడి ఆకట్టుకున్నారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య పార్కులో జాహ్నవి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్‌తో పాటు నెక్లెస్ రోడ్డులో సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అలరించాయి.

జలమండలిలో మళ్లీ ఓటీఎస్

- నల్లా బిల్లుల బకాయిల చెల్లింపునకు వెసులుబాటు
- ఈ నెల 31 వరకు అమలు.. ఆలస్య రుసుము, వడ్డీ మాఫీ

సాక్షి, సిటీబ్యూరో: జలమండలి వినియోగదారులకు శుభవార్త. నల్లా నీటి పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు అవకాశం కల్పించింది. ఇందుకోసం వన్ టైమ్ సెటిల్ మెంట్ (ఓటీఎస్-2024) పథకాన్ని మళ్లీ తీసుకొచ్చింది. ఈ మేరకు పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించ బకాయి పడిన వినియోగదారులు ఎలాంటి ఆలస్య రుసుము, వడ్డీ లేకుండా బకాయిలు చెల్లించేందుకు అవకాశం లభించింది. గతంలో రెండుసార్లు 2016, 2020 వన్ టైమ్ సెటిల్‌మెంట్ అమలైంది. తాజాగా మరోసారి అవకాశం లభించింది.

నెలాఖరు వరకు..

వన్‌టైమ్ సెటిల్‌మెంట్ పథకం అక్టోబర్ నెలాఖరు వరకు అమల్లో ఉంటుంది. నల్లా నీటి బకాయిలు పెరిగిపోతుండటంతో వాటిని తగ్గించేందుకు ఓటీఎస్‌కి అవకాశం కల్పించాలని వాటర్ బోర్డు గత నెల 19న లేఖ రాయడంతో స్పందించిన ప్రభుత్వం అందుకు అనుమతులిస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఓటీఎస్ కింద వినియోగదారులు తమ బకాయిలను ఎలాంటి ఆలస్య రుసుం, వడ్డీ లేకుండా చెల్లించవచ్చు.

నిబంధనలు ఇలా..

- నల్లా కనెక్షన్ యాక్టివ్‌లో ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
- గతంలో ఓటీఎస్ పథకాన్ని వినియోగించుకోనివారు. ఒకేసారి బిల్లు చెల్లిస్తే.. ఆలస్య రుసుం, వడ్డీ మాఫీ అవుతాయి.
- గతంలో ఓటీఎస్ పథకం ద్వారా ప్రయోజనం పొందిన వినియోగదారులకు 50 శాతం వరకు బిల్లు మాఫీ అవుతుంది.
- ఈ పథకం కింద ప్రయోజనం పొందాలనుకునే వినియోగదారులు.. భవిష్యత్తులో 24 నెలల పాటు తప్పనిసరిగా క్రమం తప్పకుండా బిల్లులు చెల్లిస్తామని అఫిడవిట్ రాసి ఇవ్వాల్సి ఉంటుంది. బిల్లు చెల్లింపుల విషయంలో వారు విఫలమైతే, ఈ పథకం కింద వారు పొందిన ప్రయోజనాన్ని రద్దు చేస్తారు
- తమ నల్లా కనెక్షన్.. డిస్కనెక్షన్ స్థితిలో ఉన్న వినియోగదారులు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందాలనుకుంటే.. ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లు చెల్లించాల్సి ఉంటుంది.

వడ్డీ మాఫీ పరిధి ఇలా..

నల్లా బిల్లుల బకాయిలపై వడ్డీ మాఫీ కోసం అధికారులకు స్థాయిని బట్టి అమౌంట్ పరిధిని నిర్ణయించారు. ఈ విషయాన్ని ఉత్తర్వుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. దీని ప్రకారం.. మేనేజర్ స్థాయిలో రూ.2000 వరకు, డిప్యూటీ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.2001 నుంచి రూ.10,000 వరకు, జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.10,001 నుంచి రూ.1,00,000 వరకు, చీఫ్ జనరల్ మేనేజర్ స్థాయిలో రూ.1,00,001 నుంచి అంతకంటే ఎక్కువ మాఫీ చేసే అధికారం ఉంది.

సద్వినియోగం చేసుకోవాలి

దీర్ఘకాలికంగా బిల్లులు చెల్లించని వినియోగదారుల కోసం ఓటీఎస్ పథకాన్ని తీసుకొచ్చామని జలమండలి ఎండీ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ చివరి అవకాశాన్ని వియోగదారులు ఉపయోగించుకోవాలని ఆయన కోరారు. ఈ నెలాఖరులోగా పెండింగ్ బకాయిలు చెల్లించి.. ఆలస్య రుసుం, వడ్డీ నుంచి మినహాయింపు పొందాలని వినియోగదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

పాడైన చేతి పంపులకు జల సత్వాలు

హ్యాండ్ పంప్స్.. ఇక హార్వెస్టింగ్ పిట్స్

వరద నీటి సంరక్షణ.. భూగర్భజలాల పెంపు లక్ష్యం



- ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మారనున్న నిరుపయోగ బోర్లు
- ఇంకుడు గుంతల స్పెషల్ డ్రైవ్‌లో సరికొత్త ప్రయోగం
- ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో జలమండలి

మహా నగరంలో బోర్‌వెల్స్ ఇలా..	
మొత్తం పవర్ బోర్లు	2,796
వినియోగంలో ఉన్నవి	1,770
నిరుపయోగంగా ఉన్నవి	942
ఎండిన, దెబ్బతిన్న బోర్లు	84
మొత్తం హ్యాండ్ బోర్‌వెల్స్	3,070
వినియోగంలో ఉన్నవి	954
పని చేయని బోర్లు	1717
ఎండిన, దెబ్బతిన్న బోర్లు	339

సాక్షి, సిటీబ్యూరో: మహానగర పరిధిలో భూగర్భ జలాల పెంపునకు చేపట్టిన 'ప్రతి ఇంటా ఇంకుడు గుంత' 90 రోజుల స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా.. నిరుపయోగంలో ఉన్న బోరు బావులను సైతం హార్వెస్టింగ్ పిట్‌లతో ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు జలమండలి సరికొత్త ప్రయోగానికి సిద్ధమైంది. ఇటీవల వేసవిలో భూగర్భ జలాలు తగ్గిపోవడంతో తాగునీటితో పాటు గృహ అవసరాలకు సైతం అదనంగా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసే పరిస్థితి తలెత్తింది. ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా జలమండలి ముందస్తు ప్రణాళితో ప్రత్యేక కార్యాచరణకు దిగింది. నగరంలో వాన చినుకు భూమిలో ఇంకే పరిస్థితి లేక వరద నీరు రోడ్లపై చేరి ఒకవైపు ట్రాఫిక్‌కు అంతరాయం, మరోవైపు డ్రైనేజీల పైపులైన్‌లో వరద నీరు చేరి సీవరేజీ సమస్య తలెత్తడం షరామామూలైంది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జలమండలి వరద నీటిని సైతం మళ్లించి భూగర్భ జలాల పెంపునకు నిరుపయోగంగా ఉన్న బోర్‌వెల్స్‌పై దృష్టి సారించింది.

3,222 బోర్‌వెల్స్ గుర్తింపు..

నగరంలో వర్షపు నీటి సంరక్షణతో పాటు భూగర్భ జలాల పెంపునకు నిరుపయోగం ఉన్న సుమారు 3,222 బోర్ వెల్స్‌లను జలమండలి గుర్తించింది. జీహెచ్ఎంసీ సహకారంతో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసి ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు చర్యలకు ఉపక్రమించింది. నగర వ్యాప్తంగా పవర్ బోర్‌వెల్స్ 1,045 ఉండగా, వాటిలో కోర్ సిటీ పరిధిలో 246, శివారు పరిధిలో 7,99 బోర్లు ఉన్నట్లు గుర్తించింది. మొత్తం హ్యాండ్ బోర్‌వెల్స్ 2,177 ఉండగా వాటిలో కోర్‌సిటీలో 1,665, శివార్లలో 1,557 బోర్లు ఉన్నట్లు సర్వేలో వెల్లడైంది. వాటిని ఇంకుడు గుంతల నిర్మాణాలతో పూర్తిగా ఇంజక్షన్ బోర్‌వెల్‌గా మార్చేందుకు జలమండలి సిద్ధమైంది.

భూగర్భ జలాల పెంపే లక్ష్యం



నగరంలో వర్షం నీటిని సంరక్షించి భూగర్భ జలాలు పెంపొందించేందుకు నల్లా కనెక్షన్ ఉన్న ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత తప్పనిసరి నిబంధన పాటిస్తున్నాం. ఇందు కోసం 90 రోజుల స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నాం. రోడ్లపై పారే వరదనీటిని కూడా మళ్లించి నిరుపయోగంగా ఉన్న బోర్‌వెల్స్ రీచార్జి చేసేందుకు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేస్తున్నాం. ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్న బోర్లు భవిష్యత్తులో పరిసర ప్రాంతాల్లో భూగర్భజలాల పెంపు కోసం ఇంజక్షన్ బోరువెల్‌గా పని చేసే అవకాశాలున్నాయి. – అశోక్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్, జలమండలి

భట్టి ఇంట్లో చోరీ నిందితుల రిమాండ్

మరో ఇద్దరి కోసం పోలీసుల గాలింపు



పట్టుబడిన నిందితులు రోషన్ మండల్, ఉదయ్‌కుమార్

బంజారాహిల్స్: బంజారాహిల్స్ రోడ్డు నంబర్-14 బీఎన్‌రెడ్డి కాలనీలోని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఇంట్లో నగదు, నగల చోరీకి పాల్పడిన ఇద్దరు నిందితులను బంజారాహిల్స్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. బిహార్‌కు చెందిన రోషన్ కుమార్ మండల్ కొంతకాలంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇంట్లో పని చేస్తున్నాడు. ఇటీవల భట్టి అమెరికా పర్యటనకు వెళ్లగా.. ఇంట్లోని బెడ్రూంలోని రోషన్ మండల్ అల్మారా తాళాలు పగులగొట్టి రూ.2.50 లక్షల నగదు, బంగారు, వెండి ఆభరణాలు చోరీ చేసి తన స్నేహితులు ఉదయ్‌కుమార్ మండల్, కృష్ణ, సంజులతో కలిసి ఉడాయించాడు. గత నెల 24న సాయంత్రం చోరీ చేసిన నగదు, వస్తువులతో ఉదయ్‌కుమార్, సంజు, కృష్ణలతో కలిసి నాంపల్లి దాకా ఆటోలో వెళ్లి అక్కడి నుంచి రైలులో ఘట్‌కేసర్ వెళ్లారు. ఘట్‌కేసర్‌లో రైలెక్కి కాజీపేటలో దిగి అక్కడ మళ్లీ విజయవాడ రైలెక్కారు. విజయవాడ నుంచి విశాఖలో రైలు దిగి అక్కడి నుంచి బిహార్ ఖరగ్‌పూర్ రైలెక్కారు. గత నెల 26వ తేదీ ఉదయం ఖరగ్‌పూర్ రైల్వేస్టేషన్‌లో దిగిన వీరు అనుమానాస్పదంగా సంచరించడంతో అక్కడి రైల్వే పోలీసులు గుర్తించారు. కృష్ణ, సంజు అక్కడి నుంచి పారిపోగా.. ప్రధాన నిందితుడు రోషన్ కుమార్, ఉదయ్‌కుమార్‌లు పట్టుబడ్డారు. అక్కడి నుంచి బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం ఇవ్వగా ఎస్ఐ రాంబాబు బృందం ఖరగ్‌పూర్ వెళ్లి పీటీ వారెంట్ వేసి నిందితులను నగరానికి తీసుకువచ్చి శనివారం నాంపల్లిలోని మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపర్చారు. నిందితులిద్దరికీ 14 రోజుల జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. మిగతా ఇద్దరి నిందితుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

నేడు సికింద్రాబాద్- వాస్కోడగామా రైలును ప్రారంభించనున్న కిషన్‌రెడ్డి



సాక్షి, సిటీబ్యూరో: సికింద్రాబాద్-వాస్కోడగామా మధ్య కొత్తగా ప్రవేశపెట్టిన బైవీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆదివారం ఉదయం 10.45 గంటలకు సికింద్రాబాద్ స్టేషన్‌లో జెండా ఊపి ప్రారంభించనున్నారు. పర్యాటక, వినోద రంగాల్లో ఎంతో ప్రసిద్ధి చెందిన గోవాకు ప్రతిరోజూ నగరం నుంచి పెద్ద సంఖ్యలో పర్యాటకులు రాకపోకలు సాగిస్తారు. కొత్తగా అందుబాటులోకి రానున్న సికింద్రాబాద్- గోవా బైవీక్లీ సికింద్రాబాద్ నుంచి ప్రతి బుధ, శుక్రవారాల్లో, వాస్కోడగామా నుంచి ప్రతి గురు, శనివారాల్లో రాకపోకలు సాగించనుంది. రెగ్యులర్ సర్వీస్ సేవలు ఈ నెల 9 నుంచి ప్రారంభమవుతాయి. ఆదివారం ప్రారంభోత్సవం సందర్భంగా సికింద్రాబాద్-వాస్కోడగామా (07039) ఉదయం 11.45 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7.20 గంటలకు వాస్కోడగామా చేరుకుంటుంది. 9 నుంచి ప్రారంభం కానున్న రెగ్యులర్ ట్రైన్ సికింద్రాబాద్-గోవా బై వీక్లీ (17039/17040) ఉదయం 10.05 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి కాచిగూడ, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల్, కర్నూలు, డోన్, గుంతకల్, హోస్పేట్, కొప్పల్, హుబ్లీ, ధార్వాడ్, మడ్‌గాన్ తదితర స్టేషన్‌ల మీదుగా మరుసటి రోజు ఉదయం 4.20 గంటలకు వాస్కోడగామా చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో 10న ఉదయం 9 గంటలకు వాస్కోడగామా నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5.20 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది.

మద్యం మత్తులో వేధిస్తున్నాడని తండ్రిని చంపిన కొడుకు



రాములు (ఫైల్)

శంషాబాద్ రూరల్: మద్యానికి బానిసగా మారి నిత్యం వేధిస్తుండటంతో తట్టుకోలేని ఓ కుమారుడు తండ్రిని గొడ్డలితో నరికి చంపాడు. ఈ ఘటన శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఊట్‌పల్లి ఇందిరానగర్ దొడ్డిలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కె.నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక నివాసి ఆకుల రాములు (52) మద్యానికి బానిసై కొడుకు శివకుమార్‌తో తరచూ గొడవ పడేవాడు. శుక్రవారం రాత్రి తన కూతురు గౌరమ్మ ఇంటి వద్ద తండ్రి, కొడుకు ఘర్షణ పడ్డారు. ఈ ఘటనలో శివకుమార్ గొడ్డలితో తండ్రిపై దాడి చేశాడు. తీవ్ర గాయాలతో రాములు అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. నిందితుడుని అదుపులోకి తీసుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రి మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



ఉప్పల్ రింగ్‌రోడ్డులో ప్రయాణికుల పాట్లు..



చలో.. పల్లె'టూర్'



ప్రయాణికులతో కిక్కిరిసిన ఎంజీబీఎస్

నగర వాసులు పల్లెకు పయనమవుతున్నారు. సద్దుల బతుకమ్మ, దసరా పండగలు సంబరంగా జరుపుకొనేందుకు సొంతూరి బాట పట్టడంతో ఆర్టీసీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. ఎంజీబీఎస్, జేబీఎస్‌తో పాటు ఉప్పల్, ఎల్బీ నగర్ బస్టాపులు ప్రయాణికులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం ఆయా బస్టాపుల్లో రద్దీ విపరీతంగా కనిపించింది.



ఉప్పల్ రింగ్‌రోడ్డు వద్ద బస్సుల కోసం నిరీక్షణ

ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్‌పై సస్పెన్షన్ వేటు

- అప్పట్లో కలకలం సృష్టించిన ఎంపీటీసీ మాజీ సభ్యుడి హత్య
- ఈ కేసులో నిందితుడిని తప్పించినట్లు సైదులుపై ఆరోపణలు



ఘట్‌కేసర్: మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ సైదులుపై రాచకొండ సీపీ సుధీర్‌బాబు సస్పెన్షన్ వేటు వేశారు. ఎంపీటీసీ మాజీ సభ్యుడి హత్య కేసులో ప్రధాన నిందితుడిని తప్పించినట్లు ఆరోపణల నేపథ్యంలో సైదులును సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ ఏడాది జూన్ 15న ఘట్‌కేసర్ ఎంపీటీసీ మాజీ సభ్యుడు గడ్డం మహేశ్ (45) హత్యకు గురయ్యారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన మహేశ్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. కొంత కాలంగా అదే ప్రాంతానికి చెందిన శ్రీనివాస్, కడుపొల్ల ప్రవీణ్ మధ్య ఓ ప్లాటు విషయమై వివాదం నెలకొంది. ఈ విషయమై శ్రీనివాస్‌పై మహేశ్ క్రిమినల్ కేసు పెట్టాడు. దీంతో మహేశ్‌ను ఎలాగైనా చంపాలనుకున్న శ్రీనివాస్.. ప్రవీణ్‌ను సంప్రదించాడు. దీంతో పాటు తమ బంధువుతో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడని.. మహేశ్ జీవించి ఉంటే తమ స్థలం చేజారుతుందని కూడా భావించారు. ప్రవీణ్.. శ్రీనివాస్‌లు కలిసి మహేశ్ హత్యకు చేయి కలిపారు.

రాజీ చేసుకుందామని పిలిపించి..

ఘట్‌కేసర్ పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద మహేశ్ రియల్ ఎస్టేట్ ఆఫీస్‌లో జూన్ 14 రాత్రి రాజీ చేసుకుందామని రావాలని ప్రవీణ్, శ్రీనివాస్‌లు కోరారు. అందుబాటులో లేనని మహేశ్ తెలపడంతో తిరిగి 15న ఉదయం రావాలన్నారు. 15న మహేశ్ తన ఆఫీసుకు చేరుకోగానే కళ్లలో కారం చల్లి కర్రలతో దాడి చేసి చంపేశారు. అదేరోజు రాత్రి మహేశ్ కారులోనే అతడి మృతదేహాన్ని తీసుకొని శ్రీరాములు, రాజు సాయంతో కొండాపూర్ డంపింగ్ యార్డులో జేసీబీ సాయంతో పూడ్చిపెట్టారు. అందుకు జేసీబీ ఓనర్ నరేశ్, డ్రైవర్ సోహన్ సహకరించారు. మహేశ్ కనిపించకపోవడంతో సోదరుడు విఠల్ జూన్ 21న పీఎస్‌లో ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు జూన్ 24న మహేశ్ మృతదేహాన్ని కనుగొని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు, ఓ రాజకీయ నాయకుడి హస్తం ఉందని, డబ్బులు తీసుకొని హత్య కేసు నుంచి వీరిని ఇన్‌స్పెక్టర్ సైదులు తప్పించారని ఇటీవల మృతుడి కుటుంబీకులు రాచకొండ సీపీ సుధీర్‌బాబుకు ఫిర్యాదు చేశారు. దర్యాప్తు చేయించిన సీపీ.. శనివారం సైదులును సస్పెన్షన్ చేశారు.

వాట్సాప్ కాల్‌లో 6 గంటలకు పైగా విచారణ

- రూ.24.58 లక్షలు మోసపోయిన 62 ఏళ్ల వ్యక్తి

ఇరాన్‌కు డ్రగ్స్ పార్శిల్ పంపించారంటూ సైబర్ నేరగాళ్ల బెదిరింపులు



సాక్షి, సిటీబ్యూరో: డ్రగ్స్ పార్శిల్ పంపించారంటూ బాధితుడిని భయభ్రాంతులకు గురి చేస్తూ సైబర్ నేరస్తులు వాట్సాప్ వీడియో కాల్‌లో 6 గంటల పాటు విచారణ చేశారు. కేటుగాళ్ల చేతికి చిక్కిన సికింద్రాబాద్‌కు చెందిన 62 ఏళ్ల విశ్రాంత ఉద్యోగి రూ.24.58 లక్షలు మోసపోయాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సైబర్ నేరగాడు ఫెడెక్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ అంటూ బాధితుడికి ఫోన్ చేసి పరిచయం చేసుకున్నాడు. 20 కిలోల మధుమేహం మందులతో పాటు 100 గ్రాముల ఎండీఎంఏ మాదక ద్రవ్యాలతో కూడిన పార్శిల్‌ను కొరియర్ ద్వారా ఇరాన్‌లోని డాక్టర్ అర్మాన్ అలీకి పంపినట్లు తెలిపాడు. దీంతో బాధితుడు తాను అలాంటి పార్శిల్ ఏమీ పంపలేదని, ఆ డాక్టర్ ఎవరో కూడా తనకు తెలియదని బదులిచ్చాడు. ఇప్పటికే ఈ కొరియర్ లావాదేవీ గురించి నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ)కి సమాచారం అందించామని, దీంతో ఎన్‌సీబీ/ఎంయూఎం/2024-23/624 ఎఫ్ఐఆర్ నమోదు చేశామని తెలిపారు. దీంతో ఎన్‌సీబీ అధికారుల వేషంలో మోసగాళ్లే బాధితుడిని వాట్సాప్ వీడియో కాల్ ద్వారా విచారించారు. కాస్త తెలివిగా వ్యవహరించి బాధితుడు వాట్సాప్ కాల్‌లో సంబంధిత అధికారుల గుర్తింపు కార్డులు, ఇతరత్రా ఆధారాలను కోరాడు. దీంతో మోసగాళ్లు నకిలీ ఐడీ కార్డులు, ఎఫ్ఐఆర్ కాపీలను పంపించారు. విచారణ సమయంలో వివిధ బ్యాంక్‌ల్లోని పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఎఫ్‌డీ)ల సమాచారాన్ని తెలపాలని బాధితుడిని ఒత్తిడి చేశారు. అకౌంట్లలోని రూ.24.58 లక్షల సొమ్మును 'ఆర్‌బీఐ ఖాతా'కు బదిలీ చేయాలని, ధ్రువీకరణ తర్వాత 10 నిమిషాల్లో సొమ్ము తిరిగి పంపిస్తామని నమ్మించారు. లేకపోతే మాదక ద్రవ్యాల చట్టం కింద అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాన్ని పంపిస్తామని, అరెస్టు చేయకుండా ఉండాలంటే ఎఫ్‌డీలోని సొమ్మును బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు మోసగాళ్లు సూచించిన ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాకు సొమ్ము మొత్తాన్ని బదిలీ చేశారు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జలమండలి ఐటీ విభాగంలో ప్రక్షాళన

బినామీ వ్యవహారంపై విచారణకు ఆదేశాలు
డీజీఎంతో పాటు ఇద్దరు మేనేజర్లపై బదిలీ వేటు

సాక్షి ఎఫెక్ట్..

సాక్షి,సిటీబ్యూరో: జలమండలి 'ఐటీ విభాగం'లో ప్రక్షాళన చర్యలకు ఉపక్రమించింది. ఐటీ సేవలందించే ఈడీపీ విభాగం డీజీఎంతో పాటు ఇద్దరు మేనేజర్లపై బదిలీ వేటు వేసింది. రెండు రోజుల క్రితం 'జలమండలిలో బినామీ దందా' శీర్షికన 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి స్పందించింది. విచారణ అధికారిగా బోర్డు ఈడీ మయాంక్ మిట్టల్‌ను నియమించింది. విజిలెన్స్ అధికారులను రంగంలోకి దింపింది. ప్రాథమిక నివేదిక ఆధారంగా ముగ్గురిపై బదిలీ వేటు వేసింది. డీజీఎం (ఈ) ముస్తాఫా షేక్‌ను ఓఅండ్ఎం డివిజన్-1 చందలాల్ బారాదరికి బదిలీ చేసింది. అదే విధంగా మేనేజర్ (ఈ) ఎ. వెంకట్‌రెడ్డిని ఓఅండ్ఎం డివిజన్-3 టోలిచౌకి సెక్షన్‌కు బదిలీ చేసింది. మరో మేనేజర్ (ఈ) గోలి ప్రభాకర్‌ను ఓ అండ్ ఎం డివిజన్-4 సుల్తాన్ బజార్ సెక్షన్‌కు బదిలీ చేసింది. ఐటీ విభాగంలో పూర్తి స్థాయిలో ప్రక్షాళనకు సిద్ధమైంది. ఉద్యోగుల బినామీ కాంట్రాక్టు వ్యవహారంపై సమగ్ర విచారణ నివేదిక అందగానే తదుపరి చర్యలు తీసుకుంటామని జలమండలి ఉన్నతాధికారులు వెల్లడించారు.



ఔటర్‌పై అదుపు తప్పిన కారు

మణికొండ: ఔటర్ రింగ్ రోడ్డుపై ఓ కారు అదుపు తప్పి డివైడర్‌పైకి దూసుకెళ్లింది. ఈ సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అప్పా సర్కిల్ వద్ద శనివారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం... ఔటర్ మీదుగా వేగంగా వెళ్తున్న స్కార్పియో వాహనం అప్పా సర్కిల్ వద్దకు రాగానే ఒక్కసారిగా బ్రేక్ కొట్టారు. అప్పటికే స్వల్ప వర్షం కురియడంతో తడిగా ఉన్న రోడ్డుపై కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీ కొట్టింది. కారులో ఇద్దరు వ్యక్తులు ఉన్నారు. వారికి ఎలాంటి గాయాలు కాకపోవటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఔటర్ రింగ్ రోడ్డు నిర్వాహకులు కారును పక్కకు తప్పించి పోలీసులకు సమాచారం ఇచ్చారు.

LAND FOR SALE

యర్రగుంట, రాప్తాడు మండలం, అనంతపురం జిల్లాలో సర్వే నం. 1-1, 1-1A, 2-1, 2-2, 3-1,4-1A, 4-1B, 15-2B, 16-A. సర్వే నంబరు నందు గల 48.99 ఎకరముల స్థలం అమ్మకమునకు కలదు. ఆసక్తి గలవారు సీల్డ్ కవర్‌లో కొటేషన్ 15-10-2024 లోపు పంపగలరు.

Yarragunta, Rapthadu Mandal, Anantapur Dist. Survey Numbers 1-1, 1-1A, 2-1, 2-2, 3-1,4-1A, 4-1B, 15-2B, 16-A. 48.99 ACRES LAND FOR SALE. If Any One Interested Post your Quotation in Sealed Cover BEFORE 15-10-2024.

Address : VEH GLOBAL INDIA PVT.LTD
9th Floor, My Home Twitza, Plot No. 30/A, TGIIC, Hyderabad, Knowledge City, Raidurg, Hydrabad, Telangana - 500 081.
Email : NChenna@vibrantenergy.in
CONTACT : 040 - 42865655

వాహ్.. బాస్మతి!

- బిర్యానీకి ప్రత్యేకం.. ఉత్తరాది వంటకు నగరంలో ఆదరణ
- గ్రేటర్‌లో పెళ్లిళ్లు, ఫంక్షన్లు పెరగడంతో జోరుగా విక్రయాలు
- రోజుకు 12 వేల క్వింటాళ్ల బాస్మతి బియ్యం వినియోగం
- ఎగుమతులు తగ్గడంతో సాధారణ బియ్యం ధరకే అందుబాటులో..



సాక్షి సిటీబ్యూరో: ఒక్కప్పుడు నవాబులు, ధనికుల ఇళ్లల్లో బాస్మతి బియ్యం వినియోగించేవారు. ఇప్పుడు ధరలు అందుబాటులోకి రావడంతో దాదాపుగా అన్ని వర్గాల ప్రజలు బాస్మతిని వినియోగిస్తున్నారు. నాడు బిర్యానీకే పరిమితంకాగా, ఇప్పుడు అన్ని రకాల వంటకాల్లో వినియోగిస్తున్నారు. మొదటి రకం సాధారణ బియ్యం కిలో ధర దాదాపు రూ. 70–80 ఉంది. అదే బాస్మతి హోల్‌సేల్ ధర కూడా దాదాపు అంతే. దీంతో నగరంలో బాస్మతి బియ్యం వినియోగం ఎక్కువైంది. గతంలో బిర్యానీ కోసం బాస్మతిని తప్పక వాడేవారు. కానీ, నేడు బగారా, పల్వా, లెమన్, కిచిడి, జీరా రైస్‌తోపాటు అన్ని రకాల వంటకాల్లో బాస్మతిని వినియోగిస్తున్నారు.

ఉత్తరాది పంటకు నగరంలో ఆదరణ

ధరలు తగ్గడంతో హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాల మార్కెట్‌లకు భారీ ఎత్తున బాస్మతి బియ్యం దిగుమతి అవుతోంది. బాస్మతి వరి పండే ఉత్తరాది రాష్ట్రాల నుంచి నగరానికి భారీగా దిగుమతులు పెరిగినట్టు వ్యాపారులు తెలిపారు. బేగంబజార్, కిషన్‌గంజ్, ఉస్మాన్‌గంజ్ టోకు మార్కెట్లు ఈ బియ్యం అమ్మకాలకు ప్రధాన కేంద్రాలుగా ఉన్నాయి. స్టార్ హోటళ్లు, ఇతర బిర్యానీ హోటళ్లన్నీ కూడా బాస్మతిని ఈ మార్కెట్‌ల నుంచే కొనుగోలు చేస్తుంటారని వ్యాపారులు అంటున్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రోజుకు 60 వేల క్వింటాళ్ల సాధారణ బియ్యం వినియోగం అవుతుండగా, ఇందులో బాస్మతి బియ్యం దాదాపు 12 వేల క్వింటాళ్ల వరకూ ఉంటుందని మార్కెట్ వర్గాల అంచనా. పంజాబ్, హరియాణా, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈసారి బాస్మతి ఉత్పత్తి భారీగా ఉండడంతో నగరానికి సరఫరా పెరిగింది. రిటైల్ మార్కెట్‌లో స్టీమ్ కేజీ బాస్మతి బియ్యం రూ.50 నుంచి రూ.65 వరకు లభిస్తున్నాయి. అదే రా బాస్మతి బియ్యం మొదటి రకం రూ.80–110 వరకు ధర పలుకుతోంది. ఉత్తరాది రాష్ట్రాల్లో పండే బాస్మతి వినియోగం ఢిల్లీ తప్ప ఇతర రాష్ట్రాల్లో తక్కువ. దక్షిణాది రాష్ట్రాలకు హైదరాబాద్ బాస్మతికి హబ్‌గా మారింది. దేశంలో ఢిల్లీ తరువాత గ్రేటర్‌లోనే ఎక్కువ వినయోగం ఉందని బేగంబజార్ వ్యాపారులు చెబుతున్నారు.

సాధారణ బియ్యం ధరకే బాస్మతి



బాస్మతి ఎక్కువగా పంజాబ్‌లో పండిస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో బియ్యం వినియోగం తక్కువ.. హైదరాబాద్ బిర్యానీకి ఫేమస్. దీంతో హైదరాబాద్‌లో వినియోగం ఎక్కువ. మరోవైపు బాస్మతిని బిర్యానీలో తప్పక వినియోగిస్తారు. అయితే కోవిడ్ తరువాత బాస్మతి ఎగుమతులు అంతగా లేవు. దీంతో ధరలు చాలా కిందికి దిగి వచ్చాయి. సాధారణ బియ్యం ధరలకే బాస్మతి మార్కెట్‌లో లభిస్తోంది.

– రాజ్‌కుమార్ టాండన్, కశ్మీర్‌హౌస్ నిర్వాహకుడు, బేగంబజార్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Education

■ రెగ్యులర్ & డిస్టెన్స్ అడ్మిషన్స్: డిగ్రీ, PG, B.Tech, Diploma, D&B - ఫార్మసీ, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc (నర్సింగ్), GNM.4 నెలల్లో పరీక్షలు.8886977112, 339 [HA-15261]

■ Medical Registration- BAMS/DAMS, BHMS/ DHMS, BUMS/DUMS, BDS/Dental Hygiene, GNM, BPT, DMLT, DPharma/ BPharma/ MPharma, Naturopathy- 9893869473 [HA-14721]

■ Vijay Marie School of Nursing Khairatabad, Hyderabad: Applications are invited from Intermediate passed Female Candidates to General Nursing & Midwifery Course for 2024-2025. Prescribed Application forms may be obtained from Nursing School Office from 9.00 A.M. to 5.00 P.M. Ph No.8523060581 [H-796642]

Real Estate

■ గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని ప్లాట్లు అమ్మదలచినవారు సంప్ర: 9948779955 [G-9334]

BUILDING & CONSTRUCTION

■ ఇల్లు కట్టి ఇవ్వబడును. అతి తక్కువ Sft రేట్లతో (1499-1799) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో & GHMC పర్మిషన్స్‌తో అతి తక్కువ సమయంలో నిర్మిస్తాం. Ph: 9676804219 [HA-98601]

FLAT FOR SALE

■ హైదరాబాద్, రామ్‌నగర్, Opp: SRT కాలనీ పార్క్, 2BHK ఫ్లాట్, 1000 sft, N/F, 1st Floor, Clear title, GHMC approved. Ph: 9959693452 [H-804877]

■ Ready to occupy New 3 BHK Flats for sale @ MN Reddy Colony, Champapet. Contact. 9849021921 / 9010464646 [HA-98674]

FOR SALE

■ Running Computer institution for sale. Near VISHAL Megha Mart, Ramanthapur, main road, Hyd. Ph:8978011739, 9059555844 [HA-15280]

HOUSE FOR SALE

■ 1210 Yards 500 Sft, 1 BHK New Farm House Yadagirigutta, Raghanathapuram, lawn, fruit Trees 43 lakhs. Neg. 9848065117 [SCA24000349]

■ G+1 NEW INDP HOUSE @ Patancheru, Beside ORR Exit No.3, Bombay H/Way. 120 Sq Yds LOAN. Ph: 9985116641 [SCA24000345]

LAND FOR SALE

■ NSP ఫార్మ్ ల్యాండ్ 800/- రూ॥ గజం. 8,45,000/-. రూ॥. 1064 గజాలు తీసుకుంటే 12 సం॥లకు ఒక కోటి రూ॥ వస్తుంది. సంప్ర॥ 9014561287 [H-783355]

■ 4000 Syds Residential / Commercial Land @ Beeramguda, Nr. Praneeth Pranav Knightwoods Villas @ Hyd Ph: 6304700399 [SCA24000344]

LEASE

■ 20x70 షాప్ కిరాణా, హెయిర్, జ్యువలరీ, హార్డ్‌వేర్, డిస్పోసల్ స్టా వెజిటబుల్స్, ఫ్లాట్ గోదాం 13,500/- P/M. Ph: 9885083276 [SCA24000310]

HMDA VILLA PLOT @ SANKARAPALLY TOWN
SARK GREEN TOWN HOMES
HMDA Final Approved, 220 Sq.yds
PLOT FOR SALE
Suitable for Ready to Villa Construction
Rs:28000/- per sq yd
8374988887

LEASE / RENT

■ మంచి రన్నింగ్‌లో ఉన్న 800 SFT 2 బెడ్స్ క్లినిక్ (Sree Sai Durga Poly Clinic) అన్ని మెడికల్ ఎక్విప్‌మెంట్స్ & ఫర్నిచర్‌తో కలిపి లీజ్/ రెంట్‌కు కలదు. @ సాయిరాం నగర్ కాలనీ - కాప్రా. ఫోన్: 8555884020 [HA-706]

PLOT FOR SALE

■ యాదగిరిగుట్ట, వంగపల్లిలో గేటెడ్ కమ్యూనిటీ యందు బ్యాంకు లోన్ సౌకర్యంతో ఓపెన్ ప్లాట్లు కలవు. రీసార్ట్స్, స్విమ్మింగ్ పూల్, పార్క్, అన్ని వసతులతో. Ph: 8106340199 [HA-14723]

■ కోటి రూపాయలు విలువ గల రిసార్ట్స్ 8 గెస్ట్ కాటేజెస్, కిడ్స్ ప్లే ఏరియా, స్విమ్మింగ్ పూల్, 8 శ్రీ గంధం, ప్లాట్ సైజ్ size 121, just 6 lakhs. Nr. సాయిబాబా టెంపుల్, చింతపల్లి. 6302280020 [H-796644]

■ గజము 2500/- మాత్రమే విజయవాడ హైవే, నార్కట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్‌పూల్, కాటేజ్ మరియు 30 పండ్ల మొక్కలు 30 ఎర్రచందనం మొక్కలతో 1210 గజాలు (10 గుంటలు) ప్లాట్ అమ్మబడును. సంప్ర॥ పి.వి.రావు. 9390261598 [HA-1154]

■ శ్రీశైలం హైవే తలకొండపల్లి మండలం, తలకొండపల్లి గ్రామం, రంగారెడ్డి జిల్లా 8 ఎకరాల భూమి అమ్మకానికి కలదు. ఫోన్ : 7416571239 [HA-1600]

■ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో 14000 చ॥గ॥ HMDA & RERA Approved లే అవుట్ ప్లాట్స్. బ్యాంక్ లోన్ సదుపాయం. ఫోన్ : 6309527694 [SCA24000315]

■ చదరపు గజం 16 వేలకు, 597 గజాలు, కొత్తూరు, బెంగుళూరు హైవే ఫేసింగ్, సుచర్ ఇండియా ప్రైవేట్ నందు (డబుల్ రోడ్ కార్నర్) అమ్మకానికి కలదు. సంప్ర: 9885391777 [HA-33038]

■ గజం 749/- రూ॥ మాత్రమే. 532 గ॥లు 4.25L (50 మొక్కలు), 1064 గ॥లు 7.95L (100 మొక్కలు), 0.5 ఎ॥ 15L (210 మొక్కలు), 1 ఎ॥ 30L (420 మొక్కలు). సువర్ణ అవకాశం. 8317590453 [HA-15258]

■ JB ఇన్‌ఫ్రా సాగర్ హైవే ఆదిభట్ల & ఇబ్రహీంపట్నం HMDA ప్లాట్స్ 15,000/- & విజయవాడ హైవే 13,000. Ph: 9666715708 [SCA-24000272]

■ Urgent Sale Offer HMDA Final Approval Layout 1275 Sq. Yard Plot for Sale. Just 9000/- Per Sq. Yard (Fixed rate) @ Shadnagar. Bank Loan Available. Suitable for Function Hall and Farm House. Serious buyers can Contact: 8074553789 / 9000665825 [HA-98677]

■ Apartments with 15 units 2 BHK Flats with total builtup area of 15700 Sq.ft Sale near Taj hotel in Tirupati. Useful for home stay Accomdations for Immediate possession. Interested buyers. Pls Cont: 9392174441, 8179070775 [T-3215]

■ Ramanthapur, Indira Nagar Plot For Sale N/F, 20 feet road, 540 Sq Yards, Size 43'x114', 60K Per sq. Neg. Ph: 9949143453 [HA-98652]

■ Launching & Dussera Offer: Buy 242 Sq.Yds Farm Plot get Free 1 BHK Farm House 6999/- per Sq. Yd. Shadnagar nr. RRR 9676606974. [H-800514]

■ 156 Sq.yds Plot for Sale with G+1 Permission N/F, Somireddy Colony, Gated Community. Nr. Deendayal Nagar, Neredmet. Ph: 6305290449 [HA-98546]



Services

BUSINESS SERVICE

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్:9100329739 [800506]

BUSINESS OFFER

■ ఫ్రీ ఆన్‌లైన్ ఫ్రాంచైజ్ USA-MNC ద్వారా వ్యాపార అవకాశం. పెట్టుబడి లేకుండా నెలకు 50K సంపాదన. ఫ్రీ DEMO. ఫోన్: 7416728821 [H-783405]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్న, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. ఫోన్: 9398709618 [H-796641]

■ బాలకృష్ణ జువెల్లర్స్ బంగారం వస్తువులు ఆర్డర్‌పై చేయబడును. బంగారంపై అప్పు ఇప్పించబడును. బ్యాంకులో ఉన్నా కూడా టేక్‌ఓవర్. ఫోన్: 9704517420 [SCA24000292]

■ Data editing software projects are available for outsourcing to companies with minimum 5 computers.contact 9652438681 [HA-15265]

CHITS

■ కపిల్ చిట్స్ (Since 44 Yrs) లో 10, 25, 30, 50 లక్షలు & కోటి రూపాయల చిట్స్ కలవు వేకెంట్ చిట్స్ ఇప్పించబడును. ఫోన్: 8464919899 [H-782780]

INSURANCE

■ SBI Life:- GUARANTEED INCOME (PENSION) Upto 100 years & 1 Crore Financial protection for your Wife & Kids & Health insurance policy Call: 9398143903 [H-804873]

HEALTH CARE

■ కేరళ ఆయుర్వేద చికిత్స సెంటర్ : నడుము వెన్నెముక & తుంటి నొప్పి సియాటికా సమస్యలు 7 రోజుల్లో తగ్గించబడును స్త్రీ/పు.లకు & పక్షవాతము 25% కదలికలు 15 రో: ఇవ్వబడును & మెడ & భుజం నొప్పులు 5 రో: తగ్గించబడును & క్నీ మోకాలి నొప్పులు 100% మందులు & ఇతర సమస్యలకు చికిత్స & మందులు అందుబాటులో కలవు. 7893298095/ 9778222606 [HA-32849]

HOME NEEDS

PEST CONTROL

■ Brick Bat Coba Water Proofing Work Mesh Coating For Slab Leakage with Chemical & Pest Control: 9989755675 [H-804874]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Sudha Kukatlapalli W/o Gunti Sudhakar, R/o. H.No.25-68/1 East Anandh Bagh Malkajgiri. My Name Changed As Sudha Babu Kukatlapalli to Sudha Kukatlapalli [SCA24000346]

■ I, Motupalli Samanta Kumari, W/o Motupalli Sambasiva Rao (Late), House wife shall henceforth be known as MONDRATI SAMANTA KUMARI, D/o Mondrati Bapanayya (Late) for the purpose of claiming the unclaimed shares from different companies and IEPF. [HA-98663]

■ I hitherto known as Y Suresh Reddy (Old Name) Son of Y Rama Subba Reddy employed as officer in the Indian Army residing at Flat No D-607 Block, Om Sree Signet, General Road Yapral, Secunderabad, Telangana-500087 have changed my name and shall hereafter be known as Yenamala Suresh Reddy (New Name) vide affidavit No. Z-410326 dated 05 Oct 2024. [HA-747]

LOST

■ I, GUNDLAPALLY VISHWA S/o. Gundlapally Vikramraj, R/o.8-4-37/3, Vallab Nagar Colony, Old Bowenpally, Hyderabad- 500011, Telangana. I have Lost My Original Passport No. P6488901. While travelling at Gunfoundry. If Anyone find Call: 9949594294 [HA-14724]

OLD AGE HOME

■ వృద్ధులు, NRI'S, విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి, దీర్ఘకాలిక మంచాన నున్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్. ఉప్పల్ & ECIL-కీసర రోడ్, చీర్యాల్ 'x' రోడ్, భోజన వసతితో. ఫోన్: 7981467036, 9391039990, 8074327715 [H-778850]

TOURS & TRAVELS

■ నేపాల్ ముక్తినాథ్ యాత్ర ప్యాకేజీ 5 రాత్రి 6 రో॥ ఒక్కరికి 16000 INR + రైల్ టికెట్స్. కాల్/ వాట్సాప్: +91-9198595775 ఏజెంట్స్ ఆహ్వానించబడ్డారు. [SCA24000334]

■ SVS టూర్స్ శ్రీలంక, కాశీ, నేపాల్, భూటాన్, గుజరాత్, ఉజ్జయిని, ఒరిస్సా, అస్సాం చార్‌ధామ్, వైష్ణవి దేవి. TN 9030123243, 7386579123 [SCA24000329]

Name Correction

I Shivranjani Soni, w/o Vineet Kumar Soni, resident of D.No. 3-1-5/IC/ Flat No. 404, Ishta City Apartments, Upperpally, Attapur, Rajendranagar, K.V. Ranga Reddy District, Telangana State - 500048, states that my spouse's name has been mentioned as Vineet Soni in the passport which may please be read as VINEET KUMAR SONI for future and all purposes.

■ 2/11 పంచరామాల యాత్ర 2రో. 25/11 కర్ణాటక 7రో. 4/12 శ్రీలంక 6రో. 12/12 కాశీలో 9రో. జనవరి 20 పూరి, కలకత్తా, గౌహతి 12రో. జంగం శ్రావణ్ స్వామి. ఫోన్: 9704841370, 9491010560 [HA-14572]

■ కాశీ నేపాల్ యాత్రలు 15 Oct 12రో 20 యా కాశీ రామేశ్వరం Nov 2, 17 రో 24 యా టిఫిన్ + భో+ వసతితో 50% డిస్కౌంట్ మా టూర్ Hyd. Ph: 9493652100, 6304230161 [SCA24000278]

Wanted

■ పెద్దాయనను చూసుకోవడానికి మగ మనిషి కావలెను. మంచి జీతం. వసతి సౌకర్యం + భోజనం కలదు. ఫోన్: 9848454499 / 8367679977 [SCA24000354]

■ మారుతి Desire కార్ నడుపుటకు అనుభవం గల కార్ డ్రైవర్ కావలెను. అమీన్‌పూర్, కృష్ణారెడ్డిపేట్ ఏరియాల వారు సంప్రదించండి: 9985249352 [HA-14725]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 04040123376 [H-800508]

■ హైదరాబాద్! మియాపూర్‌లో ప్రముఖ హాస్పిటల్‌కు హౌస్‌కీపింగ్ మగ+ఆడవారు మరియు GNM, B.Sc. నర్సులు 1సం. అనుభవంతో కావలెను. Ph: 9866984584 [HA-33078]

■ PVC డోర్లు, కప్‌బోర్డ్స్ చేయుటకు పని తెలిసిన కార్పెంటర్లు, హెల్పర్లు కావలెను. మూసారాంబాగ్. ఫోన్: 9963149933 [HA-2940]

■ వంట, ఇంటిపని, పిల్లలను, పేషెంట్స్‌ని చూసుకోవడానికి కేర్ టేకర్స్ పంపబడును. 6309807798/ 9121099519 స్త్రీ/పు వర్కర్స్ కావలెను. [SCA-24000296]

■ చిక్కడపల్లిలో బ్యాంకు DSAలో పని చేయుటకు (లోన్ కలెక్షన్స్) అనుభవం ఉన్న టెలికాలర్స్ (DRA) ఉన్న స్త్రీ/పు కావలెను. Q: 10th - డిగ్రీ. ఫోన్: 9550668156 [H-783354]

■ ప్రముఖ No.1 కంపెనీలో Full / Part టైం ప్రతీ నెల 100000/-Rs సంపాదించండి. Contact: 9985944266 [SCA24000307]

■ ప్రముఖ కంపెనీలో వర్క్ చేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. Qul: 10th - డిగ్రీ, Sal: 20K - 30 K మీ అడ్రస్ వాట్సప్ చేయగలరు. వర్క్ ఫ్రం హోం అవకాశం కలదు. 8121818692. [M-1185467]

■ మదీనాగూడ, చంద్రాయన్‌గుట్ట, మైలార్ దేవపల్లి, నాగారం, కర్మన్‌ఘాట్ ఏరియాలకు హెల్పర్స్ (బాయ్స్) ప్రముఖ ఎలక్ట్రానిక్ షో రూంలో పని చేయుటకు కావలెను. 9గం॥ డ్యూటీ 4 వీక్లీ ఆఫ్స్+ ESI+PF+ మంచి జీతం : 9032153413 [H-796693]

■ 20 సం॥లోపు యువకులు హెల్పర్లు (హౌస్‌కీపింగ్)గా కావలెను. (SSC, 12000/- PM) దిల్‌సుఖ్‌నగర్. ఫోన్: 9000779933 [HA-2938]

■ Iconic Infra: HMDA & DTCP ప్రాజెక్ట్స్ శ్రీశైలం, సాగర్, విజయవాడ హైవేల్లో మార్కెటింగ్‌కు M/F కావలెను. ఫ్రీ ట్రైనింగ్, కమీషన్, విదేశీయానం. Ph: 9154102338 [HA-10867]

■ ఒమేగా హోమ్‌కేర్‌లో వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావాలి. ఫ్రీ ఫుడ్ వసతి. జీ: 20K. ఫోన్: 8977639662 [SCA24000291]

■ ప్రముఖ హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలో పనిచేయుటకు హెల్త్ అడ్వైజర్లు కావలెను. అర్హత : SSC ఆపైన. నోట్ : LIC ఏజెంట్స్ & జనరల్ వెహికిల్ ఇన్సూరెన్స్ & మోటార్ వెహికిల్స్ ఇన్సూరెన్స్ చేసేవారికి ఎగ్జామ్ లేకుండానే కోడ్ ఇవ్వబడును. ఫోన్ : 9849938003 [H-1177732]

■ Part time typist M/F for Advocate office. 3-4 hrs at Near Azampura Area Salary upto Rs. 10,000/- Ph : 9948625315, 9533394294 [HA-98670]

■ Wanted Doctors, Nurse, Lab Technician For Hospital &Exp Sales Men in Medical Hall Cont: 9866121683, 9951406000 [SCA24000336]

■ Required Female Air Ticketing Staff * ALL ZAIN TOURS & TRAVELS MALAKPET PH:- 9395559626 / 9652334426 [SCA24000358]

■ Walkin interview for ELECTRICIAN & MECHANIC CONTACT : 7989896938/ 9542341512 [HA-04880]

■ ISO Certified Facility Management Organization required Facility Managers, Manager, Field Officers. Call: 7671954016, 7995444426. [HA-14716]

FACULTY TEACHERS

■ హయత్ నగర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో ఉంటూ క్లీనింగ్ పనికై పనివారు (ఫ్యామిలీ) ట్యూటర్స్ కావలెను. జీతం + వసతి + భోజనం. ఫోన్: 8790998430 [SCA24000342]

■ Wanted Qualified and Experienced Teachers to teach Mathematics, Physical Science, English for High School and IIT Foundation Mathes, Physics, Chemistry Teachers, PETs, at St Mary's Vidyaniketan High School, Pragnapur- Gajwel, Siddipet (Dist) WhatsApp your resume 9348669798. Attend Demo Interview with certificates on Monday, 7th October 2024 9.00am to 3.00 pm. [HA-14722]

■ ST.Paul's HighSchool Hyderguda Wanted Trained Teachers Mathematics & General Science, Gen Science & Eng, Social Studies & Eng Biological Science, Physical Science, Lady P.E.T Req Candidate With B.Sc / B.com Computers Hand Written Application Passport size Photo, Certificates Xeroxs Sent to Principal before 15th Oct Ph: 9063403898 [SCA24000338]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు). ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం. 1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34
Ph: 040-2325 6000, Ext : 6235 Cell :9912225453

జోన్ సెంటర్స్

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పలి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9912225453	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9912225453
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీగా దేవానంద్



సాక్షి, సిటీబ్యూరో: పబ్లిక్ హెల్త్ అండ్ మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగం ఇంజినీర్ ఇన్ చీఫ్‌గా ఎం.దేవానంద్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన జీహెచ్‌ఎంసీలో చీఫ్ ఇంజినీర్(ప్రాజెక్ట్స్)గా పనిచేస్తున్నారు. పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీగా ఉన్న జియావుద్దీన్ పదవీ విరమణ పొందడంతో, ఆ స్థానంలో దేవానంద్‌ను పూర్తిస్థాయి అదనపు బాధ్యతలతో ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు మునిసిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. దానకిశోర్ ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ హెల్త్ ఈఎన్‌సీ తోపాటు జీహెచ్‌ఎంసీ ప్రాజెక్ట్స్ విభాగం చీఫ్ ఇంజినీర్‌గా కూడా దేవానంద్ బాధ్యతలు నిర్వహిస్తారని ఉత్తర్వులో పేర్కొన్నారు.

జీహెచ్‌ఎంసీ సీఈగా భాస్కర్‌రెడ్డి

జీహెచ్‌ఎంసీలో ఎస్ఎన్‌డీపీ ఎస్ఈగా పనిచేస్తున్న ఎస్.భాస్కర్‌రెడ్డిని ఆ విధుల్లో కొనసాగిస్తూనే జీహెచ్‌ఎంసీ చీఫ్ ఇంజినీర్ (మెయింటనెన్స్)గా నియమించారు. ఓహెచ్‌ఓపీ బేసిస్ మీద ఆయన్ను ఈ పోస్టులో నియమించారు.

రైతులకు మేలు చేకూరాలి

గడ్డిఅన్నారం పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవంలో మంత్రి సీతక్క



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సీతక్క

అబ్దుల్లాపూర్‌మెట్: గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ గొప్పతనాన్ని కాపాడుతూనే రైతులకు మేలు చేసే దిశగా నూతన పాలకవర్గం పనిచేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క ఆకాంక్షించారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ పండ్ల మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మార్కెట్ కమిటీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఏనాడూ ప్రజాసమస్యలు పట్టించుకోని కేసీఆర్, ఏడాది కాలంగా నిరంతరం ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న రేవంత్ సర్కారుపై బురదజల్లే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. గడిచిన పదేళ్ల కాలంలో గడ్డిఅన్నారం పండ్ల మార్కెట్‌ను కేసీఆర్ ప్రభుత్వం చిన్నాభిన్నం చేసిందని అన్నారు. చిలుక మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకవర్గం సమష్టి కృషితో మార్కెట్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేసి రైతులు, వ్యాపారుల మన్ననలు పొందాలన్నారు.

ఘజియాబాద్ పూజారిపై కొత్వాల్‌కు అసద్ ఫిర్యాదు



నగర పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ

బంజారాహిల్స్: ఉత్తరప్రదేశ్ రాష్ట్రం ఘజియాబాద్ జిల్లా మహంత్ దాస్నాదేవి ఆలయ ప్రధాన పూజారి యతి నర్సింగానంద్ గిరి సరస్వతిపై క్రిమినల్ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ శనివారం నగర పోలీసు కమిషనర్ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేశారు. దసరా పండుగ రోజున మహ్మద్ ప్రవక్త దిష్టిబొమ్మను దహనం చేయాలంటూ ఆయన అనుచిత వ్యాఖ్యలు చేసిన వీడియోలను వెంటనే సామాజిక మాధ్యమాల నుంచి తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నర్సింగానంద్ వ్యాఖ్యలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎందుకు ఖండించడం లేదో చెప్పాలన్నారు. నర్సింగానంద్ గతంలో జైలుకు కూడా వెళ్లివచ్చారని, ప్రస్తుతం బెయిల్‌పై బయట ఉన్నారని, ఆయన బెయిల్‌ను వెంటనే రద్దు చేయాలన్నారు.

ఫొటోలను మార్ఫింగ్ చేసిన యువకుల అరెస్టు

సాక్షి, సిటీబ్యూరో: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాలలో పోస్టు చేసిన ఇద్దరు యువకులను హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ మధులత తెలిపిన వివరాల ప్రకారం..పెద్దపల్లి జిల్లాకు చెందిన గడ్డం అనిల్ కుమార్, మహబూబ్‌నగర్‌కు చెందిన కాశమోని రమేష్‌లు సీఎం రేవంత్‌రెడ్డి ఫొటోలను మార్ఫింగ్ చేసి, 'కేటీఆర్ సేనారెడ్డి రంగ' అనే వాట్సాప్ గ్రూప్‌లో పోస్టు చేశారు. అవమానకర రీతిలో వ్యాఖ్యలు, కామెంట్లు పెట్టి సామాజిక మాధ్యమాలలో వైరల్ చేశారు. దీనిపై సైబర్ క్రైమ్ ఠాణాలో కేసు నమోదు చేసిన పోలీసులు..సాంకేతిక ఆధారాలతో ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, నాంపల్లి కోర్టులో హాజరుపరిచారు.

బహిరంగ ప్రకటన

[illegible]

సం/-

అసంపూర్తి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

జీహెచ్ఎంసీ కమిషనర్‌కు కార్పొరేటర్ వినతి


కమిషనర్‌తో సమస్యలపై చర్చిస్తున్న కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్: డివిజన్‌లో అసంపూర్తిగా మిలిగిపోయిన పనులన్నీ త్వరితగతిన పూర్తి చేయడానికి నిధులను మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ దేదీప్య విజయ్ జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కోరారు. ఈ మేరకు శనివారం ఆమె కమిషనర్ కార్యాలయానికి వెళ్ళి ఆమ్రపాలిని కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ వెంగళరావునగర్ డివిజన్‌లోని పలు బస్తీలు, కాలనీల్లో శానిటేషన్ అధ్వానంగా ఉందని అన్నారు. శానిటేషన్ పర్యవేక్షించడానికి అధికారులు లేకపోవడం వల్ల రోజురోజుకూ క్షీణిస్తుందని తెలిపారు. ముఖ్యంగా వెంగళరావునగర్ కాలనీలోని నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీహాల్ నిర్మాణం ఇటీవల మధ్యలోనే నిలిపివేశారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్‌ను సంప్రదించగా నిధులు మంజూరు చేయలేదని చెబుతున్నారని, దాని నిర్మాణానికి సరిపోయినంత నిధులు మంజూరు చేయాలని కోరారు. ఆయా సమస్యలను విన్న కమిషనర్ త్వరలోనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. కమిషనర్‌ను కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, అంబటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరి కంభంపాటికి డాక్టరేట్


డాక్టరేట్ పట్టాను అందుకుంటున్న యాదగిరి

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలోని జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఇన్‌చార్జి విభాగాధిపతి యాదగిరి కంభంపాటికి ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజంలో డాక్టరేట్ డిగ్రీని ప్రకటించింది. మాజీ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ నాగేశ్వర్ పర్యవేక్షణలో ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం శాఖ నుంచి 'ప్రమోషనల్ స్ట్రాటజీస్ ఇన్ తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఏ కేస్ స్టడీ' అన్న అంశంపై యాదగిరి పరిశోధన చేసి సమర్పించిన సిద్ధాంత గ్రంథానికి డాక్టరేట్ డిగ్రీ లభించింది. డాక్టరేట్ డిగ్రీని అందుకున్న యా దగిరిని జర్నలిజం శాఖల ఆచార్యులు, విద్యారంగ ప్రముఖులు, పరిశోధకులు, బంధుమిత్రులు అభినందించారు.



డిగ్రీ పట్టా అందుకున్న వేళ..

రూట్స్ కాలేజియమ్ గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు

శ్రీనగర్‌కాలనీ: జూబ్లీహిల్స్‌లోని దస్‌పల్లా హోటల్‌లో రూట్స్ కాలేజియమ్ గ్రాడ్యుయేషన్ సెర్మనీ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు డిగ్రీ పట్టాలను అందుకొని తమ ఆనందాన్ని తల్లిదండ్రులతో పంచుకొని సంబరపడ్డారు. ఈ వేడుకలకు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర హాజరై విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందించారు. అనంతరం రూట్స్ కాలేజియమ్స్ ఫ్రెషర్స్ డే వేడుకలను వైభవంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో, పలు సందేశాత్మక నాటికలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఎస్ అధికారి బత్తుల బాలకృష్ణ, బొందాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ చైర్మన్ బొందాడ రాఘవేంద్రరావు, రూట్స్ కాలేజియమ్ చైర్మన్ బీపీ పడాల, ప్రిన్సిపాల్ జి. విద్య, సిబ్బంది పాల్గొన్నారు.

సెంట్రల్ లేబర్ కమిషనర్‌కు వినతి


వినతి పత్రాన్ని అందిస్తున్న రైల్వే మాల్‌గోడౌన్ వేర్‌హౌస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు

శ్రీనగర్‌కాలనీ: దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోని హైదరాబాద్, గుంటూరు, విజయవాడ, గుంతకల్, నాందేడ్ డివిజన్ గూడ్స్ షెడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించాలని కోరుతూ భారతీయ రైల్వే మాల్ గోడౌన్స్ వేర్‌హౌస్ వర్కర్స్ యూనియన్ సౌత్ సెంట్రల్ జోన్ ప్రెసిడెంట్ డి. పద్మావతి, వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సెంట్రల్ లేబర్ కమిషనర్ దేవరకొండ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం శ్రీనగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గూడ్స్, గోడౌన్స్ కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కనీస జీతభత్యాలు, వసతులు లేకపోవడంతో అవస్థలు పడుతున్నారని, వారికి మెరుగైన వసతులు కల్పించాలని కమిషనర్‌ని కోరినట్లు తెలిపారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందించారని, త్వరితగతిన కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ సెక్రటరీ నాగప్రసాద్, వైస్ సెక్రటరీ బి.శ్రీనివాస్, ట్రెజరర్ దేవిరెడ్డి ఫణీంద్ర, వైస్ ట్రెజరర్ నాగేందర్, జోనల్ పీ. స్వాతి పాల్గొన్నారు.

అలయ్‌బలయ్‌ను విజయవంతం చేయండి


ఆహ్వాన పత్రికను అందజేస్తున్న బండారు విజయలక్ష్మి

రహమత్‌నగర్ (బోరబండ): హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఏర్పాటు చేసిన అలయ్‌బలయ్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కూతురు విజయలక్ష్మి కోరారు. శనివారం బోరబండ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కొత్త వెంకటేశ్‌ను ఆయన నివాసంలో కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సం దర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం తన తండ్రి బండారు దత్తాత్రేయ ఈ నెల 13న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ అలయ్‌బలయ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గంగారాజు, ప్రేమ్, రాజేందర్, చరణ్‌రెడ్డి, కృష్ణ, మన్మథ, చంద్రశేఖర్, పాల్ తదితరులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ వర్సిటీలో మహిళా ఉద్యోగులు

బతుకమ్మ సంబరాలు

బంజారాహిల్స్: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సుధారాణి, అకాడమిక్ డైరెక్టర్ గంటా పుష్పా చక్రపాణి, మహిళా విభాగం ఇన్‌చార్జి డైరెక్టర్ మేరీసునంద ప్రారంభించారు. అనంతరం మహిళా ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యక్రమంలో పల్లవి కబ్దే, డాక్టర్ రజని, డాక్టర్ రమాదేవి, మంజుల, సులోచన, సుహాసిని, రుషేంద్రమణి, కామాక్షి, విశ్వవిద్యాలయ మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల మహిళా ఉద్యోగులు, అధిపతులు, డీన్స్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, ఉద్యోగ సంఘాల నాయకులు మహేష్, కిషోర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

లిటిల్‌స్టార్ హైస్కూల్‌లో...

జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్–10లోని గాయత్రీ హిల్స్‌లో ఉన్న లిటిల్‌స్టార్ హైస్కూల్‌లో శనివారం బతుకమ్మ వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. విద్యార్థులు, ఉపాధ్యాయురాళ్లు సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మలను పేర్చి ఎత్తుకొని ఊరేగింపుగా పాఠశాల ఆవరణ వద్దకు తీసుకువచ్చారు. గాయత్రీహిల్స్ కాలనీ అధ్యక్షుడు కె. రాఘవులు, అసోసియేషన్ మెంబర్లు ఎల్.రమేష్, సుబ్బారావు, గోపాలకృష్ణ, సద్రుభీం, రవి, రంగయ్య తదితరులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ అస్మ తున్నీసాతో పాటు ఉపాధ్యాయులంతా విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆడి సందడి చేశారు.


లిటిల్‌స్టార్ హైస్కూల్‌లో బతుకమ్మ వేడుకలు


అన్నపూర్ణాదేవిగా శ్రీనగర్ కాలనీలోని భ్రమరాంబికా దేవి


గాయత్రీదేవిగా మాగంటి కాలనీలోని విజయ కనకదుర్గా దేవి అమ్మవారు


అన్నపూర్ణాదేవిగా ఫిలింనగర్‌లోని రాజరాజేశ్వరి దేవి


జీటీఎస్ టెంపుల్‌లో శ్రీగాయత్రీదేవి అలంకరణలో అమ్మవారు

అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

- కొనసాగుతున్న నవరాత్రోత్సవాలు
- పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అన్నదానాలు


సీతారామస్వామి దేవాలయంలో..


ఫిలింనగర్ దైవసన్నిధానంలో శత కలశాభిషేకం పూజలు చేస్తున్న అర్చకులు

బంజారాహిల్స్: దసరా నవరాత్రి ఉత్సవాలు ఆలయాల్లో వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజైన శనివారం పలు ఆలయాల్లో అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చింది. బంజారాహిల్స్‌రోడ్‌నెం. 12 విశ్వసాయి మందరింలోని కనకదుర్గా దేవి అమ్మవారు అన్నపూర్ణా దేవిగా దర్శనమిచ్చారు. అనంతరం ఇక్కడ నిర్వహించిన చండీ హోమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో రుద్రాభిషేకం, చక్రార్చన, చండీ హోమం వేడుకగా నిర్వహించారు. ఫిలింనగర్ మాగంటి కాలనీలోని విజయకనకదుర్గా దేవి ఆలయంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన పూజల్లో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఫిలింనగర్ దైవసన్నిధానంలోని రాజరాజేశ్వరి అమ్మవారికి శతకలశాభిషేకం పూజలు వైభవంగా నిర్వహించారు.


ఎస్పీఆర్‌హిల్స్‌లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు


ఇందిరానగర్ ఫేజ్-2లో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

రహమత్‌నగర్‌లో కలుషిత నీరు సరఫరా

రహమత్‌నగర్: రహమత్‌నగర్‌లో ఓ వీధిలో గతకొన్ని రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతుందని స్థానికులు వాపోతున్నారు. ఈ సందర్భంగా స్థానిక సీనియర్ నాయకుడు నరసింహ మాట్లాడుతూ స్థానికంగా ఉన్న వడ్డెర వీధిలో గత కొన్ని రోజులుగా కలుషిత నీరు సరఫరా అవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దీంతో అక్కడి ప్రజలు మినరల్ వాటర్ బాటిళ్లను కొనుగోలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జలమండలి అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరుతున్నారు.

కుల వృత్తులను ప్రోత్సహించాలి

లిబర్టీ: సంప్రదాయ కుల వృత్తులను నమ్ముకొని బతుకుబండి లాగుతున్న వృత్తిదారులను ఆదుకోవాలని బీసీ దళ్ జాతీయ అధ్యక్షులు దుండ్రు కుమారస్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తరతరాలుగా కుల వృత్తులనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వం ఆధునిక యుగంలో కులవృత్తుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని ఆయన అన్నారు. దళ్ కార్యాలయంలో జరిగిన వృత్తిదారుల సమావేశంలో ఆయన ఆయన మాట్లాడుతూ సరళీకరణ, ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ నేపథ్యంలో కులవృత్తులు కూలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంప్రదాయ వృతికారులైన గీత, నేత, స్వర్ణ, వడ్రంగిలు ఇలా అనేక వర్గాలు వృత్తినే జీవన భృతిగా మార్చుకొని తరతరాలుగా జీవనం సాగిస్తున్నారన్నారు. అనేక ప్రభుత్వాలు మారినప్పటికీ వృత్తిదారులను ఆదుకోవడం లేదని వాపోయారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

సభ్యత్వ నమోదును వేగవంతం చేయండి



సనత్‌నగర్: సభ్యత్వ నమోదును మరింత వేగవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర యువనేత మర్రి పురురవరెడ్డి అన్నారు. బీజేపీ సనత్‌నగర్ డివిజన్ యువ నాయకుడు వంశీకృష్ణ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్కు వద్ద జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన పురురవరెడ్డి పలువురికి సభ్యత్వాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ పాలనతో దేశ కీర్తిప్రతిష్టలను పెరగడమే కాకుండా నిరుపేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారి మన్ననలను పొందుతున్నారన్నారు. ఇంటింటికి వెళ్లి బీజేపీ సభ్యత్వ నమోదును వేగవంతం చేసి పార్టీని మరింత బలోపేతం చేసేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు క్రాంతికుమార్, దయానంద్, నర్సింగ్‌రావు,ఆకుల మహేష్, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణ, చందు, అనుదీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వెంకటస్వామి సేవలు చిరస్మరణీయం


నివాళులు అర్పిస్తున్న సదానంద్

లిబర్టీ: బడుగు, బలహీన వర్గాల కోసం నిరంతరం శ్రమించిన కేంద్ర మాజీ మంత్రి జి.వెంకటస్వామి సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి పి.సదానందు అన్నారు. కాకా జయంతి సందర్భంగా లిబర్టీ సమీపాన ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సదానందు మాట్లాడుతూ వెంకటస్వామి కేంద్ర మాజీ మంత్రిగా పని చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఆయన గుర్తు చేశారు. వెనుకబడ్డ దళిత, బలహీన వర్గాల ఆర్థిక, రాజకీయ, సామాజిక అభివృద్ధి కోసం పని చేశారని, నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయుడని అన్నారు.

గంజాయి విక్రేతల అరెస్టు



బంజారాహిల్స్: జూబ్లీహిల్స్ రోడ్డునెంబర్–36లో ఎక్సైజ్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు జరిపి గంజాయి విక్రయించేందుకు యత్నించిన ముగ్గురిని అరెస్టు చేశారు. ఖమ్మం జిల్లాకు చెందిన గుండెపూడి సూర్య అజయ్ (22), వరంగల్ జిల్లా వాసి దుగ్యాల రాజ్‌కుమార్ (25), కరీంనగర్ జిల్లాసి వర్షిత్ (21)లు ఖమ్మం జిల్లా నుంచి కేజీ రూ.10 వేల చొప్పున కొనుగోలు చేసి నగరానికి తీసుకువచ్చి 20 గ్రాముల ప్యాకెట్లుగా చేసి ఒక్కో ప్యాకెట్ రూ.1000ల చొప్పున అమ్ముతుంటారని విచారణలో తేలింది. వీరి నుంచి 3.2 కిలోల గంజాయి, 34 గ్రాముల ఓజీ కుష్ (ఓషియన్ గ్రోన్ హైబ్రిడ్ గంజా) తోపాటు రెండు బైక్‌లను, మూడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, వాసుదేవరావు, ఎస్‌ఐలు శ్రీనివాసులు, బ్రహ్మాచారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మారుతున్న రూపురేఖలు


నాగార్జున సర్కిల్‌లో ఏర్పాటు చేసిన జింకల నమూనా

బంజారాహిల్స్: నగర సుందరీకరణలో భాగంగా అధికారులు పంజగుట్ట, నాగార్జున సర్కిల్, బంజారాహిల్స్ రూపురేఖలనే మార్చేస్తున్నారు. ఇప్పటికే నాగార్జున సర్కిల్‌లో పలు నమూనాలను ఏర్పాటు చేసిన అధికారులు తాజాగా గెంతుతున్న జింకల నమూనాను ఏర్పాటు చేశారు. ఈ నమూనా చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రధాన రహదారులకిరువైపులా కూడా చూడచక్కని చిత్రాలను గీయిస్తున్నారు. ఈ సుందరీకరణ పనులు మరో 15 రోజుల్లో పూర్తవుతాయని అధికారులు తెలిపారు.

చేనేత రంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలి

లిబర్టీ: చేనేత రంగానికి ప్రభుత్వాలు చేయూతనివ్వాలని ఆదిలీలా ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ మాజీ సంచాలకులు డాక్టర్ ఎస్.ఆదినారాయణ ప్రభుత్వాలకు విన్నవించారు. చేనేత పరిశ్రమకు చేయూతలేక కాయల పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికులను ఆదుకొని వారి జీవన ప్రమాణాల్లో, జీవన స్థితిగతులను మెరుగుపరచాలని విన్నవించారు. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్కొక్క కార్పొరేషన్ రూ. 1000 కోట్ల రూపాయల కేటాయించాలని కోరారు. జాతీయ స్థాయిలో రాష్ట్రస్థాయిలో స్పష్టమైన చేనేత విధానాన్ని ప్రకటించాలని కోరారు.

మాధవీలతకు అవార్డు


అవార్డును అందుకుంటున్న మాధవీలత

ఫిలింనగర్: జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యాభవన్స్ పబ్లిక్ స్కూల్ విద్యాశ్రమం వైస్ ప్రిన్సిపాల్ మాధవీలతకు 'ఎథీనా అరిస్టీయా ఇన్‌స్పైరింగ్ టీచర్ అవార్డు లభించింది. హైదరాబాద్ సహోదయ స్కూల్స్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఇన్‌స్పైరింగ్ టీచర్ అవార్డ్స్–2024 ప్రదానోత్సవంలో ప్రపంచంలోనే అతి పెద్ద పిన్న వయస్కుడైన ప్రధానోపాధ్యాయుడు బాబర్ అలీ చేతుల మీదుగా మాధవీలత ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందించడం, నూతన ఆవిష్కరణల వైపు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నందుకుగాను ఈ అవార్డు రావడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు.

శ్రీవారికి పెద్ద శేషవాహన సేవ



వెంకటేశ్వరకాలనీ: శ్రీనగర్ కాలనీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీవారి నవాహ్నిక బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారికి ఉదయం పెద్ద శేషవాహన సేవ, సాయంత్రం హనుమంత వాహన సేవ నిర్వహించారు. పూజాదికాల్లో భాగంగా ఆలయ అర్చకులు ధ్వజారోహణ, బలిహరణ, నివేదన, తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. సాయంత్రం భేరీతాండవం, దేవతాహ్వానం, నిత్యహవనం, బలిహరణ, నివేదన తీర్థప్రసాద గోష్టి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు అసిస్టెంట్ సాలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా ద్వారకనాథ్, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.



కొండా సురేఖ వ్యాఖ్యలు సరికాదు


బ్రహ్మశ్రీ డాక్టర్ రాఘవేంద్ర సతీష్‌కుమార్ శర్మ

బంజారాహిల్స్: సినీ హీరో అక్కినేని నాగార్జునపై నీచమైన ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖ వాటిని ఉపసంహరించుకుంటే సరిపోదని బ్రహ్మశ్రీ డాక్టర్ రాఘవేంద్ర సతీష్‌కుమార్ శర్మ అన్నారు. శనివారం ఫిలిం చాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అక్కినేని కుటుంబంపై సురేఖ చేసిన వ్యాఖ్యలను ఖండించారు. సాటి మహిళపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన సురేఖ తక్షణమే మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సమంత కోసం ఎంతోమంది ముందుకువచ్చి మద్దతుగా నిలిచారన్నారు. సినిమా వాళ్లు ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారని, ఎప్పుడైనా విరాళాలు ఇచ్చావా? అని సురేఖను ప్రశ్నించారు. నోరు ఉంది కదా.. అని ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదన్నారు.

నూతన ఆవిష్కరణపై దృష్టిపెట్టండి : దానకిశోర్

సనత్‌నగర్: బేగంపేట సెయింట్ ఫ్రాన్సిస్ మహిళా కళాశాల 44వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు శనివారం సందడిగా జరిగింది. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినులు నూతన ఆవిష్కరణలపై దృష్టి పెట్టాలన్నారు. సామాజిక స్పృహతో అకాడమిక్ ఎక్స్‌లెన్స్‌ను మిళితం చేసి మహిళలను ఉన్నత స్థానాలకు చేర్చేందుకు సెయింట్ థెరిస్సా చేస్తున్న కృషిని అభినందించారు. ఎన్ఎస్ఎస్, ఎన్‌సీసీ, స్వర్ణోజ్వాల పథకం వంటి కార్యక్రమాల ద్వారా ప్రతి ఏడాది ఐదుగురు విద్యార్థులకు ఉచిత విద్యను అందించడం శుభపరిణామం అన్నారు. ప్రతిభ చాటిన విద్యార్థినులకు 40 బంగారు పతకాలను అందజేశారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912220379
9640081203

గాయత్రీ దేవిగా కీసరగుట్ట అమ్మవారు



కీసర: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కీసరగుట్ట శ్రీభవానీ శివదుర్గా అమ్మవారు శనివారం భక్తులకు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ చైర్మన్ నాగలింగం, ఈఓ సుధాకర్‌రెడ్డి, పండితులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

నేడు బాలగోపాల్ 15వ స్మారక సభ

సాక్షి, సిటీబ్యూరో: మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ బాలగోపాల్ 15వ స్మారక సభను ఆదివారం నిర్వహించనున్నట్లు హెచ్‌ఆర్‌ఎఫ్ ఉభయ రాష్ట్రాల సమన్వయ కమిటీ సభ్యుల్ ఎస్.జీవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్న ఈ సభలో వివిధ సామాజిక అంశాలపై ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు ప్రసంగించనున్నారు. 'ఇజ్రాయెల్ కొనసాగిస్తున్న మానవ హననం– పాలస్తీనా' అనే అంశంపైన ప్రముఖ రచయిత అచిన్ వనాయక్ ప్రసంగించనున్నారు. 'సామాజిక, రాజకీయ ఉద్యమాలలో క్వియర్ జీవితాలు, హక్కులు' అనే అంశంపై తాశి చోడుప్, 'స్వేచ్ఛ లేని అనుసంధానం'పై అంతర్జాల ఫ్రీడమ్ ఫెడరేషన్ నిర్వాహకులు అపర్‌గుప్తా తదితరులు ప్రసంగించనున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు లలిత్ వచన్ ఉమర్ ఖాలీద్, 'ఉపా చట్టం ఉచ్చులో పౌరులు' లఘు చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. మానవ హక్కుల వేదిక ప్రచురించిన పలు పుస్తకాలను ఆవిష్కరించనున్నారు.

మూసీ ప్రక్షాళనపై అసత్య ఆరోపణలు తగదు

ఉస్మానియా యూనివర్సిటీ: మూసీ నది ప్రక్షాళనపై అసత్య ఆరోపణలు మానుకోవాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ బీఆర్‌ఎస్, బీజేపీ నాయకులకు హితవు పలికారు. ఓయూలో శనివారం ఆయన మాట్లాడుతూ మూసీ నది కలుషిత సాగు, తాగునీటితో పాటు గాలి కాలుష్యంతో సతమతమవుతున్న ప్రజల గురించి పట్టించుకోకుండా సమస్యను రాజకీయాలకు వాడుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. నగరంతో పాటు మూసీ పరివాహక ప్రాంతాలు నల్గొండ జిల్లా వరకు కలుషిత నీటితో పండిన పంటలు తిని ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మూసీ ప్రక్షాళన కారణంగా నష్టపోయిన పేద ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై విష ప్రచారం మానుకోవాలని, మల్లన్న సాగర్ బాధితుల వద్దకు వెళ్లి బీఆర్‌ఎస్ నాయకులు మాట్లాడాలన్నారు.

దేవాదాయ శాఖలో ప్రమోషన్లపై హర్షం



కృష్ణమాచార్యులు

సుల్తాన్‌బజార్: రాష్ట్రంలోని వివిధ ఆలయాల్లో విధులు నిర్వర్తిస్తున్న జూనియర్ అసిస్టెంట్లకు ప్రభుత్వం కార్యనిర్వహణ అధికారులుగా థర్డ్ గ్రేడ్ పదోన్నతులు కల్పించడంపై దేవాదాయ శాఖ అర్చక ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కందూరి కృష్ణమాచారి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. దేవాదాయ శాఖ కమిషనర్‌గా హన్మంతరావు బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలో సెకండ్ గ్రేడ్ ఈఓ ప్రమోషన్లు, శనివారం 32 మందికి థర్డ్ గ్రేడ్ ఈఓ ప్రమోషన్లు ఇవ్వడం కాంగ్రెస్ ప్రభుత్వానికే చెందిందన్నారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ హయాంలో ప్రమోషన్లు రావడంపై దేవాదాయ శాఖ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారులు పరిష్కరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆలయ వ్యవస్థను మెరుగుపర్చడం దేశానికే ఆదర్శప్రాయం కావాలని ఆయన ఆకాంక్షించారు.

రాష్ట్ర అభివృద్ధిలో అగర్వాల్ సమాజ్ ప్రముఖ పాత్ర

- డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్
- ఘనంగా అగ్రసేన్ మహారాజ్ జయంతి వేడుకలు



సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ అగర్వాల్ సమాజ్ ఆధ్వర్యంలో అగ్రసేన్ మహారాజ్ 5148వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ మాట్లాడుతూ అగ్రసేన్ మహారాజ్ బోధనలను పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధిలో అగర్వాల్ సమాజ్ ప్రముఖ పాత్ర పోషిస్తోందని తెలిపారు. వైద్య, మహిళా సాధికారత, రక్తదాన శిబిరాలు, ఇలా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో సమాజ్‌కు చెందిన వారు చురుగ్గా పాల్గొంటున్నారని వివరించారు. సంఘంలోని సభ్యులు వారి బోధనలు, విలువలకు కట్టుబడి ఉండటం అభినందనీయం అన్నారు. మనీష్ అగర్వాల్ మాట్లాడుతూ అగర్వాల్ సమాజ్ గత సంవత్సర కాలంగా కమ్యూనిటీ కార్యక్రమాలను అమలు చేయడంలో మద్దతు ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ సుల్తానియా, ఉమెన్ సేఫ్టీ వింగ్ డీజీపీ శిఖా గోయెల్ తదితరులు హాజరయ్యారు.

బుక్ ఫెయిర్ గౌరవ సలహాదారులుగా రామచంద్రమూర్తి, కోదండరాం



సాక్షి, సిటీబ్యూరో: 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ గౌరవ సలహాదారులుగా ప్రముఖ సీనియర్ జర్నలిస్టు కె.రామచంద్రమూర్తి, ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుక్‌ఫెయిర్ సర్వసభ్య సమావేశం శనివారం బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా గౌరవ సలహాదారులను కమిటీ ఎన్నుకుంది. దీంతో పాటు బుక్‌ఫెయిర్ కొత్త నిబంధనలను కమిటీ ఏకగ్రీవంగా ఆమోదించింది. బుక్‌ఫెయిర్ నిర్వహన డిసెంబర్ చివరి వారంలో నిర్వహించాలని తీర్మానించింది. త్వరలోనే తేదీలు, స్టాళ్ల నిర్వహణనకు సంబంధించిన ప్రకటన వెల్లడించనున్నట్లు పేర్కొంది. రామచంద్రమూర్తిని మర్యాదపూర్వకంగా కమిటీ సభ్యులు సన్మానించారు. సమావేశంలో బుక్‌ఫెయిర్ ధ్యక్షుడు కవి యాకూబ్, ప్రధాన కార్యదర్శి ఆర్.వాసు, ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, శోభన్‌బాబు, కోశాధికారి నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి సూరిబాబు, సురేష్‌బాబు, ఎమెస్కో అధినేత విజయ్‌కుమార్, వీక్షణం ఎడిటర్ ఎన్.వేణు గోపాల్‌తో పాటు తెలుగు పబ్లిషర్లు పాల్గొన్నారు.

హోటళ్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

సాక్షి, సిటీబ్యూరో: నగరంలోని హోటళ్లు, తినుబండారాలు విక్రయించే దుకాణదారులు ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ నిబంధనలు పాటిస్తూ నాణ్యతా ప్రమాణాలు మెరుగుపరచుకోవాలని, ప్రజలకు సరఫరా చేసే ఆహారం సురక్షితమైనదిగా ఉండాలని పేర్కొంటూ హోటళ్లు పాటించాల్సిన మార్గదర్శకాలను జీహెచ్‌ఎంసీ జారీ చేసింది. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్సుల కేటగిరీలోని హోటళ్లతోపాటు 50కి మించి సీట్లున్న ఈటింగ్ సెంటర్లు నిబంధనలు తప్పక పాటించాల్సిందిగా జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి పేర్కొన్నారు.

చార్జీలకు రెక్కలు



ఇరాక్, ఇజ్రాయెల్ ఘర్షణతో పెరిగిన ఫ్లైట్ టికెట్ ధరలు

- పశ్చిమాసియా మీదుగా నిలిచిపోయిన విమానాల రాకపోకలు
- హైదరాబాద్ నుంచి అమెరికాకు చార్జీలు రెట్టింపు
- విద్యార్థులు, పర్యాటకులపైనా అధిక భారం
- ఇజ్రాయెల్ నుంచి వచ్చేవారికి కూడా ఆర్థికంగా భారమే..

సాక్షి, సిటీబ్యూరో: ఇరాక్, ఇజ్రాయెల్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణంతో విమాన చార్జీలు అకస్మాత్తుగా పెరిగాయి. సాధారణ రోజుల్లో ఉండే చార్జీలకంటే రెట్టింపయ్యాయి. యుద్ధం కారణంగా పలు ఎయిర్‌లైన్స్ పశ్చిమాసియా దేశాల గగనతలం మీదుగా విమానాల రాకపోకలను రద్దు చేశాయి. అదేసమయంలో ప్రత్యామ్నాయంగా యూరోప్ నుంచి సర్వీసులను నడుపుతున్నాయి. దీంతో చార్జీలు పెరిగినట్లు నగరానికి చెందిన పలు ట్రావెల్స్ సంస్థల ప్రతినిధులు తెలిపారు. హైదరాబాద్ నుంచి అమెరికా, తదితర దేశాలకు వెళ్లే విద్యార్థులు, పర్యాటకులకు ప్రయాణం మరింత భారంగా మారింది. కొంతకాలంగా అమెరికా వీసాల సంఖ్యను పెంచడంతో విద్యార్థులు, పర్యాటకుల రాకపోకలు గణనీయంగా పెరిగాయి. ఇప్పటికే బుక్ చేసుకున్న వారు యథావిధిగా తమ ప్రయాణాలను కొనసాగిస్తుండగా, కొత్తగా వెళ్లే ప్రయాణికులు మాత్రం చార్జీల రెట్టింపు దృష్ట్యా ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నట్లు కూకట్‌పల్లికి చెందిన ఓ ట్రావెల్స్ ఏజెన్సీ ప్రతినిధి చెప్పారు. హైదరాబాద్ నుంచి అమెరికాతో పాటు గల్ఫ్ దేశాలకు టిక్కెట్ బుకింగ్‌లు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. మరోవైపు యుద్ధాన్ని దృష్టిలో ఉంచుకొని ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాల నుంచి నగరానికి వచ్చే వారికి కూడా ప్రయాణం భారంగా మారింది. ఇజ్రాయెల్‌లోని వివిధ నగరాల్లో స్థిరపడ్డ తెలుగువారిలో కొందరు ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని హైదరాబాద్‌కు వచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని, ఐరోపా మీదుగా ప్రయాణం చేయాల్సి రావడం వల్ల చార్జీలు పెరిగాయని ఇజ్రాయెల్‌లోని హర్జాలియా నగరంలో నివాసం ఉంటున్న కొల్లాబత్తుల లాజరస్ తెలిపారు.

అమెరికా ప్రయాణికులే ఎక్కువ..

శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ప్రతిరోజూ సుమారు 10 వేల మందికి పైగా వివిధ దేశాలకు రాకపోకలు సాగిస్తారు. వారిలో సగానికి పైగా అమెరికాకు వెళ్లే వారే ఉంటారు. హైదరాబాద్ నుంచి వాషింగ్టన్, న్యూయార్క్, చికాగో, శాన్‌ఫ్రాన్సిస్కో, అట్లాంటా, డల్లాస్, హూస్టన్ తదితర నగరాలకు తెలుగువారి రాకపోకలు ఎక్కువ. సాధారణంగా అయితే ఈ నగరాలకు రూ.90 వేల నుంచి రూ.లక్ష వరకు చార్జీ ఉంటుంది. ప్రస్తుతం ఇది రూ.1.5 లక్షల వరకు పెరిగింది. ప్రయాణికుల డిమాండ్ ఎక్కువగా ఉన్న డల్లాస్ నగరానికి ఏకంగా రూ.3 లక్షల వరకు చార్జీల భారం పెరిగింది. పశ్చిమాసియాకు బదులు లండన్ మీదుగా వెళ్లడం వల్లనే పలు విమాన చార్జీలను పెంచినట్లు రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చెందిన ఓ అధికారి వెల్లడించారు. యుద్ధ వాతావరణం వల్ల పలు ఎయిర్‌లైన్స్ తమ సర్వీసులను కూడా రద్దు చేస్తున్నాయి. జర్మనీ ఫ్రాంక్‌ఫర్ట్ నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన విమానాన్ని రెండు రోజుల క్రితం లూఫ్తాన్సా ఎయిర్‌లైన్స్ రద్దు చేసింది. ఎయిర్‌లైన్స్ స్వతహా తమ సర్వీసులను రద్దు చేసుకోవడమే కాకుండా మిడిల్ ఈస్ట్ మీదుగా పయనించేందుకు ప్రయాణికులు కూడా విముఖత చూపుతున్నారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే కొన్ని ఫ్లైట్‌లలో సీట్లు ఖాళీగా ఉండగా, లండన్ మీదుగా బయలుదేరే వాటికి మాత్రం డిమాండ్ ఎక్కువగా ఉంది. హైదరాబాద్ నుంచి సుదూరంగా ఉన్న జోహెనెస్‌బర్గ్, కైరో, మొరాకో తదితర ఆఫ్రికన్ దేశాలకు ఉద్యోగ, ఉపాధి కోసం వెళ్లే ప్రయాణికులపైనా చార్జీల భారం పెరిగింది.

భయం లేదు.. అయినా వెళ్లాల్సిందే..

యుద్ధం కారణంగా ఇప్పటి వరకు తమకు ఎలాంటి భయందోళన లేకపోయినా సొంత ఊళ్లకు వెళ్లాలని భావిస్తున్నట్లు ఇజ్రాయెల్‌లో ఉంటున్న కొందరు తెలుగువారు తెలిపారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 5 వేల మందికి పైగా ఇజ్రాయెల్‌లోని వివిధ నగరాల్లో ఉంటున్నారు. వారిలో కొందరు కేర్ గివర్స్‌గా పని చేస్తున్నారు. మరి కొందరు నిర్మాణ రంగంలో పనిచేస్తున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు కూడా ఉన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో అక్కడ ఉండటం కంటే సొంత ఊళ్లలో ఉండటమే మేలని భావించేవాళ్లు హైదరాబాద్‌కు తిరుగుముఖం పడుతున్నారు. ఇలా వచ్చేవారు కూడా లండన్ మీదుగానే నగరానికి రావాల్సి ఉంటుంది. దీంతో గతంలో కంటే ప్రస్తుతం రూ.25 వేల నుంచి రూ.35 వేల వరకు చార్జీలు పెరిగినట్లు పలువురు తెలుగువారు చెప్పారు.

దేశం విడిచివెళ్లిన హర్షసాయి

– అడ్వొకేట్ నాగూర్‌బాబు



బంజారాహిల్స్: యూట్యూబర్ హర్షసాయి దేశం విడిచి పారిపోయినట్లు అడ్వొకేట్ నాగూర్‌బాబు తెలిపారు. మెగా సినిమా రైట్స్ కోసం బాధితురాలిపై అఘాయిత్యం చేసినట్లు తెలిపారు. యూట్యూబర్ హర్షసాయి వ్యవహారంపై శనివారం ప్రసాద్‌ల్యాబ్స్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన పీఆర్ టీమ్‌తో ఇక్కడి వారందరినీ మేనేజ్ చేస్తున్నట్లు తెలిపారు. హర్షసాయి బెట్టింగ్ మాఫియా బయటకు తెచ్చామని, మీడియా సంస్థలపై కేసులు వేస్తున్నట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. బాధితురాలిని మానసిక క్షోభకు గురిచేస్తున్నారన్నారు. హర్షసాయి కొన్ని ఆడియోలు, వీడియోలను సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేసి బాధితురాలిని ఇబ్బందికి గురిచేస్తున్నారన్నారు. హైకోర్టు ఈ విషయంపై సీరియస్ అవడం జరిగిందన్నారు. వెంటనే సోషల్ మీడియాలో ఉన్న పోస్టులు, క్లిప్పింగ్స్ తీసివేయాలని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. హర్షసాయి తండ్రి పేరు ఎఫ్ఐఆర్‌లో లేకపోయినా హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారన్నారు. ఆ బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిందన్నారు.

హర్షసాయిపై లుక్ అవుట్ నోటీసులు

మణికొండ: యూట్యూబర్ హర్షసాయిపై పోలీసులు లుక్ అవుట్ నోటీసులను జారీ చేశారు. ఓ యువతిపై అత్యాచారం చేయడంతో పాటు ఆమె నగ్న చిత్రాలతో బ్లాక్ మెయిల్‌కు పాల్పడటం, ఆమె వద్ద రూ.2 కోట్లు తీసుకుని మోసం చేయడం వంటి నేరాలతో అతడిపై నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అతడిని అరెస్టు చేసేందుకు నార్సింగి పోలీసులు బృందాలుగా ఏర్పడి ప్రయత్నం చేసినా లాభం లేకపోవడంతో లుక్ అవుట్ నోటీసులను జారీ చేసినట్లు తెలిసింది. అతడి వివరాలను అన్ని పోలీస్‌స్టేషన్లకు పంపినట్లు సమాచారం. ఇదే విషయాన్ని నార్సింగి ఇన్‌స్పెక్టర్ హరికృష్ణారెడ్డిని వివరణ కోరేందకు ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు.

అణగారిన వర్గాల కోసం 'కాకా' కృషి

జయంతి వేడుకల్లో మంత్రులు పొంగులేటి, సీతక్క, శ్రీధర్‌బాబు



వెంకటస్వామి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పొంగులేటి, జానారెడ్డి, జి.వినోద్ తదితరులు

కవాడిగూడ: కేంద్ర మాజీ మంత్రి, దివంగత జి.వెంకటస్వామి నిరుపేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా జీవితాంతం, కృషి చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. నిరుపేదలకు నిలువ నీడ కల్పించేందుకు తనవంతు కృషి చేశారని అన్నారు. వెంకటస్వామి కేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో కార్మికుల హక్కుల కోసం అనేక చట్టాలకు రూపకల్పన చేశారని అన్నారు. ట్యాంక్‌బండ్‌పై ఉన్న జి.వెంకటస్వామి విగ్రహం వద్ద 95వ జయంతిని పురస్కరించుకొని శనివారం నివాళులర్పించారు. కార్యక్రమానికి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, మాజీ మంత్రులు కె.జానారెడ్డి, పి.శంకర్‌రావు, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, కుటుంబసభ్యులు గడ్డం వినోద్, గడ్డం వివేక్, ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, మాల వారియర్స్ అధ్యక్షుడు జంగా శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ జాతీయ అధ్యక్షుడు ఉస్తాద్ రాజు, మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రాంచందర్, పీపుల్స్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ బాల కృష్ణ, మైనార్టీ కమిషన్ మాజీ వైస్ చైర్మన్ బి.శంకర్‌లూక్ తదితరులతో పాటు పలు సామాజిక సంఘాల నేతలు హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటస్వామి తన జీవితాంతం అనగారిన వర్గాల ప్రజల పక్షాన పోరాటం చేశారని కొనియాడారు. వెంకటస్వామి పేదలకు నీడ కల్పించేందుకు తన ఇంటి పేరునే గుడిసెల వెంకటస్వామిగా మార్చుకున్నారని వారు పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నేటి రాజకీయ నాయకులు తమవంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో అతికొద్ది మంది ప్రజానాయకుల్లో కాకా ఒకరని కొనియాడారు. కుటుంబసభ్యులతో పాటు అభిమానులు నివాళులర్పించారు.

భవిష్యత్ తరాల కోసమే మూసీ ప్రక్షాళన



సమావేశంలో మాట్లాడుతున్న భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

నాగోలు: 30 ఏళ్లుగా మూసీ ప్రక్షాళన చేస్తామని అని ప్రభుత్వాలు చెప్పాయి. కానీ ఏ ప్రభుత్వం ఆచరణలో పెట్టలేదు. 10 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన తమ ప్రభుత్వం ఎంతో నిబద్ధతతో మూసీ నది ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. ఇది భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూసీ ప్రక్షాళనపై వాస్తవాలను వివరించడానికి ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లోని మూసీ పరివాహక ప్రాంత రైతులతో నాగోలులోని శుభం కన్వెన్షన్‌లో శనివారం రాత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీపై ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. మూసీ కారణంగా ఒకప్పుడు ఎంతో గొప్పగా ఉన్న నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలు ఇప్పుడు కాలుష్య కోరల్లో చిక్కుకున్నాయన్నారు. మూసీ ప్రక్షాళన చేసి మంచినీటితో నింపుతామని చెప్పారు. ఇందుకు సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెప్పారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యంగా కారణంగానే మూసీ నది మురికి కూపంగా తయారయ్యిందన్నారు. హైదరాబాద్ భవిష్యత్తు కోసం ప్రభుత్వం చేపడుతున్న మూసీ ప్రక్షాళనకు రైతులు సహకరించాలని కోరారు. నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కోసం మూసీ ప్రక్షాళన చేయడం లేదని, హైదరాబాద్ ప్రజల మంచి కోసం చేస్తున్నామని తెలిపారు. కేసీఆర్ పదేళ్లలో చేయని పనులు రేవంత్‌రెడ్డి 10 నెలల్లో చేశారన్నారు. ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. కేటీఆర్ గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని, కేటీఆర్‌ను ఇక నుంచి గోబెల్స్ అని పిలుస్తారని అన్నారు. పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాలు ప్రజల్లో భయాందోళనలు సృష్టిస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, మందుల సామేల్, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సోమాజిగూడ కార్పొరేటర్ భర్త వినూత్న నిరసన

డ్రైనేజీలోకి దిగి మురుగు శుభ్రం చేసిన శ్రీనివాస్‌యాదవ్



పంజగుట్ట: సోమాజిగూడ కార్పొరేటర్ భర్త వనం శ్రీనివాస్ యాదవ్ వినూత్న నిరసనకు దిగాడు. అమీర్‌పేట మార్కెట్‌లో నెల రోజులుగా డ్రైనేజీ పొంగి పారుతున్నా వాటర్ వర్క్స్, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతుండంటూ ఏకంగా డ్రైనేజీలోకి దిగి మురుగు నీరు శుభ్రం చేశారు. ఫిర్యాదు చేస్తున్న ప్రతిసారీ లేబర్‌ను పంపిస్తున్నారు.. వారు నామమాత్రంగా పనిచేసి వెళ్తున్నారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య తీవ్రత రోజురోజుకూ పెరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వచ్చి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటూ పలుమార్లు జీహెచ్‌ఎంసీ అధికారులను కలిస్తే వారు వాటర్‌వర్క్స్ అధికారులను కలవమని, వారిని కలిస్తే జీహెచ్‌ఎంసీని కలవమని చెబుతున్నారని, రెండు శాఖల మధ్య సమన్వయ లోపంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీంతో తానే స్వయంగా డ్రైనేజీ మ్యాన్‌హోల్‌లోకి దిగి శుభ్రం చేస్తున్నానని తెలిపారు. ఇక వర్షం పడితే పరిస్థితి మరీ దారుణంగా ఉంటుందని స్థానిక వ్యాపారస్తులు అంటున్నారు. ఒక కార్పొరేటర్ భర్త, సీనియర్ రాజకీయ నాయకుడు చెబితేనే అధికారులు పట్టించుకోకపోతే సామాన్యుల పరిస్థితి ఏమిటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

మూసీ నిర్వాసితుల జీవనోపాధి మెరుగుకు కమిటీ

సాక్షి, సిటీబ్యూరో: మూసీ నిర్వాసితులకు మెరుగైన జీవనోపాధిని కల్పించేందుకు 'కన్సల్టేటివ్ లైవ్లీవుడ్ సపోర్ట్ కమిటీ'ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సెర్ప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చైర్మన్‌గా, జీహెచ్‌ఎంసీ కమిషనర్ వైస్ చైర్మన్‌గా, టీమాస్ సీఈఓ, మైనార్టీ సంక్షేమశాఖ డైరెక్టర్, మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్, సాంఘిక సంక్షేమశాఖ కమిషనర్, బీసీ సంక్షేమశాఖ డైరెక్టర్ సహా మొత్తం 14 మంది సభ్యులతో ఈ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు శనివారం జీఓ నంబర్ 477 జారీ చేసింది. ఆరేళ్లలోపు పిల్లలను స్కూళ్లలో చేర్పించడం, మహిళా స్వయం సహాయ సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేయడం, కుటుంబ ఆర్థిక స్థితిగతులను మెరుగుపర్చడం, జీవనోపాధి కల్పించడం, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల కార్పొరేషన్ల నుంచి అర్హులైన వారికి సంక్షేమ పథకాల కింద ప్రయోజనం కల్పించడం, విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లలో అడ్మిషన్లు కల్పించి వారి ఉన్నత చదువులకు సహకరించడం వంటి పనులు చేయనుంది.

ట్రావెల్ బస్ డ్రైవర్లకు నిరంతరం డీడీ తనిఖీలు!

సాక్షి, సిటీబ్యూరో: మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ప్రైవేట్ బస్ డ్రైవర్లపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు నిరంతరం నిఘా పెడుతున్నారు. ఈక్రమంలో సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో ప్రతి ట్రిప్‌లో ప్రైవేట్ బస్ డ్రైవర్లకు డ్రంకెన్ డ్రైవ్ (డీడీ) తనిఖీలు నిర్వహించాలని ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ జోయెల్ డేవిస్ నిర్ణయించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ట్రావెల్ ఏజెన్సీ డ్రైవర్లకు ప్రయాణానికి ముందు, తర్వాత డీడీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో మద్యం మత్తులో బస్ నడుపుతున్న ముగ్గురు డ్రైవర్లపై మోటారు వాహన చట్టం–1988 సెక్షన్ 185(ఏ) కింద కేసులు నమోదు చేసి, న్యాయస్థానంలో హాజరుపరిచారు. మద్యం సేవించి వాహనాలు నడిపి, ప్రమాదాలకు కారణమైతే భారతీయ న్యాయ సంహిత (బీఎన్‌ఎస్) సెక్షన్–105 కింద గరిష్టంగా పదేళ్ల పాటు జైలు శిక్ష, జరిమానా ఉంటుంది.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సాక్షి, సిటీబ్యూరో: ఆర్టీసీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ –ఐఎన్‌టీఎస్‌సీ ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసింది. బస్ భవన్ ఎదుట 55 రోజుల సమ్మెలో అమరులైన 32 మంది కార్మికులకు శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ ఎస్‌డబ్ల్యూ – ఐఎన్‌టీయూసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ మహమ్మద్ మాట్లాడుతూ ఆర్టీసీ పరిరక్షణలో భాగంగా ఐదేళ్ల క్రితం జరిగిన సమ్మెలో 32 మంది కార్మికులు చనిపోయారని గుర్తు చేశారు. టీజీఎస్ ఆర్టీసీ సంక్షోభంలో ఉందని, కార్మికులకు పనిభారం పెరిగిందని, కార్మికులపై వేధింపులు పెరిగాయని, ఆర్టీసీకి ప్రభుత్వం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని ఆయన కోరారు. మిగిలిన కార్మికులకు బాండ్ డబ్బులు విడుదల చేయాలని, పెండింగ్ డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రత్యక్ష పోరాటంలోకి దిగుతామని సయ్యద్ మహమ్మద్, రాజిరెడ్డి అబ్రహం ఆర్టీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జక్కుల మల్లేష్, ఇతర నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



ఉత్తమ సేవలకు ఎక్సలెన్స్ అవార్డులు



ఎక్సలెన్స్ అవార్డు అందుకుంటున్న కాంటినెంటల్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గురు ఎన్.రెడ్డి

మాదాపూర్: మాదాపూర్‌లోని శిల్పకళా వేదికలో మూడు రోజుల పాటు కొనసాగిన జీ–స్పార్క్ 2024 శనివారం ముగిసింది. ఉత్తమ సేవలు అందించిన హాస్పిటల్స్‌కు ఎక్సలెన్స్ అవార్డులను అందజేశారు. ఇన్ఫెక్షన్ ప్రివెన్షన్, కంట్రోల్, యాంటిమైక్రోబయాల్ స్టీవార్డ్‌షిప్‌లో అత్యుత్తమంగా గుర్తించినందుకు, ప్రపంచస్థాయి ఆరోగ్య సంరక్షణ ప్రమాణాలను అమలు చేస్తున్నందుకు నగరానికి చెందిన కాంటినెంటల్ హాస్పిటల్స్‌కు అవార్డును జీ–స్పార్క్ చైర్మన్ డాక్టర్ రంగారెడ్డి, డాక్టర్ బీఆర్ సామన్న, కో చైర్ ఆర్.గోవింద్ హరి అందజేశారు. కాంటినెంటల్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ గురు ఎన్.రెడ్డి మాట్లాడుతూ కాంటినెంటల్ హాస్పిటల్ స్థాపించినప్పటి నుంచి 11 ఏళ్లుగా ఇన్‌ఫెక్షన్లను నియంత్రించడానికి నివారణ చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అవార్డు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

పూడుకుపోయిన మ్యాన్‌హోళ్లకు డీసిల్టింగ్

- సీవరేజీ స్పెషల్ డ్రైవ్‌పై క్షేత్రస్థాయి పరిశీలన

సాక్షి, సిటీబ్యూరో: రహదారుల్లో పూడుకుపోయిన మ్యాన్‌హోళ్లను గుర్తించి డీసిల్టింగ్ చేసి చూడాలని జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్‌రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సీవరేజీ ఓవర్ ఫ్లో స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పలు ప్రాంతాల్లో శనివారం ఆయన పర్యటించి క్షేత్రస్థాయిలో డ్రైనేజీల డీసిల్టింగ్ పనులను పరిశీలించారు. డీసిల్టింగ్‌తో సమస్య పరిష్కారం కాకుంటే కొత్త పైప్‌లైన్ నిర్మించుకోవడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ముందుగా ఖైరతాబాద్, ఏసీ గార్డ్స్‌లో సమస్యాత్మక ప్రాంతాల్లో పర్యటించారు. సీబీఐ కాలనీ, బడా గణేష్, సైఫాబాద్ పోలీస్ స్టేషన్ నుంచి ఐమాక్స్.. అక్కడి నుంచి ఎన్టీఆర్ గార్డెన్ ముందు రహదారిపై ఉన్న ఏ–ట్రంక్ మెయిన్‌లోకి చేరుతున్న సీవరేజ్ లైన్లను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అక్కడున్న మ్యాన్‌హోళ్లు పూడుకుపోయినట్లు గుర్తించారు. దీనికి శాశ్వత పరిష్కారంగా ధ్వంసమైన మ్యాన్‌హోళ్లను పునర్నిర్మించాలన్నారు.



గవర్నర్ దత్తత కాలనీలో..

గవర్నర్ దత్తత తీసుకున్న ఇందిరానగర్‌లో ఎండీ అశోక్‌రెడ్డి పర్యటించారు. కొన్ని నివాసాలకు నల్లా కనెక్షన్లకు ట్యాప్‌లు లేకుండా ఉండటం చూసి.. దూరం నుంచి తీసుకువస్తున్న మంచి నీటిని ఇలా వదిలేయడం సరికాదని సూచించారు. ఆ తర్వాత ఏసీ గార్డ్స్ పీటీఐ బిల్డింగ్‌కు అనుకుని ఉన్న బిస్టివాడ నుంచి లక్డీకాపూల్ వరకు పర్యటించి సమస్యలను గుర్తించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఆపరేషన్స్–1 విజయరావు, సీజీఎం ప్రభు, జీఎం, డీజీఎం, మేనేజర్ పాల్గొన్నారు.

సాక్షి సిటీ ప్లస్
13
హైదరాబాద్‌, ఆదివారం, 6, అక్టోబర్‌, 2024

సీబీజే గోల్డ్‌ అండ్‌ డైమండ్స్‌లో 'నిధి'

చందానగర్‌ షోరూమ్‌లో సినీ నటి నిధి అగర్వాల్‌ సందడి

చందానగర్‌: గంగారంలో సీబీజే గోల్డ్‌ అండ్‌ డైమండ్స్‌, శుభశ్రీ సిల్క్స్‌ నూతన షోరూమ్‌ను సినీనటి నిధి అగర్వాల్‌ శనివారం ప్రారంభించారు. సీబీజే గోల్డ్‌ అండ్‌ డైమండ్స్‌ షోరూమ్‌ ప్రారంభించడం సంతోషంగా ఉందని, కొత్త డిజైన్స్‌, వెరైటీ శారీస్‌ వంటి అనే రకాలు ఉన్నాయ నిధి అన్నారు. ప్రతి చోట అతి తక్కువ సమయంలో ప్రజల మన్ననలతో నెం.1 షోరూగా నిలుస్తుందన్నారు. షోరూమ్‌ ఎండీ జానా సురేష్‌ మాట్లాడుతూ ప్రజల అభిరుచికి సరిపడే బంగారు ఆభరణాలు ఎంపిక చేయడంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్ల కస్టమర్ల అభిమానాన్ని చూరగొన్నామని అన్నారు. దసరా, దీపావళి పండుగ సందర్భంగా బంగారు ఆభరణాలపై మజూరీ లేకుండా, తరుగులో 26 శాతం తగ్గింపు, డైమండ్‌ క్యారెట్‌పై రూ.10వేలు తగ్గింపు, సిల్వర్‌ ఆర్టికల్స్‌పై మజూరీ, తరుగు లేదన్నారు.





ఇన్‌స్టాలో వీడియోలు చూసి..

సమాజంపై సోషల్‌ మీడియా ప్రభావం ఎంతగా ఉందో మనకు తెలిసిందే. ఇటీవల సౌందర్యాన్ని పెంపొందించేవంటూ.. పూర్వ కాలంలో పెద్దవాళ్లు వాడే వారంటూ పలు రకాల మొక్కల గురించి సామాజిక మాధ్యమాల్లో తెగ వీడియోలు చేస్తున్నారు. కొందరేమో వంటింట్లో సౌందర్యసాధనాలు అంటూ వీడియోలు పెడుతున్నారు. వాటివల్ల సైడ్‌ ఎఫెక్ట్స్‌ లేకుండా నేచురల్‌గా అందంగా కనిపిస్తారని, చర్మ సమస్యలు తగ్గుతాయని, జుట్టు రాలిపోకుండా.. ఒత్తుగా పెరుగుతుందని సూచిస్తున్నారు. దీంతో చాలా మంది వీడియోలను చూసుకుంటూ ఇంట్లోనే సహజసిద్ధంగా ఉత్పత్తులను తయారుచేసుకుంటున్నారు. మళ్లీ పూర్వకాలంలోకి వెళ్తున్నారని చెప్పొచ్చు.

అందం అంటే.. ఒకప్పుడు ఆడవారి సొంతం అనే భావన ఉండేది. కానీ ఇప్పుడు పురుషులు, స్త్రీలు అనే తేడా లేకుండా అందరూ అందంగా ఉండేందుకు తాపత్రయపడుతున్నారు. నగరంలో సౌందర్య సాధనాల మార్కెట్‌ భారీగా నడుస్తోంది. అయితే ఇప్పుడున్న యువత తాము వాడుతున్న బ్యూటీ ప్రొడక్ట్స్‌పై చాలా కచ్చితత్వంగా ఉంటున్నారు. ఎంతలా అంటే ప్రతి ఉత్పత్తిలో ఉన్న పదార్థాలను తరచి తరచి చూస్తున్నారు. వాటి గురించి గూగుల్‌లో వెతికి అవి తమపై ఎలా ప్రభావితం చేస్తాయి.. తమ శరీర తత్వానికి ఎలా సరిపోతాయి.. వాటిని వాడితే ఎంత ప్రమాదకరం వంటి అంశాలను తెలుసుకుంటున్నారు. మరికొందరు కెమికల్స్‌ తక్కువగా ఉండే హెర్బల్‌ ఉత్పత్తులను మాత్రమే వాడేందుకు మొగ్గు చూపుతున్నారు. ఇంకొందరైతే ప్యూర్‌ నేచురల్‌ ప్రొడక్ట్స్‌ కోసం ప్రయత్నిస్తున్నారు. - సాక్షి, సిటీబ్యూరో



బ్యూటీ విత్‌ నేచర్‌!



కెమికల్‌ బ్యూటీ ప్రొడక్ట్స్‌కు యువత దూరం

ఆరోగ్యంపై దుష్ప్రభావాలు చూపుతాయని భయం
నేచురల్‌ ప్రొడక్ట్స్‌ కోసం యూత్‌ ఆసక్తి
కెమికల్స్‌ ఫ్రీ ఉత్పత్తుల వైపు మొగ్గు
సౌందర్యంపై యువతలో పెరుగుతున్న అవగాహన..
సహజసిద్ధ సాధనాలపై ఇన్‌స్టాలో ఇన్‌ఫ్లుయెన్సర్ల చిట్కాలు
గుడ్డిగా వాడొద్దని చర్మవ్యాధి నిపుణుల సూచన

యువతలో పెరుగుతున్న అవగాహన చర్మ సౌందర్యంతో పాటు, కేశ సంరక్షణ విషయంలో చాలా ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత కాలంలో జుట్టు రాలిపోవడం సర్వసాధారణంగా మారింది. ఇక చర్మం కూడా నిగనిగలాడాలని, తెల్లగా ఉండాలని అనేక సౌందర్య సాధనాలను వాడుతున్నారు. అయితే వాటిలో కూడా కెమికల్స్‌ లేని నేచురల్‌ ప్రొడక్ట్స్‌ వాడితే భవిష్యత్తులో ఎలాంటి సైడ్‌ ఎఫెక్ట్స్‌ ఉండబోవని నిర్ధారణ చేసుకున్న తర్వాతే వాటి జోలికి వెళ్తున్నారు. ముఖానికి వాడే ఉత్పత్తుల దగ్గరి నుంచి జుట్టుకు వాడే నూనెల వరకూ దాదాపు సహజసిద్ధంగా ఉండేలా చూసుకుంటున్నారు. ఉదాహరణకు కొబ్బరినూనె దుకాణాల్లో కొనడం కన్నా ఎక్కడైనా నేచురల్‌గా దొరుకుతుందేమోనని ఆన్‌లైన్‌లో వెతుకుతున్నారు. కోల్డ్‌ ప్రెస్సడ్‌ కొబ్బరినూనె, ఆముదం నూనె కొనేవారి సంఖ్య కూడా పెరుగుతోంది. ఇలా ప్రతి సౌందర్యసాధనం సహజసిద్ధంగా ఉండేలా జాగ్రత్త పడుతున్నారు.

కాస్త జాగ్రత్త మరి..

సహజసిద్ధంగా తయారు చేసిన ఉత్పత్తులు బాగానే పనిచేసినా.. గుడ్డిగా ఏదీ నమ్మకూడదని డెర్మటాలజిస్టులు హెచ్చరిస్తున్నారు. ఎవరికి ఎలాంటివి పనిచేస్తాయో.. ఎవరి శరీర తత్వానికి ఎలాంటి రెమెడీలు వాడితే బాగుంటుందో తెలుసుకున్న తర్వాతే వాడటం మంచిదని చెబుతున్నారు. ముందు మన చర్మ తత్వం, జుట్టు సాంద్రత తెలుసుకోవాలని పేర్కొంటున్నారు. కాగా, అన్ని వస్తువులు, అన్ని ఔషధాలూ అందరికీ సరిపోవని, ఎవరికి ఎలాంటివి వాడితే మంచిదో ఓ అవగాహనకు రావాలంటున్నారు. ఏదైనా సమస్యను ఎదుర్కొంటున్నప్పుడు ఒకసారి డెర్మటాలజిస్టును సంప్రదించి, దాని గురించి వారితో చర్చిస్తే మంచిదని సూచిస్తున్నారు. నిర్మొహమాటంగా వాడాలనుకుంటున్న ఉత్పత్తుల గురించి చెప్పి.. వారి సలహా మేరకు వాడాలని పేర్కొంటున్నారు. లేదంటే ఎంతకాలం ఎలాంటి ప్రొడక్ట్స్‌ వాడినా ప్రయోజనం ఉండకపోవచ్చని, అనవసరంగా సమయంతో పాటు డబ్బులు వృథా చేసుకోవద్దని హెచ్చరిస్తున్నారు. కొన్ని సార్లు చెట్టు నుంచి తీసిన పసరు వంటివి కూడా ఎంత మోతాదులో వాడుతున్నామో తెలియకుండా వాడితే దుష్పరిణామాలు ఉంటాయని, ఏదీ మోతాదుకు మించి వాడటం సరికాదని చెబుతున్నారు.

అందరికీ అన్నీ సెట్‌ కావు..

ఇన్‌ఫ్లుయెన్సర్లు చెప్పిన రెమెడీలు అందరి చర్మతత్వం, కేశాలకు సరిపడకపోచ్చు. అందుకే ఏదీ గుడ్డిగా నమ్మడం సరికాదు. మనకు ఎలాంటి రెమెడీలు సరిపోతాయో చూసుకున్న తర్వాతే వాడటం మంచిది. ఏదైనా దీర్ఘకాలిక సమస్య ఉన్నప్పుడు హోం రెమెడీలు వాడటం అస్సలు మంచిది కాదు. సమస్య మరింత పెరిగే ప్రమాదం ఉంటుంది. ఏ సమస్యకైనా 60 శాతం మేర చికిత్స అవసరం పడుతుంది. 20 శాతం నేచురల్‌ ఉత్పత్తులు వాడటం వల్ల మెరుగవుతుంది. మరో 20 శాతం మేర రోజువారీ ఆహారపు అలవాట్లు, జీవన విధానంలో మార్పులు చేసుకుంటే మంచి ఫలితాలు వస్తాయి. హోం రెమెడీలతో సమస్యలను తీవ్రతరం చేసుకుని మా వద్దకు చాలామంది వస్తుంటారు. అందుకే నిపుణులను సంప్రదించాకే ఏది వాడాలనే దానిపై నిర్ణయం తీసుకోవాలి.



– డాక్టర్‌ లాక్షనాయుడు, కాస్మెటిక్‌ డెర్మటాలజీ, ఏస్తటిక్‌ మెడిసిన్‌



18 నుంచి హైటెక్స్‌లో జ్యువెలరీ షో

అమీర్‌పేట: బుల్లితెర నటి వర్షిణి, మోడల్స్‌ అమీర్‌పేటలో సందడి చేశారు. విభిన్న రకాల దుస్తులు, నగలు ధరించి హొయలొలికించారు. నగరంలోని హైటెక్స్‌లో ఈ నెల 18 నుంచి 20 వరకూ జరగనున్న హైదరాబాద్‌ ఇంటర్నేషనల్‌ జ్యువెలరీ షో, సౌత్‌ ఇండియా లార్జెస్ట్‌ బి2బి జ్యువెలరీ ఎగ్జిబిషన్‌ సన్నాహక కార్యక్రమం గ్రీన్‌ పార్క్‌ మ్యారీగోల్డ్‌ హోటల్‌లో శనివారం నిర్వహించారు. మోడల్స్‌, వర్షిణి కలిసి ప్రముఖ హోల్‌సేల్‌ నగల తయారీ దారులు రూపొందించిన సరికొత్త ఆభరణాలను ధరించి ర్యాంప్‌పై క్యాట్‌వాక్‌ చేస్తూ అలరించారు. అనంతరం ఎడిషన్‌ గోడ పోస్టర్‌ను ఆవిష్కరించారు. దేశ వ్యాప్తంగా 250 ప్రముఖ కంపెనీల ఉత్పత్తులు, 650 హోల్‌సేల్‌ నగల స్టాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



కేఎల్‌ వర్సిటీకి జాతీయ పురస్కారం

సాక్షి, సిటీబ్యూరో: కేఎల్‌ డీమ్డ్‌ వర్సిటీకి విద్యానైపుణ్యాలు (ఎడ్యుస్కిల్స్‌) అంశంలో ది బెస్ట్‌ పెర్‌ఫార్మింగ్‌ పురస్కారం లభించింది. ఈ విషయాన్ని సంస్థ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా డిజిటల్‌ వర్క్‌ ఫోర్స్‌ ఫర్‌ టుమారో అనే అంశంలో తాము నిర్మించిన అత్యాధునిక ఇంటర్న్‌షిప్‌ విధానానికి నగరంలోని తమ క్యాంపస్‌కు 7వ ర్యాంక్‌ లభించిందని, ఈ పురస్కారాలను ఢిల్లీలో నిర్వహించిన 'ఎడ్యు స్కిల్స్‌ కనెక్ట్‌'లో భాగంగా తమకు అందజేశారని వివరించారు. ఇవే కాకుండా తమ సంస్థకు చెందిన అధ్యాపకులు, విద్యార్థులు సైతం విభిన్న విభాగాల్లో అవార్డులు దక్కించుకున్నారని తెలిపారు.



8 వరకు గౌరీ జ్యువెలరీలో ప్రదర్శన

సాక్షి, సిటీబ్యూరో: ప్రఖ్యాతమైన హస్తకళా నైపుణ్యత కలిగిన డిజైన్‌ జ్యువెలరీకి పేరు గాంచిన గౌరీ జ్యువెలరీలో పండుగ, పెళ్లిళ్ల సీజన్‌ సందడి మొదలైంది. శనివారం ప్రారంభమైన ఈ ప్రదర్శన 8వ తేదీ వరకూ కొనసాగనుంది. ఆభరణాల ప్రియులకు ఇదొక వేదికగా నిలవనుందని నిర్వాహకులు చెబుతున్నారు. సంప్రదాయంతో పాటు ఆధునాతన శైలితో రూపొందించిన ఆభరణాలు పసిడి ప్రియులను ఆకట్టుకుంటున్నాయి. మీ వ్యక్తిగత అభిరుచి, శైలికి తగ్గట్టు ఆభరణాల ఎంపికలో నిపుణులు ఈ ప్రదర్శనలో సాయం అందించేందుకు ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. జూబ్లీహిల్స్‌ లోని గౌరీ జ్యువెలరీ ఫ్లాగ్‌ షిప్‌ స్టోర్‌ లో హస్తకాళా నిపుణులతో తయారైన ఎన్నో రకాల ఆభరణాలు కొనుగోలుదారులను మైమరపిస్తాయని నిర్వాహకులు పేర్కొంటున్నారు.





హెచ్‌ అండ్‌ ఎమ్‌లో ఫెస్టివ్‌ కలెక్షన్‌




సాక్షి, సిటీబ్యూరో: ప్రముఖ దుస్తుల బ్రాండ్‌ హెచ్‌ అండ్‌ ఎమ్‌.. పండుగల సీజన్‌ను పురస్కరించుకుని ప్రత్యేక కలెక్షన్లను సిటీ మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ విషయాన్ని బ్రాండ్‌ ప్రతినిధులు తెలిపారు. ఈ కలెక్షన్స్‌లో మహిళల కోసం స్కర్టులు, డయాఫానస్‌ బ్లౌజ్‌లు బోల్డ్‌, శిల్పకళా ఆభరణాలతో అలంకరించిన డిస్కో-రెడీ సీక్విన్‌ సెట్స్‌, సిల్హౌట్స్‌ బోల్డ్‌ ఫ్లోరల్‌ ప్రింట్లు, క్రీమ్‌, మెటాలిక్‌, ముదురు ఎరుపు, బెర్రీ రంగుల్లో అందుబాటులోకి తెచ్చామని, అలాగే పురుషుల కోసం బటన్‌-డౌన్‌ జాకెట్‌లు, బ్లేజర్‌లు ఓవర్‌ కోట్‌లతో సహా క్లాసిక్‌ సార్టోరియల్‌ కట్‌లు విలాసవంతమైన నైట్‌వేర్‌, ప్లీటెడ్‌ ప్యాంట్స్‌ వంటివి ఉన్నాయన్నారు.

అమ్మలగన్నమ్మ.. పెద్దమ్మ

రూ.13 కోట్ల వార్షిక ఆదాయంతో మొదటి స్థానం
తెలంగాణలోని దేవాలయాల్లో ఏడో స్థానం
ఏయేటికాయేడు పెరుగుతున్న భక్తుల సంఖ్య..

అన్నపూర్ణా దేవిగా..

దేవి శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం జూబ్లీహిల్స్‌ పెద్దమ్మతల్లి అన్నపూర్ణా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. సకల జీవరాశికి ఆహారం ప్రసాదించే అన్నపూర్ణ దేవిని దర్శించుకుంటే ఆకలి దప్పికలుండవని ఆలయ అర్చకులు తెలిపారు. అమ్మవారిని దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.





బంజారాహిల్స్‌: జంట నగరాల్లోనే జూబ్లీహిల్స్‌ పెద్దమ్మ తల్లి అటు భక్తుల రాకతోనూ, ఇటు ఆదాయంలోనూ 'పెద్దమ్మ'గా దినదిన ప్రవర్ధమానమై వర్ధిల్లుతోంది. భక్తుల కోర్కెలు నెరవేర్చడంలోనే కాకుండా హుండీ ఆదాయంలోనూ గ్రేటర్‌ హైదరాబాద్‌ పరిధిలో నెంబర్‌-1 స్థానంలో కొనసాగుతుంది. తెలంగాణ వ్యాప్తంగా చూస్తే అటు భక్త జనసందోహంలోనూ, ఇటు ఆదాయ ఆర్జనలోనూ పెద్దమ్మ గుడి ఏడో స్థానంలో నిలిచింది. యేటా ఆదాయం పెరుగుతూ భక్తులను మరింతగా ఆకర్షిస్తూ ఈ ఆలయం వెలుగొందుతోంది. పెద్దమ్మ గుడి వార్షిక నికర ఆదాయం రూ.13 కోట్లు ఉండగా ఫిక్స్‌డ్‌ డిపాజిట్ల రూపేణా రూ.25 కోట్లు ఉన్నాయి. అమ్మవారికి 15 కిలోల బంగారు వజ్రాభరణాలు ధగధగలాడుతూ భక్తుల కొంగుబంగారం అమ్మవారు కీర్తిప్రతిష్ఠలను మూటగట్టుకుంటున్నది.

ప్రసాద విక్రయాలు, ఆదాయంలో..

హుండీ ఆదాయం ప్రతినెలా రూ.50 నుంచి రూ.60 లక్షల వరకూ వస్తుంది. ప్రసాద విక్రయాల్లోనూ ఈ ఆలయం నెంబర్‌-1 స్థానంలో ఉంటుంది. రోజుకు 8 క్వింటాళ్ల పులిహోర అమ్ముతుండగా, 12 వేల లడ్డూలు విక్రయిస్తున్నారు. వారంలో మంగళ, శుక్ర, శని వారాల్లో మూడు సార్లు అన్నప్రసాద వితరణ జరుగుతుంది. యేటా మూడు ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. వార్షిక రథోత్సవం, శాకాంబరి ఉత్సవాలు, దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు.. ఈ మూడు పండుగలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఒక్క ఆదివారం రోజే 40 వేల మంది దాకా భక్తులు వివిధ ప్రాంతాల నుంచి వచ్చి అమ్మవారికి మొక్కలు చెల్లించుకుంటున్నారు.

ప్రతిరోజూ బోనాలు..

ప్రతిరోజూ అమ్మవారికి బోనం సమర్పించుకునే విందులు, ఇతర శుభకార్యాలు జరుగుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులు ఎక్కువగా బోనం సమర్పించుకుంటూ మొక్కులు తీర్చుకుంటుంటారు. 1992లో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ జరగ్గా అప్పటి నుంచి యేటా భక్తుల రద్దీ పెరుగుతూ ఆలయానికి గణనీయమైన ఆదాయాన్ని తెచ్చిపెడుతుంది. యేటా రథోత్సవాలు, శాకాంబరి ఉత్సవాలు, నవరాత్రి ఉత్సవాల సమయంలో తెలంగాణ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో విచ్చేస్తూ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ.

ప్రముఖ ఆలయాలు..

తెలంగాణలో అత్యధిక ఆదాయం వస్తున్న దేవాలయాల్లో యాదగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి మొదటి స్థానంలో ఉన్నారు. రెండో స్థానంలో వేములవాడ రాజన్న, మూడు భద్రాచలం రాములు వారు, నాల్గు బాసర శ్రీసరస్వతీ దేవి, ఐదో స్థానంలో కొండగట్టు ఆంజనేయస్వామి, ఆరు కొమురవెల్లి మల్లికార్జునస్వామి, ఏడు జూబ్లీహిల్స్‌ శ్రీపెద్దమ్మ తల్లి, ఎనిమిది బల్కంపేట శ్రీఎల్లమ్మ తల్లి, తొమ్మిదిలో చెరువుగట్టు రామలింగేశ్వరస్వామి, పదో స్థానంలో ఏడుపాయల వన దుర్గాదేవి అమ్మవారి ఆలయాలు నిలుస్తున్నాయి.

'ఉజ్జీవన్‌'లో భారీ బతుకమ్మ..

నవరాత్రి సంబరాలను పురస్కరించుకుని ప్రముఖ ప్రైవేట్‌ రంగ బ్యాంక్‌ ఉజ్జీవన్‌ ఆధ్వర్యంలో పంజాగుట్టలోని గలేరియా మాల్‌లో భారీ బతుకమ్మను నెలకొల్పారు. షాపింగ్‌ మాల్స్‌లో మునుపెన్నడూ లేని విధంగా 14.1/2 అడుగుల ఎత్తులో ఏర్పాటైన ఈ బతుకమ్మ రెండు రోజుల పాటు సందర్శకులకు కనువిందు చేయనుందని, తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను చాటి చెప్పేందుకు ఈ బతుకమ్మను నెలకొల్పామని బ్యాంక్‌ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా సందర్శకుల కోసం మాల్‌లో ఇంటరాక్టివ్‌ బూత్స్‌, సెల్ఫీ స్టేషన్స్‌ కూడా అందుబాటులో ఉంచామన్నారు. - సాక్షి, సిటీబ్యూరో



అప్పుల బాధతో ఇద్దరు రైతుల ఆత్మహత్య

- రుణమాఫీ కాలేదని గుండెపోటుతో మరో రైతు మృతి.. హనుమకొండ, జనగామ, మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఘటనలు

ఆత్మకూరు/చిల్పూర్/నవాబ్‌పేట: రాష్ట్రంలో శనివారం మూడు జిల్లాల్లో ముగ్గురు రైతులు దుర్మరణం పాలయ్యా రు. ఇందులో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకోగా... రుణమాఫీ కాలేదన్న మనోవ్యథతో గుండెపోటుకు గురై మరో రైతు మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. హను మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం తిరుమలగిరికి చెందిన కౌలు రైతు కాట్రేవుల సాంబమూర్తి(28) అదే గ్రామానికి చెందిన ఓ రైతుకు సంబంధించిన ఎనిమిదెకరాల భూమిని రూ.1.20లక్షలకు కౌలుకు తీసుకుని పత్తి సాగు చేశాడు. చీడపీడలతో దిగుబడి సరిగా రాదని కొద్దికాలంగా బెంగపడుతున్నాడు. గతంలో చేసిన అప్పులు, ప్రస్తుతం చేసిన అప్పులు ఎక్కువ కావడంతో తీర్చలేననే బెంగతో గురువారం చేను వద్దకు వెళ్లి పురుగుల మందుతాగాడు. ఈ విషయాన్ని భార్యకు ఫోన్ చేసి చెప్పగా...కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి అతడిని వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు.

అప్పులు పెరిగి మద్యానికి బానిసై...

జనగామ జిల్లా చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామానికి చెందిన పిట్టల రాజు (32)కు మూడెకరాల వ్యవసాయ భూమి ఉంది. ఇటీవల పంటల కోసం రూ.2 లక్షల అప్పు చేశాడు. తీర్చే మార్గం లేక మద్యానికి బానిసయ్యాడు. కుటుంబ కలహాలు కూడా తోడవడంతో అప్పులు తీరే మార్గం లేక శనివారం పురుగుల మందు తాగాడు. గమ నించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా...చికిత్స పొందుతూ మృతిచెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

రుణమాఫీ కాలేదని మనోవ్యథ..

మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం ఊరంచుతండాకు చెందిన కేతావత్ సోమ్లానాయక్(59)కు 1.10 ఎకరాల భూమి ఉండగా బ్యాంకులో రూ.80 వేల రుణం తీసుకున్నా డు. అయితే ప్రభుత్వం ప్రకటించిన రూ.2 లక్షల రుణమాఫీ కి అన్ని అర్హతలు ఉన్నా జాబితాలో పేరు రాక రుణమాఫీకి నోచుకోలేదు. దీంతో తనకు రుణమాఫీ కాలేదని తెలిసిన వారి దగ్గర చెప్పుకుని మనోవేదనకు గురయ్యేవాడు. ఈ క్రమంలోనే శనివారం గుండెపోటుతో మృతిచెందాడు.

వేములవాడకు యార్న్ డిపో

రూ.50 కోట్ల మూలధనంతో ఏర్పాటు

సాక్షి, హైదరాబాద్: మర మగ్గాల రంగానికి చేయూతనిచ్చే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో రూ.50 కోట్ల మూలధనంతో యార్న్ (నూలు) డిపోను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మికుల సహకార సొసైటీ యార్న్ డిపో నిర్వహణలో నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుంది. నేత కార్మికులకు అవసరమైన యార్న్ కొనుగోలు, నిల్వ, పంపిణీ ఈ డిపో ద్వారా జరుగుతుంది. డిపో నిర్వహణకు అవసరమైన రూ.50 కోట్లను బీసీ సంక్షేమ శాఖ ప్రత్యేక బడ్జెట్ నుంచి మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

కాళోజి నారాయణ రావు ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం, తెలంగాణ, వరంగల్

2024-25 సంగాను BAMS/BHMS/BUMS/BNYS లో ప్రవేశం కొరకు నోటిఫికేషన్

కాంపిటెంట్ అథారిటీ కోటా క్రింద అనుబంధ కళాశాలల్లో BAMS/BHMS/BUMS/BNYS కోర్సుల్లో ప్రవేశం కొరకు NEET-UG-2024 అర్హత గల అభ్యర్థుల నుండి **06-10-2024 నుండి 13-10-2024 వరకు** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు కోరడమైనది. సవివర నోటిఫికేషన్ మరియు ప్రాస్పెక్టస్ కొరకు http://knruhs.telangana.gov.in ను చూడండి.

తేది:05-10-2024 సం/- రిజిస్ట్రార్

DIPR RO No. 5035-PP/CL/ADVT/1/2024-25, Dt.: 05.10.2024

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, సంగారెడ్డి, సంగారెడ్డి జిల్లా

కొటేషన్ నోటీసు

కొటేషన్ నోటీస్ నం. ఇ/1234/2024 తేది : 04.10.2024

దిగువ తెలిపిన పని కొరకు నమోదిత మున్సిపల్ కాంట్రాక్టర్లు లేదా ఇతర ఎక్స్‌పర్ట్ ఏజెన్సీల నుండి సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి మున్సిపాలిటీ వారిచే 11.10.2024న లేదా ఆలోగా మ. 3.00 గం.వరకు కొటేషన్లు స్వీకరించబడును మరియు అవి మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి మున్సిపాలిటీ లేదా ఇతర అధీకృత అధికారిచే టెండరుదార్లు / ఏజెన్సీల సమక్షంలో సా. 4.00 గం.కు తెరువబడతాయి. పనుల షెడ్యూల్ :

క్ర. సం.	పనిపేరు	ఒక్కొక్క	రేటు
1)	పూర్తిగా ఫ్యూయల్ లూబ్రికెంట్స్, క్రూ, డ్రైవర్ బత్తా, మరమ్మతులు మొ॥వాటితో సహా అద్దెపై జెసిబి ఏర్పాటు (కొటేషన్ ప్రకారం)	గంట	
2)	పూర్తిగా ఫ్యూయల్ లూబ్రికెంట్స్, క్రూ, డ్రైవర్ బత్తా, మరమ్మతులు మొ॥వాటితో సహా అద్దెపై హిటాచి 210 ఏర్పాటు (కొటేషన్ ప్రకారం)	గంట	
3)	పూర్తిగా ఫ్యూయల్ లూబ్రికెంట్స్, క్రూ, డ్రైవర్ బత్తా, మరమ్మతులు మొ॥వాటితో సహా అద్దెపై టిప్పర్ ఏర్పాటు (కొటేషన్ ప్రకారం)	ట్రిప్	
4)	పూర్తిగా ఫ్యూయల్ లూబ్రికెంట్స్, క్రూ, డ్రైవర్ బత్తా, మొ॥వాటితో సహా అద్దెపై హిటాచి రవాణా కొరకు ట్రాలా ఏర్పాటు (కొటేషన్ ప్రకారం)	ట్రిప్	

తేదీల షెడ్యూలు : 1) కొటేషన్ స్వీకరణ తేది : 07.10.2024 నుండి, 2) కొటేషన్ స్వీకరణకు చివరి తేది : 11.10.2024న మ. 3.00 గం.కు., 3) కొటేషన్లు తెరుచుట : 11.10.2024న సా. 4.00 గం.కు.

సం/- మున్సిపల్ కమిషనర్, సంగారెడ్డి మున్సిపాలిటీ

DIPR RO No. 5015-PP/CL/ADVT/1/2024-25, Dt. : 05.10.2024

GOVERNMENT OF INDIA
DEPARTMENT OF ATOMIC ENERGY
HEAVY WATER PLANT (MANUGURU)

TENDER NOTICE

For and on behalf of President of India, General Manager, HWPM invites online item rate bids on two bid system for following work.

NIT No: **HWPM/I-P/DU-DCS/2024/01**, Name of work : **Upgradation of Rack Communication system in DU and O18 Units DSC.** Estimated cost: **₹ 47,84,000/-**, Earnest Money: **₹ 95,680/-**, Period of completion: **45 days**, Date of online availability of E-tender for view and download : **From 30.09.2024 (10:00 hrs) to 08.10.2024 (17:00 hrs)**, Last date & time for online submission of bid : **17:00 Hrs of 08.10.2024**. Date of Technical Bid opening : **11.08.2024 after 14:30 hrs**

The bid forms and other details can be obtained from the website **https://eprocure.gov.in**

Detailed NIT can be viewed at **https://www.hwb.gov.in.**

Sd/-

HWP(M)/Admn(G)/NIT/15/2024/800 Dt. 05/10/2024. (Signature of tender inviting authority)

भारी पानी संयंत्र, (मणुगूरु) HEAVY WATER PLANT, MANUGURU

निविदा सूचना Tender Notice

भारत के राष्ट्रपती की ओर से एवं के लिए, महाप्रबंधक, भारी पानी संयंत्र (मणुगूरु), निम्नलिखित कार्य के लिए मुहरबंद निविदाएं आमंत्रित की जाती हैं।

For and on behalf of President of India, General Manager, HWPM invites online item Rate bids on two bid system for following work :

निविदा सूचना संख्या : भापासं(म)/आई-पी/पीपीएस/सीसीटीवी/एनालाग/24/01

कार्य का नाम : एनालॉग कैमरों को आईपी आधारित डिजिटल कैमरों से प्रतिस्थापित करना.

आनुमानित : ₹, 30,93,000/- बयाना : ₹, 61,860/- अनुबंध की अवधि : 120 दिन

निविदा दस्तावेजों को देखने और डाऊनलोड करने की निर्धारित दिनांक : 08-10-2024 (10-00 बजे)से 19-10-2024 (14-00 बजे) तक

ऑन लाइन निविदाओं को जाना करने की अंतिम तिथि एवं समय : दिनांक : 21-10-2024 के 16-00 बजे या उससे पहले ।

NIT No. : **HWPM/I-P/PPS/CCTV/ANALOG/24/01**

Name of the Work : **Replacement of Analog Cameras with IP based Digital Cameras**

Estimated Cost : ₹. **30,93,000/-** Earnest Money : ₹. **61,860/-** Period of completion : **120 Days**

Date of online availability of E-Tender for view and download : **From 08-10-2024 (10-00 hrs.) To 19-10-2024 (14-00 hrs.)**

Last Date and Time for online Submission of bid : **16-00 Hrs. of 21-10-2024**

The bid forms and other details can be obtained from the website https://eprocure.gov.in

निविदा अधिसूचना एवं दस्तावेज वेबसाइट https://eprocure.gov.in पर उपलब्ध हैं ।

विस्तृत एनआईटी के लिए कृपया www.hwb.gov.in देखें ।

Detailed NIT can be viewed at http://www.hwb.gov.in

Sd/-

(निविदा आमंत्रित प्राधिकारी के हस्ताक्षर)

सं.No. भापासं (म) HWP(M)/ प्रशा (सा) Admn(G)/एनआईटी NIT/19/2024/603 Dt. 05-10-2024. (Signature of tender inviting authority)





శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా శనివారం వరంగల్ శ్రీభద్రకాళి అమ్మవారు గాయత్రిమాతగా.. అలంపూర్ జోగులాంబ అమ్మవారు, బాసర శ్రీజ్ఞాన సరస్వతీదేవి చంద్రఘంటాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

సొసైటీలో ‘సభ్యత్వ’ బేరం!

- జూబ్లీహిల్స్ సొసైటీలో భాగం కండి అంటూ.. సొసైటీతో సంబంధం లేని ఫ్లాట్ల అమ్మకాలు
- అక్కడ అపార్ట్‌మెంట్ కొనుగోలు చేస్తేనే.. ఇక్కడ సభ్యత్వం!
- ఇంకా కట్టని, వివాదాల్లో ఉన్న వెంచర్‌లో ఫ్లాట్లు అంటగట్టే ప్రయత్నాలు
- ఆ వెంచర్‌కు రోడ్డు సౌకర్యమే లేదంటున్న స్థానికులు.. సొసైటీ పాలకవర్గం తీరుపై కొందరు సభ్యుల విస్మయం
- ఇది రూ.వందల కోట్ల స్కామ్ అంటూ ఆరోపణలు



చెరువు అలుగు, తూమును చదును చేసినట్లు కనిపిస్తున్నట్లు దృశ్యం. ఒకవేళ ఇది నిజమైతే ఆ వెంచర్ బఫర్‌జోన్‌లో ఉన్నట్లే లెక్క

జవాబు లేని ప్రశ్నలెన్నో..

- రహదారే లేకుండా హెచ్‌ఎండీఏ నుంచి వెంచర్‌కు అనుమతి ఎలా వస్తుంది?
- అనుమతి లేని వెంచర్‌లో ప్లాట్లు తీసుకోవాలని సభ్యులపై ఒత్తిడి ఎందుకు?
- షరతు విధిస్తూ సభ్యత్వ నమోదు ఫారం ఇస్తున్నా సహకార శాఖ అధికారులెక్కడ?
- ఇలా అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నా సహకార శాఖ అధికారులు కళ్లు మూసుకుని కూర్చోవడం వెనుక ఏం జరుగుతోంది?

సాక్షి, హైదరాబాద్: ‘‘రండి బాబు.. రండి.. అపార్ట్‌మెంట్ ఫ్లాట్లు కొనండి.. జూబ్లీహిల్స్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలో భాగస్వాములు కండి.. ఇక్కడ కొనండి.. అక్కడ సభ్యత్వం పొందండి..’’ ఎన్నో అక్రమాలకు కేరాఫ్‌గా మారిన జూబ్లీహిల్స్ సొసైటీ పాలకవర్గం చేస్తున్న ప్రచారమిది. సొసైటీకి ఏ మాత్రం సంబంధం లేని, ఇంకా కట్టని, అసలు ఎలాంటి అనుమతుల్లేని వెంచర్‌లో ఫ్లాట్లను అంటగట్టేందుకు ప్రయత్నం చేస్తోంది. 13.713 ఎకరాలు.. 1,900 ఫ్లాట్లు.. 40 ఫ్లోర్లు.. రివర్ వ్యూ, హైరైజ్ అంటూ జూబ్లీహిల్స్–4 పేరిట విక్రయాలు చేస్తోంది. ఇదంతా నమ్మి రూ.లక్షలు పోసి కొనుగోలు చేస్తే.. ఏదో ఒకరోజు ‘హైడ్రా’ ఎటాక్ తప్పని పరిస్థితి. ఈ వెంచర్‌కు సంబంధించి స్థానికులు, కొందరు సభ్యులు పలు కీలక వివరాలు వెల్లడించారు.

జూబ్లీహిల్స్–4 వెంచర్స్ పేరుతో..

‘జూబ్లీహిల్స్ కో–ఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ (జేహెచ్‌సీహెచ్‌బీఎస్)’ పాలకవర్గం కొత్త దందాకు తెర తీసింది. ఓ ప్రైవేట్ వెంచర్‌లో ప్రపోజ్డ్ డెవలపర్‌గా ప్రవేశించి.. ఫ్లాట్లు విక్రయించే పని చేపట్టింది. ఫ్లాట్లు అమ్మేందుకు భారీ స్కెచ్ వేసింది. ఎంతో డిమాండ్ ఉన్న ‘జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ’లో కొత్తగా సభ్యత్వాలను మొదలుపెట్టింది. సభ్యత్వం కావాలంటే.. ప్రైవేట్ వెంచర్‌లో ఫ్లాట్ కొనాలని కొర్రీపెట్టి, అంటగడుతోంది. సొసైటీ నుంచి ఒక్క రూపాయి కూడా వినియోగించడం లేదని పాలకవర్గం చెప్తున్నా.. ఇక్కడ సభ్యత్వాలు ఇచ్చే సమయంలోనే వెంచర్ తెరపైకి ఎలా వచ్చింది? అది ప్రైవేట్ వెంచర్ అయినప్పుడు సొసైటీ ఎందుకు విక్రయిస్తోంది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. దీని వెనుక వందల కోట్ల స్కామ్ ఉందంటూ కొందరు ఆరోపిస్తున్నారు. ఫ్లాట్ల అమ్మకాలకు సంబంధించి చదరపు అడుగు (ఎస్‌ఎఫ్‌టీ)కు ఇంత అన్న లెక్కన కొందరి జేబుల్లోకి సొమ్ము చేరేలా తతంగం నడిపిస్తున్నారనే చర్చ సాగుతోంది. అందుకే కొత్తగా సభ్యత్వం కోసం వస్తున్నవారికి ‘‘దాదాపు 15 వేల కోట్ల ఆస్తులపై మీకు హక్కులు వస్తాయి. క్లబ్‌కు వెళ్లొచ్చు. స్కూల్‌లో మీ పిల్లలను చదివించొచ్చు. కమ్యూనిటీ సెంటర్ వంటివి వినియోగించుకోవచ్చు..’’ అంటూ ప్రచారం చేస్తున్నారని సభ్యులు చెప్తున్నారు. ఎలాంటి అనుమతులు లేని ఫేజ్–4లో ఫ్లాట్ కొనుగోలు చేయాలనే షరతు పెట్టారని, భవిష్యత్‌లో అన్ని అనుమతులు రాకుంటే పరిస్థితి ఏమిటనేది ఎక్కడా పేర్కొనలేదని అంటున్నారు. ఇదంతా తెలియని కొందరు మాత్రం సిటీ మధ్యలోని ఆస్తుల్లో భాగస్వాములం కాబోతున్నామనే ఆశతో సొసైటీ పాలకవర్గం బుట్టలో పడుతున్నారని చెప్తున్నారు.

మాకే ఇంకా స్థలాలు ఇవ్వలేదంటూ..

మరోవైపు దశాబ్దాలుగా సొసైటీలో సభ్యులుగా ఉన్న తమకే స్థలాలు ఇవ్వలేదని.. ప్రైవేట్ వెంచర్‌లో ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఇక్కడ రూ.5 లక్షలు తీసుకుని సభ్యత్వం ఇవ్వడమేంటని కొందరు సభ్యులు మండిపడుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కూడా తమ సొసైటీ సభ్యులుగా ఉన్నా.. ఈ అక్రమాలపై స్పందించడం లేదేమని ప్రశ్నిస్తున్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఫేజ్–4 బ్రోచర్‌ను నేరుగా మంత్రి తుమ్మలతోనే ఆవిష్కరింపజేశారు. దీని వల్ల ఇబ్బందులు, అనుమానాలు ఉండవనే ఎత్తుగడ ఉన్నట్టు స్పష్టమవుతోందని సొసైటీ సభ్యులు చెప్తున్నారు. జనం ఫ్లాట్ల కొనుగోలుకు ముందుకొస్తారని, అధికారులు జోక్యం చేసుకోకుండా ఓ సంకేతం ఉంటుందని అంటున్నారు. నిజానికి ఇక్కడి మోసాలు, అక్రమాలు మంత్రికి తెలియకుండా తప్పుదారి పట్టించారని ఆరోపిస్తున్నారు. జూబ్లీహిల్స్ కో–ఆపరేటివ్ సొసైటీని రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ సొసైటీ మార్చారని వాపోతున్నారు. ఒక్కో షేర్‌కు రూ.300 చొప్పున వసూలు చేసి.. రూ.15,000 కోట్ల ఆస్తులపై హక్కులు ఎలా కల్పిస్తారని కొందరు సభ్యులు ప్రశ్నిస్తున్నారు. సొసైటీ మొత్తం సభ్యులు 5,000 మంది అనుకున్నా.. ఒక షేర్ కొన్న కొత్త సభ్యుడి వాటా సుమారు రూ.30 లక్షలు అవుతుందని... ఇలా ఇవ్వడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏమిటా వెంచర్.. ఎక్కడ?

నార్సింగి పరిధిలోని మంచిరేవుల వద్ద టింబర్ చెరువును ఆనుకుని జూబ్లీహిల్స్ ఫేజ్–4 పేరుతో చేపడుతున్న ఈ వెంచర్‌కు రహదారి వివాదం ఉంది. దేవాదాయ శాఖ భూముల్లోంచి దారితీసే ప్రయత్నం చేయగా.. స్థానికులు అడ్డుకున్నారు. వెంచర్‌కు అనుమతి రావాలంటే దారి చూపించాలి. అది సాధ్యం కాదు గనుక వెంచర్ ఏర్పాటు కలేనని స్థానికులు అంటున్నారు. ఎవరైనా వాస్తవాలు తెలుసుకున్నాకే కొనుగోలు చేయాలని స్పష్టం చేస్తున్నారు. రెవెన్యూ అధికారులకు ఇదంతా తెలిసినా.. వెంచర్ బ్రోచర్‌ను మంత్రి ఆవిష్కరించడంతో ఎటూ పాలుపోని స్థితిలో ఉన్నారని సమాచారం. అలాగే వదిలేస్తే భవిష్యత్‌లో హైడ్రా దృష్టిలో పడితే ఎలాగని, తమ ఉద్యోగానికి ఎసరొచ్చే పరిస్థితి వస్తుందేమోనని కలవరపడుతున్నారు.

మా భూమిలో నుంచి రోడ్డు లేదు



మంచిరేవుల రెవెన్యూ పరిధిలో జూబ్లీహిల్స్ ఫేజ్–4 పేరుతో వస్తున్న వెంచర్‌కు ఉత్తరం వైపు నుంచి 40 అడుగుల రోడ్డు మాత్రమే ఉంది. ఆ రోడ్డుతో అనుమతులు రావనే ఉద్దేశంతో.. 70ఏళ్లుగా సాగు చేసుకుంటున్న సర్వే నంబర్ 293లోని దేవాదాయ శాఖ భూమిలో నుంచి వంద అడుగుల రోడ్డు ఉన్నట్టు చూపుతూ హెచ్‌ఎండీఏ, ఇతర అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారు. ఇప్పటికే రోడ్డు వేసేందుకు ప్రయత్నిస్తే అడ్డుకున్నాం. వారికి అనుమతులు రాకుండా హెచ్‌ఎండీఏలో ఫిర్యాదు చేస్తాం. ఇలాంటి అనుమతులు లేని వెంచర్లలో ఫ్లాట్లు కొని మోసపోవద్దు.

– పి.సంజీవరెడ్డి, మాజీ సర్పంచ్, మంచిరేవుల

ప్రైవేటు కేసులు, రోడ్డు డాక్యుమెంట్లు చూసుకోవాలి

మంచిరేవులలో సర్వే నంబర్ 234, 236, 237, 263, 264, 265, 266, 267లలో ఉన్న భూమి పట్టాభూమి. దానికి ఉత్తరం వైపు గ్రీన్‌ఫీల్డ్ లే–అవుట్‌లో నుంచి రోడ్డు ఉంది. రెవెన్యూపరంగా కేసులు లేవు. ప్రైవేటుగా ఉన్న కేసులు, రోడ్డు సౌకర్యం, ఇతర వివరాల డాక్యుమెంట్లను పరిశీలించుకోవాలి. కొంత మేర ఇటికిన్ చెరువు బఫర్ ఈ భూమికి తగిలి ఉంటుంది. ఇటీవల దేవాదాయ శాఖ భూమిలో నుంచి రోడ్డు ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తే స్థానికులు అడ్డుకున్నారు. కోర్టుల్లో కేసులు ఉన్నాయనే విషయం ప్రచారంలో ఉంది.

– నర్రా శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్, గండిపేట మండలం

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం

ఉస్మానియా యూనివర్సిటీ: తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైంది. శనివారం తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓయూలో రాష్ట్రస్థాయి ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్.బి.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ విఠల్, సంయుక్త కార్యదర్శిగా డా.గోపాల్‌నాయక్, ఉపాధ్యక్షులుగా ఎస్.శంకర్, కోశాధికారిగా బండి రమేశ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా జి.వెంకటనారాయణ, డా.మార్క్‌పొలెనెస్ రాష్ట్ర కమిటీలో నియమితులైనట్లు టీజేఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొ.కోదండరామ్ ప్రకటించారు.



రాష్ట్ర నూతన కార్యవర్గం జాబితాను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ కోదండరామ్

కుటుంబాలను కబళించిన ఆన్‌లైన్ గేమ్

- గేమ్ వ్యసనంగా మారి.. లక్షల్లో నష్టపోయి..రుణదాతల వేధింపులతో కుమారుడితో సహా తల్లిదండ్రుల ఆత్మహత్య
- ఏపీలోనూ ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నం
- ఇద్దరు పిల్లలతో కలిసి పురుగుల మందు తాగిన దంపతులు
- ముగ్గురి మృతి.. ఒకరి పరిస్థితి విషమం



హేమలత




సురేశ్



హరీశ్ (ఫైల్)

ఎడపల్లి (బోధన్): కుమారుడి ఆన్‌లైన్ బెట్టింగ్ వ్యసనం.. ఇందుకోసం చేసిన అప్పులు.. రుణం ఇచ్చిన వాళ్ల వేధింపులతో ఓ కుటుంబం బలవన్మరణం చెందింది. నిజామాబాద్ జిల్లా వడ్డేపల్లి గ్రామానికి చెందిన రంగవేణి సురేశ్ (53), హేమలత (45) దంపతుల కుమారుడు హరీశ్ (22) ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కావడంతో తల్లిదండ్రులు గ్రామంలో కిరాణా షాపు పెట్టించారు. తల్లిదండ్రులు అర ఎకరం భూమిలో కూరగాయలు పండిస్తూ. పైసాపైసా కూడబెట్టి ఇంటి నిర్మాణం కోసం రూ.8 లక్షలు జమ చేశారు. ఆ డబ్బును హరీశ్ బ్యాంకు అకౌంట్‌లో వేశాడు. అయితే కిరాణా షాపులో కూర్చున్న హరీశ్ క్రమంగా తన స్మార్ట్ ఫోన్‌లో ఆన్‌లైన్ గేమ్ బెట్టింగ్‌లకు అలవాటుపడ్డాడు. తన అకౌంట్‌లోని రూ.8 లక్షలను ఆన్‌లైన్ బెట్టింగ్‌లో కోల్పోయాడు. వ్యసనం మానుకోలేక మరో రూ.10 లక్షలు అప్పుచేసి అవి కూడా కోల్పోయాడు. హరీశ్ ఖాతాలో డబ్బులు లేకపోవడంతో తల్లిదండ్రులు నిలదీయగా అసలు విషయం చెప్పాడు. తల్లిదండ్రులు మందలించడంతో ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించాడు. దీంతో వారు ఉన్న అర ఎకరం భూమిని రూ.12 లక్షలకు అమ్మేసి అప్పులు చెల్లించారు. అయినా మారని హరీశ్ మళ్లీ ఆన్‌లైన్ అప్పులు చేసి బెట్టింగ్‌లకు పాల్పడ్డాడు. ఇలా రూ.20 లక్షల వరకు అప్పులు అయ్యాయి. కిరాణా షాపు పోవడం, తండ్రి ఆరోగ్యం క్షీణించడం, ప్రతి నెలా ఆస్పత్రి ఖర్చులకు తోడు అప్పులు ఇచ్చిన వారి వేధింపులు ఎక్కువయ్యాయి. చివరికి హరీశ్‌తో పాటు తల్లిదండ్రులు శుక్రవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఏసీపీ శ్రీనివాస్, బోధన్ రూరల్ సీఐ విజయ్‌బాబు, ఎస్సై వంశీచందర్‌రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఏపీలోనూ బెట్టింగ్ దారుణం..



నాగరాజరెడ్డి (ఫైల్)

గంగాధర నెల్లూరు: చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరులో ఆన్‌లైన్ బెట్టింగ్ కారణంగా ఓ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని ఎగవూరులో నివాసం ఉండే నాగరాజరెడ్డి (61), జయంతి (51) దంపతులకు కుమార్తె సునీత (26), కుమారుడు దినేశ్ (23) సంతానం. నాగరాజరెడ్డి తనకున్న కొంచెం ఆస్తులను అమ్మి చిత్తూరు కొండారెడ్డిపల్లిలో అద్దె ఇంట్లో ఉంటున్నాడు. ఆస్తులు విక్రయించగా వచ్చిన డబ్బును కుమారుడు దినేశ్ కొద్దిరోజుల్లోనే ఆన్‌లైన్ బెట్టింగుల్లో పోగొట్టాడు. అంతేగాక అప్పుల పాలైనట్లు కూడా పోలీసుల విచారణలో తేలింది. ఈ విషయమై కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో నాగరాజరెడ్డి.. భార్య జయంతి, కుమార్తె సునీత, కుమారుడు దినేశ్‌తో కలిసి శుక్రవారం సొంతింటికి చేరుకుని పురుగుల మందు తాగారు. గమనించిన స్థానికులు వారిని ఆస్పత్రికి తరలించగా నాగరాజురెడ్డి, జయంతి, సునీతలు చికిత్స పొందుతూ మృతిచెందారు. దినేశ్ పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

జానీమాస్టర్‌కు షాక్..

నేషనల్ అవార్డు నిలిపివేత



సాక్షి హైదరాబాద్: సహాయకురాలిపై అత్యాచారం, వేధింపుల కేసులో అరెస్టయిన నృత్య దర్శకుడు జానీ మాస్టర్‌కు షాక్ తగిలింది. ఆయనకు ప్రకటించిన నేషనల్ అవార్డును నిలిపివేస్తున్నట్టు అవార్డుల కమిటీ శనివారం ప్రకటించింది. పోక్సో చట్టం కింద ఆయనపై కేసు నమోదైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించింది. 2022 సంవత్సరానికి గానూ ‘నేషనల్ ఫిల్మ్ అవార్డు ఫర్ బెస్ట్ కొరియోగ్రఫీ’కి జానీ మాస్టర్ ఎంపికయ్యారు. ఈనెల 8న ఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో జరిగే కార్యక్రమంలో అవార్డు అందుకోవడానికి ఆయనకు ఆహ్వానం అందింది. ఈ నేపథ్యంలో ఈ కారణాన్ని చూపించి ఈనెల 6 నుంచి 9 వరకు మధ్యంతర బెయిల్ కూడా పొందారు. అయితే, జానీ మాస్టర్‌పై కేసు నమోదైన నేపథ్యంలో ఆహ్వానాన్ని ఉపసంహరించుకుంటున్నట్టు కమిటీ తెలిపింది.

రైతులను విస్మరిస్తే అధికారం గల్లంతే

బీకేఎస్ రాష్ట్ర మహాసభల్లో నేతల హెచ్చరిక



మోహన్ మిశ్రా

కామారెడ్డి అర్బన్: రైతులను విస్మరించి రామమందిరం పేరుతో కేంద్రంలో అధికారంలోకి వస్తామనుకున్న ఓపార్టీ 300 సీట్లు పొందలేకపోయిందని భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి మోహని మోహన్ మిశ్రా బీజేపీని పరోక్షంగా విమర్శించారు. భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర మహాసభలు శనివారం కామారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగాయి. ముఖ్యఅతిథిగా హాజరైన మిశ్రా మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా బీకేఎస్ కారణంగా రైతులు చైతన్యమయ్యారని, రాజకీయ నేతల సాధ్యంకాని హామీలకు మోసపోయే పరిస్థితుల్లో లేరని అన్నారు. భారతీయ కిసాన్ సంఘ్ పార్టీలకతీతంగా దేశంలోని 650 జిల్లాల్లో లక్ష గ్రామాల్లో కేవలం రైతుల కోసం పని చేసే సంస్థ అని చెప్పారు. పంటల కనీస మద్దతు ధర అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా ఉండటంతో పెట్టుబడి ఎక్కువ ఉన్న రాష్ట్రాల రైతులు నష్టపోతున్నారని, ఆయా రాష్ట్రాల పరిస్థితులకు అనుగుణంగా అక్కడి రాష్ట్ర ప్రభుత్వాలు కనీస మద్దతు ధర ప్రకటించాలన్నారు. గోఆధారిత, ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వాలు ఎలాంటి సహకారం అందించడం లేదని ఆయన ఆరోపించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వరంగల్ రైతు డిక్లరేషన్‌కు కట్టుబడి ఇచ్చిన హామీలను అమలు చేయాలని మిశ్రా డిమాండ్ చేశారు. ఇకపై రైతులు మోసపోవడానికి సిద్ధంగా లేరని, అలాగే క్షమించడానికి సిద్ధంగా లేరని బీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జోగినపల్లి శ్రీ రంగారావ్ అన్నారు. కాగా, భారతీయ కిసాన్ సంఘ్ తెలంగాణ రాష్ట్ర మహాసభల్లో మూడేళ్లకు రాష్ట్ర కమిటీకి ఎన్నికలు నిర్వహించగా మూడవసారి జోగినపల్లి శ్రీరంగారావు అధ్యక్షునిగా తిరిగి ఎన్నికయ్యారు.

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూసేకరణ) విభాగము
ఫారం-VII
(డిక్లరేషన్ / రూఢీ ప్రకటన)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 (కేంద్ర చట్టము 30/2013) యొక్క సెక్షన్ 19(1) మరియు రాష్ట్ర రూల్ నం.25(1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. ఐ1/1688/2023 తేది : 30.09.2024
ప్రత్యేక ఉప-కలెక్టర్ గారి ఫైల్ నం. బి/26/2023 తేది : 02.09.2024
గెజిట్ నం. 128/2024 తేది : 30.09.2024

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం ఈ దిగువ నిర్దిష్ట పరిచిన సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలంలోని ఖాతా గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 0.25 1/2 గుంటల ప్రజాప్రయోజనం నిమిత్తం, అనగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10-RM2 పంప్ హౌస్ నిర్మాణ నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013లోని సెక్షన్ 19(1) అనుసరించి ఈ ప్రకటన జారీ చేయనైనది.

కావున సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలంలోని ఖాతా గ్రామ పరిధిలో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 0.25 1/2 గుంటలు గల భూమి ఈ క్రింది అనుబంధములో చూపిన వానిని పైన చూపబడిన ప్రాజెక్టు నిర్మాణమునకు అవసరమైనందున భూసేకరణ నిమిత్తము ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

షెడ్యూల్

గ్రామము : ఖాతా మండలం : నంగునూర్ జిల్లా : సిద్దిపేట

వరుస నం.	సర్వే నెంబరు	పట్టా / ప్రభుత్వ	భూసేకరణ చేయు విస్తీర్ణం	భూమి పట్టాదారు మరియు తండ్రి/భర్త పేరు	భూమి అనుభవదారు మరియు తండ్రి/భర్త పేరు	సరిహద్దులు: తూర్పు	పడమర	ఉత్తరం	దక్షిణం	నిర్మాణాలు (రకము, సంఖ్య) ట్రివెల్‌లు/ పైపులు ఏరియా/ బావి/బోర్/ వృక్షములు, ఇతరములు
1	346/అ	పట్టా	0.07	బొర్ర సుశీల భర్త ఇంద్రసేనా రెడ్డి	బొర్ర సుశీల భర్త ఇంద్రసేనా రెడ్డి	360	నాల	ఏబి ఫన పూర్	నాలా	
	మొత్తం విస్తీర్ణము : 0.07									
2	348/ఇ	పట్టా	0.18	బొర్ర సుశీల భర్త ఇంద్రసేనా రెడ్డి	బొర్ర సుశీల భర్త ఇంద్రసేనా రెడ్డి	360	నాల	ఏబి ఫన పూర్	నాలా	
	మొత్తం విస్తీర్ణము : 0.18									
3	360/అ2	పట్టా	0.00 1/2	కొల్లూరి మంజుల భర్త రామచంద్ర రెడ్డి	కొల్లూరి మంజుల భర్త రామచంద్ర రెడ్డి	367	365	366	360	
	మొత్తం విస్తీర్ణము : 0.00 1/2									
	మొత్తము విస్తీర్ణము : 0.25 1/2									

సెక్షన్ 15 (కేంద్ర చట్టం 30/2013) క్రింద భూసేకరణపై ఎలాంటి అభ్యంతరాలు రానందున ఇట్టి ప్రకటన (డిక్లరేషన్) జారీ చేయనైనది.

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణములో భాగంగా శ్రీ రంగనాయకసాగర్ రిజర్వాయర్ RMC యొక్క LD10-RM2 పంప్ హౌస్ నిర్మాణము కొరకు సిద్దిపేట జిల్లా, నంగునూర్ మండలంలోని ఖాతా గ్రామ పరిధిలోని ఇట్టి భూసేకరణ వారి వారి కమతాలలో అతి స్వల్ప విస్తీర్ణమునకు పరిమితమైనందున మరియు ఇట్టి కాలువ నిర్మాణము వలన వారి వారి మిగిలిన భూములకు నీటి సరఫరా పెరిగి, జీవనోపాధులు మెరుగు అవుతున్నందు వలన మరియు ఇట్టి భూసేకరణ వలన ఎలాంటి ఇతర కుటుంబాల జీవనోపాధులుగాను, ఆవాసాలు గాని ఎలాంటి ప్రభావితం కానందున, పునరావాస మరియు పునరుపాధి వర్తించదు.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్లేట్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగంలో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షంలో వాటిని స్వీకరించబడును లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ భూసేకరణ యొక్క ప్రత్యేక ఉప-కలెక్టర్, భూసేకరణ విభాగము-1, సిద్దిపేటగారి కార్యాలయము పనివేళలో పరిశీలించుటకొను నిమిత్తము అందుబాటులో ఉండును.

సం/- తహసీల్దార్, నంగునూర్ మండలం | సం/- ప్రత్యేక ఉప-కలెక్టర్ (భూసేకరణ) కాళేశ్వరం ప్రాజెక్ట్, యూనిట్-1, సిద్దిపేట | సం/- అదనపు కలెక్టర్, సిద్దిపేట జిల్లా | సం/- జిల్లా కలెక్టర్, సిద్దిపేట

DIPR RO No. 289/LA-PP/Advt/Pub/2024-25

సాక్షి ఫ్యామిలీ
హైదరాబాద్
ఆదివారం ॥ 6-10-2024





శోభారాజు.. గాయనిగా, సంగీత దర్శకురాలుగా, రచయిత్రిగా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన శోభారాజు 2010లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డును అందుకున్నారు. అన్నమాచార్య భావనా వాహిని అనే సంస్థను నెలకొల్పి వేలాది మందికి సంగీతంలో శిక్షణనిస్తూ భారతీయ సంస్కృతిని పరిపుష్టం చేయడంలో తనవంతు కృషి చేస్తున్న సంగీత సామ్రాజ్ఞి శోభారాజుపై ప్రత్యేక ఇంటర్వ్యూ సాక్షి @ నవశక్తిలో చూద్దాం. సాక్షి డిజిటల్ యూ ట్యూబ్‌లో...
https://youtu.be/P76zLUVNgS0

స్ఫూర్తి


విద్యార్థినులతో డా. కేశన్

ఆకాశమంత కల

'పిల్లల రేపటి భవిష్యత్ కోసం ఈ రోజు త్యాగం చేద్దాం' అన్నారు అబ్దుల్ కలాం. ఆయన పుట్టిన రామేశ్వరం తమిళనాడులోని రామనాథపురం జిల్లాలో ఉంది. ఈ జిల్లాలో పుట్టిన శ్రీమతి కేశన్‌కు ఆ క్షిపణి యోధుడి మాటలు అక్షరాలా సరిపోతాయి.
ఎంత ప్రతిభ ఉన్నా సరే పెళ్లయిన తరువాత 'ఇక చాలు' అని చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టే మహిళలు ఉన్నారు.
చదువుకోవాలనే ఉత్సాహం ఉన్నా సరే ఇంటిపనులకే పరిమితమై నిరుత్సాహంలో మునిగిపోయేవారు ఉన్నారు.
ఇలాంటి మహిళలకు శ్రీమతి కేశన్ స్ఫూర్తి. పద్దెనిమిది సంవత్సరాలు గృహిణిగా ఇంటికే పరిమితం అయినప్పటికీ 'ఇప్పుడు చదువు ఏమిటి!' అనుకోలేదు.
ఒక్కో మెట్టు ఎక్కుతూ అంతరిక్ష రంగం వైపు అడుగులు వేసింది.
'స్పేస్ కిడ్జ్ ఇండియా' ద్వారా ఎంతో మంది పిల్లలను శాస్త్రరంగానికి దగ్గర చేస్తూ 'శభాష్' అనిపించుకుంటుంది...

శ్రీమతి పుట్టింది తమిళనాడులో అయినా పెరిగింది, చదివింది మాత్రం హైదరాబాద్‌లో. తమిళనాడుకు చెందిన కేశన్‌తో వివాహం తరువాత 18 సంవత్సరాలు గృహిణిగా ఇంటికే పరిమితమైంది. అయితే చదువుకోవాలనే తపన ఆమెను డిగ్రీ పూర్తి చేసేలా చేసింది. ఓపెన్ వర్సిటీ ద్వారా ఎంబీఏ చేసింది. ముంబైలోని తన స్నేహితురాలు రీమా కోరిక మేరకు ఒక సైన్స్ సెమినార్‌కు హాజరైంది. ఈ సదస్సుకు హాజరు కావడం తన జీవితానికి టర్నింగ్ పాయింట్ అనుకోవచ్చు. క్రమంగా శ్రీమతి ఆసక్తి అంతరిక్ష పరిశోధనల వైపు మళ్లింది. ఎన్నో వర్క్‌షాప్‌లకు హాజరైంది. ఎంతోమంది పిల్లలను సొంత డబ్బులతో 'నాసా'కు తీసుకువెళ్లింది.

శాస్త్రవేత్తలుగా ఎదగాలనే తపనతో ఉన్న పేద, మధ్యతరగతి విద్యార్థులకు బాసటగా నిలవడం కోసం 2011లో చెన్నై కేంద్రంగా 'స్పేస్ కిడ్జ్ ఇండియా'కు శ్రీకారం చుట్టింది. ఏడుగురు హైస్కూల్ విద్యార్థులతో కలిసి 64 గ్రాముల బరువుతో అబ్దుల్ కలాం శాటిలైట్ తయారుచేసి చేసి 'నాసా రాకెట్ కాంపిటీషన్'కు పంపించింది. ఈ శాటిలైట్‌కు 'నాసా' గుర్తింపు ఇచ్చి ప్రయోగించింది. ఈ ఉత్సాహంతో టెక్సాస్‌లోని ఓ స్పేస్ సంస్థ కోసం మరో శాటిలైట్ తయారు చేశారు. 2019లో ఇస్రో ఇచ్చిన అవకాశంతో తమిళనాడులోని ప్రభుత్వ బడుల లోని ప్రతిభావంతులైన విద్యార్థులతో కలిసి ఆరు రోజుల వ్యవధిలో ఒక శాటిలైట్ తయారు చేశారు. గత ఏడాది కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రభుత్వ పాఠశాల లోని 750 మంది విద్యార్థినులను ఎంపికచేసి, శిక్షణ ఇచ్చి 'ఆజాది శాటిలైట్' తయారు చేశారు. 75వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్రో ద్వారా దీన్ని విజయవంతంగా ప్రయోగించారు. అక్టోబరు 4న మొదలై 10వ తేదీ వరకు జరిగే 'వరల్డ్ స్పేస్ వీక్' సందర్భంగా భారత్, శ్రీలంకలోని పేద, మధ్యతరగతి విద్యార్థులు 'స్పేస్ కిడ్జ్'తో కలిసి ఓ శాటిలైట్ తయారు చేయనున్నారు.

మొదట్లో 'స్పేస్ కిడ్జ్ ఇండియా' కోసం సొంత డబ్బు ఖర్చు పెట్టినా నాలుగేళ్లుగా ఒక సంస్థ అందించిన సహకారంతో విద్యార్థులతో కలిసి శాటిలైట్ పరిశోధనలను వేగవంతం చేసిన శ్రీమతి త్వరలో ప్రపంచంలోని హైస్కూల్ స్థాయి విద్యార్థినులను ఒకే తాటిపైకి తెచ్చే 'సైంటిఫిక్ ఒలింపిక్'కు సిద్ధమవుతోంది. 108 దేశాల నుంచి సుమారు 12 వేల మంది విద్యార్థినులను ఎంపిక చేసి వారి ద్వారా సరికొత్త శాటిలైట్ తయారుచేసి నింగిలోకి ప్రవేశపెట్టే ప్రణాళికలు రూపొందించుకున్నారు.

'దశాబ్దకాలంగా ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నాను. ప్రతి సవాలును విజయంగా మలుచుకున్నాను. నింగిలో భారతనారీ శక్తి దేదీప్యమానంగా వెలగాలనేదే నా విజన్, మిషన్. స్పేస్ రీసెర్చ్ పార్కు, స్పేస్ యూనివర్సిటీ భారత్‌లో రావాలని కోరుకుంటున్నాను' అంటుంది శ్రీమతి.

సైన్స్‌లో ప్రతిభ ఉన్న వారే ఆ సబ్జెక్ట్‌పై ఆసక్తి చూపుతారనేది అపోహ మాత్రమే అని నిరూపించింది శ్రీమతి కేశన్. డాక్టర్ కావాలనేది ఆమె కల. అయితే ఇంటర్మీడియెట్‌లో సైన్స్‌లో తక్కువమార్కులు రావడంతో బీకామ్‌లో చేరాల్సి వచ్చింది. అలా అని కామ్‌గా ఉండలేదు. శాస్త్రరంగంపై తన ఆసక్తికి 'స్పేస్ కిడ్జ్ ఇండియా'గా నిర్మాణాత్మక రూపం ఇచ్చింది. ఇప్పుడు 'స్పేస్ కిడ్జ్ ఇండియా' అనేది ఆమె కలల రూపం మాత్రమే కాదు సైంటిస్ట్ కావాలని కలలు కనే ఎంతోమంది పేద విద్యార్థుల ఆత్మీయ నేస్తం... దారి చూపే దీపస్తంభం.

– అస్మతీన్ మైదీన్, సాక్షి, చెన్నై

ఆ దృశ్యం మరచిపోలేను!

చెన్నై వేళచ్చేరిలోని పేదకుటుంబంలో పుట్టిన ఖుష్బు అనే అమ్మాయి 'స్పేస్ కిడ్జ్ ఇండియా'తో కలిసి అడుగుల వేసింది. ఇప్పుడు ఖుష్బు ఎంతోమంది విద్యార్థినులకు స్ఫూర్తి ఇస్తోంది. ఇస్రో ద్వారా 'ఆజాది శాట్' ప్రయోగించిన అనంతరం ఢిల్లీలో డీఆర్‌డీఓ నిర్వహించిన కార్యక్రమంలో ఖుష్బు ప్రసంగం అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. ఇలాంటి అమ్మాయిల ప్రతిభను కళ్లారా చూసినప్పుడు మరింత కష్టపడాలనిపిస్తుంది. 'ఆజాది శాట్' నింగిలోకి ఎగిరిన క్షణంలో అమ్మాయిల కంట్లో ఆనంద బాష్పాలు వచ్చాయి. ఈ దృశ్యాన్ని ఎప్పటికీ మరవలేను.

– శ్రీమతి కేశన్
'స్పేస్ కిడ్స్ ఇండియా' ఫౌండర్, సీఈవో



ప్రగతి పథం


పద్మిని పిళ్లై
నళినీ టాటా

వైట్‌హౌజ్‌కు బ్రైట్ స్టార్స్

అత్యుత్తమ ప్రతిభావంతుల గురించి పద్మిని పిళ్లై, నళినీ టాటాలు కాలేజి నుంచి యూనివర్శిటీ రోజుల వరకు ఎన్నోసార్లు విని ఉన్నారు. అలాంటి ప్రతిభావంతుల జాబితాలో ఇప్పుడు ఈ ఇద్దరు కూడా చేరారు. ఇది అదృష్టం కాదు. జ్ఞానదాహం, లోతైన విశ్లేషణ సామర్థ్యం తాలూకు అత్యుత్తమ ఫలితం. భారతీయ అమెరికన్‌లు పద్మిని పిళ్లై, నళిని టాటా ప్రతిష్ఠాత్మకమైన వైట్‌హౌజ్ ఫెలోస్ ప్రోగ్రామ్ (2024–2025)కు ఎంపిక అయ్యారు....

'వైట్‌హౌజ్ ఫెలోస్ ప్రోగ్రాం' కోసం ఈ ఏడాది అమెరికా నలుమూలల నుంచి 15 మందిని ఎంపిక చేశారు. వీరిలో భారతీయ మూలాలు ఉన్న పద్మిని పిళ్లై, నళిని టాటాలు ఉన్నారు.

బోస్టన్‌కు చెందిన ఇమ్యూనో ఇంజనీర్ పద్మిని పిళ్లై సోషల్ సెక్యూరిటీ అడ్మినిస్ట్రేషన్‌లో పనిచేస్తుండగా, న్యూయార్క్‌కు చెందిన నళిని టాటా వైట్‌హౌజ్ ఆఫీస్ ఆఫ్ క్యాబినెట్ అఫైర్స్‌లో పనిచేస్తుంది. 'వైట్‌హౌజ్ ఫెలోస్ ప్రోగ్రాం'ను 1964లో మొదలు పెట్టారు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మకమైన ప్రోగ్రాములలో ఇదొకటి. తమ రంగంలో సాధించి విజయాలు, నాయకత్వ లక్షణాలు, ప్రజాసేవ... మొదలైనవి ఎంపిక ప్రక్రియలోని ప్రధాన అంశాలు.

ఎంపికైన వ్యక్తులు క్యాబినెట్ కార్యదర్శులు, ఇతర ఉన్నత స్థాయి పరిపాలన అధికారులతో సహా వైట్‌హౌజ్ సీనియర్ సభ్యుల మార్గదర్శకత్వంలో ఏడాది లేదా అంతకంటే ఎక్కువ కాలం పనిచేస్తారు. ప్రైవేట్, ప్రభుత్వ రంగాలకు చెందిన నాయకులతో రౌండ్ టేబుల్ చర్చలలో వీరు కూడా పాల్గొంటారు. తగిన ప్రతిభ చూపితే ఉన్నతస్థాయికి చేరుకునే అవకాశం ఉంటుంది.

గత సంవత్సరాలతో పోల్చితే ఈ సంవత్సరం 'వైట్‌హౌజ్ ఫెలోస్ ప్రోగ్రాం'కు సంబంధించిన ఎంపిక ప్రక్రియ కఠినంగా ఉంది. అయినప్పటికీ తమ అద్భుత ప్రతిభతో వైట్‌హౌజ్ ఫెలోస్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారు. అందుకే వీరిని 'స్కిల్డ్ బంచ్'గా పిలుస్తున్నారు. అత్యుత్తమ నైపుణ్యం కలిగిన ఇమ్యునో ఇంజనీర్‌గా పద్మిని పిళ్లైని వైట్‌హౌజ్ వెబ్‌సైట్ ప్రశంసించింది. పద్మిని గతంలో ఎంఐటీలో ట్యూమర్–సెలెక్టివ్ నానోథెరపీపై పనిచేసిన టీమ్‌కు నాయకత్వం వహించింది.

2013లో అనారోగ్యానికి గురైన పద్మిని దాదాపు మరణపు అంచుల వరకు వెళ్లింది. ఆసుపత్రులలో రోజుల తరబడి గడిపింది. 'ఆసుపత్రి నుంచి బయటపడిన తరువాత చిన్న పని చేసినా అలిసి పోయేదాన్ని. ఇలా అవుతోందేమిటా అని ఎన్నోసార్లు నిరాశకు గురయ్యాను. ఫుల్ ఎనర్జీ రావడానికి నెలల సమయం పట్టింది. నిరాశలో ఉన్నప్పుడు మనకు ధైర్యం చెప్పే వాళ్లు కుటుంబం, స్నేహితులలో ఉండడం అవసరం' అంటుంది పద్మిని.

రెగిస్ కాలేజీ నుంచి బయోకెమిస్ట్రీలో డిగ్రీ, యేల్ యూనివర్శిటీలో ఇమ్యునో బయాలజీలో పీహెచ్‌డీ చేసిన పద్మిని పిళ్లై కోవిడ్ మహమ్మారి విధ్వంసంపై లోతైన విశ్లేషణ చేసింది. వ్యాక్సినేషన్, ఇమ్యూనిటీ, వైరస్ ప్రభావంపై ఆమె ఆలోచనలను సీఎన్బీసీ, ది అట్లాంటిక్, న్యూయార్క్ టైమ్స్‌లాంటి ప్రముఖ మీడియా సంస్థలు కవర్ చేశాయి.

ఇక నళిని టాటా విషయానికి వస్తే.. బ్రౌన్ యూనివర్శిటీలో న్యూరోబయోలాజీలో బీఎస్సీ, యూనివర్శిటీ ఆఫ్ కేంబ్రిడ్జ్‌లో ఎంఫిల్, నార్త్ వెస్టన్ ఫీన్‌బర్గ్ స్కూల్ ఆఫ్ మెడిసిన్ నుంచి ఎండీ చేసింది. 'హార్వర్డ్ కెన్నడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్'లో డెమోక్రసీ, పాలిటిక్స్ అండ్ ఇనిస్టిట్యూషన్‌లో పట్టా పొందింది.

ఎన్నో సైంటిఫిక్ జర్నల్స్‌లో పరిశోధనాత్మక రచనలు చేసింది. వైద్య విషయాలనైనే కాదు రాజకీయ, ఆర్థిక విషయాలపై కూడా నళినీ టాటాకు ఆసక్తి ఉంది. ●

హెల్త్



ప్రముఖ సినీనటుడు రజనీకాంత్ అయోర్టిక్ అన్యురిజమ్ అనే సమస్యతో ఆసుపత్రిలో చేరడంతో వైద్యులు ఆయనకు స్టెంట్ వేసి చికిత్స అందించారు. దాంతో ఆయనకు వచ్చిన అయోర్టిక్ అన్యురిజమ్ సమస్యపై అంతటా ఆసక్తి నెలకొనడంతో పాటు అది చర్చనీయాంశమైంది. అసలు అయోర్టిక్ అన్యురిసమ్ అంటే ఏమిటి, ఎందుకొస్తుంది, స్టెంట్ వేయడమే దానికి చికిత్సా ఇంకేమైనా ప్రక్రియలు ఉన్నాయా వంటి పలు అంశాలపై అవగాహన కోసం ఈ కథనం.

రజనీకాంత్... స్టెంట్ కథ

అయోర్టిక్ అన్యూరిజం

అయోర్టిక్ అన్యురిజమ్ గురించి తెలుసుకునే ముందర అసలు అన్యురిజమ్స్ అంటే ఏమిటో చూద్దాం. బెలూన్ ఊదినప్పుడు అంతటా అది సాఫీగా సాగుతుంది. కానీ ఎక్కడైనా బెలూన్ గోడలు పలుచగా ఉన్నచోట అక్కడ అది ఉబ్బినట్లు అవుతుంది. అదే తరహాలో రక్తనాళాలు కూడా పలుచబారినచోట బలహీనంగా ఉండి ఉబ్బినట్లుగా అయిపోతాయి. ఇలా రక్తనాళాలు పరచబారి ఉబ్బినట్లుగా అయిపోవడాన్ని అన్యురిజమ్స్ అంటారు.

ఉబ్బిన చోటును బట్టి పేరు...

మెదడు, కడుపు మొదలుకొని, కాళ్లవరకూ రక్తనాళాలు ఎక్కడైనా బెలూన్‌లా ఉబ్బవచ్చు. ఉబ్బిన చోటును బట్టి డాక్టర్లు వాటికి పేరు పెడతారు. ఉదాహరణకు మెదడులో ఉబ్బితే సెరిబ్రల్ అన్యురిజమ్స్ లేదా మామూలుగా అన్యురిజమ్స్ అని వ్యవహరిస్తారు. కడుపు భాగంలో ఉబ్బడాన్ని 'అబ్డామినల్ అన్యురిజమ్' అని, ఛాతీలో జరిగితే 'థొరాసిక్ అన్యురిజమ్'గా పేర్కొంటారు. ఇప్పుడు రజనీకాంత్ విషయంలో 'అయోర్టా'లోని రక్తనాళాలు ఉబ్బడం వల్ల దాన్ని అయోర్టిక్ అన్యురిజమ్‌గా పేర్కొంటారు.

అన్యురిజమ్ ఉన్న ప్రదేశాన్ని బట్టి లక్షణాలిలా...

● గొంతు బొంగురుపోవడం ● మింగడంలో ఇబ్బంది ● గొంతు వాపు ● ఛాతీపై భాగంలో లేదా ఛాతీ వెనకాల వీపు భాగంలో నొప్పి ● వికారం, వాంతులు ● గుండె వేగంగా కొట్టుకోవడం (టాకికార్డియా).

నిర్ధారణ...

అయోర్టిక్ అన్యురిజమ్‌ని గుర్తించడానికి అల్ట్రాసౌండ్ మొదటి పరీక్ష. ఇందులో అయోర్టిక్ అన్యురిజమ్ కనిపిస్తే దాన్ని నిర్ధారణ చేయడానికి సీటీ స్కాన్ గాని, ఎమ్మారై గాని, యాంజియోగ్రామ్ గాని చేస్తారు. వాటి సరైన పరిమాణం, ఎంతభాగం ఉబ్బింది అనే విషయాలు సీటీస్కాన్ లేదా ఎమ్మారైలో తెలుస్తాయి.

చికిత్సలు : ● అన్యురిజమ్ కనుగొనగానే దీనికి తక్షణం శస్త్రచికిత్స అవసరం ఉండదు. అయితే అది చిట్లిపోకుండా జాగ్రత్త కోసం రక్తపోటును నియంత్రణలో ఉంచేందుకు మందులు వాడతారు. అప్పటి నుంచి డాక్టర్లు అన్యురిజమ్ పెరుగుదలను తరచూ సీటీ స్కాన్ చేస్తూ గమనిస్తూ ఉంటారు.



● ఏడాదిలో అది 0.5 సెం.మీ. నుంచి 1 సెం.మీ. పెరిగితే, అప్పుడు దానికి రిపేరు చేయాల్సి ఉంటుంది. (సైజు ఎంతన్నది కాకుండా దాని పెరుగుదల రేటును బట్టి ఈ రిపేరు జరగాలి). ● ఐదు సెంటీమీటర్ల లోపు ఉండే అబ్డామినల్ అయోర్టిక్ అన్యురిజమ్ కి మందులతోనే చికిత్స చేస్తారు. 5.5 సెంటీమీటర్ల పరిమాణం దాటినప్పుడు వాటికి ఆపరేషన్ గాని లేదా స్టెంట్ గాని ఉపయోగించి చికిత్స చేస్తారు. అయోర్టిక్ అన్యురిజమ్ పరిమాణం ఆరు నెలల్లో 0.5 సెంటీమీటర్స్ కన్నా ఎక్కువ ఉన్నప్పుడు లేదా అయోర్టిక్ అన్యురిజమ్ వల్ల లక్షణాలు కనబడుతున్నప్పుడు లేదా అన్యురిజమ్ పగిలిపోయే అవకాశం ఉన్నప్పుడు కూడా ఆపరేషన్ కూడా అవసరం పడవచ్చు.

● **స్టెంటింగ్ విధానం:** ఈ ప్రక్రియలో కాలు ద్వారా ఒక లోహపు స్టెంట్ ని అయోర్టిక్ అన్యురిజమ్ లోకి ప్రవేశ పెట్టడం ద్వారా అన్యురిజమ్ చికిత్స చేస్తారు. సుమారుగా రెండు గంటలు పట్టే ఈ ప్రక్రియని ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు నిర్వర్తిస్తారు. సాధారణంగా ఈ ప్రక్రియ పూర్తయిన రెండు రోజుల్లో ఆసుపత్రి నుంచి డిశ్చార్జి చేస్తారు. తర్వాత రక్తం పల్చగా అయ్యే మందులు కొంత కాలం పాటు వాడాలి. ప్రక్రియ సజావుగా సాగితే కాంప్లికేషన్స్ ఉండే అవకాశం బాగా తక్కువ. ప్రస్తుతం రజనీకాంత్‌కు చేసిన చికిత్స ఇదే.

శస్త్రచికిత్స ఎప్పుడంటే...

● బాధితులు భారీ బరువులెత్తడం, ఫర్నిచర్ కదపడం, ఛాతీపై బరువు పడే పని చేయడం వంటి అంశాలు అన్యురిజమ్‌పై ప్రభావం చూపవచ్చు. ఈ సమయాల్లో గానీ లేదా ఇతరత్రాగానీ అన్యురిజమ్ హఠాత్తుగా చిట్లితే కార్డియోథొరాసిక్ సర్జన్లు అప్పటికప్పుడు శస్త్రచికిత్స నిర్ణయాన్ని తీసుకోవాల్సి వస్తుంది. కొన్ని సందర్భాల్లో శస్త్రచికిత్సను కొంతకాలం వాయిదా వేసేందుకు కూడా స్టెంటింగ్, ఆర్టిఫిషియల్ గ్రాఫ్టింగ్ వంటి ప్రత్యామ్నాయ చికిత్సలను డాక్టర్లు ఎంచుకుంటారు. అంటే బాధితుల పరిస్థితిని బట్టి ఏ ప్రక్రియను అనుసరించాలో డాక్టర్లు నిర్ణయిస్తారు. ●

లక్షణాలు...

నిజానికి తొలిదశల్లో అన్యురిజమ్స్‌తో ఎలాంటి లక్షణాలూ... అంటే నొప్పి, ఇతరత్రా ఇబ్బందులు కనిపించకపోవచ్చు. పలచబడిన చోట మరింత బలహీనపడుతూ, ఉబ్బిన భాగంలో ఉబ్బు మరింతగా పెరుగుతుంటుంది. సాధారణంగా ఇతర ఆరోగ్యసమస్యల గురించి వెదుకుతున్నప్పుడు ఇవి అనుకోకుండా బయటపడవచ్చు. అన్యురిజమ్స్ బాగా పెరిగి, పక్కనున్న అవయవాలపై ఒత్తిడి కలిగించవచ్చు లేదా బాగా పలుచబడిపోయిన రక్తనాళం అకస్మాత్తుగా చిట్లవచ్చు. దీన్ని అయోర్టిక్ డిసెక్షన్ అంటారు. ఈ అన్యురిజమ్ పగిలి తీవ్ర రక్తస్రావం జరిగి, ప్రాణాపాయ పరిస్థితి ఏర్పడవచ్చు.

కారణాలు...

● హైపర్‌టెన్షన్ (హైబీపీ) ● రక్తనాళాల గోడలు మందంగా మారడం (అథెరోస్క్లిరోసిస్); అలాగే రక్తనాళాల్లో కొవ్వు, కొలెస్ట్రాల్ అధికంగా పేరుకుపోవడంవల్ల రక్తనాళం గోడపై ఒత్తిడి పడి ఉబ్బు వచ్చే అవకాశం / ముప్పు ఎక్కువ ● వృద్ధాప్యం (వయసు పెరుగుతున్న కొద్దీ రక్తనాళాల గోడల్లో మార్పులు వస్తూ అవి బిరుసుగా, మందంగా మారుతుంటాయి) ● కొన్ని కనెక్టివ్ టిష్యూ జబ్బులు ● పొగతాగే అలవాటు (దీనివల్ల అయోర్టా గోడకు గాయమై చిట్లే ప్రమాదం ఎక్కువ) ● జన్యుపరమైన కారణాలతో పుట్టుకతోనే వచ్చే మార్ఫన్ లేదా ఎహ్లర్–డాన్లోస్ సిండ్రోమ్ వంటి వ్యాధుల కారణంగా.




డా. ముఖర్జీ
సీనియర్ కార్డియాలజిస్ట్



చాలామంది తమ వేతనం సరిపోకపోవడంతోనో లేదా ఇతరత్రా కారణాలతోనో ఒక షిఫ్ట్ పని చేయగనే... మళ్లీ వెంటనే మరో షిఫ్ట్ చేస్తుంటారు. ఇలా మధ్యలో ఎలాంటి విశ్రాంతి లేకుండా వెంటవెంటనే పనిచేసేవాళ్లలో కనిపించే సమస్యల్లో ఒకటి 'షిఫ్ట్ వర్క్ డిజార్డర్'. రాత్రీ, పగలూ తేడాలేకుండా వెంటవెంటనే పనిచేయాల్సి రావడంతో ఆ షెడ్యూల్స్‌కు అనుకూలంగా వారి దేహం ఇమడలేకపోవడంతో వచ్చే ఈ సమస్యపై అవగాహన కోసం ఈ కథనం.

డ్యూటీక్.. టిక్.. టిక్
బాడీ క్లాక్.. బీట్ వినండి

వర్క్‌షిఫ్ట్ డిజార్డర్స్‌కు లోనయ్యేవారు పగటివేళ నిద్రమత్తుతో జోగుతూ ఉంటారు. వాళ్లలో నిద్రపట్టడంలో ఇబ్బంది, దృష్టికేంద్రీకరణ సమస్యలు, తలనొప్పి వంటివి కనిపిస్తాయి. దాంతో పనిప్రదేశాల్లో తప్పులు చేయడం, గాయపడటం జరగవచ్చు. తరచూ అనారోగ్యాల బారిన పడటం కూడా జరుగుతుండవచ్చు. దీర్ఘకాలిక పరిణామాలుగా రక్తంలో కొవ్వు పదార్థాల మోతాదులు పెరగడం, రొమ్ము, పురుషులు ప్రోస్టేట్ క్యాన్సర్ల బారిన పడటం, గుండె జబ్బుల బారిన పడటం, స్థూలకాయం రావడం వంటి రిస్కులు ఉంటాయి.

వర్క్ షిఫ్ట్ డిజార్డర్‌కు కారణమిదే...

మన మెదడులో ఒక జీవగడియారం పనిచేస్తుంటుంది. మన తినేవేళలు, నిద్ర సమయాలు ఆ గడియారంలో ఓ అలారంలా నమోదై ఉంటాయి. దాంతో మనం ఓ క్రమబద్ధమైన రీతిలో పనులు చేస్తుంటాం. మనలో తమకు తెలియకుండానే నిర్వహిల మయ్యే ఈ క్రమబద్ధతను 'సర్కేడియన్ రిథమ్' అంటారు. ఈ రిథమ్ మారిపోవడం, ఈ లయ దెబ్బతినడం (సర్కేడియమ్ ఆల్టరింగ్ సిగ్నల్స్) వల్ల వచ్చే సమస్యలో ముఖ్యమైనది 'వర్క్ షిఫ్ట్ డిజార్డర్'.

లక్షణాలు...

సాధారణంగా షిఫ్టులలో పని చేసేవారు రోజుకు సగటున నాలుగు గంటల కంటే తక్కువగా నిద్రపోతుంటారు. నిద్ర నాణ్యత కూడా తగ్గుతుంది. దాంతో కొద్దిపనికే అలసిపోతుంటారు. ఇలా పనిచేసేవాళ్లలో కొందరు ఏడెనిమిది గంటల పాటు నిద్రపోయినప్పటికీ వాళ్లకూ 'షిఫ్ట్ వర్క్ డిజార్డర్' రావచ్చు. బాధితుల్లో ఈ 'షిఫ్ట్ వర్క్ డిజార్డర్' కారణంగా... తరచూ ఆపుకోలేని కోపం రావడం, త్వరత్వరగా భావోద్వేగాలకు గురికావడం (మూడ్ స్వింగ్స్), తీవ్రమైన అలసట, నీరసం, నిస్సత్తువ వంటివి కనిపిస్తుంటాయి.


డా. కిషన్ శ్రీకాంత్
కన్సల్టెంట్ స్లీప్ స్పెషలిస్ట్ అండ్ పల్మనాలజిస్ట్

నిర్ధారణ

● రాత్రివేళల్లో నిద్రలేమి అలాగే పగటిపూట నిద్ర ముంచుకొస్తుండటం. పని ప్రదేశంలో మాటిమాటికీ నిద్ర వస్తుండటం. ● పైన పేర్కొన్న లక్షణం షిఫ్టుల్లో పనిచేస్తున్నప్పుడు కనీసం నెల రోజుల పాటు కనిపించడం. ● నిద్ర ఎంత పడుతుందన్నది తెలుసుకోవడం కోసం ఉపయోగపడే పరికరం ఆక్టిగ్రఫీ సహాయంతో ఏడురోజుల పాటు పరిశీలించినప్పుడు సర్కేడియన్ రిథమ్, స్లీప్ – టైమ్ గ్రాఫ్‌తో సరిగా సరిపోలకపోవచ్చు. ●

నివారణ / చికిత్స

ఈ సమస్య నివారణ కోసం పని చేసే సమయంలో కెఫిన్ మోతాదు ఎక్కువగా ఉండే కాఫీ, కెఫినేటెడ్ డ్రింక్స్ వంటివి తక్కువగా తీసుకోవడంతో పాటు ఈ కింది అంశాలను బాధితులకు చికిత్సలో భాగంగా సూచిస్తారు. ఇక చికిత్సలో భాగంగా అందించే ప్రక్రియ అయిన బ్రైట్ లైట్ థెరపీలో బాగా తీక్షణమైన వెలుతురులో 3 - 6 గంటల పాటు ఉంచడం షిఫ్ట్ మొదలవడానికి ముందర కొద్దిసేపు కునుకు పట్టేలా చేయడం. (షార్ట్ షెడ్యూల్డ్ న్యాప్స్ (ప్రీ-షిఫ్ట్) ఇంటికి బయల్దేరే సమయంలో అది సాయంత్రమైనప్పటికీ నల్లటి గాగుల్స్ ధరించేలా చూడటం ఇంటి దగ్గర నిద్ర సమయంలో పూర్తిగా దట్టమైన చీకట్లో నిద్రపోయేలా చేయడం. ఆ టైమ్‌లో పరిసరాలు నిశ్శబ్దంగా ఉండేలా చూడటం సూర్యోదయం పూట వెలుగు వస్తున్నప్పుడు నిద్రపట్టడానికి మెలటోనిన్ మందులతో స్లీప్ మాడిఫికేషన్ థెరపీ ఇవ్వడం బాధితులు ఇంటికి వెళ్లగానే నిద్రకు ఉపక్రమించేలా సూచనలు ఇవ్వడం.

బరువు పెరుగుతుంటే
ఆయుష్షు తగ్గుతుంది!



ఉండాల్సినదాని కంటే ఎక్కువ బరువు ఉండటం ఆరోగ్యానికి మేలు చేయదని అనేక మార్లు రుజువైంది. ఇటీవల ఇరవై వేర్వేరు అధ్యయనాల్లో దాదాపు పదివేలమంది స్థూలకాయం ఉన్నవారితో పాటు సాధారణ బరువున్న మరో మూడు లక్షలమందిపై నిర్వహించిన అధ్యయనాల్లో ఇది మరో మారు వాస్తవమని తేలింది. మామూలు బరువున్నవారితో పోలిస్తే స్థూలకాయులలో మరణాల రేటు 2.5 రెట్లు అధికమని 'ప్లాస్' అనే మెడికల్ జర్నల్ పేర్కొంటోంది. బరువు పెరుగుతున్న కొద్దీ గుండెజబ్బులు, క్యాన్సర్లు, పక్షవాతం, డయాబెటిస్, కిడ్నీ జబ్బులు, కాలేయ సమస్యలు వచ్చి అవి మృత్యువుకు దారితీయవచ్చని పరిశోధకులు పేర్కొంటున్నారు. అందుకే ఎవరి ఎత్తుకు తగినట్లు బరువును అదుపులో పెట్టుకోవడం చాలా అవసరం. ●

మంచి నిద్ర ఉంటే మెదడుకు చురుకు!



కేవలం ఆరు గంటల నిద్ర చాలంటూ కొందరూ, కనీసం 7 – 8 గంటల నిద్ర కావాలని మరికొందరు అంటుంటారు. చాలాకాలంగా ఈ అంశం చర్చనీయాంశమైనప్పటికీ... కనీసం ఏడు గంటల సంతృప్తికరమైన నిద్ర అవసరమంటున్నారు సింగపూర్‌లోని డ్యూక్-ఎన్‌యూఎస్ గ్రాడ్యుయేట్ స్కూల్‌కు చెందిన పరిశోధకులు. కొందరు వ్యక్తులపై నిర్వహించిన న్యూరోసైకలాజికల్ పరీక్షలూ, బ్రెయిన్ ఎమ్మారై స్కాన్ పరీక్షలతో రెండేళ్ల పాటు నిర్వహించిన ఒక అధ్యయనంలో తేలిన విషయం ఏమిటంటే... సంతృప్తికరమైన నిద్రను కలిగి ఉన్నవారిలో వయసు పైబడుతున్నప్పటికీ మెదడు శక్తి క్షీణించదనీ, మెదడు యౌవనంగా ఉండటంతోపాటు చురుగ్గానూ ఉంటుందని తేలింది. ఈ పరిశోధన ఫలితాలు 'స్లీప్' అనే మెడికల్ జర్నల్‌లోనూ ప్రచురితమయ్యాయి.



కొత్త స్టేడియంలో....14 ఏళ్ల తర్వాత...

2010లో భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ వన్డేల్లో తొలి డబుల్ సెంచరీ (200 నాటౌట్)తో చరిత్ర సృష్టించింది గ్వాలియర్‌లోనే. అయితే ఆ మ్యాచ్ జరిగిన రూప్ సింగ్ స్టేడియంలో అదే ఆఖరి మ్యాచ్. గ్వాలియర్ మున్సిపల్ శాఖకు చెందిన రూప్ సింగ్ స్టేడియంలో ఆ మ్యాచ్ తర్వాత మరో అంతర్జాతీయ మ్యాచ్ జరగలేదు. ఇక్కడ మొత్తం 12 వన్డేలు జరిగాయి. దీని తర్వాత మధ్యప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ తమ సొంత స్టేడియం నిర్మాణం వైపు మొగ్గింది. నగర శివార్లలో 30 ఎకరాల విస్తీర్ణంలో కొత్తగా స్టేడియాన్ని నిర్మించింది. అత్యాధునిక సౌకర్యాలతో దాదాపు 30 వేల సామర్థ్యం గల 'శ్రీమంత్ మాధవ్‌రావ్ సింధియా క్రికెట్ స్టేడియం'ను ఇటీవలే ప్రారంభించారు. నేటి మ్యాచ్ ఇదే మైదానంలో జరగనుంది. 14 ఏళ్ల తర్వాత గ్వాలియర్ అంతర్జాతీయ పోరుకు వేదిక కానుంది. స్టేడియంను ప్రారంభించిన తర్వాత ఇక్కడ ఒక్క దేశవాళీ మ్యాచ్ కూడా నిర్వహించలేదు. మధ్యప్రదేశ్ ప్రీమియర్ లీగ్ పోటీలు మాత్రం జరిగాయి. కొత్త స్టేడియంలో పిచ్ బ్యాటింగ్‌కే అనుకూలించే అవకాశం ఉంది. మ్యాచ్ రోజున వర్ష సూచన లేదు.



భారత్ X పాకిస్తాన్

నేడు మహిళల టి20 వరల్డ్ కప్‌లో కీలక సమరం
- విజయమే లక్ష్యంగా హర్మన్ బృందం
- మధ్యాహ్నం 3:30 నుంచి స్టార్ స్పోర్ట్స్, హాట్ స్టార్‌లలో ప్రసారం

దుబాయ్: ఒకే ఒక్క పరాజయం... భారీ తేడాతో ఎదురైన చేదు ఫలితం... ఇప్పుడు భారత మహిళల జట్టుకు టి20 ప్రపంచకప్‌లో ప్రతీ మ్యాచ్‌లోనూ అగ్నిపరీక్ష పెట్టబోతోంది. నేడు జరిగే మ్యాచ్‌లో దాయాది పాకిస్తాన్‌తో తలపడుతున్న హర్మన్‌ప్రీత్ సేన బోణీ కొట్టడమే లక్ష్యంగా బరిలోకి దిగుతోంది. భారత్‌తో పోల్చుకుంటే పాక్ పెద్ద పోటీ జట్టు కాదు. కానీ ఇది పొట్టి ఫార్మాట్! ఏదైనా జరగొచ్చు. ఈ నేపథ్యంలో నిలకడ లోపించిన హర్మన్‌సేన ఈ టోర్నీలో ఆస్ట్రేలియా లాంటి గట్టి ప్రత్యర్థిని ఎదుర్కొనే ముందు తప్పకుండా పాక్‌ను భారీ తేడాతో మట్టికరిపించాల్సివుంటుంది. అప్పుడే కివీస్‌తో తొలి మ్యాచ్‌లో 58 పరుగుల తేడాతో ఎదురైన ఓటమి ప్రభావం కనిపించకుండా ముందంజ వేసేందుకు కనీస అవకాశాలు ఉంటాయి. పైగా ఈ గ్రూప్ 'ఎ'లో కివీస్, ఆసీస్, పాక్ విజయాలతో ఉంటే వరుస పరాజయాలతో శ్రీలంక రేసుకు దూరమైంది. ఇప్పుడు రేసులో నిలవాలంటే భారత జట్టు పాక్, లంకలపై భారీ విజయాలు సాధించాల్సిందే. దీన్ని దృష్టిలో పెట్టుకొని హర్మన్‌సేన్ వెంటనే తమ లోపాలను సరిదిద్దుకొని ముందడుగు వేయాలి. ముఖ్యంగా నిలకడ లోపించిన బ్యాటింగ్ ఆర్డర్ గాడిన పడాలి. ఓపెనర్లు షఫాలీ, స్మృతిలు మెరుపు ఆరంభం అందిస్తే మూడో స్థానంలో ఉన్న హర్మన్ కౌర్ దానిని కొనసాగించాల్సి ఉంటుంది. ఆ తర్వాత జెమీమా, రిచా ఘోష్ కీలకం కానున్నారు. కివీస్‌తో మ్యాచ్‌లో ఒక అదనపు బౌలర్‌ను తీసుకోవడంతో బ్యాటింగ్ మరీ బలహీనంగా మారిపోయింది. దీనిని బట్టి ఈ మ్యాచ్ కోసం వ్యూహాల్లో మార్పు ఉండవచ్చు. బౌలర్లు ఆశించిన స్థాయిలో రాణించాలి. ప్రతి మ్యాచ్‌లోనూ సమష్టిగా పోరాడితేనే భారత్ ఈ గ్రూపు నుంచి నాకౌట్‌కు అర్హత సాధిస్తుంది. మరోవైపు లంకను ఓడించిన పాకిస్తాన్‌కు భారత్ క్లిష్టమైన ప్రత్యర్థే! అలాంటి జట్టుపై గెలిస్తే మాత్రం ప్రపంచకప్ గెలిచినంత సంబరం గ్యారంటీ. దీంతో గెలిచేందుకు పాక్ శక్తికి మించిన పోరాటం చేసేందుకు సన్నద్ధమవుతోంది. ప్రేక్షకుల కూడా పెద్ద సంఖ్యలో ఈ మహిళల మ్యాచ్‌పై ఆసక్తి చూపిస్తున్నారు. ఈ పోరు కోసం 12 వేల టికెట్లు అమ్ముడవడం విశేషం.

తుది జట్లు (అంచనా)

భారత్: హర్మన్‌ప్రీత్ (కెప్టెన్), స్మృతి మంధాన, షఫాలీ, జెమీమా, రిచా, దీప్తి, అరుంధతి, పూజ, శ్రేయాంక, ఆశ శోభన, రేణుక.

పాకిస్తాన్: ఫాతిమా సన (కెప్టెన్), మునీబా, గుల్ ఫిరోజా, సిద్రా అమిన్, ఒమైమా, నిదా దర్, తుబా హసన్, అలియా, దియాన బేగ్, నష్రా సంధు, సాదియా.

12 భారత్, పాకిస్తాన్ మహిళల జట్ల మధ్య 15 టి20 మ్యాచ్‌లు జరగ్గా... భారత్ 12 గెలిచి 3 మాత్రమే ఓడింది.

5 టి20 వరల్డ్ కప్‌లో ఇరు జట్లు 7 మ్యాచ్‌లలో తలపడ్డాయి. వీటిలో 5 గెలిచిన భారత్ 2 మ్యాచ్‌లలో పరాజయం పాలైంది.

యువ ఆటగాళ్లకు పరీక్ష

సొంతగడ్డపై ఐపీఎల్‌లో చెలరేగిపోయే భారత యువ క్రికెటర్లకు టీమిండియా తరఫున సత్తా చాటే మరో అరుదైన అవకాశం వచ్చింది. సీనియర్ల రిటైర్మెంట్‌తో పాటు మరికొందరు సీనియర్లు విశ్రాంతి తీసుకోవడంతో జట్టులోకి వచ్చిన పలువురు యువ ఆటగాళ్లు తమదైన చాన్స్ కోసం ఎదురు చూస్తున్నారు. బంగ్లాదేశ్‌తో టి20 సిరీస్ వారి సత్తాకు పరీక్ష పెట్టనుంది. ఈ నేపథ్యంలో మూడు మ్యాచ్‌ల పోరుకు రంగం సిద్ధమైంది. అనుభవంలో మెరుగ్గా కనిపిస్తున్న బంగ్లా ఆతిథ్య జట్టుకు ఎలాంటి పోటీనిస్తుందనేది ఆసక్తికరం.

నేడు భారత్, బంగ్లాదేశ్ తొలి టి20
- అమితోత్సాహంతో సూర్య సేన
- రా.గం.7:00 నుంచి స్పోర్ట్స్18, జియో సినిమాలతో ప్రత్యక్షప్రసారం


నజ్మల్ హసన్


సూర్యకుమార్

గ్వాలియర్: బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్‌ను 2–0తో క్లీన్‌స్వీప్ చేసిన భారత జట్టు ఇప్పుడు కాస్త విరామం తర్వాత టి20ల్లో గెలుపుపై గురి పెట్టింది. నేడు జరిగే తొలి టి20 మ్యాచ్‌లో భారత్, బంగ్లాదేశ్ తలపడేందుకు సన్నద్ధమయ్యాయి. జింబాబ్వే పర్యటనలో భారత్‌ను గెలిపించిన కెప్టెన్ సూర్యకుమార్ మరో సిరీస్‌ను గెలుచుకోవాలని పట్టుదలగా ఉన్నాడు. టీమిండియా నుంచి కనీసం ఇద్దరు ఆటగాళ్లు ఈ మ్యాచ్‌లో అంతర్జాతీయ అరంగేట్రం చేసే అవకాశం ఉంది.

మయాంక్, నితీశ్‌లకు చాన్స్!

ఐపీఎల్‌లో తన మెరుపు బౌలింగ్‌తో మయాంక్ యాదవ్ అందరి దృష్టిలో పడ్డాడు. ఇప్పుడు అదే ఎక్స్‌ప్రెస్ వేగం అతనికి భారత జట్టులో స్థానం అందించింది. ఆదివారం తొలి మ్యాచ్ ఆడే అవకాశం లభిస్తే మయాంక్ సత్తా చాటగలడు. ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్‌రైడర్స్ టైటిల్ విజయంలో కీలక పాత్ర పోషించిన పేసర్ హర్షిత్ రాణా కూడా చాన్స్ కోసం ఎదురు చూస్తున్నాడు. అయితే ఇద్దరు పేసర్లను ఒకేసారి అరంగేట్రం చేయిస్తారా అనేది చూడాలి. మరో వైపు ఆంధ్ర ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి కూడా బరిలోకి దిగడం ఖాయమైంది. నితీశ్ తన ఐపీఎల్ ప్రదర్శనతో జింబాబ్వేతో టూర్‌కు ఎంపికైనా...చివరి నిమిషంలో అనారోగ్యం కారణంగా తప్పుకున్నాడు. వీరితో పాటు జింబాబ్వేలో రాణించిన రియాన్ పరాగ్, అభిషేక్ శర్మ చెలరేగిపోగలరు. టి20ల్లో ఇప్పటికే గుర్తింపు తెచ్చుకున్న సామ్సన్, రింకూ, సుందర్, బిష్ణోయ్, వరల్డ్ కప్ విజేత జట్టులో సభ్యుడు అర్ష్‌దీప్‌లతో భారత జట్టు పటిష్టంగా ఉంది. ఇక సారథిగానే కాకుండా అద్భుత బ్యాటర్‌గా సూర్యకుమార్, ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యాలు ఒంటిచేత్తో జట్టుకు విజయాన్ని అందించగలరు. వీరిని నిలువరించడం బంగ్లాదేశ్‌కు అంత సులువు కాదు.

అనుభవజ్ఞులతో...

భారత్‌తో పోలిస్తే బంగ్లాదేశ్ ఆటగాళ్లకు ఎక్కువ అంతర్జాతీయ టి20 మ్యాచ్‌లు ఆడిన అనుభవం ఉంది. మహ్మదుల్లా, ముస్తఫిజుర్, లిటన్ దాస్, తస్కిన్, మెహదీ హసన్ మిరాజ్... వీరంతా కనీసం 50 టి20లకు పైగా ఆడినవారే. ఇప్పుడు భారత్‌ను ఓడించాలంటే వీరంతా సమష్టిగా రాణించాల్సి ఉంటుంది. గతంలోనూ అప్పుడప్పుడు కాస్త మెరుపులు చూపించినా భారత్‌పై బంగ్లా పెద్దగా ఆధిపత్యం కనబర్చింది లేదు. సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లలో తన్‌జీమ్, తన్‌జీద్, రిషాద్ ఇటీవల టి20ల్లో తమ జట్టు తరఫున కీలక ఆటగాళ్లుగా ఎదిగారు. టెస్టు సిరీస్ ఓడిన బంగ్లా కనీసం టి20ల్లోనైనా మెరుగ్గా ఆడి గౌరవంగా వెనుదిరగాలని భావిస్తోంది. తొలి పోరులో గెలిచి ఆధిక్యం లభిస్తే సిరీస్ విజయంపై బంగ్లా ఆశలు పెట్టుకోవచ్చు.

దూబే స్థానంలో తిలక్ వర్మ

వెన్ను గాయం కారణంగా ఆల్‌రౌండర్ శివమ్ దూబే బంగ్లాదేశ్‌తో సిరీస్ నుంచి తప్పుకున్నాడు. అతని స్థానంలో హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మను బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు. అతను ఆదివారం ఉదయం జట్టు సభ్యులతో కలుస్తాడని బోర్డు పేర్కొంది. అయితే తొలి మ్యాచ్‌లో తిలక్ తుది జట్టులో ఆడే అవకాశాలు తక్కువగానే ఉన్నాయి.

తుది జట్ల వివరాలు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సంజు సామ్సన్, పరాగ్, నితీశ్ రెడ్డి, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, మయాంక్ యాదవ్, అర్ష్‌దీప్ సింగ్

బంగ్లాదేశ్: నజ్ముల్ హసన్ (కెప్టెన్), లిటన్ దాస్, పర్వేజ్, తన్‌జీద్, మిరాజ్, తౌహీద్, మహ్మదుల్లా, రిషాద్, తన్‌జీమ్, తస్కిన్, ముస్తఫిజుర్

ఆస్ట్రేలియా శుభారంభం

- 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై గెలుపు
- మహిళల టి20 ప్రపంచకప్



షార్జా: ఆరుసార్లు ప్రపంచకప్ విజేత, డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా మహిళల టి20 ప్రపంచకప్‌లో సులువైన విజయంతో శుభారంభం చేసింది. గ్రూప్ 'ఎ'లో శనివారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియా అమ్మాయిల జట్టు 6 వికెట్ల తేడాతో శ్రీలంకపై ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన శ్రీలంక ముందుగా బ్యాటింగ్‌కు దిగి నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 93 పరుగులే చేయగలిగింది. ఆసీస్ సీమర్లు నిప్పులు చెరగడంతో ఓపెనర్లు విష్మి గుణరత్నే (0), కెప్టెన్ చమరి ఆటపట్టు (3) వరుస ఓవర్లలోని మూడు బంతుల వ్యవధిలో నిష్క్రమించారు. దీంతో శ్రీలంక 6 పరుగులకే కీలకమైన 2 వికెట్లను కోల్పోయింది. ఈ దశలో వన్‌డౌన్ బ్యాటర్ హర్షిత సమరవిక్రమ (23) పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేయగా అవతలి ఎండ్‌లో కవిశ దిల్హరి (5) వికెట్ల ముందు దొరికిపోయింది. ఆసీస్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' మేగన్ షట్ (3/12), సోఫీ మోలినెక్స్ (2/20), ఆష్లే గార్డ్‌నెర్ (1/14) ప్రత్యర్థిని దెబ్బ తీశారు. ఫలితంగా ఒక దశలో లంక జట్టు 65 పరుగులకే సగం వికెట్లను కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. నీలాక్షిక సిల్వా (40 బంతుల్లో 29 నాటౌట్) మెరుగ్గా ఆడటంతో శ్రీలంక ఆ మాత్రం స్కోరు చేసింది. అనంతరం సులువైన లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 14.2 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 94 పరుగులు చేసి గెలిచింది. ఆరంభంలో ఆస్ట్రేలియా బ్యాటర్లు కూడా తడబడ్డారు. ఓపెనర్, కెప్టెన్ అలిసా హీలీ (4), జార్జియా వేర్‌హమ్ (3) వికెట్లను పారేసుకోవడంతో కంగారూ జట్టు 14 పరుగులకు 2 వికెట్లు కోల్పోయింది. ఎలైస్ పెరీ (17) ఎక్కువ సేపు నిలువలేదు. ఈ దశలో ఓపెనర్ బెత్ మూని (38 బంతుల్లో 43 నాటౌట్; 4 ఫోర్లు) ఒంటరి పోరాటం చేసింది. ఆష్లే గార్డ్‌నెర్ (12; 1 ఫోర్)తో కలిసి నాలుగో వికెట్‌కు 43 పరుగులు జోడించడంతో పరిస్థితి మెరుగైంది. గార్డ్‌నెర్ కూడా అవుటయ్యాక లిచ్‌ఫీల్డ్ (9)తో కలిసి బెత్ మూని అజేయంగా జట్టును గెలిపించింది.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో


● రాజేంద్ర ప్రసాద్‌ని ఓదారుస్తున్న చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్

రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి ఇకలేరు


● గాయత్రి

ప్రముఖ నటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గద్దె గాయత్రి (38) ఆకస్మిక మృతి చెందారు. శుక్రవారం ఆమెకు ఛాతీలో నొప్పి రావడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు గాయత్రి. గుండెపోటు వల్లే ఆమె మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. రాజేంద్ర ప్రసాద్‌కు గాయత్రితో పాటు ఒక కుమారుడు ఉన్నారు. కుమార్తె మరణంతో ఆయన కన్నీరుమున్నీరుగా విలపించారు. చిరంజీవి, వెంకటేశ్, అల్లు అర్జున్, సాయికుమార్, బ్రహ్మానందం, అలీ, శివాజీ రాజా, రఘుబాబు, దర్శకులు రేలంగి నరసింహారావు, ఎస్వీ కృష్ణారెడ్డి, త్రివిక్రమ్, అనిల్ రావిపూడి, నిర్మాతలు కె. అచ్చిరెడ్డి, ఆనంద్ ప్రసాద్, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు గాయత్రి పార్థివ దేహానికి నివాళి అర్పించి, రాజేంద్ర ప్రసాద్‌ను పరామర్శించారు. అదే విధంగా గాయత్రి మృతికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, హీరో ఎన్టీఆర్ వంటి పలువురు తమ సంతాపం తెలిపారు. కాగా గాయత్రి కుమార్తె సాయి తేజస్విని 'మహానటి' చిత్రంలో బాలనటిగా నటించి, ప్రేక్షకులను మెప్పించిన విషయం తెలిసిందే. ఇక గాయత్రి అంత్యక్రియలు నేడు కూకట్‌పల్లిలో గల కైలాస వాసంలో జరుగుతాయి.

ఖడ్గంలో నన్ను తీసుకోవద్దన్నారు

\- శ్రీకాంత్


● షఫీ, కృష్ణవంశీ, శ్రీకాంత్, శివాజీ రాజా

''ఖడ్గం' సినిమాలో నన్ను తీసుకోవద్దని నిర్మాత మధు మురళిగారు అన్నారు. కానీ కృష్ణవంశీ ధైర్యం చేసి, ఆయన్ని ఒప్పించి నన్ను తీసుకున్నారు. నా జీవితంలో ఈ సినిమాని మర్చిపోలేను. తరాలు మారినా దేశభక్తి చిత్రాలన్నింటిలో 'ఖడ్గం' గొప్ప చిత్రం. ఈ మూవీ మళ్లీ విడుదలవుతున్నందుకు సంతోషంగా ఉంది'' అని శ్రీకాంత్ అన్నారు. రవితేజ, శ్రీకాంత్, ప్రకాశ్‌రాజ్, శివాజీ రాజా, షఫీ, సోనాలీ బింద్రే, సంగీత తదితరులు ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'ఖడ్గం'. కృష్ణవంశీ దర్శకత్వంలో సుంకర మధు మురళి నిర్మించిన ఈ సినిమా 2002 నవంబర్ 29న విడుదలై, బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. కాగా ఈ నెల18న ఈ సినిమా రీ రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కృష్ణవంశీ మాట్లాడుతూ – ''భారతీయ జెండా ఒక ఖడ్గం అనే ఉద్దేశంతో ఈ సినిమాకి ఆ టైటిల్ పెట్టాను'' అని చెప్పారు. ''ఖడ్గం'లో నేను చేయనని చెప్పాను. కానీ, ఇప్పటివరకు నేను చేసిన సినిమాలన్నిటిలో నాకు మంచి పేరు వచ్చింది మాత్రం ఈ సినిమాతోనే'' అన్నారు శివాజీ రాజా. ''నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలో చదివి ఏడేళ్లుగా అవకాశం కోసం వేచి చూస్తున్న సమయంలో నాకు దొరికిన అవకాశం 'ఖడ్గం'. ఈ సినిమాలో చాన్స్ ఇచ్చి నా వనవాసం ముగింపునకు కారణమైన కృష్ణవంశీగారికి కృతజ్ఞతలు'' అని నటుడు షఫీ తెలిపారు.

యాక్షన్... వినోదం


● ప్రవీణ్ రెడ్డి, వెంకట్, రాజ్ తాళ్లూరి

వెంకట్ హీరోగా నటించిన చిత్రం 'హరుడు'. రాజ్ తాళ్లూరి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో హెబ్బా పటేల్, సలోని, శ్రీహరి, నటాషా, అలీ, సుమన్, రవి వర్మ కీలక పాత్రధారులు. ఈటల ప్రవీణ్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా గ్లింప్స్ విడుదలైంది. ఈ సందర్భంగా ఈటల ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ– ''ఈ సినిమా బాగా రావడానికి ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేశారు'' అని తెలిపారు. ''లవర్ బాయ్‌గా చేసిన వెంకట్ తొలిసారి 'హరుడు'లో మాస్ హీరోగా చేశారు'' అని రాజ్ తాళ్లూరి చెప్పారు. ''తొలిసారి మాస్ పాత్ర చేశా. ఈ షూటింగ్‌లో గాయాలవడంతో కొంత గ్యాప్ తీసుకుని, ఆ తర్వాత చేశాను. నవంబరులో సినిమాను విడుదల చేస్తాం'' అన్నారు వెంకట్.

సినిమా

"దర్శకుడిగా నాకు గ్యాప్ వచ్చి ఉండొచ్చు. కానీ నా గత సినిమాల సన్నివేశాలు సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉన్నాయి. కోవిడ్ తర్వాత ఆడియన్స్ సినిమాలను చూసే తీరు మారిపోయింది. నా కామెడీ, యాక్షన్ సన్నివేశాలను ఆడియన్స్ ఇష్టపడుతున్నారు. కానీ నా థీమ్ వారిని అలరించడం లేదని తెలుసుకున్నాను. ఆ దిశగా మార్పులు చేసుకుని, కొత్త థీమ్‌తో నా స్టైల్ ఆఫ్ మేకింగ్‌తో ఆడియన్స్ ముందుకు వస్తున్నాను. 'విశ్వం'లో నా మార్క్ యాక్షన్, ఎమోషన్, ఆడియన్స్‌కు నచ్చే కొత్త థీమ్‌ను మేళవించేందుకు స్ట్రగుల్ అయ్యాను. కానీ సినిమా బాగా వచ్చింది" అన్నారు దర్శకుడు శ్రీను వైట్ల. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'విశ్వం'. కావ్యా థాపర్ హీరోయిన్‌గా నటించారు. దోనేపూడి చక్రపాణి సమర్పణలో వేణు దోనెపూడి, టీజీ విశ్వప్రసాద్ నిర్మించిన 'విశ్వం' ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా శ్రీను వైట్ల చెప్పిన విశేషాలు.



విశ్వంలో చాలా రహస్యాలున్నాయి

\- దర్శకుడు శ్రీను వైట్ల

● విశ్వం అనే ఓ క్యారెక్టర్ చేసే జర్నీయే ఈ సినిమా కథ. ఈ విశ్వంలో ఎన్నో సీక్రెట్స్ ఉంటాయంటారు. అలానే మా సినిమాలోని విశ్వం క్యారెక్టర్‌లోనూ ఎన్నో సీక్రెట్స్ ఉన్నాయి. అవి థియేటర్స్‌లో చూడండి. నా గత చిత్రాల్లో కామెడీ, యాక్షన్ బలంగా ఉంటాయి. ఈ అంశాలతో పాటు మంచి ఎమోషనల్ డెప్త్ కూడా ఈ చిత్రంలో ఉంది. ఇలాంటి ఎమోషనల్ డెప్త్ ఉన్న సినిమా నేను చేయడం ఇదే తొలిసారి. ఈ చిత్రంలోని పాప సన్నివేశాలకు ఆడియన్స్ కనెక్ట్ అవుతారు. అలాగే ఓ అంతర్జాతీయ సమస్యని ఈ సినిమాలో ప్రస్తావించడం జరిగింది. ● 'విశ్వం'లో గోపీచంద్ అద్భుతంగా నటించారు. అలాగే ఈ సినిమాలోని ట్రైన్ ఎపిసోడ్ హిలేరియస్‌గా ఉంటుంది. నా గత చిత్రం 'వెంకీ'లోని ట్రైన్ ఎపిసోడ్ సక్సెస్ అయ్యింది. ఇప్పటికీ ఆ ఎపిసోడ్‌ని ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. అయితే 'విశ్వం'లో కథ ప్రకారమే ట్రైన్ ఎపిసోడ్ పెట్టాం. ఈ చిత్రంలో ఆర్గానిక్ కామెడీ మాత్రమే ఉంటుంది. యాక్షన్ ఎపిసోడ్స్ రియలిస్టిగ్గా ఉంటాయి. డిఫరెంట్ లేయర్స్, వేరియేషన్స్ ఉన్న 'విశ్వం' తరహా సినిమాకు మ్యూజిక్ చేయడం కష్టం. చేతన్ భరద్వాజ్ మంచి సంగీతం ఇచ్చారు. ఆర్ఆర్ ఇంకా బాగా చేశారు. అలాగే నా పని తీరు తెలిసిన గోపీ మోహన్‌తో మళ్లీ ఈ సినిమాకు పని చేశాను. ● 'అమర్ అక్బర్ ఆంటోని' (2018) సినిమా వల్ల నిర్మాతలకు నష్టం లేదు. కానీ ఈ సినిమా థియేటర్స్‌లో సరిగా ఆడకపోవడంతో ఆ ఎఫెక్ట్ నాపై పడింది. సినిమా అంటే ఆడియన్స్‌కు నచ్చేలా కూడా తీయాలని నాకు మరింత అర్థమైంది. వీటన్నింటినీ సరిదిద్దుకుని 'విశ్వం' చేశానని నేను నమ్ముతున్నాను. మా టీమ్ కూడా నమ్ముతోంది. ప్రేక్షకులు కూడా నమ్మి, 'విశ్వం'ను హిట్ చేస్తారని ఆశిస్తున్నాను. 'ఢీ' సీక్వెల్‌గా 'ఢీ2' ప్రకటించాం. కానీ శ్రీహరిగారి పాత్రకు రీప్లేస్‌మెంట్ కుదరడం లేదు. నా తర్వాతి సినిమా గురించి త్వరలోనే చెబుతాను.

పురాణంతో త్రికాల

శ్రద్ధా దాస్, అజయ్, మహేంద్రన్ ప్రధాన పాత్రల్లో మణి తెల్లగూటి దర్శకత్వం వహించిన చిత్రం 'త్రికాల'. 'స్క్రిప్ట్ ఆఫ్ గాడ్' అన్నది ట్యాగ్‌లైన్. రిత్విక్ సిద్ధార్థ్ సమర్పణలో రాధికా శ్రీనివాస్ నిర్మించారు. ఈ చిత్రం టైటిల్ పోస్టర్‌ని నిర్మాత 'దిల్' రాజు రిలీజ్ చేసి, సినిమా విజయం సాధించాలన్నారు. ''ఫ్యాంటసీ, హారర్ నేపథ్యంలో రూపొందిన చిత్రం 'త్రికాల'. కుమారి ఖండం ఆధారంగా చేసుకుని, నేటి కాలానికి తగ్గట్టుగా ఈ సినిమాను తెరకెక్కించాం. ఈ కథకు పురాణ నేపథ్యంతో పాటు నూతన హంగులు అద్ది, ప్రేక్షకులకు కొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చేలా మణి తెల్లగూటి తీర్చిదిద్దారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని త్వరలో రిలీజ్ చేస్తాం'' అని యూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: పవన్ చెన్నా, సంగీతం: హర్షవర్ధన్ రామేశ్వర్, నేపథ్య సంగీతం: షాజిత్ హుమాయూన్.


● శ్రద్ధా దాస్

లవ్ రివైండ్

''ఒక మంచి కథతో 'రివైండ్' సినిమా చేశాం. కల్యాణ్‌గారు మంచి కథతో ఈ సినిమా తీసినందుకు గర్వంగా ఉంది'' అని హీరో సాయి రోనక్ అన్నారు. కల్యాణ్ చక్రవర్తి దర్శకత్వం వహించి, నిర్మించిన చిత్రం 'రివైండ్'. సాయి రోనక్, అమృతా చౌదరి జంటగా నటించిన ఈ సినిమా ఈ నెల 18న విడుదలవుతోంది. ఈ చిత్రం ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కల్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ– ''టైమ్ ట్రావెల్ నేపథ్యంలో తీసిన ప్రేమకథా చిత్రమిది. స్క్రీన్‌ప్లే బాగా కుదిరింది'' అని తెలిపారు. ''నాకు, మా డైరెక్టర్, ఎడిటర్, సినిమాటోగ్రాఫర్.. మా అందరికీ 'రివైండ్' తొలి చిత్రం'' అని అమృతా చౌదరి పేర్కొన్నారు.


● సాయి రోనక్, అమృత

ఓటీటీ ఇది చూడొచ్చు

ఉలిక్కిపాటుకు గురి చేసే ఉలజ్

ఓటీటీలో 'ఇది చూడొచ్చు' అనే ప్రాజెక్ట్స్ చాలా ఉంటాయి. ప్రస్తుతం స్ట్రీమ్ అవుతున్న వాటిలో హిందీ చిత్రం 'ఉలజ్' ఒకటి. ఈ చిత్రం గురించి తెలుసుకుందాం.



జెండా పండగనాడు లేదా స్వాతంత్య్ర సమరయోధుడి పుట్టినరోజు నాడు... ఇలా కొన్ని రోజులప్పుడు మనలో చాలా మంది దేశం గురించి ఆలోచిస్తాం. కానీ పడుకున్నా, లేచినా, తిన్నా, తినకపోయినా అనుక్షణం మన దేశం గురించి నిరంతరం తపన పడుతుంటారు కొందరు. వాళ్లలో కొంతమందివి వైట్ కాలర్ జాబ్స్ అయితే మరికొందరివి అనామక పాత్రలు. వాళ్లు చేసే ఉద్యోగం ఏదైనా దేశం కోసం ఏ క్షణమైనా ప్రాణాలివ్వడానికైనా, తీయడానికైనా ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. అటువంటి ఓ వైట్ కాలర్ జాబ్ హోల్డర్ కథాంశంతో దర్శకుడు సుధాంశు సారియా 'ఉలజ్' సినిమా తీశారు. ఇది థ్రిల్లర్ జోనర్ సినిమా. 'ఉలజ్' కథాంశానికొస్తే... దేశ భక్తుల కుటుంబం నుండి వచ్చిన సుహానా భాటియా హై క్వాలిఫైడ్ పర్సన్. లండన్‌లోని అత్యుత్తమ పదవి అయిన భారతీయ రాయబారిగా నియమించబడుతుంది సుహానా. అనుకోని చిక్కుల వల్ల సుహానా భారతదేశానికి సంబంధించి కొన్ని వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుంది. ఓ రకంగా దేశద్రోహ చర్యలు చేపడుతుంది. తరువాత తనే ఆ సమస్యలను పరిష్కరించి దేశానికి ఎటువంటి ప్రమాదం రాకుండా, అలాగే తన తండ్రి పరువు ప్రతిష్ఠలను ఎలా నిలబెడుతుంది? అనేది మాత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమ్ అవుతున్న 'ఉలజ్' సినిమాలో చూడాలి. ఈ సినిమాలో ప్రధాన పాత్ర అయిన సుహానా పాత్రలో జాన్వీ కపూర్ నటించారు. సుహానా పాత్రలో ఆమె చక్కగా ఒదిగిపోయారనే చెప్పాలి. అలాగే నకుల్ భాటియా పాత్రలో గుల్షన్ దేవయ్య కూడా రక్తి కట్టించారు. సినిమా ఆద్యంతం ఎక్కడా బోర్ కొట్టకుండా టైట్ స్క్రీన్‌ప్లేతో ప్రేక్షకులను కట్టిపడేశారు దర్శకుడు. ఓ పక్క సినిమా లైన్ పట్టు తప్పకుండా మరో పక్క దేశం పట్ల మన కనీస బాధ్యత అన్న సందేశాన్ని చక్కగా చెప్పారు దర్శకుడు. థ్రిల్లర్ జోనర్ ఇష్టపడే ఆడియన్స్‌కి ఇదో అద్భుతమైన సినిమా.

\- ఇంటూరి హరికృష్ణ

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎట్టి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను



కుల పట్టింపు లేదు/Govt.Rtd జాబ్ 65K PM సొంత ఇల్లు కలిగిన సారికి ఏ బాదరాబందీలేని మహిళ వధువు కావలెను. ప్రతినెల జీతం కూడా ఇవ్వబడును. ఒంగోలు వెళ్ళే వాళ్ళు సంప్ర : 7286031653 [H-796694]

విశ్వబ్రాహ్మణ/2వ వివాహం/ 36Yrs/ 5'4" ఎత్తు /కుల పట్టింపు లేదు/ Handicapped also. Business in Hyderabad. డైరెక్ట్, సంప్ర :9866502064 [H-796643]

ఆర్యవైశ్య/ 30/5'9"/B.Tech/MBA/Job/ SWE/Sal: 25L- P/A Well Settled Family వరుడికి తగిన వధువు కావలెను (కట్నం ప్రసక్తి లేదు) Ph: 8897091964 [HA-15279]

విశ్వబ్రాహ్మణ/28yrs / 5'11"/ PGDM, Good Looking, Hyd, 13 L PA, 10th పై చదివిన అమ్మాయి కావలెను. 8712868828 [HA-98662]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech, Civil/ C.Govt.డిప్యూటీ Manager/ SBI/ 85000/-PM/5'8"ఎత్తు/28 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9515755529 [HA-15281]

రెడ్డి/2వ పెళ్లి /కుల పట్టింపు లేదు/ గుడ్ లుకింగ్ / 45 /5'9"/PF / 3 Lakhs PM / కోట్ల ఆస్తి గల వరుడికి వధువు కావలెను. 8367619529 [HA-15281]

హిందూ మాదిగ/కుల ప్రసక్తి లేదు/2వ పెళ్లి/గుడ్ లుకింగ్/43/5'9"/B.Tech, MS/3 Lakh PM/కోట్ల ఆస్తి గల వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ వరునికి వధువు కావలెను. 8367619529 [HA-15281]

SC మాల క్రిస్టియన్ / 35 / 5'7" / B.Tech/ Germany, 3L PM, వెల్ సెటిల్, పిల్లలు లేని ఏకైక డైవర్స్ వరునికి మంచి సాంప్రదాయ కుటుంబపు 1వ, 2వ SC మాల జర్మనీలో స్థిరపడే వధువు కా. 9573943211, 8125132949 [HA-15281]

ముదిరాజ్/B.Tech / C. Govt. బ్యాంక్ P.O/ SBI/ 11 Lakhs PA/ 6' ఎత్తు / 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618008271 [HA-15272]

పద్మశాలి/M.Tech, NIT / C. Govt. ఎక్సైజ్ & కస్టమ్స్ ఆఫీసర్ / 22 Lakhs PA/ 5'9" ఎత్తు/ 29 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9989450693 [HA-15272]

క్రిస్టియన్ మాల/కట్నప్రసక్తిలేదు / B.Tech /Govt. బ్యాంక్ మేనేజర్/యూనియన్ బ్యాంక్ / 1 Lakh PM/ 5'9" ఎత్తు / 28 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 6309258463 [HA-15272]

వడ్డెర/కట్నప్రసక్తిలేదు / B.Tech/ C. Govt. మెకానికల్ ఇంజినీర్/ రైల్వే/ 80,000/-PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-15272]

K.C. రెడ్డి మ్యారేజ్ బ్యూరో ప్రై॥ లి॥

రెడ్డి మ్యారేజ్ బ్యూరో India, Abroad Matches Fast Settlement: Deals with all regions in A.P. & Telangana (For Reddy's only) Contact : K.C. Reddy, Hyderabad. Ph : 9849321309 / 9347807015. Please Check my Whatsapp Status. Email: kcreddy43@gmail.com, Facebook.com / Subscribe Telegram Channel- kcreddymarriagebureau

వధువు కావలెను

Reddy/IIT/B.Tech/MS/H1/USA/1996/ 6'/*1996 / 6'/ Ph.D / 25Cr *Ph.d/1996/ 5'7"/ 1994/6'/*1995/5'7"/300K. * Cont : K.C. Reddy- Hyd. Ph : 9347807015

Reddy/(Now in Hyd) Australia PR./ holder/1993/6'/100K/10Cr. * Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9849321309/ 9347807015

Reddy/B.Tech/LLM/Handsome Boy/1990/5'11"/ 50Cr *BBA/ LLB/ 1997/ 5'11"/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/(Christian)/Handsome Boy/ B.Tech/MBA / Business-Hyd / 1995/ 5'11"/100Cr * Cont: K.C. Reddy-Hyd- Ph: 9849321309 / 9347807015

Reddy/Business/B.Tech/1990/5'10"/ 50L/M income/Rich Family-Hyd. * Cont: K.C. Reddy- Mar-Bureau-Hyd.Ph: 9347807015/9849321309

Reddy/(SWEDEN) B.Tech/ MS/ Job/From-Hyd/V.Handsome Boy/ 1997/5'9"/5L/M/3 Lakhs /Month Rents/70Cr/ * Ph: 9347807015

Reddy/No-Dowry / Handsome Boy/ BS/ Job Hyd/1990/ 5'9"/ 50L/yr/ 30Cr * Cont: K.C.Reddy-Mar-Buareau-Hyd- Ph: 9347807015/9849321309

Reddy/USA - Citizen/No Dowry/ MS/120K/200Cr/1994/5'9" *Cont : K.C. Reddy-Mar-Bureau-Hyd. Ph: 9347807015/9849321309

Reddy/ Divorcee/ B.Tech/ MS/ H1/ USA/Rich Handsome Boy/ 1990/ 5'9"/300K/40Cr *Cont: K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/(Divorcee) B.Tech/ MBA/ Very Handsome Boy/ 1987/ 5'11"/ 24L/yr/5Cr. * Cont. K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

వరుడు కావలెను

Reddy/B.Tech/ Most Beautiful / Rich *1999/5'7"/100Cr *95/5'5"/70Cr *97/5'4"/ 150Cr *95/5'8"/100Cr *94/5'3"/400Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech/Rich *1996/5'7"/50Cr *99/ 5'8"/25Cr *1998/5'5"/100Cr *95/5'3"/75Cr *90/5'4"/50Cr *93/5'7"/100Cr * Cont : K.C. Reddy-Hyd-Ph: 9849321309/9347807015

Reddy/MBBS / PG *2000/5'6"/100Cr *94/5'6"/100Cr *95/5'5"/100Cr *98/ 5'7"/ 50Cr *97/5'6"/300Cr *93/5'4"/50Cr * Cont: K.C. Reddy-Hyd-Ph: 9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1997/5'4"/100Cr *96/5'3"/30Cr *97/5'5"/60Cr *98/5'4"/10Cr *99/ 5'6"/100Cr *97/5'5"/10Cr * Cont : K.C. Reddy-Hyd-Ph: 9347807015/9849321309

Reddy/B.Tech/MS/H1/USA *1996/5'8"/15Cr *96/5'7"/50Cr *96/5'5"/15Cr *96/5'6"/30Cr *96/5'5"/10Cr *88/5'4"/50Cr *86/5'5"/50Cr * Cont : K.C.Reddy-Hyd. Ph: 9849321309

Reddy/IIT/BITS/2000/5'7"/45L/yr/10Cr *97/5'4"/25L/yr *98/5'3"/70L/yr *94/5'4"/ 150K *96/5'7" 90/5'8"/30Cr * Cont: K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/B.Tech / Most Beautiful *1995/ 5'5"/100Cr *1994/5'4" /20Cr *94/5'5"/15Cr *2001/5'3" /20Cr *93/5'3" /500Cr * Cont : K.C. Reddy-Hyd- Ph: 9347807015

Reddy/USA - Citizen *BBA / 1994 / 5'2" *96/5'3"/115K/30Cr *99/ 5'6"/100Cr *Aus-Citizen/97/5'4"/10Cr *2000/ 5'3"/ 30Cr * Cont. K.C. Reddy-Hyd. Ph: 9347807015

Reddy/Divorcee/MBBS/MD/1994/5'5"/50 Cr *86/5'6"/50Cr *92/5'3"/9Cr *91/5'4"/10Cr *B.Tech/93/5'4"/10Cr *88/5'6" / 30Cr * Cont : K.C. Reddy -Hyd-Ph: 9347807015

Reddy/Divorcee*B.Tech/1991/5'4"/10Cr *85/5'5"/400Cr *USA -MS/95/5'5"/10Cr *93/5'7/15Cr *85/5'6"/10Cr *86/5'6"/30Cr *Cont: K.C. Reddy-Hyd.Ph: 9849321309 [D-555]

బొస్త గంగపుత్ర/B.Tech / C. Govt. స్టేషన్ మాస్టర్/ 70,000/-PM/ 5'11" ఎత్తు/ 29 సం॥ల వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-15272]

క్రిస్టియన్ మాదిగ / కట్న ప్రసక్తిలేదు/ M.Tech/ C. Govt. Asst. ఇంజినీర్/ IOCL / 1 Lakh PM/ 5'11" ఎత్తు/30 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9618007652 [HA-15272]

క్రిస్టియన్ మాల/M.Tech / IIST / C. Govt. సైంటిస్ట్/ ఇస్రో/ 1,50,000/- PM/ 6' ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-15272]

విశ్వబ్రాహ్మణ/కట్నప్రసక్తిలేదు/B.Tech/ C. Govt. ఆడిటర్/ A.G. ఆఫీస్/ 6 Lakhs P.A/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9966760501 [HA-15273]

SC మాల/ కట్నప్రసక్తిలేదు / M.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/90,000/-PM/ 5'10" ఎత్తు/ 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-15273]

వెలమ/M.Tech / C. Govt. ఎలక్ట్రికల్ ఇంజినీర్ / BHEL/ 80,000/-PM/ 6' ఎత్తు / 29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 8297439565 [HA-15273]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

రెడ్డిలకు మాత్రమే. D.V. కోటిరెడ్డి, 690, Road No:-3, Banjara Hills (TV-9, Opp: Colony) (IOC Petrol Bunk Side Road) Hyd. +91 9848011818 / +91 9393311818 (Tuesday Holiday) Timings : 10 am - 6 pm. www.avinashreddy.com, e-mail: avinash11818@gmail.com

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, 27, 6' 1", Engineer, 100 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి California, BE, MS, 28, 5' 9", Manager, 50 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి ME, MS, 27, 5' 10", Sales Force, 240 K, H1, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanfrancisco, BE, MS, 32, 5' 11", SWE, 295 K, H1, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MHA, 26, 5' 5", Project Manager, 33 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Dallas, BE, MS, 27, 5' 7", Business Analyst, 90 K, H1, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి New Jersey, BE, MS, 24, 5' 7", 20 Crores, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Citizen, BE, MS, 29, 5' 5", Sr. Analyst, USA, Rich, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.



రెడ్డి BE, MS, 29, 6' 1", JP Morgan, 200 K, H1, 80 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Texas, MS, 30, 5' 6", SWE, 200 K, Green Card, 7 Crores, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, MD, 29, 5' 11", Residency Doctor, 10 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 29, 5' 11", Bank Of America, 170 K, H1, 200 Crores, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Austin, BE, MBA, 28, 5' 5", Manager, 200 K, H1, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Sanjose, BE, MS, 27, 5' 3", Sr. SWE, 150 K, H1, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Residency Doctor, 30, 5' 8", 40 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Florida, BE, MS, 33, 5' 4", SWE, 120 K, H1, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

LETTER

★

SC మాల హిందూ/ 2nd మ్యారేజ్ /40y / PG / 5'10" / Own Software Consultency / 1,60,000/-PM గల వరునికి తగిన అందమైన వధువు కావలెను. (డైరెక్ట్) Ph: 8187861989 [H-782783]

రెడ్డి/లేట్ మ్యారేజ్/34y/1L PM ఆదాయం/Hydలో సొంత ఇల్లు, విలేజ్‌లో 5 ఎకరాల వ్యవసాయ భూమి గల హైదరాబాద్ వరుడికి ఓన్లీ తెలంగాణ వధువు కావలెను. డైవర్స్/విడో OK కుల, కట్న ప్రసక్తి లేదు. డైరెక్ట్. Ph: 7989079290 [H-782713]

డైరెక్ట్/కుల పట్టింపు లేదు/ 48y/2వ పెళ్ళి/ 60K PM/డిగ్రీ, ప్రై. జాబ్/Hydలో స్వంత ఇల్లు & ప్రాపర్టీ ఉన్న వరునికి తగిన వధువు కావలెను. 9618346855 [HA-98650]

మున్నూరు కాపు: 32Y / 5.8h / bhmct లెక్చరర్, hyd, 50K P.M. 1 కోటి ఆస్తి ఉన్న వరునికి నో క్యాస్ట్, తగిన వధువు కావలెను. డైరెక్ట్: 94401 22661. [L-796575]

★★


డైరెక్ట్/ 45/ ప్రభుత్వ ఉద్యోగము చేయుచున్న వరుడికి కుల, మత, వయసు, ఆస్తి, ప్రసక్తి లేని వధువు పెళ్ళి లేదా తోడు కొరకు కావలెను. డైరెక్ట్-Ph: 83417 12438. [L-796351]

నెల్లూరు OC - Y - 40, కుల పట్టింపు లేని వరునకు వధువు కావలెను. డైరెక్ట్ వరుడు : ఫోన్ : 96039 59855. [N-1253729]

గవర్నమెంట్ టీచర్ -టీచర్, వయస్సు 42 సం॥, ఎత్తు 5'6", శ్రీవైష్ణవులు (BC-D) కులం, మతం, కట్నం పట్టింపులేని వరుసకు "హౌస్‌వైఫ్"గా ఉండే, మంచి మనస్సు కలిగిన వధువు కావలెను. "నో బ్రోకర్స్" డైరెక్ట్, ✆ : 99632 13831 [R-6997]

డైరెక్ట్ కాంటాక్ట్: ఆర్యవైశ్య, 46Yrs/5'.5"/ బిజినెస్,జాబ్, 30Cr. స్థిరాస్తి గల ఏకైక అబ్బాయికి అందమైన అమ్మాయి కావలెను. (నో బ్రోకర్స్). 7995585722, 9848817137. [T-2324]

వరుడు కావలెను



కుల, ఆస్తి పట్టింపు లేదు/జాబ్, వ్యాపారం, ఫ్లాట్స్, 4L/PM/ 5 కోట్ల ప్రాపర్టీ గల అందమైన సాంప్రదాయ వధువుకి 1వ, 2వ వరుడు కావలెను. ఇల్లరికం OK. ముఖాముఖి కల్పించబడును. Ph: 7207636129 [H-783356]

రెడ్డి/2nd మ్యారేజ్/ కుల, ఆస్తి పట్టింపు లేదు/ డిగ్రీ/30Yrs/బిజినెస్సులు గల అందమైన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) 1st/2nd సంబంధాలు కలవు. Ph: 9063774658 [H-796643]

రెడ్డి/2nd మ్యారేజ్/ [కుల, ఆస్తి] ప్రసక్తి లేదు/ 31Y/B.Com/[బిజినెస్ & ప్రాపర్టీస్] గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) అన్ని వయస్సుల వారికి 1st-2nd సంబంధాలు కలవు. Ph: 9059099496 [H-796643]

కాపు/50yr/కుల పట్టింపు లేదు/ఫెయిర్/ Govt. ఎంప్లాయ్/5,00,000 (PM)/వెల్ సెటిల్డ్ & 2 సొంత ఇల్లులు కలిగిన వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం OK) సంప్ర : 8374802603 [H-796694]

36yrs/Govt. ఎంప్లాయ్ / 2,50,000/- (PM)/ డైవర్స్/వెల్ సెటిల్డ్ ఫ్యామిలీ, పిల్లలు లేని అందమైన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు (ఇల్లరికం OK) సంప్రదించండి : 9032445378 [H-796694]

కుల, ఆస్తి పట్టింపు లేదు/ విడో/47y/SEEDAP (Dept)/Own House (Rents) 16 ఎ॥ ల్యాండ్స్ /కోట్ల ఆస్తులు గల ఆర్థికంగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9989306538 [H-782782]

రెండవ పెళ్ళి/విడో/50y/Fair/ Govt. Job / భద్రాచలం/80,000/-PM/Own House (Rents) / పిల్లలులేని ఏ బాదరబందీలేని ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph:8519803423 [H-782782]

రెడ్డి/విడో/48y/C.Govt. Job /90K PM/ గ్రానైట్ బిజినెస్ /3L PM (Rents)/ 20 ఎ॥ తోటలు/కోట్ల ప్రాపర్టీ గల పూర్తి ఫ్యామిలీని కోల్పోయిన వధువుకు FC/BC వరుడు కావలెను. (ఇల్లరికం OK) Ph:7702043224 [H-782782]

రెడ్డి/విడో/కుల, ఆస్తి ప్రసక్తి లేదు/Age 35, B.Com/ Pvt Job/అందమైన వధువుకి వరుడు కావలెను (ఇల్లరికం అయినా OK) All Caste Marriages Available. Ph: 9381020810 [H-796643]

2వ పెళ్ళి/3,00,000/-PM/బాగా స్థిరపడిన/కోట్ల ప్రాపర్టీ కలిగిన అందమైన వధువుకి అందమైన అబ్బాయి కావలెను. ఆస్తి, కులముతో సంబంధం లేదు. మంచి అబ్బాయి కావలెను. పిల్లలు ఉన్నా OK. ఇల్లరికం. 9381696641 [H-796643]

రెడ్డి/విడో/50Y/ప్రొఫెసర్ Nellore/Hyd లో సొంత అపార్ట్‌మెంట్స్/సొంత Shops/రెంట్స్ మంచి ఆస్తి గల వధువుకి కుల, ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను (అర్జెంట్) (నో బ్రోకర్స్) (ఇల్లరికం OK) ఫోన్: 7799083500, 7888860648 [H-796694]

కమ్మ/(ఆస్తి కుల పట్టింపు లేదు)/విడో/27 సం. B.Tech మంచి స్థిరాస్తి కలిగి పిల్లలు లేని వధువుకు 1వ లేదా 2వ వరుడు కావలెను. మీ ఫోటో బైయోడేటా వాట్సాప్‌లో పంపించండి. 8142060040 [H-796694]

క్షత్రియ/CNB/1st Mach/ 30/ 5'4"/Job/BDS 10L P/A Well Settled in Hyd అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 9642845018 [HA-15279]

క్రిస్టియన్ / 27/ 5'4"/ B.Tech/MBA/ Govt. Job (AEE) 10L P/A Well Settled Family వధువుకు వరుడు కావలెను. Ph: 9391646037 [HA-15279]

మాల/ 27/ 5'5"/ B.Tech/MBA/ 20L P/A/SWE Job Own (Flat 2BHK) కలదు అందమైన వధువుకు తగిన వరుడు కావలెను. 9390933661 [HA-15279]

యాదవ్/ 26/ 5'4"/ B.Tech/MBA/ Well Settled/SWE Job 12L P/A (MS in US) అందమైన వధువుకు వరుడు కావలెను. 9642845018 [HA-15279]

కాపు/చాలా అందమైన/ 25/5'5"/ B.Tech/ సాఫ్ట్‌వేర్ జాబ్/కోట్ల ఆస్తి/వెల్ సెటిల్డ్/గుడ్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-15281]

హిందూ మాదిగ/చాలా అందమైన/ 25/5'4"/MBA/ గుడ్ జాబ్/వెల్ సెటిల్ ఫ్యామిలీ గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-15281]

రెడ్డి/కుల పట్టింపు లేదు/2వ పెళ్ళి/గుడ్ లుకింగ్/34/5'5"/B.Tech/ గుడ్ జాబ్/కోట్ల ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. Ph: 8367619529 [HA-15281]

SC మాల & క్రిస్టియన్/B.Tech (EEE)/ C. Govt. డిప్యూటీ మేనేజర్/SBI/65,000/-PM /5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9676995093 [HA-15281]

SC మాదిగ & క్రిస్టియన్/B.Tech (Civil)/ C. Govt. Asst. మేనేజర్/యూనియన్ బ్యాంక్/ 60000/-PM /5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకి వరుడు కావలెను. Ph: 9676995093 [HA-15281]

రజక/B.Sc/ Govt. AEO/ అగ్రికల్చర్ Dept./ 50,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400 [HA-15272]

హిందు మాదిగ/B.Sc Agri/ C. Govt. RDO/ SBI బ్యాంక్/ 80,000/-pm/ 5'4" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9618007652 [HA-15272]

యాదవ/B.Tech/ C. Govt. ఆఫీసర్/ కమర్షియల్ టాక్స్ Dept (గ్రూప్-II) / 65,000/-pm/ 5'5" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9966760501 [HA-15272]

పద్మశాలి/ఏకైక కుమార్తె/B.Tech/ Govt. Asst. ఇంజినీర్/ ట్రాన్స్‌కో/ 60,000/-pm/ 5'4" ఎత్తు/ 25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 8297439565 [HA-15273]

SC హిందు మాల/వెల్‌సెటిల్డ్/M.Tech (Civil)/ Govt. Asst. Exq. ఇంజినీర్/ ఇరిగేషన్ Dept/ 65,000/-pm/ 5'5" ఎత్తు/ 26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-15273]

ఆస్తి, కుల పట్టింపు లేని/వధువుకి వరుడు కావలెను/ 50y/విడో/ 5'3"/గవర్నమెంట్ టీచరు/ 80,000RS/సొంత ఇల్లు/ Rents 50,000 Rs/పిల్లలు లేరు. Ph: 9390083765 [H-796349]

FC/విడో/50y/తెల్లనిఛాయ/ప్రభుత్వ ఉద్యోగం/Own House గల వధువుకు స్నేహ పూర్వకమైన వరుడు కావలెను. Ph: 9949158135 [H-796349]

రెడ్డి/విడో/50y/V.Fair/ప్రైవేట్ Job/ రెండు చిన్న ఇళ్ళు గల/వెల్ సెటిల్డ్/వధువుకు /వరుడు కావలెను. కులప్రసక్తి లేదు. Ph: 9390084390 [H-796349]

FC/విడో/50/Fair / Govt. Rtd (Agriculture)/ పెన్షనర్/సొంత ఇల్లు & రెంట్స్/ఎకరాల పంట పొలం సాంప్రదాయక వధువుకు వరుడు కావలెను. Ph: 8897485623 [H-796349]

పద్మశాలి/విడో/50y/5'2"/V.Fair/డిగ్రీ/సొంత ఇల్లు & రెంట్స్ Well Settled/Own Lands/ఏ బాదరాబందీలేని అందమైన ఏకైక వధువుకు FC/BC వరుడు కావలెను. Ph: 9182832814 [H-796349]

★

BC/39/5'2"/డిగ్రీ, విడో, Hydలో సొంత బంగ్లా, ఫ్యాక్టరీ కల్గి బాగా స్థిరపడిన అందమైన వధువుకు వరుడు కావలెను. డైరెక్ట్ సంప్ర :9573943211, 8125132949 [HA-15275]

సెకండ్ మ్యారేజ్‌లకు మాత్రమే. అన్ని కులాల వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. సంప్ర : Ph: 9885144375 [H-782782]

Brahmin, Padmashali పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Harika Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15278]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9032378894 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-15278]

Kamma, Kapu పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Harika Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15278]

Madiga - Mala పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Shyam, Ph: 9032378894 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-15278]

Reddy పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profilesతో నమ్మకమైన సంస్థ. Harika Ph: 9000487865/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15278]

మాల మాదిగ స్పెషల్ IAS, IPS, IFS, IRS, గ్రూప్-I, II, PG, డాక్టర్స్, బ్యాంక్ PO, Govt. ఆఫీసర్స్, USA, UK. Ph: 7396915712 [HA-15281]

మారుమనస్సు పొందిన అన్ని కులముల క్రైస్తవ వధూవరులకు మొదటి రెండవ వివాహముల కొరకు సంప్ర. ది హోలీ కమ్యూనిటీ మ్యారేజ్ బ్యూరో ✆ 73999 93599, 73999 93699 [B-1014387]

భాగ్యవతి మ్యారేజ్ బ్యూరో:- అన్ని కులముల వారికి మొదటి, రెండవ, విడో సంబంధములు కలవు. గవర్నమెంట్ ప్రైవేట్ ఉద్యోగస్థుల మరియు లేటు మ్యారేజ్ సంబంధ ముల కొరకు సంప్రదించండి. ✆ 98827 21216 [R-1260904]

Fast Settelement - సాఫ్ట్‌వేర్స్, డాక్టర్స్, అబ్రాడ్, Rich, అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు వ్యక్తిగత శ్రద్ధతో చూడబడును. 20 Years Exp. పూర్ణ మాట్రిమోని,తిరుపతి, ✆ 7093722724. [T-2981]

★

Free Registration బ్రాహ్మణ మరియు అన్ని కులాల SWE, Govt, Doctors, MNC Matches, Late & 2nd Matches కై సంప్రదించండి. 9704656103, 9533608887 (Whatsapp) [HA-1088]

★★

1వ, 2వ, తోడు, ఒంటరి, రిటైర్డ్ సంబంధాలు కలవు. అన్ని కులాల వారికి ఫాస్ట్ సెటిల్‌మెంట్ చేయబడును. స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్. సంప్ర : 83095 25477 [V- 823838]

వేదికలు



కావ్య మ్యారేజ్ లింక్స్: 1వ, 2వ లేట్ మ్యారేజెస్, డైవర్స్, విడోస్, విడోయర్స్, పెన్షనర్లకు అన్ని కులాల వారికి త్వరగా కుదుర్చబడును. (స్త్రీలకు ఫ్రీ) Ph: 8074670989 [H-782782]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: 1800/- for 4 Lines (Chennai + Bengaluru + Delhi + Mumbai) 485/- Extra Line
Andhra Pradesh: 1350/- for 4 Lines (Incl. Hyd) 375/- Extra Line
Telangana (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
* Color 25% Extra
హైదరాబాద్ : 99122 25453 వరంగల్ : 99516 02868
మెదక్ : 99122 25456 నల్గొండ : 95055 08382
నిజామాబాద్ : 99122 20764 మహబూబ్‌నగర్ : 99516 02829
కరీంనగర్ : 97059 33396 ఖమ్మం : 9912220600
Cell : 9912225453

1,500 మంది జవాన్లు.. 48 గంటలు

ఛత్తీస్‌గఢ్‌లో ఆపరేషన్ అబూజ్‌మడ్ | ఎన్‌కౌంటర్ మృతులు 31 మంది

- మృతుల్లో 18 మంది పురుషులు, 13 మంది మహిళలు
- ఇరువర్గాల మధ్య ఏడు గంటలపాటు హోరాహోరీ కాల్పులు
- కోవర్ట్ ఆపరేషన్ అంటూ ప్రజాసంఘాల అనుమానాలు



మావోయిస్టుల మృతదేహాలను తీసుకొస్తున్న జవాన్లు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం/చర్ల: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో దంతెవాడ–నారాయణపూర్ జిల్లాల సరిహద్దులో శుక్రవారం జరిగిన ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు బస్తర్ ఐజీ సుందర్‌రాజ్ చెప్పారు. ఆయన శనివారం మీడియాతో మాట్లాడారు. మృతుల్లో 18 మంది పురుషులు, 13 మంది మహిళలు ఉన్నారని, ఇప్పటివరకు 16 మంది మృతదేహాలను గుర్తించామని తెలిపారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్ నీతి అలియాస్ ఊర్మిళ, డివిజనల్ కమిటీ సభ్యులు మడకం మీనా, సురేశ్ మరణించారని వెల్లడించారు. ఘటనా స్థలంలో ఒక ఎల్ఎంజీ, నాలుగు ఏకే- 47లు, ఆరు ఎస్ఎల్ఆర్‌లు, మూడు ఇన్సాస్ రైఫిళ్లు, 303 రైఫిళ్లతోపాటు నాటు తుపాకులు లభించాయని పేర్కొన్నారు. ఈ కాల్పుల్లో భద్రతా దళాలవైపు ఒక డీఆర్‌జీ జవాను గాయపడ్డాడని, అతడికి ప్రాణాపాయం తప్పిందని వివరించారు.

అసలేం జరిగింది?

దేశంలోని ప్రధాన విప్లవ పార్టీలన్నీ కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా ఏర్పాటై 20 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సెప్టెంబర్ 21 నుంచి అక్టోబర్ 20 వరకు మావోయిస్టులు మాసోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో తూర్పు అబూజ్‌మడ్ డివిజన్ దళం నారాయణ్‌పూర్, దంతెవాడ జిల్లాల సరిహద్దులోని అడవుల్లో సంచరిస్తోంది. ఈ దళం వెంట పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ (పీఎల్‌జీఏ) కంపెనీ–4కు చెందిన ప్లాటూన్ కూడా ఉన్నట్లు ఈ నెల 1న పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో దంతెవాడ, నారాయణపూర్ జిల్లాల డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్‌కు చెందిన 1,500 మంది జవాన్లు బృందాలుగా ఏర్పడి ఈ నెల 2 నుంచి ఆపరేషన్ అబూజ్‌మడ్ ప్రారంభించారు.

కొండలు ఎక్కుతూ దిగుతూ..

అబూజ్‌మడ్ అడవుల్లో ఎత్తుగా, దట్టంగా ఉండే చెట్ల కారణంగా పగటి వేళలోనూ సరిగ్గా వెలుతురు ఉండదు. అలాంటి అడవిలో అమావాస్య చీకట్లో గాలింపు చర్యల కోసం యాంటీ నక్సల్స్ ఆపరేషన్స్‌కు చెందిన జవాన్లు 'ఆన్‌ఫీల్డ్'లోకి దిగారు. రెండు జిల్లాల సరిహద్దులో ఉన్న నెందూర్, తుల్‌తులీ గ్రామాల సమీపానికి చేరుకునేందుకు మొదట 10 కిలోమీటర్లు బైక్‌లపై ప్రయాణించారు. దట్టమైన అడవుల్లోకి వెళ్లిన తర్వాత మావోయిస్టు సానుభూతిపరుల కంటపడకుండా ఉండేందుకు కాలిబాట మార్గాలకు ఎడంగా, 'ఆఫ్‌ఫీల్డ్'సపోర్ట్‌తో నడుస్తూ ముందుకు సాగారు. ఈ క్రమంలో సుమారు 25 కిలోమీటర్ల దూరం కొండలు ఎక్కుతూ దిగుతూ శుక్రవారం మధ్యాహ్నం ఘటనా స్థలానికి చేరుకున్నారు. మధ్యాహ్నం ఒంటి గంటకు మావోయిస్టులు, భద్రతా దళాల నడుమ మొదలైన కాల్పులు రాత్రి 8 గంటల వరకు కొనసాగినట్లు అధికారులు వెల్లడించారు. మొత్తం 48 గంటల్లో ఆపరేషన్ పూర్తయ్యిందన్నారు.

కోవర్టు ఆపరేషన్?

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఎదురుకాల్పుల్లో తాజా ఘటన అతిపెద్దదిగా నిలిచింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు చనిపోవడం, కేవలం ఒక్క జవాన్‌కే గాయాలు కావడంపై ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాల నేతల నుంచి సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కోవర్టు ఆపరేషన్ ద్వారా మావోయిస్టులను 'బలహీనం'చేసి ఆ తర్వాత అంతం చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పైగా ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత 24 గంటల వరకు పోలీసుల వైపు నుంచి పూర్తిస్థాయిలో వివరణ రాకపోవడం, ఘటనాస్థలికి మీడియాను అనుమతించకపోవడం, అక్కడ చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజల కదలికలను నియంత్రించడం వంటి చర్యలు ఎన్‌కౌంటర్‌పై సందేహాలకు బలం చేకూరుస్తున్నాయి. అయితే తాజా ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టుల నుంచి ఇంకా ఎలాంటి స్పందన రాలేదు.



దంతెవాడలోని పోలీసు లైన్ వద్ద మావోయిస్టుల మృతదేహాలు

తెలుగు వారిపై స్పష్టత లేదు

ఎన్‌కౌంటర్ మృతుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన తెలుగు నేతలు ఎవరైనా ఉన్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా ఇప్పటివరకు గుర్తించిన 16 మంది మావోయిస్టు మృతుల్లో తెలుగువారు లేరని బస్తర్ ఐజీ సుందర్‌రాజు తెలిపారు. మృతులందరినీ గుర్తిస్తేనే ఈ అంశంపై స్పష్టత వస్తుందన్నారు. కాగా, ఈ ఎన్‌కౌంటర్‌లో సబ్‌జోనల్ కమిటీ సభ్యుడు, విజయవాడకు చెందిన రామకృష్ణ అలియాస్ కమలేశ్ చనిపోయినట్లు ప్రచారం జరుగుతోంది.

ఎన్‌కౌంటర్ మృతుల వివరాలిలా...

శనివారం రాత్రి వరకు గుర్తించిన మావోయిస్టు మృతుల వివరాలు ఇలా ఉన్నాయి. డీకేఎస్‌జెడ్‌సీ మెంబర్ పొలాసీ, డీవీసీఎం సురేష్ సలాం, మీనా మడకం, పీఎల్‌జీఏ 6వ కంపెనీ పీఎం జమీలా అలియాస్ బుద్రి, పీపీసీఎంలు అర్జున్, అడిమె, బుద్రమ్, సుక్కు, ప్రవళ్లి, బసంతి, కన్నె, బార్సూర్ ఏరియా కమిటీ సభ్యులు సోహన్, రామేందర్, సుక్రు అలియాస్ విజయ్, జమ్లీ, సోనూ కొర్రం ఉన్నారు. వారిపై రూ.1.30 కోట్ల మేర రివార్డులు ఉన్నాయి. ఇక మిగిలిన 15 మందిని గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని ఐజీ తెలిపారు.


మృతుల్లో రాష్ట్రానికి చెందినవారు లేరు

ధ్రువీకరించిన తెలంగాణ పోలీసులు

సాక్షి, హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్‌లో శుక్రవారం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో తెలంగాణకు చెందిన వారు లేరని ప్రాథమికంగా తేలింది. ఘటనా స్థలంలో నాలుగు ఏకే 47 ఆయుధాలు లభ్యం కావడంతో ఈ ఎన్‌కౌంటర్‌లో మావో అగ్రనేతలు నంబాల కేశవరావు, వాసుదేవరావు చనిపోయారని తొలుత ప్రచారం జరిగింది. ఎందుకంటే.. 2004కు ముందు పీపుల్స్‌వార్ గ్రూపు బలంగా ఉన్న రోజుల్లో ఏకే 47 వంటి ఆయుధాలను అగ్రనేతలే ఉపయోగించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో ఏకే 47లను మావోయిస్టు డివిజనల్ కమిటీ సభ్యులు సైతం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీసులు సైతం ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన వారికి సంబంధించిన వివరాల సేకరణలో నిమగ్నమయ్యారు. ప్రస్తుతానికి తెలంగాణ ప్రాంత మావోయిస్టులెవరూ మృతుల్లో లేరని ధ్రువీకరించారు. ఇప్పటికే నారాయణపూర్ పోలీస్ సిబ్బంది సైతం మావోయిస్టు అగ్రనేతలు ఎవరూ ఎన్‌కౌంటర్‌లో చనిపోలేదని ప్రకటించారు.

మేడిగడ్డపై తుది నివేదిక కోసం విజిలెన్స్ కసరత్తు

మాజీ ఈఎన్‌సీ మురళీధర్, డిప్యూటీ సీఈ అజ్మల్ ఖాన్ నుంచి వివరాల సేకరణ



సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బరాజ్ వైఫల్యానికి గల కారణాలపై తుది నివేదిక అందించడానికి వీలుగా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కసరత్తును ముమ్మరం చేసింది. మేడిగడ్డ బరాజ్‌కి సంబంధించిన అంశాలపై లోతైన విచారణలో భాగంగా కీలక అధికారులను విచారించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు శనివారం నీటి పారుదల శాఖ మాజీ ఈఎన్‌సీ (జనరల్) సి.మురళీధర్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ అజ్మల్ ఖాన్ హాజరయ్యారు. మేడిగడ్డ బరాజ్ నిర్మాణంలో మార్పులు, చేర్పులకు ఆదేశాలు ఇచ్చింది ఎవరు..? సవరణ అంచనాలకు ఆమోదం తెలిపిందెవరు..? మేడిగడ్డ నిర్మాణ సంస్థకు బ్యాంకు గ్యారంటీలు విడుదల చేయాలని ఆదేశించింది ఎవరు..? వంటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 7న ఈఎన్‌సీ (ఓ అండ్ ఎం), స్టేట్ లెవల్ స్టాండింగ్ కమిటీ సభ్యుడు బి.నాగేంద్రరావును, 8న సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) మాజీ చీఫ్ ఇంజనీర్ టి.శ్రీనివాస్, డైరెక్టర్ వర్క్ అకౌంట్స్ డైరెక్టర్ వి.ఫణిభూషణ్‌శర్మను విచారించనుంది. కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల వైఫల్యాలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణకు ప్రభుత్వం ఆదేశించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ సంస్థ ప్రాథమిక, మధ్యంతర నివేదికలు అందించగా...తుది నివేదికను సత్వరం అందించాలని కాళేశ్వరం విచారణ కమిషన్ విజిలెన్స్‌ను ఆదేశించింది. సెప్టెంబర్ నెలాఖరులోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించగా..ఆ సంస్థ మరింత గడువును కోరినట్లు తెలిసింది. దాంతో ఈ నెలాఖరుకల్లా తుది నివేదికను సమర్పించడానికి అవసరమైన వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకోవడానికి వీలుగా కసరత్తును చేపట్టింది.

తుల్‌తులీ ఎన్‌కౌంటర్ బూటకం

పౌర హక్కుల సంఘం ఆగ్రహం

సాక్షి, హైదరాబాద్: ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం అబూజ్‌మడ్ ప్రాంతంలోని తుల్‌తులీ –నెందూరు గ్రామాల అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని పౌరహక్కుల సంఘం ఆరోపించింది. ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్‌కౌంటర్‌లపైన న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి నారాయణరావు మాట్లాడారు. అక్టోబర్ 4వ తేదీన జరిగిన తుల్‌తులీ –నెందూరు ఎన్‌కౌంటర్ మృతుల పేర్లు, వివరాలను, ఫొటోలను బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కూంబింగ్ ఆపరేషన్‌లను వెంటనే నిలిపివేయాలని, పోలీసు క్యాంపులను ఎత్తివేయాలని, ఆదివాసీల రక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు. 'అణచివేస్తాం, నిర్మూలిస్తాం, చివరి నక్సలైట్‌ను కూడా తుదముట్టిస్తాం' అంటూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మాట్లాడుతున్న తీరు చట్ట వ్యతిరేకమని పేర్కొన్నారు. ఎన్‌కౌంటర్‌లో హత్యలకు పాల్పడిన బలగాలను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి శభాష్ అని అభినందించడం ఆక్షేపణీయమన్నారు. ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం ఉపాధ్యక్షుడు గుంటి రవి, సహాయ కార్యదర్శి తిరుమలయ్య, కుమారస్వామి, లింగన్న, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Printed at Jagati Publications Limited, Sakshi Press, Plot no. D-75 & E-52, Industrial Estate (APIE), Balanagar, Medchal Dist. and Published at 6-3-249/1, Sakshi Towers, Road No. 1, Banjara Hills, Hyderabad - 500 034, Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. +91-40-23256000 (30). RNI Reg No. TELTEL/2008/23482. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

నెత్తురోడుతున్న బస్తర్ అడవులు



గత ఐదేళ్లలో వందలాది మంది మావోయిస్టుల మృతి

- ఈ ఏడాది ఇప్పటికే 187 మంది ఎన్‌కౌంటర్
- ఆపరేషన్ కగార్‌తో మావోలపై కేంద్ర ప్రభుత్వం ఉక్కుపాదం
- ప్రతిగా ఇన్‌ఫార్మర్ల పేరిట గిరిజనులను చంపుతున్న మావోలు

సాక్షి ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం:

కాకులు దూరని కారడవిగా పేరున్న బస్తర్ జంగిల్‌లో నెత్తురు ఏరులై పారుతోంది. ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్రం తలపెట్టిన పోరు కారణంగా ఈ ఏడాదిలో ఇప్పటివరకు 187 మంది మావోయిస్టులు మృతి చెందారు.

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌తో మొదలు..

దేశ భద్రతకు మావోయిస్టులను ముప్పుగా పేర్కొంటూ 2009లో కేంద్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ ఆపరేషన్ గ్రీన్ హంట్‌ను ఛత్తీస్‌గఢ్‌లో అమలు చేసింది. అయితే తొలినాళ్లలోనే ఆపరేషన్ గ్రీన్‌హంట్‌కు ఎక్కువగా చెడ్డపేరు వచ్చింది. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ సర్కార్ గ్రీన్‌హంట్‌కు మరింత పదునుపెట్టి ఆపరేషన్ ప్రహార్ పేరుతో ఉధృతంగా దాడులు చేసింది. దీంతో ఛత్తీస్‌గఢ్ హింసపై కాంగ్రెస్ విమర్శలు చేసింది. ఆ తర్వాత 2018లో ఆ రాష్ట్రంలో బీజేపీ ఓడి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. హస్తం పార్టీ సీఎంగా భూపేష్ బఘేల్ ఎన్నికయ్యారు. ఆయన హయాంలో మావోయిస్టులపట్ల కరుణ చూపారు. మరోవైపు కరోనా మహమ్మారి రావడంతో మావోయిస్టు ఆపరేషన్లలో తక్కువ స్థాయిలో హింస చోటుచేసుకుంది.

సూర్యశక్తి, జల్‌శక్తి పేరుతో ప్రత్యేక కార్యాచరణ

2023 డిసెంబర్‌లో జరిగిన ఎన్నికల్లో ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ ఓటమిపాలై తిరిగి బీజేపీ అధికారంలోకి వచ్చింది. ఈ ఏడాది జనవరి నుంచి మావోయిస్టులపై ఆపరేషన్ కగార్ పేరిట ఉక్కుపాదంతో విరుచుకుపడుతోంది. 2026 మార్చి నాటికి దేశంలో మావోయిస్టులను రూపుమాపాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం భద్రతా దళాలను బస్తర్ అడవుల్లోకి పంపిస్తోంది. వేసవి కాలంలో మావోయిస్టుల అడ్డాలపై సమర్థంగా దాడి చేసేందుకు వీలుగా ఆపరేషన్ సూర్యశక్తి పేరుతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేసింది. దీంతో జనవరి నుంచి జూన్ మధ్య 150 మందికిపైగా మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టులకు పట్టుండే వర్షాకాలంలో కూడా వేడి తగ్గకుండా ఉండేందుకు ఆపరేషన్ జల్‌శక్తి పేరుతో యాక్షన్ ప్లాన్ రెడీ చేసి అమలు చేస్తోంది. ఫలితంగా అడవులు దట్టంగా పరుచుకున్నా ఎన్‌కౌంటర్లు ఆగడం లేదు. దీంతో బస్తర్ అడవులు అట్టుడికిపోతున్నాయి. ఈ ఏడాదిలో ఇప్పటివరకు 187 మంది మావోయిస్టులు చనిపోగా 212 మంది అరెస్టయ్యారు. మరో 201 మంది లొంగిపోయారు. దీనికి ప్రతిగా ఇన్‌ఫార్మర్ల నెపంతో మావోయిస్టులు పదుల సంఖ్యలో అడవి బిడ్డలను చంపుతున్నారు. ఆర్మీ క్యాంపులపైనా దాడులకు తెగబడుతున్నారు.

తెలంగాణలో నిలదొక్కుకోలేక..

ఛత్తీస్‌గఢ్‌లో ఒత్తిడి పెరగడంతో తెలంగాణలో తిరిగి నిలదొక్కుకోవడానికి మావోయిస్టులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ ఏడాది భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌంటర్లలో ఏడుగురు నక్సల్స్ చనిపోయారు. తెలంగాణ ఏర్పాటైన తర్వాత ఇటీవల జరిగిన కరకగూడెం ఎన్‌కౌంటర్ అతిపెద్దదిగా పేర్కొంటున్నారు. అక్కడ ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు.

నాడు భారీగా ఏకే-47లు..
నేడు తూటాలకే కటకట..

పీపుల్స్‌వార్ నుంచి మావోయిస్టు పార్టీగా మారాక విస్తృతమైన 'నెట్‌వర్క్' అందుబాటులోకి రావడంతో ఆధునిక ఆయుధాలు మావోయిస్టుల చేతికి అందాయి. సల్వాజుడం, ఆపరేషన్ గ్రీన్‌హంట్ పేరుతో ఎన్‌కౌంటర్లకు పాల్పడేందుకు రంగంలోకి దిగిన భద్రతా బలగాలపై తొలినాళ్లలో మావోయిస్టులు పైచేయి సాధించారు. ఈ క్రమంలో పలుమార్లు భద్రతా దళాల నుంచి ఆయుధాలు ఎత్తుకెళ్లారు. ముఖ్యంగా 2007 మార్చి 15న సుక్మా జిల్లా తాడిమెట్ల దగ్గర జరిగిన దాడిలో భద్రతా దళాలకు చెందిన 145 ఆయుధాలను మావోయిస్టులు పట్టుకుపోయారు. అందులో ఏకంగా 125 ఏకే-47లు ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. అలాగే ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం ఏర్పాటయ్యాక 2001 నుంచి 2024 ఆగస్టు వరకు భద్రతా దళాలకు చెందిన 516 ఆటోమెటిక్ రైఫిల్స్‌ను మావోయిస్టులు ఎత్తుకుపోయారు. కానీ ఆపరేషన్ గ్రీన్‌హంట్, ఆపరేషన్ ప్రహార్, కగార్‌లతో తీవ్ర నిర్బంధం, దాడులు పెరగడం వల్ల మావోయిస్టు దళాల్లో రిక్రూట్‌మెంట్లు తగ్గిపోయాయి. దీంతో దళాల్లో సభ్యుల సంఖ్య కూడా కుచించుకుపోతోంది. దీంతో భద్రతా బలగాలను ఒత్తిడిలోకి నెట్టేందుకు వీలుగా తమ వైపు నుంచి ఎటాక్ తీవ్రంగా ఉండేలా డివిజన్ కమిటీ స్థాయి సభ్యులకు సైతం ఆధునిక ఆయుధాలు ఇచ్చేందుకు మావోయిస్టులు సిద్ధమైనట్లు సమాచారం. ప్రస్తుతం ఆటోమేటిక్ రైఫిల్స్ కలిగి ఉండే విషయంలో మావోలకు పెద్దగా ఇబ్బంది లేనప్పటికీ వాటి కోసం ఉపయోగించే తూటాల విషయంలో కొరత ఎదురవుతున్నట్లు తెలిసింది. గతంతో పోలిస్తే తూటాల సరఫరాకు మార్గాలు చాలావరకు మూసుకుపోవడమే ఇందుకు కారణం. అందువల్లే గత నెలలో బస్తర్‌లో నాలుగైదుసార్లు భద్రతా దళాల క్యాంపులపై దాడులకు పాల్పడినా మావోలు భారీస్థాయిలో కాల్పులు చేపట్టలేదు. కేవలం అండర్ బ్యారెల్ గ్రెనేడ్ లాంఛర్లతోనే దాడులు చేశారు.

ఆపరేషన్ గ్రీన్‌హంట్‌లో మృతిచెందిన మావోయిస్టుల సంఖ్య

ఏడాది	మృతుల సంఖ్య
2019	65
2020	40
2021	51
2022	30
2023	20
2024	187
(అక్టోబర్ 5 వరకు)	

ఆపరేషన్ కగార్ ప్రారంభం తర్వాత మేజర్ ఎన్‌కౌంటర్లు

తేదీ	ప్రాంతం	మావోల మరణాలు
మార్చి 27	బీజాపూర్	6
ఏప్రిల్ 2	బీజాపూర్	12
ఏప్రిల్ 16	కాంకేర్	29
ఏప్రిల్ 30	నారాయణ్‌పూర్	09
మే 23	బీజాపూర్/ నారాయణపూర్	07
జూన్ 06	అబూజ్‌మఢ్	06
జూన్ 15	నారాయణ్‌పూర్	08
సెప్టెంబర్ 3	దంతెవాడ	09
అక్టోబర్ 4	అబూజ్‌మఢ్	31

రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తేస్తేనే బీసీ,ఎస్సీ,ఎస్టీలకు న్యాయం: మాజీ ఎంపీ వీహెచ్



సాక్షి, హైదరాబాద్: రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తేస్తేనే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుందని మాజీ ఎంపీ వి.హనుమంతరావు పేర్కొన్నారు. గాంధీభవన్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలు కూడా కులగణన తర్వాత నిర్వహిస్తే బలహీనవర్గాలకు అన్నివిధాలుగా మేలు జరుగుతుందన్నారు. శరత్‌పవార్ 50% రిజర్వేషన్ల సీలింగ్ ఎత్తేయాలని కోరడం గొప్ప విషయమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీద బీఆర్‌ఎస్ విమర్శలు చేయడం తప్ప...ప్రజలకు అన్నీ ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటున్నా గత ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామనే దానిపై మాత్రం ఆలోచన చేయడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా బీఆర్‌ఎస్ మేధోమథనం చేయకుంటే పార్టీ కనుమరుగవడం ఖాయమన్నారు.

వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి

గిరిజన వసతిగృహాల్లోని ఉద్యోగుల వేతన బకాయిలపై తమ్మినేని వీరభద్రం



సాక్షి, హైదరాబాద్: గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో పోస్టుమెట్రిక్ హాస్టళ్లలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఏడాదిన్నరగా వేతనాలు ఇవ్వడం లేదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏళ్ల తరబడి వేతనాలు ఇవ్వకుంటే వారి జీవనం ఎలాసాగుతుందని మండిపడ్డారు. తక్షణమే వారి వేతనాలు చెల్లించాలని శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. చిన్నపాటి ఉద్యోగులకు వేతనాల్లో కోత పెట్టడంతో వారికి ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వేతనాలు పెంచాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, కానీ విచిత్రంగా వేతనాల్లో కోతపెట్టడం ఏమిటని ప్రశ్నించారు. కార్మికులకు నష్టం కలిగిస్తున్న జీఓ 527ను రద్దు చేసి, పాత జీవో 60ను అమలు చేయాలని, దసరా పండుగ నేపథ్యంలో వారికి ఆలోగా వేతనాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.

రాష్ట్రాన్ని ఎకో టూరిజం కేంద్రంగా మలుస్తాం

ఎకో టూరిజం కన్సల్టేటివ్ కమిటీ సమావేశంలో మంత్రి కొండా సురేఖ



సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రం జీవవైవిధ్యంతో అలరారుతోందని, రాష్ట్రాన్ని ఎకో టూరిజం కేంద్రంగా మలిచేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. వారసత్వ, సాంస్కృతిక అంశాలకు ప్రాధాన్యతనివ్వటంతో పాటు స్థానిక ప్రజల ఆచార వ్యవహారాలు, వంటకాలు, ఆయా ప్రాంతాల ప్రత్యేకతలను గుర్తిస్తూ, వాటిని భాగం చేస్తూ ఎకో టూరిజం రంగాన్ని తీర్చిదిద్దనున్నట్లు వివరించారు. శనివారం సచివాలయంలో ఎకో టూరిజం కన్సల్టేటివ్ కమిటీ చైర్మన్ హోదాలో మంత్రి కొండా సురేఖ అధ్యక్షతన సమావేశమైన సందర్భంగా 'ఎకో టూరిజం పాలసీ' ఫైనల్ డ్రాఫ్ట్‌కు ఆమోదం తెలిపి, తుది అనుమతుల కోసం సీఎం రేవంత్‌రెడ్డికి పంపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రకృతి సమతుల్యతకు ఏమాత్రం హాని కలగకుండా ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని ఎకో టూరిజం స్పాట్లను తెలిపేలా వెబ్‌సైట్ రూపొందించాక తెలంగాణ ఎకో టూరిజానికి ఓ బ్రాండ్‌ను సృష్టించాలని సూచించారు. అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ నదీమ్, సీఎం సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి, పీసీసీఎఫ్ ఆర్‌ఎం డోబ్రియాల్, పీసీసీఎఫ్ (వైల్డ్ లైఫ్) ఏలుసింగ్ మేరు, పీసీసీఎఫ్ (కంపా) సువర్ణ పాల్గొన్నారు.

సచివాలయంలో...







తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు అద్దంపట్టేలా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలంగాణ సచివాలయంలో శనివారం బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు ఆటపాటలతో సంబురాలు చేసుకున్నారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాల్లో సెక్రటేరియట్‌లోని ఉన్నతాధికారుల నుంచి అన్నిస్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

అసెంబ్లీలో జి.వెంకటస్వామి జయంతి

సాక్షి, హైదరాబాద్: మాజీ కేంద్రమంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా తెలంగాణ శాసనసభ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడిన నేత గడ్డం వెంకటస్వామి కార్యకర్త స్థాయి నుంచి కేంద్రమంత్రి స్థాయికి ఎదిగారని సుఖేందర్‌రెడ్డి కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. వెంకటస్వామి వారసులుగా వివేక్, వినోద్ ఇద్దరూ రాజకీయాల్లో రాణిస్తూ, పేద ప్రజల శ్రేయస్సు కోసం అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీలు ఎమ్.యస్.ప్రభాకర్‌రావు, కోదండరాం, జీవన్‌రెడ్డి, దండే విఠల్, రఘోత్తమ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, లేజిస్లేచర్ సెక్రెటరీ డా.నరసింహాచార్యులు తదితరులు పాల్గొన్నారు.





మంచిర్యాల ఎంఎల్‌ఎస్ పాయింట్‌లో ఉన్న చక్కెర నిల్వలు

చేదెక్కిన రేషన్ చక్కెర!

చౌకధరల దుకాణాల్లో పంచదార పంపిణీ ఊసేలేదు

కేవలం బియ్యం పంపిణీకే పరిమితం

సాక్షి ప్రతినిధి, మంచిర్యాల: పౌరసరఫరాల శాఖలో సబ్సిడీ చక్కెర చేదెక్కింది. అర్హులైన లబ్ధిదారులకు ప్రతీ నెల పంచదార పంపిణీ చేయాల్సి ఉన్నా పట్టింపు కరువైందని విమర్శలు వస్తున్నాయి. కేంద్ర ప్రాయోజిత పథకంలో భాగంగా అంత్యోదయ అన్న యోజన (ఏఏవై) రేషన్‌కార్డు ఉన్న లబ్ధిదారులైన ఒక్కో యూనిట్‌కు 35 కిలోల బియ్యంతోపాటు ఒక కిలో చక్కెర తప్పనిసరిగా అందించాలి. కానీ గత కొంతకాలంగా లబ్ధిదారులకు చక్కెర పంపిణీ జరగడం లేదని చెపుతున్నారు. గత సర్కారు హయాం నుంచే చక్కెరను లబ్ధిదారులకు అందించడం నిలిపివేశారని సమాచారం. దీంతో లబ్ధిదారులు తప్పని పరిస్థితుల్లో బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. ప్రస్తుతం ఒక కిలో పంచదారకు బహిరంగ మార్కెట్‌లో రూ.42 వరకు ధర ఉంది. అదే చౌకధరల దుకాణాల్లో సబ్సిడీతో రూ.13.50 చొప్పున అందించే అవకాశం ఉంది. ఇందుకు కేంద్ర ప్రభుత్వమే సబ్సిడీ ఖర్చు భరిస్తోంది. చక్కెరను రాష్ట్ర పౌరసరఫరాల కార్పొరేషన్ సేకరించి సరఫరా చేయాలి. కానీ చక్కెర సరఫరా సక్రమంగా జరగక గత కొన్నేళ్లుగా కేవలం రేషన్ షాపుల్లో లబ్ధిదారులకు బియ్యం మాత్రమే పంపిణీ చేస్తున్నారు. గతంలో కొందరు డీలర్లు చక్కెర కోసం డీడీలు కట్టినా సరుకు రేషన్ షాపులకు చేరలేదు. దీంతో చాలామంది డీలర్లు చక్కెరను అడగడమే మానేశారు. కట్టిన డబ్బులు రాకపోవడంతో ఆయా డీలర్లు సైతం ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. జిల్లాస్థాయి అధికారులు చొరవ తీసుకుంటున్న చోట్ల మాత్రమే చక్కెర పంపిణీ జరుగుతోందని చెపుతున్నారు.

రాష్ట్రంలో చౌకధరల దుకాణాల వివరాలు..

మొత్తం రేషన్ షాపులు :17,352
రేషన్ కార్డులు : 89,95,931
పంపిణీ చేస్తున్న బియ్యం: 1.79 లక్షల మెట్రిక్ టన్నులు
అంత్యోదయ కార్డులు : 5,66,845
పంపిణీ చేయాల్సిన చక్కెర: 566 మెట్రిక్ టన్నులు
అక్టోబర్‌లో చక్కెర కేటాయింపులు: 538 మెట్రిక్ టన్నులు

చక్కెర ఇవ్వాలి..



రేషన్ షాపుల్లో ప్రస్తుతం బియ్యం మాత్రమే ఇస్తున్నారు. ప్రతీ నెల తక్కువ ధరలో వచ్చే చక్కెర కూడా ఇస్తే మాకు ఉపయోగంగా ఉంటుంది.

– కుమ్మరి బక్కక్క, మల్లంపేట, కోటపల్లి మండలం, మంచిర్యాల జిల్లా

1.57 కోట్ల దీపాలు ఎప్పుడు వెలిగిస్తారు?

ఉచిత గ్యాస్ సిలిండర్ల గురించి సీఎం చంద్రబాబును ప్రశ్నిస్తున్న గృహిణులు



ఏవమ్మా దీపం ఇచ్చాను నేను. దీపం పెట్టాను మీకు జ్ఞాపకం ఉందా? చిన్నప్పుడు మా తల్లిని చూసేవాడిని. ఇంటిలో వంట చేస్తే కళ్లలో నీళ్లు వచ్చేవి. కడుపు నిండా పొగపోయేది. నా తల్లి పడిన కష్టం ఏ ఆడబిడ్డా పడకూడదని 'దీపం' పథకం కింద వంట గ్యాస్ సిలిండర్లు అందించిన పార్టీ తెలుగుదేశం. ఈ రోజు గ్యాస్ రేట్లు పెరిగి పోవడంతో మళ్లీ కట్టెల పొయ్యిలకు పోయే పరిస్థితి వచ్చింది. అందుకే ఏటా మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇస్తున్నా.

– మే 28న రాజమహేంద్రవరంలో టీడీపీ మహానాడు సభలో చంద్రబాబు

- ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్న కూటమి ప్రభుత్వం
- గ్యాస్ సిలిండర్ ధర రూ.1,200 ఉన్నప్పుడు హామీ
- నేడు ధర రూ.900కి తగ్గినప్పటికీ అమలు చేయడంలో కుట్ర పూరిత జాప్యం
- ఏడాదికి ఒక్కో కుటుంబానికి రూ.2,700 చొప్పున 1.57 కోట్ల కుటుంబాలకు రూ.4,239 కోట్లు నష్టం

సాక్షి, అమరావతి : ఎన్నికల ప్రచారం ముగిసేంత వరకు సూపర్–6 పథకాల్లో భాగంగా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చే హామీపై చంద్రబాబు మైకులు పగిలేలా ప్రసంగాలు చేశారు. ఇప్పుడు «సూపర్–6 చూస్తుంటే భయమేస్తోందం»టూ కుంటిసాకులు వెదుకుతున్నారు. రాష్ట్రంలో 1.57 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయి. సగటున ఒక కుటుంబం ఏడాదికి 5–6 గ్యాస్ సిలిండర్లను వినియోగిస్తోంది. ప్రస్తుతం గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధర రూ.900గా ఉంది. ఈ లెక్కన ఏడాదికి పేద కుటుంబం సగటున రూ.1000 చొప్పున రూ.5 వేల నుంచి రూ.6వేల వరకు గ్యాస్ కోసం వెచ్చించాల్సిన పరిస్థితి. ఇలాంటి తరుణంలో చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలు తమకు 3 ఉచిత సిలిండర్లు ఇస్తే ఆర్థిక భారం తగ్గుతుందని భావించారు. తద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.2,700 మిగులుతుంది. ఈ లెక్కన చంద్రబాబు ప్రభుత్వం ఏడాదికి 1.57 కోట్ల కనెక్షన్లపై రూ.4,239 కోట్లు, ఐదేళ్లలో రూ.21 వేల కోట్లు వెచ్చించాలి. అయితే ఇప్పటి వరకు ఈ పథకం గురించి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నోరు విప్పలేదు.

ఎగ్గొట్టడంపైనే బాబు దృష్టి

2019 ఎన్నికల ముందు వరకు రూ.800గా ఉన్న గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ.400 సబ్సిడీ ఇచ్చేది. అలాంటిది 2020–21 ఆర్థిక సంవత్సరం నుంచి సబ్సిడీని పూర్తిగా తగ్గించేయడంతో పాటు సిలిండర్ ధర క్రమంగా రూ.1200కు పెంచేసింది. సబ్సిడీ రూపంలో రూ.15 మాత్రమే జమ చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్ సర్కార్ అందించే సంక్షేమ పథకాలు ప్రజలకు ఆర్థిక దన్నుగా నిలిచాయి. తర్వాత 2024 ఎన్నికలకు ముందు కేంద్రం అదే గ్యాస్ ధరను రూ.900కు తగ్గించింది. అయినప్పటికీ చంద్రబాబు గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 ఉన్నప్పుడు హామీ ఇచ్చారు. ఆ రేటు తగ్గడంతో ఆనందంగా పథకాన్ని అమలు చేయాల్సిందిపోయి ఎగ్గొట్టడంపైనే ఫోకస్ పెట్టినట్టు కనిపిస్తోంది. కాగా, వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) ద్వారా రూ.2.69 లక్షల కోట్లు, ఇతర సంక్షేమ పథకాల (నాన్–డీబీటీ) రూపంలో రూ.1.84 లక్షల కోట్లు ప్రజల ఖాతాల్లో జమ చేసింది. వీటన్నింటి ఫలితంగానే కోవిడ్ వంటి విపత్కర పరిస్థితుల్లోనూ పేదలు, ముఖ్యంగా అక్కచెల్లెమ్మలు ఆర్థికంగా నిలదొక్కుకోగలిగారు. ఫలితంగా గ్రామీణ ఆంధ్రప్రదేశ్‌లో దశాబ్దాలుగా కనిపించని ఆర్థిక స్థిరత్వం (రూరల్ సస్టైనబులిటీ) నాలుగేళ్లలోనే సాధ్యపడింది. కానీ, అధికార దాహంతో కూటమి ప్రభుత్వం ఇచ్చిన మోస పూరిత హామీలతో పేదల ఆర్థిక సూచీ స్థిరత్వాన్ని కోల్పోనుంది.

మహిళలను డీఫాల్టర్లు చేసిన బాబు

2014లో పొదుపు సంఘాల మహిళలకు చెందిన రూ.14,204 కోట్ల రుణాలు మాఫీ చేస్తానని హామీ ఇచ్చిన చంద్రబాబు అధికారంలోకి వచ్చాక లేదు పొమ్మన్నారు. ఫలితంగా మహిళలు బ్యాంకులకు రుణం చెల్లించలేక వడ్డీలపై వడ్డీలు పెరిగిపోయాయి. ఆ రుణ భారం రూ.25,571 కోట్లకు చేరుకుంది. 18.36% సంఘాలు బ్యాంకుల వద్ద డిఫాల్టు అయ్యాయి. అలాంటి సమయంలో సీఎం జగన్ ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే వైఎస్సార్ ఆసరా పథకం కింద పొదుపు సంఘాల మహిళలకు వాళ్ల అప్పు మొత్తం చెల్లించారు. వైఎస్సార్ సున్నా వడ్డీ పథకం ద్వారా మహిళా సాధికారతకు పెద్దపీట వేశారు. దేశంలో మొత్తం పొదుపు సంఘాలకు ఇచ్చే రుణాల్లో 30% ఏపీలో పొదుపు సంఘాలకే పంపిణీ చేయించారు.

ఓటుకే భద్రత లేదు!



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల తంతు ప్రహసనంలా మారింది. ఈ జాబితాలో పేరు ఉండాలంటే ప్రతిసారి ఓటు హక్కు నమోదు చేసుకోవాలని చెబుతుండడం అందరికీ ఇబ్బంది అవుతోంది. వచ్చే ఏడాది మార్చి నెలలో ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు తాజాగా షెడ్యూల్ విడుదలైంది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడి వరకు బాగానే ఉన్నా, గతంలో ఓటుహక్కు వినియోగించుకున్న పట్టభద్రుల జాబితా లేదని, మళ్లీ కొత్తగా నమోదుకు చర్యలు చేపట్టింది.

ఎన్నికొచ్చిన ప్రతిసారీ తప్పని నమోదు

- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు నోటిఫికేషన్
- సెప్టెంబర్ 30 నుంచి కొత్త ఓటర్ల నమోదు
- శాశ్వత జాబితా రూపకల్పనకు డిమాండ్

కొరిటెపాడు(గుంటూరు): ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని అర్హులైన పట్టభద్రులంతా సెప్టెంబర్ 30వ తేదీ నుంచి ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో తమ ఓటు నమోదు చేసుకోవాల్సి ఉంది. ఈ ఎన్నికలు జరిగే ప్రతిసారీ ఇలా ఓటు హక్కు నమోదు చేసుకోవాలంటే ఎలా అంటూ ఓటర్లు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు లేకపోయినా.. పట్టభద్రులైతే చాలు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునే అవకాశం ఉంది. ఎమ్మెల్సీకి పోటీ చేసే అభ్యర్థికి తొలి, ద్వితీయ, తృతీయ ప్రాధాన్య ఓట్ల ద్వారా కనీసం 50 శాతంపై అనుకూలంగా పడితేనే విజయం వరిస్తుంది.

3 లక్షలు దాటే అవకాశం

ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల్లోని 2019 పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో 2,48,799 మంది ఓటర్లు ఉన్నారు. వారిలో కేవలం 1,14,325 (45.79 శాతం) మంది మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. మార్చి 2025లో జరిగే పట్టభద్రుల ఎన్నికలకు సుమారు 3 లక్షల మందికిపైగా నమోదు చేసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

నమోదు నిబంధనలు ఇవీ..

- ఈ ఎన్నికలు జరిగే నియోజకవర్గాల పరిధిలో ఏదైనా డిగ్రీ పూర్తి చేసినవారు మళ్లీ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి.
- ఫాం 18 వినియోగించుకుని దరఖాస్తు అందించాలి.
- సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 6వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో నమోదుకు అవకాశం ఉంది.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే.. అధికారులు నేరుగా ఇంటి చిరునామాకు వచ్చి ధ్రువపత్రాలను పరిశీలిస్తారు.
- ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే ఎలాంటి పరిశీలనా ఉండదు.
- ఫాం 18లో వివరాలను తొలుత పూరించాలి. ఆధార్ కార్డు, డిగ్రీ సర్టిఫికెట్ నకలు, నివాస ధ్రువపత్రం సెట్‌గా చేసి మండల తహసీల్దార్, గ్రామ సచివాలయం, మీ సేవా కేంద్రాల్లో అందించవచ్చు.

హక్కులను హరించినట్టే..

పట్టభద్రుల ఎన్నికలు జరుగుతున్న ప్రతిసారీ ఓటు నమోదు చేయించుకోమనడం సరికాదు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయకుండా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వడమంటే ప్రజల హక్కులను హరించినట్లే. గతంలో పట్టభద్రుల ఎన్నికల్లో ఓటు వేసిన వారిని కొత్తగా నమోదు నుంచి మినహాయించాలి.

– తూము వెంకటేశ్వరరెడ్డి, బీకాం, గుంటూరు

పునరాలోచన అవసరం

పట్టభద్రుల ఓటు నమోదును గ్రామ సచివాలయాల్లో చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలి. ఎన్నికలు జరిగిన ప్రతిసారీ ఓటు నమోదు పట్టభద్రులను అనుమానించడమేనని భావిస్తున్నాం. దీనిపై ఎన్నికల కమిషన్ పునరాలోచన చేయాలి.

– ఎం.నరేంద్రరెడ్డి, బీఏ, గుంటూరు

ఎన్ఆర్ఐకు వలపు వల..

పెళ్లి చేసుకోవాలంటూ యువకుడికి యువతి బెదిరింపులు

- ఇంట్లో బంధించి..హత్యాయత్నం

తగరపువలస: విశాఖలోని శీలానగర్‌కు చెందిన ఓ కుటుంబం కొంతకాలంగా అమెరికాలో ఉంటోంది. ఇన్‌స్టాగామ్ ద్వారా వారి కుమారుడితో మురళీనగర్ ఎన్జీవోస్ కాలనీకి చెందిన కొరుప్రోలు జాయ్ జెమీమా పరిచయం పెంచుకుంది. బాధిత యువకుడి ద్వారా శీలానగర్‌లోని వారి చిరునామా తెలుసుకుంది. అతని తల్లిదండ్రులు శీలానగర్‌లో ఉన్నప్పుడు వారి ఇంటికి వెళ్లి కొన్ని రోజుల పాటు మంచి అమ్మాయిగా నటించింది. మీ అబ్బాయి స్నేహితురాలినని..పెళ్లి చేసుకుంటానని అడగ్గా.. అతని తల్లిదండ్రులు నిరాకరించారు. ఆ తర్వాత అమెరికాలో తల్లిదండ్రుల వద్ద ఉంటున్న బాధిత యువకుడికి మాయమాటలు చెప్పి విశాఖకు రప్పించింది. ఎయిర్‌పోర్టు నుంచే యువకుడిని మురళీనగర్‌లోని తన ఇంటికి తీసుకువెళ్లి బంధించింది. మత్తు పదార్థాలు కలిపిన జ్యూస్‌లు, డ్రింక్‌లు ఇచ్చి పెర్ఫ్యూమ్ స్ప్రే చేస్తూ మైకంలో ఉన్నప్పుడు శారీరకంగా కలిసి ఉన్నట్లు ఫొటోలను తీయించింది. వాటితో ఆ యవకుడిని బ్లాక్‌మెయిల్ చేసింది. దీంతో యువకుడు తన తల్లిదండ్రులకు చెప్పి పెళ్లికి ఒప్పిస్తానన్నా వినిపించుకోకుండా జెమీమా.. తన సహచరులతో కలిసి తరచూ బెదిరించేది. ఇటీవల భీమిలిలోని ఒక హోటల్‌లో బలవంతంగా నిశ్చితార్థం చేసుకుని..యువకుడితో రూ.5 లక్షల వరకు ఖర్చు చేయించింది. యువకుని ఫోన్ బ్లాక్ చేసి, నిశ్చితార్థం, శారీరకంగా కలిసి ఉన్న ఫొటోలు చూపించి..మురళీనగర్‌లోని తన ఇంట్లో మళ్లీ నిర్బంధించింది. తనను పెళ్లి చేసుకోకపోతే ఈ ఫొటోలతో పోలీస్ కేసులు పెట్టించి.. అమెరికా వెళ్లకుండా చేస్తానని బెదిరిస్తూ అతని వద్ద ఉన్న డబ్బులు కాజేసింది. ఆమె ఇంటి నుంచి అతను ఒకసారి పారిపోయేందుకు ప్రయత్నించగా సహచరులతో కలిసి కత్తితో చంపడానికి ప్రయత్నించింది. ఆమె సహచారులు కూడా జెమీమాను పెళ్లి చేసుకోకపోతే అమెరికా వెళ్లకుండా శవమైపోతావు అంటూ బెదిరింపులకు దిగేవారు. ఎట్టకేలకు ఈ నెల 4న బాధిత యువకుడు ఆమె నుంచి తప్పించుకుని భీమిలి పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు మురళీనగర్‌లో జెమీమాను అదుపులోకి తీసుకున్నారు. శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. గతంలో కూడా జెమీమా, ఆమె స్నేహితులు ధనవంతుల అబ్బాయిలను ప్రేమపేరుతో ట్రాప్ చేసి భారీగా డబ్బులు వసూలు చేసినట్టు బాధిత యువకుడు పోలీసులకు తెలిపాడు.

ఆక్సిజన్ సిలిండర్‌తో.. నడి రోడ్డుపై..

- వైద్యం కోసం అర్థించిన బాధితురాలు
- పట్టించుకోని ప్రైవేటు ఆస్పత్రి సిబ్బంది



ఏలూరు ఎన్ఆర్‌పేటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ రోడ్డుపై బాధితురాలు నాగమణి

ఏలూరు టౌన్: ఏలూరు ఎన్ఆర్‌పేటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్ యాజమాన్యం తమ కర్కశత్వాన్ని ప్రదర్శించింది. కైకలూరు మండలం దేవి చింతపాడు గ్రామానికి చెందిన తానేటి నాగమణి 2 నెలల క్రితం ఏలూరు ఎన్ఆర్‌పేటలోని ఒక ప్రైవేటు హాస్పిటల్‌లో కడుపులో కణితి ఉందని శస్త్ర చికిత్స చేయించుకుంది. ఆపరేషన్ అనంతరం ఆమె ఇంటికి వెళ్ళగా కొద్ది రోజులకు తీవ్ర అనారోగ్యానికి గురైంది. కుటుంబ సభ్యులు ఆమెను వేరే హాస్పిటల్‌కు తీసుకువెళ్ళగా పరీక్షలు చేసిన వైద్యులు ఆమెకు క్యాన్సర్ ఉన్నట్లు తెలిపారని చెప్పారు. క్యాన్సర్ కణితిని శస్త్ర చికిత్స చేయటంతో ఇన్ఫెక్షన్ అయిందని, అది తీవ్ర అనారోగ్యానికి దారితీసిందని వైద్యులు చెప్పారని వివరించారు. ఈ నేపథ్యంలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలు నాగమణిని శనివారం సాయంత్రం.. ముందుగా ఆపరేషన్ చేసిన హాస్పిటల్‌కు తీసుకురాగా, తమకు సంబంధం లేదని, వైద్యం చేయబోమంటూ హాస్పిటల్ యాజమాన్యం నిర్లక్ష్యంగా చెప్పింది. రాత్రి 10.35 గంటల వరకూ ఆరున్నర గంటల పాటు రోడ్డుపైనే ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు.

అప్పులు తీర్చేందుకు కన్నబిడ్డ విక్రయం!

అడ్డుకున్న అధికారులు

నూజివీడు: తనకున్న అప్పులు తీర్చేందుకు కన్నబిడ్డను రూ.2 లక్షలకు విక్రయించేందుకు ఓ తల్లి ప్రయత్నించింది. ఏలూరు జిల్లా నూజివీడులోని ఆర్ఆర్ పేటకు చెందిన గృహిణి తన 11 నెలల మగబిడ్డను విక్రయిస్తోందని శుక్రవారం 112కి సమాచారం అందింది. పట్టణ సీఐ సత్య శ్రీనివాస్, ఐసీడీఎస్ సీడీపీఓ ఎస్‌వై నూరాని వెంటనే వెళ్లి అడ్డుకున్నారు. గృహిణికి ముగ్గురు పిల్లలు కాగా వారిలో ఇద్దరు మగ పిల్లలు, ఒక ఆడపిల్ల ఉన్నారు. ఆమె కులాంతర ప్రేమ వివాహం చేసుకోగా 6 నెలలుగా భర్త ఇంటికి రావడం లేదు. దీంతో అప్పులు ఎక్కువగా ఉండడంతో 11 నెలల మగబిడ్డను విక్రయిస్తానని తనకు పరిచయమున్న మహిళా లెక్చరర్‌కు తెలిపింది. ఈ లెక్చరర్ తన మిత్రురాలికి ఈ విషయం తెలిపింది. వారు బిడ్డను ఇచ్చినందుకుగానూ రూ.2 లక్షలు ఇస్తామని మాట్లాడుకుని, రూ.1.40 లక్షలు చెల్లించి, మిగిలిన రూ.60 వేలు తరువాత బ్యాంకు ఖాతాలో వేస్తామని ఒప్పందం చేసుకున్నారు. డబ్బు తీసుకున్న తల్లి డ్వాక్రా గ్రూపునకు బాకీ ఉన్న రూ.15 వేలను కట్టేసింది. ఒక్కసారే ఇన్ని డబ్బులు ఎలా కట్టిందని గ్రూపు సభ్యులు ఆరా తీయగా.. ఇంటి వద్ద మూడో బిడ్డ కనిపించకపోవడంతో వారికి అనుమానమొచ్చి 112కు కాల్ చేసి చెప్పగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

బాధ్యతలు స్వీకరించిన నామినేటెడ్ ఛైర్మన్లు

- ఆర్టీసీకి కొనకళ్ల, ఏపీఐఐసీకి మంతెన, ఏపీ మారిటైం బోర్డుకు దామచర్ల..
- ఏపీ విత్తనాభివృద్ధి సంస్థకు మన్నే, ఏపీటీడీసీకి బాలాజీ..

సాక్షి, అమరావతి/భవానీపురం (విజయవాడపశ్చిమ): ఆర్టీసీ చైర్మన్‌గా కొనకళ్ల నారాయణ, ఏపీఐఐసీ చైర్మన్‌గా మంతెన రామరాజు, ఏపీ మారిటైం బోర్డ్ చైర్మన్‌గా దామచర్ల సత్యనారాయణ (సత్య), ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా మన్నే సుబ్బారెడ్డి, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) చైర్మన్‌గా డాక్టర్ నూకసాని బాలాజీ శనివారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రబాబు, లోకేశ్, పవన్ కళ్యాణ్‌కు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మంగళగిరి, విజయవాడలోని ఆయా కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ల, మంతెన, దామచర్ల, మన్నేను పలువురు మంత్రులు, తెలుగుదేశం నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగ సంఘాల నేతలు అభినందించారు. కొనకళ్ల మాట్లాడుతూ.. ఎంత నష్టం వచ్చినా సరే ఆర్టీసీ చార్జీలు పెంచేదే లేదని స్పష్టం చేశారు. త్వరలోనే కొత్త బస్సులను కొనుగోలు చేస్తామన్నారు. విద్యుత్ బస్సుల కొనుగోలుకు ప్రాధాన్యమిస్తామని చెబుతూ.. ఈవీ చార్జింగ్ స్టేషన్లు కూడా ఏర్పాటు చేస్తామన్నారు. మంతెన రామరాజు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్మన్‌గా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రపంచ దేశాల్లో ఉన్న పారిశ్రామికవేత్తలతో చర్చించి మన రాష్ట్రంలో పరిశ్రమలను ఏర్పాటు చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ప్రభుత్వంతో చర్చించి ప్రతి నియోజకవర్గంలో ఏపీఐఐసీ ద్వారా చిన్న వ్యాపారాలకు స్థలాలు కేటాయిస్తామన్నారు. ఏపీ మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల మాట్లాడుతూ రామాయపట్నం, బందర్ పోర్టులను వచ్చే ఐదేళ్లలో పూర్తి చేస్తామన్నారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి బోర్డు కృషి చేస్తుందని తెలిపారు. ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ మన్నే సుబ్బారెడ్డి అధికారులతో భేటీ అయి రానున్న రబీ సీజన్ కోసం విత్తన సరఫరాపై చేస్తున్న ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. కాగా ఆయనతో పాటు సీడ్స్ బోర్డు డైరెక్టర్లుగా మాజీ ఎమ్మెల్యే చిల్లా జగదీశ్వరి, కమతం కాటమయ్య బాధ్యతలు చేపట్టారు. ఏపీటీడీసీ చైర్మన్ బాలాజీ మాట్లాడుతూ పర్యాటక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఏపీ సీడ్స్ ఇన్‌చార్జి ఎండీగా ఢిల్లీరావు

ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ ఎండీగా సేవలందించిన శివప్రసాద్ గ్రామ వార్డు సచివాలయాల శాఖ ఎండీగా బదిలీ అయ్యారు. ఇన్‌చార్జి ఎండీగా వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీరావు బాధ్యతలు చేపట్టారు.

క్లుప్తంగా...

ఉత్సాహంగా 'స్పేస్ వాక్'



సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) దేశవ్యాప్తంగా నిర్వహిస్తోన్న ప్రపంచ అంతరిక్ష వారోత్సవాల్లో భాగంగా తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్ ధవన్ స్పేస్‌సెంటర్ (షార్) ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేట పట్టణంలో స్పేస్ వాక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి హోలీక్రాస్ సెంటర్ మీదుగా డీవోఎస్ కాలనీ వరకు నిర్వహించిన స్పేస్ వాక్ కార్యక్రమాన్ని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ప్రారంభించారు.

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా రాచమల్లు

సాక్షి, అమరావతి: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వైఎస్సార్ జిల్లా, ప్రొద్దుటూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ మేరకు శనివారం పార్టీ కేంద్ర కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది.

విజయవాడలో 'మట్కా' టీజర్ విడుదల

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్): సినీ నటుడు వరుణ్‌తేజ్ నటించిన 'మట్కా' చిత్రం టీజర్‌ను శనివారం విజయవాడలోని రాజ్ యువరాజ్ థియేటర్‌లో చిత్ర బృందం విడుదల చేసింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ.. వచ్చే నెల 14న విడుదల కానున్న మట్కా చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుందన్నారు. 1960లో జరిగిన ఒక యదార్థఘటన ఆధారంగా ఈ చిత్రాన్ని నిర్మించినట్లు తెలిపారు. 'పలాస' చిత్ర డైరెక్టర్ కరుణకుమార్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారని చెప్పారు. 'తంగలాన్'కు కెమెరామెన్‌గా పనిచేసిన కిశోర్ కుమార్.. ఈ సినిమాలో కూడా అద్భుతమైన విజువల్స్ తీశారన్నారు.

నెలలో పెళ్లి.. ఇంతలోనే పిడుగుపాటుకు బలి

వెలుగోడు: నంద్యాల జిల్లా వెలుగోడు మండల పరిధిలోని రేగడ గూడూరు సమీపంలో పిడుగు పడి ఓ యువకుడు మరణించాడు. రెవెన్యూ అధికారులు తెలిపిన వివరాల మేరకు..జూపాడుబంగ్లా మండలం తరిగోపులకి చెందిన శివ గంగాధర్(25) బాల్యంలోనే తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ స్వగ్రామమైన రేగడ గూడూరులో ఉంటున్నాడు. రేగడ గూడూరు–అలగనూరు గ్రామాల మధ్య తెలుగు గంగ వంతెనపై మొక్కజొన్న ధాన్యాన్ని ఆరబెట్టుకొని అక్కడే నిద్రించారు. శనివారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో కూడిన వర్షంతో పాటు సమీపంలో భారీ పిడుగు పడింది. ఈ శబ్దానికి శివగంగాధర్ స్పృహ కోల్పోయాడు. పక్కనే ఉన్న రైతు గమనించి చికిత్స నిమిత్తం వెలుగోడుకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. శివగంగాధర్‌కు ఇటీవలే వివాహం నిశ్చయమైందని బంధువులు తెలిపారు.



ఉత్తమ ప్లేయర్ ఆర్యాణికి మంత్రి అభినందన

సాక్షి, అమరావతి: వరల్డ్ స్కేట్ గేమ్స్‌లో కాంస్య పతకం సాధించిన ఆర్యాణిని రవాణా, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం అభినందించారు. ఇటీవల ఇటలీలో జరిగిన రోలర్ డెర్బీ విభాగంలో భారత్ తరఫున ఆర్యాణి ప్రాతినిధ్యం వహించారు. ఆస్ట్రేలియా, అమెరికాతో జరిగిన మ్యాచ్‌లో ఉత్తమ ప్లేయర్‌గా అవార్డును అందుకున్నారు. తండ్రి శివ పరమేశ్వరరావు వద్ద ఆర్యాణి కోచింగ్ తీసుకుంటున్నారు.

'30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలి'

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నెల 10న మంత్రి మండలి సమావేశంలో 12వ పీఆర్సీని ప్రకటించాలని ప్రగతిశీల రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు జమాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గురువారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కమిటీ ప్రకటన ఆలస్యమైనందున దసరా కానుకగా 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పెన్షనర్లకు రావాల్సిన రూ.20 వేల కోట్ల బకాయిలైన డీఏ, ప్రావిడెంట్ ఫండ్, ఏపీజీఎల్ఐ, సరెండర్ లీవ్ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఆధ్యాత్మిక సమాచారం

శ్రీవారి దర్శనానికి 18 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. క్యూలైన్ ఏటీజీహెచ్ వద్దకు చేరింది. శుక్రవారం అర్ధరాత్రి వరకు 54,866 మంది స్వామివారిని దర్శించుకోగా.. 28,657 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.6 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 18 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ దర్శనం టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది. సర్వదర్శనం టోకెన్లు కలిగిన భక్తులు నిర్దేశించిన సమయానికి క్యూలైన్లో వెళ్లాలని టీటీడీ విజ్ఞప్తి చేసింది. కేటాయించిన సమయానికంటే ముందు వెళ్లిన భక్తులను క్యూలో అనుమతించరని స్పష్టం చేసింది.

క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో అన్నపూర్ణాదేవి అలంకారం



పాలకొల్లు సెంట్రల్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులోని శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని శనివారం అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి వచ్చి అన్నపూర్ణాదేవిని దర్శించుకొని భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు.

గరుడ వాహనంపై లక్ష్మీ నరసింహుడు



రాపూరు: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పెంచలకోనలోని పెనుశిల లక్ష్మీనరసింహస్వామి బంగారు గరుడ వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. స్వాతి నక్షత్రం శ్రీవారి జన్మనక్షత్రం కావడంతో శనివారం ఉదయం స్వామివారి మూల మూర్తికి విశేష అభిషేకాలు, అలంకరణలు చేపట్టారు. చందనాలంకరణలో స్వామివారిని కొలువుదీర్చి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.

విద్యా సమాచారం

రేపు ఎంబీఏ స్పాన్సర్ సీట్ల భర్తీ

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీలో ఈనెల 7వ తేదీన ఎంబీఏ కోర్సులో స్పాన్సర్డ్ సీట్ల భర్తీని చేపట్టనున్నట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సువర్ణలతాదేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థినులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో అడ్మిషన్ కార్యాలయానికి సోమవారం ఉదయం 10 గంటలకు చేరుకోవలని కోరారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఉర్రూతలూగించిన మోహన్ మంత్ర!

చంద్రగిరి: రెండు రోజులుగా తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని శ్రీవిద్యానికేతన్ విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న మోహన మంత్ర–2024 కార్యక్రమం విద్యార్థులను ఉర్రూతలూగిస్తోంది. శనివారం నిర్వహించిన పలు సాంకేతిక యాప్‌లకు సంబంధించి విద్యార్థులు నిర్వహించిన వర్క్‌షాపులు వారి మేథోశక్తికి ఎంతగానో దోహదపడుతాయని అధ్యాపకులు తెలిపారు. మోహన మంత్ర కార్యక్రమంలో భాగంగా శనివారం సాయంత్రం హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ గాయకులు రేవంత్, బిందు ఆధ్వర్యంలో నిర్వహించిన లైవ్ మ్యూజిక్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లైవ్ మ్యూజిక్ షో మురిపించింది.

8న జాబ్ మేళా

నరసరావుపేట ఈస్ట్: జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్, సీడాప్ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 8న కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని స్కిల్‌హబ్ నాక్ ట్రైనింగ్ సెంటర్‌లో జాబ్ మేళా నిర్వహించనున్నారు. ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుంచి పీజీ, డిప్లమో, బీటెక్, ఫార్మసీ విద్యార్హత గల 18 నుంచి 40 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువత నేరుగా ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని అధికారులు చెప్పారు. వివరాలకు ఎం.వీరాంజనేయులు 9160200652, ఎ.రమ్య 7702921219 లను సంప్రదించాలని అధికారులు సూచించారు.



• రామ్‌చరణ్, అంజలి...

పండక్కి కొత్త పాట

రామ్‌చరణ్ ద్విపాత్రాభినయం చేసిన పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ ‘గేమ్ చేంజర్’. శంకర్ దర్శకత్వంలో ‘దిల్’ రాజు, శిరీష్ నిర్మించిన ఈ చిత్రాన్ని ఈ డిసెంబరులో క్రిస్మస్ సందర్భంగా రిలీజ్ చేసేందుకు చిత్రయూనిట్ సన్నాహాలు చేస్తోంది. ఈ దిశగా ప్రమోషన్స్ షురూ చేసింది. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన ‘జరగండి.. జరగండి..’, ‘రా మచ్చా మచ్చా..’ పాటలు శ్రోతలను ఆకట్టుకున్నాయి. మరో పాటను ఈ నెలలోనే రిలీజ్ చేసేందుకు యూనిట్ రెడీ అవుతోందని సమాచారం. ఈ చిత్రంలోని ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్స్‌లో రామ్‌చరణ్, అంజలి భార్యాభర్తలుగా కనిపిస్తారు. వీరి కాంబినేషన్‌లోని ఫ్యామిలీ సాంగ్ లిరికల్ వీడియోను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నారట. మరోవైపు ఫ్లాష్‌బ్యాక్ సాంగ్ అంటే స్టోరీ ఏమైనా రివీల్ అవుతుందేమోనని... అందుకు బదులుగా రామ్‌చరణ్ – కియారా కాంబినేషన్‌లోని బీచ్ సాంగ్‌ను రిలీజ్ చేస్తే ఎలా ఉంటుంది అనే ఆలోచన కూడా చేస్తోందట యూనిట్. మరి... ఏ పాటను రిలీజ్ చేస్తారనేది దసరా పండక్కి క్లారిటీ వచ్చేస్తుంది. రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా నటిస్తున్న ఈ సినిమాలో ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, జయరాం, ప్రియదర్శి, అంజలి, నవీన్ చంద్ర, సునీల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాకు సంగీతం: తమన్.



• రజనీకాంత్

పండగ తర్వాత సెట్‌లోకి...

పండగ తర్వాత మళ్లీ ‘కూలీ’ పనులు ప్రారంభించనున్నారు రజనీకాంత్. ఇటీవల అనారోగ్య సమస్యల కారణంగా రజనీకాంత్ ఆస్పత్రిలో జాయిన్ అయిన విషయం, చికిత్స పూర్తయ్యాక డిశ్చార్జ్ అయిన విషయం తెలిసిందే. డాక్టర్లు ఓ 15 రోజులు విశ్రాంతిని సూచించారు. కాగా మరో పది రోజుల్లో రజనీకాంత్ షూటింగ్‌లో పాల్గొంటారట. ఈ నెల 15న ‘కూలీ’ సినిమా సెట్స్‌లో జాయిన్ అవ్వనున్నారు. రజనీకాంత్ పాల్గొనగా కొన్ని కీలక సన్నివేశాల చిత్రీకరణను ప్లాన్ చేశారు ఈ చిత్రదర్శకుడు లోకేశ్ కనగరాజ్. ఇక ఈ చిత్రంలో నాగార్జున, శ్రుతీహాసన్, సత్యరాజ్, ఉపేంద్ర ఇతర లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. సన్ పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది రిలీజ్ కానుంది.

రజనీ సార్ ముందే చెప్పారు

- లోకేశ్ కనగరాజ్

‘కూలీ’ సినిమా సెట్స్‌లో రజనీకాంత్ ఇబ్బంది పడ్డారన్న వార్తల్లో నిజం లేదన్నారు లోకేశ్ కనగరాజ్. ఈ సినిమా చిత్రీకరణలో రజనీకాంత్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారని, ఈ కారణంగానే ఆయన ఆస్పత్రిలో చేరాల్సి వచ్చిందన్న పుకార్లు కోలీవుడ్‌లో వినిపించాయి. ఈ విషయంపై లోకేశ్ స్పందించారు. ‘‘దాదాపు నలభై రోజుల క్రితమే తాను త్వరలో ఓ మెడికల్ ట్రీట్‌మెంట్ చేయించుకోవాల్సి ఉంటుందని రజనీకాంత్‌గారు తెలిపారు. సెప్టెంబరు చివర్లో ఆయన పాల్గొనగా కొన్ని కీలక సన్నివేశాలను చిత్రీకరించాం. ఆ తర్వాత వైజాగ్ షెడ్యూల్ ప్రారంభించాం. ఈ షెడ్యూల్‌లో రజనీకాంత్‌గారు లేరు. ఇప్పుడు వైజాగ్ షెడ్యూల్ పూర్తయింది. కొన్ని రోజులు బ్రేక్ తీసుకుంటాం. మరోవైపు రజనీకాంత్‌గారు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ తీసుకున్నారు. ఆయన ఆరోగ్యం గురించి నేను తెలుసుకుంటూనే ఉన్నాను. ఈ నెల 15 నుంచి ఆయన ‘కూలీ’ సెట్స్‌కి వస్తారు. ఒకవేళ రజనీకాంత్‌గారు సెట్స్‌లో ఇబ్బంది పడితే వెంటనే షూటింగ్ నిలిపి వేస్తాం. ఎందుకంటే.. ‘కూలీ’ సినిమా కన్నా ఆయన ఆరోగ్యమే మాకు ముఖ్యం’’ అని తెలిపారు లోకేశ్ కనగరాజ్.



• లోకేశ్ కనగరాజ్


సుందర్ డైరెక్షన్‌లో...

రవితేజ హీరోగా తమిళ నటుడు–దర్శకుడు సుందర్. సి ఓ సినిమాను తెరకెక్కించనున్నారనే టాక్ కోలీవుడ్‌లో వినిపిస్తోంది. రవితేజ కోసం సుందర్. సి ఓ కథ తయారు చేశారని, అన్నీ కుదిరితే వీరి కాంబినేషన్‌లో సినిమా ఉంటుందని కోలీవుడ్ భోగట్టా. ప్రస్తుతం తన 75వ సినిమాను భాను భోగవరపు దర్శకత్వంలో చేస్తున్నారు రవితేజ. మరోవైపు నయనతార లీడ్ రోల్‌లో నటించనున్న ‘ముక్కుత్తి అమ్మన్ 2’ చిత్రాన్ని సుందర్. సి తెరకెక్కించనున్నారు. సో... ఇటు రవితేజ అటు సుందర్. సి వారి ప్రస్తుత చిత్రాలను పూర్తి చేసిన తర్వాతే వీరిద్దరి కాంబినేషన్‌లోని సినిమాపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.



• రవితేజ

ఇది నాన్న కోసం... తప్పదు!



• సాయి చంద్, సుధీర్‌బాబు

‘‘ఒకప్పుడు ఈ డబ్బు అవసరమైంది. నా కొడుకును నాకు దూరం చేసింది. దాని విలువ పాతిక సంవత్సరాలు’’ అంటూ మొదలవుతుంది ‘మా నాన్న సూపర్ హీరో’ సినిమా ట్రైలర్. సుధీర్‌బాబు హీరోగా, సాయి చంద్, సాయాజీ షిండే ఇతర లీడ్ రోల్స్‌లో నటించిన చిత్రం ‘మా నాన్న సూపర్ హీరో’. ఈ చిత్రంలో ఆర్ణ హీరోయిన్‌గా నటించారు. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వంలో వీ సెల్యూలాయిడ్స్, సీఏమ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకాలపై సునీల్ బలుసు నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 11న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఈ సినిమా ట్రైలర్‌ను హీరో మహేశ్‌బాబు ‘ఎక్స్’లో షేర్ చేశారు. ‘కళ్ల జోడు పెట్టుకుంటే ప్రపంచం మారిపోదు... ప్రేమతో చేసినంత మాత్రాన తప్పు తప్పు కాకుండా పోదు..., నా కోసం చేస్తే తప్పు... ఇది నాన్న కోసం... తప్పదు!’ అనే డైలాగ్స్ ట్రైలర్‌లో ఉన్నాయి. ‘‘పేదరికంతో ఇబ్బంది పడుతున్న సాయిచంద్ డబ్బు కోసం కొడుకుని తాకట్టు పెడతాడు. ఆ చిన్నారిని (సుధీర్‌బాబు) దత్తత తీసుకుని సాయాజీ షిండే పెంచుతాడు. కొంతకాలం గడిచిన తర్వాత సాయి చంద్ తిరిగి తన కొడుకు జీవితంలోకి వస్తాడు. ఆ తర్వాత ఏం జరిగింది? తన తండ్రి కోసం సుధీర్‌బాబు తీసుకునే సాహసోపేతమైన నిర్ణయం ఏమిటి? అనే అంశాల సమాహారంతో ఈ సినిమా ఉంటుంది. మంచి యాక్షన్, ఎమోషన్, డ్రామా ఉన్నాయి’’ అని చిత్రయూనిట్ పేర్కొంది.



• అనన్యా పాండే

వారానికోసారి నాకు దిష్టి తీస్తారు

బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్యా పాండేకి బోలెడంత మంది అభిమానులు ఉన్నారు. ప్రముఖ నటుడు చంకీ పాండే కూతురు అనన్య అనే సంగతి తెలిసిందే. అందం, అభినయం పరంగా అనన్యకు ప్రేక్షకులు మంచి మార్కులే వేశారు. ఇంత సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళుతుండటంతో అనన్య తల్లి భావన కూతురుకి ప్రతి వారం దిష్టి తీస్తుంటారట. ఆ మాటకొస్తే... చిన్నప్పట్నుంచి వారానికోసారి దిష్టి తీయడం ఆమె అలవాటు అట. ఈ విషయం గురించి ఓ ఇంటర్వ్యూలో అనన్యా పాండే మాట్లాడుతూ – ‘‘ప్రతి శనివారం మా అమ్మ నాకు దిష్టి తీస్తారు. ఎండుమిరపకాయలు, ఉప్పుతో దిష్టి తీయడం ఆమె అలవాటు. రెంటినీ నా చుట్టూ తిప్పి, తర్వాత మంటలో వేస్తారు. మిరపకాయల నుంచి ఎంత ఘాటు వస్తే అంత దిష్టి ఉన్నట్లు లెక్క. ఇది మాత్రమే కాదు... నేను ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడల్లా నా చెవి వెనకాల మా అమ్మగారు రెండు నల్లటి చుక్కలు పెడతారు. చాలామంది నేను సరిగ్గా స్నానం చేయలేదనో లేక ఏదైనా మరక ఏమో అనుకుంటారు. దిష్టి తగలకుండా మా అమ్మ నాకు పెట్టే నల్ల చుక్కలు అవి’’ అని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే... ‘స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2’ (2019)తో వెండితెరకు పరిచయమైన అనన్యా పాండే తొలి చిత్రంతోనే తనలో మంచి నటి ఉన్న విషయాన్ని నిరూపించుకున్నారు. ఆ తర్వాత నుంచి వరుసగా సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు. శుక్రవారం విడుదలైన హిందీ చిత్రం ‘సీటీఆర్ఎల్’లోని నళిని పాత్రలో అనన్యా పాండే కనబర్చిన అభినయం ఆమెకు ప్రశంసలు తెచ్చిపెడుతోంది. విక్రమాదిత్య మొత్వానీ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సూపర్ హిట్ టాక్ తెచ్చుకుంది. ఇక పూరి జగన్నాథ్ దర్శకత్వంలో విజయ్ దేవరకొండ హీరోగా రూపొందిన ‘లైగర్’ చిత్రం ద్వారా అనన్యా పాండే తెలుగుకి పరిచయమైన సంగతి తెలిసిందే.



• కిరణ్ అబ్బవరం

మాస్ జాతర

జాతరలో ఫుల్ మాస్ డ్యాన్స్ చేస్తున్నారు కిరణ్ అబ్బవరం. ఆయన హీరోగా దర్శక ద్వయం సుజీత్, సందీప్ తెరకెక్కించిన చిత్రం ‘క’. ఈ చిత్రంలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటించారు. చింతా వరలక్ష్మి సమర్పణలో చింతా గోపాలకృష్ణా రెడ్డి నిర్మించిన ఈ సినిమా తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో త్వరలో విడుదల కానుంది. సామ్ సీఎస్ సంగీతం అందించిన ఈ చిత్రంలోని ‘మాస్ జాతర ..’ అంటూ సాగే పాట ప్రోమోను రిలీజ్ చేశారు. ‘‘భారీ పీరియాడిక్ థ్రిల్లర్ సినిమా ‘క’. మాస్ జాతర పాటలో కిరణ్ అబ్బవరం ఎనర్జిటిక్ మాస్ స్టెప్స్, భారీ మేకింగ్ ఆకట్టుకుంటున్నాయి. పూర్తి పాటను సోమవారం సాయంత్రం విడుదల చేస్తాం. ‘క’ని తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి, మలయాళంలో హీరో దుల్కర్ సల్మాన్ రిలీజ్ చేయబోతున్నారు’’ అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ చిత్రానికి కెమెరా: విశ్వాస్ డానియేల్, సతీష్ రెడ్డి మాసం, సీఈఓ: రహస్య గోరక్ (కేఏ ప్రొడక్షన్స్), ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: చవాన్, క్రియేటివ్ ప్రొడ్యూసర్: రితికేష్ గోరక్, లైన్ ప్రొడ్యూసర్: కేఎల్ మదన్, కో ప్రొడ్యూసర్స్: చింతా వినీషా రెడ్డి, చింతా రాజశేఖర్ రెడ్డి.



ఫోమ్‌తో ఆటను ఫామ్‌లోకి తీసుకువచ్చిన బిగ్ బాస్

ఈ వారం హౌస్‌లోని కంటెస్టెంట్ల మనసులో ఉన్న ముసుగులను తొలగించడానికి ఫోమ్‌ని నామినేషన్స్ పర్వంలో వాడాడు బిగ్ బాస్. ఏ నురగైనా కరిగితే అసలు పదార్థం బయట పడుతుందన్నట్టు ఈ ఫోమ్ ఉపయోగించిన తరువాత కంటెస్టెంట్ల అసలు రంగులు చాలానే బయటపడ్డాయని చెప్పొచ్చు. ఆ రంగులు బయటకు రాగానే ఆట మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. యథావిధిగా నామినేషన్స్‌లో వాడి వేడి రచ్చతో పాటు ఈ వారం క్లాన్ల మధ్య పోటీగా నిర్వహించిన వినూత్న బెలూన్ కాంటెస్ట్ ప్రేక్షకులను అలరించిందనే చెప్పాలి. ఒక్క నామినేషన్స్‌లో తప్ప మిగతా రోజులంతా కంటెస్టెంట్లు ఆనందంగా కనిపించారు. కానీ వారి ఆనందాన్ని ఎక్కువ సేపు బిగ్ బాస్ తట్టుకోలేకపోయాడు. అంతే బెలూన్ కాంటెస్ట్ ముందే వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ అని బాంబు పేల్చాడు. దాంతో ఇంకేముంది... ఓ పక్క తమను తాము కాపాడుకుంటూ వైల్డ్ కార్డ్స్‌ని హౌస్‌లోకి రానివ్వకుండా బిగ్ బాస్ పెట్టే ఆటలన్నీ ప్రాణం పెట్టి ఆడుతున్నారు ప్రస్తుత కంటెస్టెంట్స్. ఇక ఇదంతా ఒక ఎత్తయితే ఈ వారం ఊహించని ఎలిమినేషన్ సోనియా. కాకపోతే ఈ సోనియాని ప్రేక్షకులు ఎలిమినేట్ చేయలేదు... హౌస్‌లోని కంటెస్టెంట్స్ చేయడం విశేషం. ముఖ్యంగా కంటెస్టెంట్స్‌లోని మిగతా లేడీ పార్టిసిపెంట్స్ సోనియాని వద్దనుకోవడం విడ్డూరం. ఎలిమినేట్ అయిన తరువాత ఈ విషయాన్ని నాగార్జునతో సోనియా బాహాటంగానే అందరి ముందు చెప్పింది. కండబలం ఉన్నవారికి గుండెబలం తక్కువ ఉంటుందన్న విషయాన్ని నిరూపించాడు నిఖిల్. సోనియా ఎలిమినేట్ అవ్వగానే ఒక్కసారిగా భోరుమన్నాడు హౌస్‌లోనే బలవంతుడైన నిఖిల్. పృథ్వీ కూడా నిఖిల్‌తో జత కలిశాడు. ఆఖరికి ఇద్దరికిద్దరూ ఓ అమ్మాయి కోసం ఏడవడం ప్రేక్షకులకు కాస్త నవ్వు తెప్పించి ఉండవచ్చు. ఈ వారం చివర్లో కూడా నాగార్జున ప్రేక్షకులకు ఓ ఝలక్ ఇచ్చి ముగించారు. వారం మధ్యలో ఒక ఎలిమినేషన్ ఉంటుంది అని ప్రకటించారు. హౌస్‌లో ఉన్నవాళ్ల దగ్గర నుండి ఎక్కువ మసాలా రావట్లేదని అనుకున్నాడో ఏమో వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ పేరిట ఇంకొంతమందిని హౌస్‌లోకి పంపడానికి రెడీ అయ్యాడు బిగ్ బాస్. ఏదేమైనప్పటికీ అటు బిగ్ బాస్ ఇటు తెలుగు ప్రేక్షకులు ఒకింత సమానంగా ఆలోచిస్తారనుకోవచ్చేమో ఆలోచించండి...

– ఇంటూరు హరికృష్ణ



• కత్రినా కైఫ్

చేతికి ప్యాచ్ ఏంటి?



బాలీవుడ్ బ్యూటీ కత్రినా కైఫ్‌కి ఏమైంది? ఆమె చేతికి ఉన్న నల్లటి ప్యాచ్ ఏంటి? అనేదానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. చీరకట్టులో ఇటీవల ఎయిర్‌పోర్టులో కనిపించిన కత్రినాని తమ కెమెరాల్లో బంధించేందుకు ఫొటోగ్రాఫర్లు పోటీపడ్డారు. వారి ఉత్సాహం చూసిన ఆమె కూడా ఫొటోలకు తనదైన శైలిలో పోజులిచ్చారు. ఈ క్రమంలోనే ఆమె కుడి చేతికి ఉన్న నల్లటి ప్యాచ్ అందరి దృష్టినీ ఆకర్షించింది. దానికి సంబంధించిన వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. ఆమె చేతికున్న ప్యాచ్‌పై కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కత్రినా ఆరోగ్యానికి ఏమైంది? ఏదైనా అనారోగ్య సమస్య వచ్చిందా? అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే రక్తంలో చక్కెర స్థాయిలను పర్యవేక్షించడానికి ఉపయోగించే డయాబెటిస్ ప్యాచ్ అయి ఉంటుందని తెలుస్తోంది. నిరంతర గ్లూకోజ్ మానిటర్లు అని కూడా పిలిచే ఇలాంటి ప్యాచ్‌లను మధుమేహం (షుగర్) ఉండే వ్యక్తులు పెట్టుకుంటారట. ఇది పెట్టడం వల్ల చేతి వేలును సూదితో గుచ్చి రక్త పరీక్ష చేసుకునే అవసరం ఉండదనీ, రోజంతా గ్లూకోజ్ స్థాయిలను ట్రాక్ చేయడంలో ఈ ప్యాచ్ ఉపయోగపడుతుందని సమాచారం. ఇక ఆ బ్లాక్ ప్యాచ్ ఆల్ట్రాహ్యూమన్ వంటి ఫిట్‌నెస్ ట్రాకర్ కావచ్చు.. ఇది బ్లడ్ షుగర్, హార్ట్ బీట్ రేటు, నిద్ర విధానాలను కూడా పర్యవేక్షిస్తుందంటూ మరికొందరు కామెంట్లు చేస్తున్నారు. మరి.. కత్రినా చేతికి ఉన్న ఆ నల్లటి ప్యాచ్ ఎందుకు? అనేది ఆమె చెబితేనే తెలుస్తుంది.

మూడో భాగంలో మూడు పాత్రలు

బాలీవుడ్ హిట్ ఫ్రాంచైజీలో ఒకటైన ‘తను వెడ్స్ మను’ నుంచి మూడో భాగం రానుంది. ‘తను వెడ్స్ మను (2011), తను వెడ్స్ మను రిటర్న్స్ (2015)’లో లీడ్ రోల్స్‌లో నటించిన కంగనా రనౌత్, మాధవన్ థర్డ్ పార్టులో కూడా నటించనున్నారు. అలాగే తొలి రెండు భాగాలకు దర్శకత్వం వహించిన ఆనంద్ ఎల్. రాయ్ దర్శకత్వంలోనే ‘తను వెడ్స్ మను 3’ రూపొందనుందని బీ టౌన్ టాక్. ఈ మూడో భాగానికి హిమాన్షు శర్మ స్క్రిప్ట్ వర్క్ ఆరంభించారని, ఈ ఏడాది చివరికల్లా పూర్తి కథను రెడీ చేస్తారని, వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ సినిమా సెట్స్‌కు వెళ్తుందని భోగట్టా. అంతేకాదు... ఈ సినిమాలో కంగనా రనౌత్ మూడు పాత్రల్లో కనిపిస్తారని, మాధవన్ మాత్రం ఒకే పాత్రలో కనిపిస్తారని బాలీవుడ్ టాక్. మరి... ‘తను వెడ్స్ మను’ మూడో భాగంలో మూడు పాత్రల్లో నటన పరంగా కంగనా ఏ రేంజ్‌లో రెచ్చిపోతారో చూడాలి.



• కంగనా రనౌత్

కార్పొరేట్ ట్రావెల్ 20.8 బిలియన్ డాలర్లు

- 2029-30 నాటికి ఈ మొత్తానికి
- డెలాయిట్ తాజా నివేదిక వెల్లడి

ముంబై: కార్పొరేట్ ట్రావెల్ రంగం భారత్‌లో 2029-30 నాటికి ఏటా 10.1 శాతం వార్షిక వృద్ధితో 20.8 బిలియన్ డాలర్లకు చేరుతుందని డెలాయిట్ నివేదిక వెల్లడించింది. సాంకేతికత తోడుగా వ్యక్తిగతీకరించిన, స్థిర పరిష్కారాలు పరిశ్రమను నడిపిస్తాయని వివరించింది. ప్రస్తుతం ఈ రంగం 10.6 బిలియన్ డాలర్లుగా ఉంది. 45 మంది ట్రావెల్ మేనేజర్లు, వివిధ రంగాలకు చెందిన 160కిపైగా కార్పొరేట్ ట్రావెలర్స్ నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా నివేదిక రూపొందింది. నివేదిక ప్రకారం.. మహమ్మారి తర్వాత వ్యాపారాలు హైబ్రిడ్ వర్క్ మోడళ్లతో తమ ప్రయాణ వ్యూహాలను పునఃపరిశీలిస్తున్నందున.. భారత కార్పొరేట్ ట్రావెల్ సెక్టార్ పరిశ్రమను ఆవిష్కరణ, వ్యయ సామర్థ్యం, స్థిరత్వం యొక్క కొత్త శకంలోకి నడిపించడంలో ట్రావెల్ మేనేజ్‌మెంట్ కంపెనీలు (టీఎంసీ) కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ శక్తితో పనిచేసే చాట్‌బాట్‌లు, వాయిస్-సహాయక బుకింగ్ సిస్టమ్‌లు, రియల్ టైమ్ డేటా అనలిటిక్స్‌ను ఉపయోగించి మరింత లోతుగా, వేగంగా నిమగ్నం అయ్యే కొత్త తరం ప్రయాణికుల అవసరాలను తీర్చడానికి టీఎంసీలు తమ వ్యూహాలను పునరుద్ధరించాయి.

ఒకే కంపెనీ రూ.2,600 కోట్లు..

చిన్న, మధ్య స్థాయి సంస్థలకు (250 మంది ఉద్యోగుల వరకు) ప్రయాణ ఖర్చు సంవత్సరానికి రూ.1 కోటికి చేరుకుంటోంది. పెద్ద సంస్థలు (250-5,000 ఉద్యోగులు) ప్రయాణ ఖర్చుల కోసం ఏటా రూ.10 కోట్లు కేటాయిస్తున్నాయి. భారీ పరిశ్రమలకు (5,000 కంటే ఎక్కువ మంది ఉద్యోగులు) ప్రయాణ ఖర్చులు ఉద్యోగుల సంఖ్యకు నేరుగా అనులోమానుపాతంలో ఉంటాయి. అగ్రశ్రేణి 100 లిస్టెడ్ సంస్థల విశ్లేషణలో ప్రముఖ ఐటీ సంస్థ అత్యధికంగా 2022-23లో రూ.2,600 కోట్లకు పైగా వెచ్చించినట్లు నివేదిక పేర్కొంది. సహాయక సేవలకు డిమాండ్ పెరుగుతోంది. సర్వేలో పాల్గొన్నవారిలో 72 శాతం మంది టాక్సీ సేవలను కోరారు. 63 శాతం మంది ప్రయాణ ప్లాట్‌ఫామ్‌లపై వీసా సహాయం డిమాండ్ చేస్తున్నారు. తద్వారా సమగ్ర ప్రయాణ పరిష్కారాల అవసరాన్ని నొక్కి చెప్పారు. ఐటీ సేవలు, బీఎఫ్ఎస్ఐ, ఇంజనీరింగ్, ఏవియేషన్, ఆయిల్-గ్యాస్, ఫార్మా, ఎఫ్ఎంసీజీ, ఆటోమొబైల్స్ రంగాలు కార్పొరేట్ ప్రయాణ వ్యయాలను పెంచే అగ్ర పరిశ్రమలుగా గుర్తింపు పొందాయి. భారత్‌లోని టాప్ 100 లిస్టెడ్ సంస్థలలో ప్రయాణ వ్యయంలో ఈ రంగాల వాటా 86 శాతం ఉంది.



ట్యాప్ సిస్టమ్ కేసుకు రూ.643 కోట్ల పరిష్కారం

సెబీతో ఎన్ఎస్ఈ, విక్రమ్ లిమాయే సెటిల్మెంట్



న్యూఢిల్లీ: నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ), దాని మాజీ చీఫ్ విక్రమ్ లిమాయే, ఇతర ఎనిమిది మంది శుక్రవారం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీతో ఒక కీలక కేసును పరిష్కరించుకున్నారు. టీఏపీ- ట్యాప్ (ట్రేడింగ్ యాక్సెస్ పాయింట్) సిస్టమ్ లోపాలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్న ఆరోపణలకు సంబంధించిన కేసును రూ. 643 కోట్ల చెల్లింపుల ద్వారా పరిష్కరించుకున్నట్లు అత్యున్నత స్థాయి వర్గాలు తెలిపాయి. సెటిల్‌మెంట్‌కు సంబంధించి ఇది అత్యధిక మొత్తమే కాకుండా, కో-లొకేషన్ సమస్యతో ఇప్పటికే ఆలస్యం అయిన ఎన్ఎస్ఈ పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)వేగవంతానికి ఈ చర్య దోహదపడనుంది. ''ఆరోపణలను అంగీకరించడం లేదా తిరస్కరించడం లేదా చట్ట ద్వారా పరిష్కరించుకోవడంతో సంబంధం లేకుండా ఒక పరిష్కార ఉత్తర్వు ద్వారా ఈ సమస్య పరిష్కారం అయినట్లు'' అధికార వర్గాలు తెలిపాయి. ఎన్ఎస్ఈ, లిమాయేసహా సెబీతో కేసును పరిష్కరించుకున్న వారిలో ఉమేష్ జైన్ జీ, ఎం. షెనాయ్, నారాయణ్ నీలకంఠన్, వీఆర్ నరసింహన్, కమల కే, నీలేష్ తినాయకర్, ఆర్ నందకుమార్, మయూర్ సింధ్వాద్ ఉన్నారు.

అసలు ట్యాప్ కేసు ఏమిటి?

ట్రేడింగ్ సభ్యులు- ఎన్ఎస్ఈ ట్రేడింగ్ సిస్టమ్‌ల మధ్య కమ్యూనికేషన్‌ను నిర్వహించడానికి ట్యాప్ వ్యవస్థను 2008లో ప్రవేశపెట్టడం జరిగింది. అయితే ఇందులో భద్రతా లోపాలు, మెరుగుదలలో జాప్యాలు, ఫిర్యాదులపై తగిన చర్యలు తీసుకోకపోవడంలో ఆలస్యం వంటి అనేక సమస్యలు నెలకొన్నాయి. ప్రత్యామ్నాయ వ్యవస్థలను ప్రవేశపెట్టినప్పటికీ, ట్యాప్‌ను ఈక్విటీల కోసం 2019 వరకు, ఇతర విభాగాల కోసం 2020 వరకు వినియోగించడం జరిగింది. దీనిపై సెబీ విచారణ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. ''2023 ఫిబ్రవరి 28 నాటి ఎస్‌సీఎన్ (షోకాజ్ నోటీసు) ద్వారా దరఖాస్తుదారులకు వ్యతిరేకంగా ప్రారంభించిన చర్యలను పూర్తిగా నిలుపుచేయడం జరిగింది'' అని సెబీ ఒక ప్రకటనలో పేర్కొంది.

బిజినెస్ రీల్

ప్రధాని చేతుల మీదుగా మేఘా సోలార్ ప్లాంట్ల ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: మౌలిక రంగ నిర్మాణ సంస్థ మేఘా ఇంజనీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (ఎంఈఐఎల్) తాజాగా మహారాష్ట్రలో అయిదు సౌర విద్యుత్ ప్రాజెక్టులను ప్రారంభించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వర్చువల్‌గా ఈ కేంద్రాలను శనివారం ప్రారంభించారు. అయిదు ప్లాంట్ల మొత్తం సామర్థ్యం 19 మెగావాట్లు అని కంపెనీ తెలిపింది. ప్రధాన్ మంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఈవమ్ ఉత్థాన్ మహాభియాన్ (పీఎం-కుసుమ్) పథకం కింద శంభాజీ నగర్, నాందేడ్, కోల్హాపూర్, అకోలా, భుల్‌దాణాలో వీటిని ఏర్పాటు చేసినట్టు ఎంఈఐఎల్ వివరించింది. పీఎం-కుసుమ్ పథకంలో భాగంగా మహారాష్ట్రలోని తొమ్మిది జిల్లాల్లో మొత్తం 1,880 మెగావాట్ల సామర్థ్యంతో 404 అధునాతన సోలార్ ప్లాంట్లను నెలకొల్పుతున్నట్టు ఎంఈఐఎల్ రెన్యూవబుల్ ఎనర్జీ సీఈవో ఎం.శ్రీధర్ తెలిపారు.

జియో బ్లాక్‌రాక్ మ్యూచువల్ ఫండ్ వ్యాపారానికి సెబీ ఆమోదం



ముంబై: జియో ఫైనాన్షియల్ సర్వీసెస్, బ్లాక్‌రాక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో మ్యూచువల్ ఫండ్ వ్యాపార నిర్వహణకు మార్కెట్ రెగ్యులేటరీ సంస్థ సెబీ ఆమోదం తెలిపింది. ''నిబంధనలకు అనుగుణంగా అవసరమైన అన్ని పత్రాలను సమర్పించిన తర్వాత అక్టోబర్ 3న సెబీ నుంచి అనుమతులు లభించాయి'' అని జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొంది. ''భారత్‌లోని కోట్లాది మందికి చవకైన, స్థిరమైన పెట్టుబడి ఎంపికలను అందించేందుకు మా వంతు ప్రయత్నం చేస్తాం. ఇందుకు కోసం వినూత్న ఆర్థిక ఉత్పత్తులు ప్రవేశపెడతాం'' అని బ్లాక్‌రాక్ ఇంటర్నేషనల్ బిజినెస్ హెడ్ రేచెల్ లార్డ్ తెలిపారు. జియో ఫైనాన్షియల్ సర్వీసెస్.., బ్లాక్‌రాక్‌లు కలిసి 50:50 నిష్పత్తిలో సంయుక్త సంస్థ ఏర్పాటుకు 2023 జూలైలో చేతులు కలిపాయి. అదే ఏడాది అక్టోబర్‌లో సెబీకి లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నాయి. ఇందుకు కోసం రూ.1,258 కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించుకున్నాయి.

ఆర్‌బీఐ డిప్యూటీ గవర్నర్ పదవీకాలం పొడిగింపు



ముంబై: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ గవర్నర్ ఎం.రాజేశ్వర్ రావు పదవీ కాలాన్ని కేంద్ర ప్రభుత్వం ఏడాది పాటు పొడిగించింది. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నియామకాల సంఘం (ఏసీసీ) రాజేశ్వర్ రావు పునర్నియామకానికి ఆమోదం తెలిపింది. 2024 అక్టోబర్ 9 నుంచి ఏడాది పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఆయన పదవీకాలం కొనసాగుతుందని ఏసీసీ పేర్కొంది. 2020 అక్టోబర్‌లో డిప్యూటీ గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టారు. 1984లో ఆర్‌బీఐలో చేరిన ఆయన పలు కీలక పదవులు నిర్వహించారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

6-10-2024	
విశాఖ	535-00
చిత్తూరు	523-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	535-00
విజయవాడ	535-00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	510-00
వరంగల్	512-00
రిటైల్ ధర	5.70

అలా చేస్తే ప్రజల్లో విశ్వసనీయత పోతుంది

- ఆహార ధరలను పరిగణనలోకి తీసుకోవాల్సిందే
- ద్రవ్యోల్బణంపై మాజీ గవర్నర్ రాజన్ స్పందన



న్యూఢిల్లీ: రిటైల్ ద్రవ్యోల్బణం నుంచి ఆహారోత్పత్తుల ధరలను మినహాయించడానికి తాను వ్యతిరేకమని ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ స్పష్టం చేశారు. సెంట్రల్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణలో ఆహార ధరలను మినహాయించాలన్న సూచనలపై రాజన్ స్పందించారు. అలా చేస్తే సెంట్రల్ బ్యాంక్ పట్ల ప్రజల్లో ఉన్న గొప్ప నమ్మకం తుడిచిపెట్టుకుపోతుందన్నారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో పెట్టాలంటూ ఆర్‌బీఐకి కేంద్రం లక్ష్యం విధించడాన్ని గుర్తు చేశారు. వినియోగదారులు వినియోగించే ఉత్పత్తుల బాస్కెట్ వరకే ద్రవ్యోల్బణ నియంత్రణ లక్ష్యం ఉండాలని అభిప్రాయపడ్డారు. ఎందుకంటే అది వినియోగదారుల అవగాహనను ప్రభావితం చేస్తుందన్నారు. రాజన్ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో భాగంగా ఈ విషయమై మాట్లాడారు. వడ్డీ రేట్ల నిర్ణయంలో రిటైల్ ద్రవ్యోల్బణాన్ని మినహాయించాలని 2023-24 ఆర్థిక సర్వేలో పేర్కొనడం గమనార్హం. ''ద్రవ్యోల్బణంలో ఎంతో ముఖ్యమైన కొన్నింటిని మినహాయించి, ద్రవ్యోల్బణం నియంత్రణంలో ఉందని చెప్పొచ్చు. కానీ, ఆహార ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. అలాంటప్పుడు దీన్ని ద్రవ్యోల్బణం బాస్కెట్‌లో చేర్చకపోతే ఆర్‌బీఐ పట్ల ప్రజల్లో గొప్ప విశ్వాసం నిలిచి ఉండదు'' అని రాజన్ వివరించారు.

ఇలా చేయాలి..

''ఆహార ధరలు దీర్ఘకాలం పాటు అధిక స్థాయిల్లోనే కొనసాగుతున్నాయంటే, డిమాండ్‌కు సరిపడా ఆహారాన్ని ఉత్పత్తి చేయడంలో ఉన్న సమస్యలను తెలియజేస్తోంది. అలాంటి సందర్భంలో ఇతర విభాగాల్లోని ద్రవ్యోల్బణాన్ని తగ్గించాలి. సెంట్రల్ బ్యాంక్ చేయాల్సింది ఇదే'' అని రఘురామ్ రాజన్ అభిప్రాయపడ్డారు. మొత్తం ధరలను ఆర్‌బీఐ లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. వినియోగ ధరల ఆధారిత ద్రవ్యోల్బణంలో ఆహారం వెయిటేజీ ప్రస్తుతం 46 శాతంగా ఉంది. దీన్ని 2011-12లో నిర్ణయించారు. రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 4 శాతం వద్ద కట్టడి చేయాలన్నది కేంద్ర ప్రభుత్వం విధించిన లక్ష్యం. ప్రతికూల పరిస్థితుల్లో ఇది మరో 2 శాతం ఎగువ, దిగువకు మించకుండా చూడాలి.

విశ్వసనీయంగా ఉండాలి..

సెబీ చైర్‌పర్సన్ మాధవి పురి బుచ్‌పై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ చేసిన ప్రయోజన వైరుధ్య ఆరోపణలను ప్రస్తావించగా.. ఎవరైనా, ఎప్పుడైన ఆరోపణలు చేయొచ్చంటూ, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని రాజన్ పేర్కొన్నారు. ఒక్కో ఆరోపణపై మరింత వివరంగా స్పందన ఉండాలని అభిప్రాయపడ్డారు. ''అంతిమంగా మన నియంత్రణ సంస్థలు సాధ్యమైనంత వరకు విశ్వసనీయంగా మసలుకుంటే అది దేశానికి, మార్కెట్లకు మంచి చేస్తుంది. నియంత్రణ సంస్థలకూ మంచి చేస్తుంది'' అని రాజన్ పేర్కొన్నారు.

ఈ-టూ వీలర్స్‌లో బజాజ్ టాప్-2

మూడో స్థానానికి టీవీఎస్ మోటార్



హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: దేశవ్యాప్తంగా ఈ ఏడాది సెప్టెంబర్‌లో 88,156 యూనిట్ల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అమ్ముడయ్యాయి. 2023 సెప్టెంబర్‌తో పోలిస్తే ఇది 40 శాతం అధికం. 2024 జనవరి-సెప్టెంబర్‌లో 31 శాతం వృద్ధితో 7,99,103 యూనిట్లు రోడ్డెక్కాయి. ఈ ఏడాది ఒక మిలియన్ యూనిట్ల మైలురాయిని పరిశ్రమ అందుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. ఇదే జరిగితే ఒక ఏడాదిలో ఈ స్థాయి విక్రయాలు నమోదుకావడం ఇదే తొలిసారి అవుతుంది. 2023లో దేశవ్యాప్తంగా 8,48,003 యూనిట్ల ఈ-టూవీలర్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. 2024 మార్చిలో అత్యధికంగా 1,37,741 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఆ తర్వాత ఆగస్ట్‌లో 87,256 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. అన్ని విభాగాల్లో కలిపి ఈ ఏడాది సెప్టెంబర్‌లో 1,48,539 యూనిట్ల ఈవీలు అమ్ముడయ్యాయి. ఇందులో ఈ-టూ వీలర్ల వాటా ఏకంగా 59 శాతం ఉంది.

ఏడాదిలో 166 శాతం వృద్ధి..

ఇప్పటి వరకు ఈ-టూ వీలర్స్ విక్రయాల పరంగా భారత్‌లో టాప్-2లో ఉన్న టీవీఎస్ మోటార్ కో స్థానాన్ని బజాజ్ ఆటో కైవసం చేసుకోవడం విశేషం. గత నెలలో బజాజ్ ఆటో 166 శాతం అధికంగా 18,933 యూనిట్లు విక్రయించింది. జనవరి-సెప్టెంబర్ కాలంలో ఈ కంపెనీ అమ్మకాలు దాదాపు మూడింతలై 1,19,759 యూనిట్లను సాధించింది. 21.47 శాతం మార్కెట్ వాటాను పొందింది. తొలి స్థానంలో కొనసాగుతున్న ఓలా ఎలక్ట్రిక్ 11 నెలల కనిష్టానికి 23,965 యూనిట్ల విక్రయాలను నమోదు చేసింది. ఈ ఏడాది జూలైలో ఓలా మార్కెట్ వాటా 39 శాతం కాగా సెప్టెంబర్‌లో ఇది 27 శాతానికి పడిపోవడం గమనార్హం. టీవీఎస్ మోటార్ కో గత నెలలో 17,865 యూనిట్ల అమ్మకాలను సాధించి 20.26 శాతం వాటాతో మూడో స్థానానికి పరిమితం అయింది. ఏథర్, హీరో మోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ తర్వాతి స్థానాల్లో పోటీపడుతున్నాయి.

19 నెలల కనిష్టానికి..

ఎలక్ట్రిక్ కార్లు, ఎస్‌యూవీల అమ్మకాలు సెప్టెంబర్‌లో 19 నెలల కనిష్టానికి పడిపోయాయి. గత నెలలో దేశవ్యాప్తంగా ఎలక్ట్రిక్ ప్యాసింజర్ వాహనాల విక్రయాలు 5,733 యూనిట్లు నమోదయ్యాయి. 2023 సెప్టెంబర్‌తో పోలిస్తే ఇది 9 శాతం తగ్గుదల. ఈ ఏడాది మార్చిలో అత్యధికంగా 9,661 యూనిట్లు కస్టమర్ల చేతుల్లోకి వెళ్లాయి. 2024 జనవరి-సెప్టెంబర్‌లో 15 శాతం వృద్ధితో 68,642 యూనిట్లు రోడ్డెక్కాయి. తొలి స్థానంలో ఉన్న టాటా మోటార్స్ గత నెలలో 3,530 ఈవీలను విక్రయించింది. ఈ కంపెనీ మార్కెట్ వాటా 61 శాతానికి వచ్చి చేరింది. 2023 సెప్టెంబర్‌లో ఇది 68 శాతం నమోదైంది. ఎంజీ మోటార్ ఇండియా 955 యూనిట్ల అమ్మకాలతో 16.65 శాతం వాటాతో రెండవ స్థానంలో పోటీపడుతోంది. 443 యూనిట్లతో మూడవ స్థానంలో నిలిచిన మహీంద్రా అండ్ మహీంద్రా 7.72 శాతం వాటా కైవసం చేసుకుంది. బీవైడీ ఇండియా, సిట్రన్, బీఎండబ్ల్యూ ఇండియా, మెర్సిడెస్ బెంజ్, హ్యుందై మోటార్ ఇండియా, వోల్వో ఆటో ఇండియా, కియా ఇండియా, ఆడి, పోర్ష, రోల్స్ రాయిస్ ఆ తర్వాతి స్థానాల్లో నిలిచాయి.

ఇళ్ల అమ్మకాలు 5 శాతం అప్

- ఆఫీస్ లీజింగ్ సైతం 18 శాతం వృద్ధి
- ఎనిమిది టాప్ పట్టణాలపై నైట్‌ఫ్రాంక్ నివేదిక
- హైదరాబాద్‌లో ఉత్సాహంగా ఇళ్ల అమ్మకాలు
- నీరసించిన ఆఫీస్ స్పేస్ మార్కెట్

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా ఎనిమిది ప్రముఖ పట్టణాల్లో ఇళ్ల అమ్మకాలు సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలంలో 5 శాతం పెరిగాయి. ఇదే కాలంలో ఆఫీస్ వసతుల (స్పేస్) లీజింగ్ సైతం 18% పెరిగింది. జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎనిమిది పట్టణాలకు సంబంధించిన డేటాను రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ నైట్ ఫ్రాంక్ ఇండియా విడుదల చేసింది. ఎనిమిది ప్రముఖ పట్టణాల్లో జూలై-సెప్టెంబర్ కాలంలో 87108 యూనిట్ల ఇళ్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాలు 82,612 యూనిట్లుగా ఉన్నాయి. స్థూల ఆఫీస్ లీజింగ్ క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు ఈ పట్టణాల్లో 18% పెరిగి 19 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్ఎఫ్‌టీ) చేరింది. బహుళజాతి కంపెనీలు, గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్ల (జీసీసీ) నుంచి అధిక డిమాండ్ నెలకొంది. జూలై-సెప్టెంబర్‌లో ఇళ్ల అమ్మకాలు పెరిగాయన్న అనరాక్, ప్రాప్ ఈక్విటీ సంస్థల అంచనాలకు భిన్నంగా నైట్‌ఫ్రాంక్ గణాంకాలు ఉండడం గమనార్హం. ''2024లో ఇళ్ల మార్కెట్‌లో సానుకూల ధోరణి నెలకొంది. క్యూ3లో రికార్డు స్థాయిలో అమ్మకాలు నమోదయ్యాయి'' అని నైట్‌ఫ్రాంక్ నివేదిక తెలిపింది. రూ.1 కోటికి మించి ధర కలిగిన ప్రీమియం ఇళ్లకు ఏర్పడిన డిమాండ్ అమ్మకాల వృద్ధికి సాయపడుతున్నట్టు నైట్‌ఫ్రాంక్ ఇండియా సీఎండీ శిశిర్ బైజాల్ వెల్లడించారు. అందుబాటు ధరల విభాగంలో ఇళ్ల అమ్మకాలు తగ్గినట్టు చెప్పారు. ఇళ్ల లభ్యత, వాటి ధరల పరంగా సవాళ్లు నెలకొన్నట్టు తెలిపారు.

జీసీసీల ముఖ్య భూమిక

''భారత్‌లో వ్యాపార సంస్థలు, జీసీసీలు తమ కార్యకలాపాలను విస్తరిస్తున్నాయి. వృద్ధిలో వీటిదే ప్రముఖ పాత్ర. ఈ ఏడాది మిగిలిన కాలంలోనూ ఇదే ధోరణి ఉంటుందని అంచనా వేస్తున్నాం. 2024 మొత్తం మీద ఆఫీస్ స్థలాల లీజింగ్ 70 మిలియన్ ఎస్ఎఫ్‌టీని అధిగమించొచ్చు. నికరంగా 10 మిలియన్ ఎస్ఎఫ్‌టీ ఎక్కువ. క్రితం ఏడాది కంటే 20% అధికం. అంతర్జాతీయ వ్యాపార కేంద్రంగా భారత్ అభివృద్ధి చెందుతుండడాన్ని ఈ అసాధారణ వృద్ధి తెలియజేస్తోంది'' అని శిశిర్ బైజాల్ వివరించారు.



హైదరాబాద్‌లో 9 శాతం వృద్ధి

- హైదరాబాద్ మార్కెట్లో ఇళ్ల అమ్మకాలు 2024 జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో 9 శాతం పెరిగి 9,114 యూనిట్లుగా ఉన్నాయి. హైదరాబాద్‌లో ఆఫీస్ స్పేస్ లీజింగ్ 26 శాతం తగ్గి 2.2 మిలియన్ చదరపు అడుగులకు (ఎస్ఎఫ్‌టీ) పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో లీజింగ్ 2.9 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉండడం గమనార్హం.
- ముంబై మార్కెట్లో రికార్డు స్థాయిలో 24,222 యూనిట్ల ఇళ్ల విక్రయాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో అమ్మకాల కంటే 9 శాతం ఎక్కువ. కానీ, ఆఫీస్ స్పేస్ లీజింగ్ మాత్రం 17 శాతం తగ్గిపోయి 2.7 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది.
- బెంగళూరులో 11 శాతం వృద్ధితో 14,604 యూనిట్ల ఇళ్లు అమ్ముడయ్యాయి. ఆఫీస్ స్పేస్ లీజింగ్ ఇక్కడ రెండున్నర రెట్లు పెరిగి 5.3 మిలియన్ చదరపు అడుగులకు దూసుకుపోయింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లీజింగ్ 2.1 మిలియన్ ఎస్ఎఫ్‌టీగానే ఉంది.
- పుణెలో ఇళ్ల అమ్మకాలు కేవలం ఒక శాతమే పెరిగి 13,200 యూనిట్లుగా ఉన్నాయి. ఇక్కడ కార్యాలయ స్థలాల లీజింగ్ 14 శాతం క్షీణించి 2.6 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా ఉంది.
- అహ్మదాబాద్‌లో 11 శాతం వృద్ధి నమోదైంది. 4,578 యూనిట్ల విక్రయాలు జరిగాయి. ఆఫీస్ స్పేస్ లీజింగ్ సైతం 69 శాతం వృద్ధిని నమోదు చేసింది. 0.3 మిలియన్ చదరపు అడుగుల లీజింగ్ లావాదేవీలు చోటుచేసుకున్నాయి.
- కోల్‌కతాలోనూ 14 శాతం అధికంగా 4,309 యూనిట్ల ఇళ్ల విక్రయాలు నమోదయ్యాయి. స్థూల ఆఫీస్ స్థలాల లీజింగ్ 38 శాతం తక్కువగా 0.18 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి పరిమితమైంది.
- ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్లో ఇళ్ల అమ్మకాలు 7 శాతం తగ్గాయి. 12,976 యూనిట్లు అమ్ముడయ్యాయి. కానీ, ఆఫీస్ స్పేస్ లీజింగ్ 26 శాతం పెరిగి 3.2 మిలియన్ ఎస్ఎఫ్‌టీకి చేరింది.
- చెన్నైలో 4,105 యూనిట్ల ఇళ్లు అమ్ముడయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలోని విక్రయాల కంటే 6 శాతం తక్కువ. చెన్నైలో ఆఫీస్ స్పేస్ 35 శాతం వృద్ధితో 2.6 మిలియన్ ఎస్ఎఫ్‌టీగా నమోదైంది.
- జూలై-సెప్టెంబర్ కాలంలో మొత్తం ఆఫీస్ స్పేస్ లీజింగ్‌లో జీసీసీలు తీసుకున్నదే 37 శాతం (7.1 మిలియన్ ఎస్ఎఫ్‌టీ)గా ఉంది.

ఇన్విట్స్ లాట్ పరిమాణం తగ్గింపు

- రూ. కోటి నుంచి రూ. 25 లక్షలకు
- ఇన్వెస్టర్ల పార్టిసిపేషన్ పెంచే లక్ష్యం

న్యూఢిల్లీ: క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ ప్రయివేట్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా జారీ చేసే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (ఇన్విట్స్) లాట్ పరిమాణాన్ని తగ్గించింది. ప్రస్తుతం సెకండరీ మార్కెట్లో ప్రయివేట్ ప్లేస్‌మెంట్ ఇన్విట్ ట్రేడింగ్‌కు కనీస పరిమాణం రూ. కోటిగా అమలవుతోంది. అయితే తాజాగా చేపట్టిన నిబంధనల సవరణ ద్వారా సెబీ రూ. 25 లక్షలకు కుదించింది. తద్వారా వీటిలో లిక్విడిటీ పెంచడంతోపాటు.. అత్యధిక శాతం ఇన్వెస్టర్లను ఆకట్టుకునే చర్యలు చేపట్టింది. నిర్మాణం పూర్తయిన, ఆదాయాన్ని ఆర్జిస్తున్న ఆస్తులలో కనీసం 80 శాతాన్ని ఇన్వెస్ట్ చేసిన ఇన్విట్‌లలో ట్రేడింగ్ లాట్ రూ. 2 కోట్లుగా అమలుకానుంది. సంబంధిత స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా యూనిట్లలో ట్రేడింగ్‌కు వీలుగా లాట్‌ను నిర్ణయిస్తారు. ప్రయివేట్‌గా జారీ చేసిన ఇన్విట్ యూనిట్లలో లిక్విడిటీని పెంచడం, అత్యధిక శాతం ఇన్వెస్టర్లను ఆకట్టుకోవడం, ఇన్వెస్ట్‌మెంట్ పోర్ట్‌ఫోలియోల డైవర్సిఫికేషన్‌కు తాజా సవరణలు వీలు కల్పించనున్నట్లు సెబీ పేర్కొంది. విడిగా జారీ చేసిన నోటిఫికేషన్ల ద్వారా సెబీ రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్‌ (రిట్స్), ఇన్విట్స్‌కు నిబంధనలు సవరించింది. దీంతో వీటిలో నిబంధనల అమలు, సరళతర వ్యాపార నిర్వహణకు తెరతీసినట్లు తెలియజేసింది. సెబీ నిబంధనల సవరణ కారణంగా డిక్లరేషన్ తదుపరి ఐదు పనిదినాల్లోగా రిట్, ఇన్విట్‌ల పంపిణీ పూర్తిచేయవలసి ఉంటుంది.



పిస్టల్ వదిలి వయొలిన్ చేతపట్టి...



భారత టాప్ షూటర్, రెండు ఒలింపిక్ పతకాల విజేత మనూ భాకర్ శనివారం కోల్‌కతాలో జరిగిన ఒక కార్యక్రమంలో ఇలా కనిపించింది. శ్రీభూమి స్పోర్టింగ్ క్లబ్ నిర్వహించిన దుర్గా పూజలో పాల్గొన్న అనంతరం నిర్వాహకులు ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా తనకు ఇష్టమైన వయొలిన్‌ను వాయించి మను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఇరానీ కప్ విజేత ముంబై

సుదీర్ఘ నిరీక్షణ తర్వాత ముంబై జట్టు ఇరానీ కప్ కైవసం చేసుకుంది. రెస్ట్ ఆఫ్ ఇండియాతో జరిగిన పోరులో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో అదరగొట్టిన ముంబై... తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విజేతగా నిలిచింది. 1997లో చివరిసారి ఇరానీ కప్ చేజిక్కించుకున్న ముంబై... మళ్లీ 27 ఏండ్ల తర్వాత ట్రోఫీని హస్తగతం చేసుకుంది. ఓవరాల్‌గా ముంబైకిది పదిహేనో ఇరానీ కప్ కాగా.. మిడిలార్డర్ ప్లేయర్ సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది.



- 27 ఏళ్ల తర్వాత సిరీస్ ట్రోఫీ కైవసం
- తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో రెస్ట్ ఆఫ్ ఇండియాపై విజయం
- తనుశ్ కొటియాన్ అజేయ సెంచరీ
- రెండో ఇన్నింగ్స్‌లో ముంబై 329/8 డిక్లేర్డ్

లక్నో: దేశవాళీ ఫస్ట్ క్లాస్ టోర్నీ ఇరానీ కప్‌ను ముంబై జట్టు కైవసం చేసుకుంది. రంజీ చాంపియన్ ముంబై జట్టు, రెస్ట్ ఆఫ్ ఇండియా జట్ల మధ్య జరిగిన పోరులో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ముంబై జట్టు విజేతగా నిలిచింది. 1997–98 నుంచి గత సీజన్ వరకు మరో ఎనిమిదిసార్లు ఇరానీ కప్ ఆడినా... ముంబై మాత్రం గెలుపు గీత దాటలేకపోయింది. చివరిసారిగా 2015–16లో ఇరానీ కప్‌లో ముంబై పరాజయం పాలైంది. ఈసారి సమష్టి ప్రదర్శనతో కదంతొక్కిన ముంబై ప్రత్యర్థికి ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చెలరేగింది. ఓవర్‌నైట్ స్కోరు 153/6తో ఐదోరోజు శనివారం రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ముంబై... 78 ఓవర్లలో 8 వికెట్లకు 329 పరుగులు చేసింది. ఈ దశలో ముంబై రెండో ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో ఇక ఫలితం తేలడం కష్టమని భావించిన రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టు 'డ్రా'కు అంగీకరించింది. దీంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో ముంబైని విజేతగా ప్రకటించారు. తొలి ఇన్నింగ్స్ డబుల్ సెంచరీ హీరో సర్ఫరాజ్ ఖాన్ (17) త్వరగానే ఔటైనా... తనుశ్ కొటియాన్ (150 బంతుల్లో 114 నాటౌట్; 10 ఫోర్లు, ఒక సిక్సర్) అజేయ సెంచరీతో కదం తొక్కాడు. మోహిత్ అవస్థి (91 బంతుల్లో 51 నాటౌట్; 4 ఫోర్లు, ఒక సిక్సర్) అతడికి చక్కటి సహకారం అందించాడు. సర్ఫరాజ్ ఖాన్, శార్దుల్ ఠాకూర్ (2) వెంట వెంటనే అవుట్ కావడంతో రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లు రెట్టించిన ఉత్సాహంతో బౌలింగ్ చేసినా... తనుశ్ వాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా చక్కటి షాట్లతో స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. మోహిత్‌తో కలిసి తనుశ్ అబేధ్యమైన తొమ్మిదో వికెట్‌కు 158 పరుగులు జోడించాడు. సాధించాల్సిన లక్ష్యం కొండంత పెరిగిపోగా... అందుకు తగిన సమయం కూడా లేక పోవడంతో చివరకు రెస్ట్ ఆఫ్ ఇండియా సారథి రుతురాజ్ గైక్వాడ్ 'డ్రా'కు అంగీకరించాడు. రెండో ఇన్నింగ్స్‌లో ముంబై ఎనిమిది వికెట్లు కోల్పోగా... అందులో 6 వికెట్లు ఆఫ్ స్పిన్నర్ సారాంశ్ తీయడం విశేషం. అంతకుముందు ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులు చేయగా... రెస్టాఫ్ ఇండియా 416 పరుగులు చేసింది. దీంతో ముంబైకి 121 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. డబుల్ సెంచరీతో మెరిసిన ముంబై ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. '27 ఏళ్ల తర్వాత తిరిగి ఇరానీ కప్ గెలుచుకోవడం సంతోషంగా ఉంది. తనుశ్ కొటియాన్ చక్కటి ప్రదర్శన కనబర్చాడు. తొలి ఇన్నింగ్స్‌లోనూ విలువైన పరుగులు చేసిన అతడు రెండో ఇన్నింగ్స్‌లో అజేయ సెంచరీ బాదాడు. రంజీ ట్రోఫీ, ఇరానీ కప్ రెండూ నెగ్గడం ఆనందంగా ఉంది' అని ముంబై సారథి అజింక్య రహానే పేర్కొన్నాడు. ఇక భారత టెస్టు జట్టులో సభ్యుడైన సర్ఫరాజ్ ఖాన్... బంగ్లాదేశ్‌తో సిరీస్‌లో తుది జట్టులో చోటు దక్కకపోవడంతో ఇరానీ కప్ బరిలోకి దిగాడు. 'టీమిండియా డ్రెస్సింగ్ రూమ్‌లో గడపడం నాకెంతో కలిసొచ్చింది. ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే దగ్గర నుంచి భిన్న పరిస్థితుల్లో ఎలా స్పందించాలి అనేది నేర్చుకున్నా' అని ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సర్ఫరాజ్ ఖాన్ అన్నాడు. సుదీర్ఘ విరామం తర్వాత ఇరానీ కప్‌ను సొంతం చేసుకున్న ముంబై జట్టును ఘనంగా సన్మానించనున్నట్లు ముంబై క్రికెట్ సంఘం (ఎంసీఏ) వెల్లడించింది. వాంఖడే స్టేడియంలో త్వరలోనే ఆటగాళ్లను సన్మానిస్తామని ఎంసీఏ అధ్యక్షుడు అజింక్యా నాయక్ తెలిపాడు. దేశవాళీల్లో తమ ఆధిపత్యం చాటుతూ ముంబై జట్టు మరోసారి అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిందని... సమష్టి ప్రదర్శనకు దక్కిన ఫలితమిదని పేర్కొన్నాడు.

సంక్షిప్త స్కోర్లు

ముంబై తొలి ఇన్నింగ్స్: 537; రెస్టాఫ్ ఇండియా తొలి ఇన్నింగ్స్: 416; ముంబై రెండో ఇన్నింగ్స్: 329/8.

15 ముంబై జట్టు ఇరానీ కప్ చేజిక్కించుకోవడం ఇది 15వ సారి. చివరిసారిగా 1997–98 సీజన్‌లో ఇరానీ కప్ గెలుచుకుంది.

ఇంగ్లండ్ జయభేరి

- బంగ్లాదేశ్‌పై 21 పరుగులతో గెలుపు
- రాణించిన డానీ వ్యాట్, స్మిత్, డీన్
- మహిళల టి20 ప్రపంచకప్



షార్జా: ఇంగ్లండ్ స్థాయికి సరితూగని బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెరిసింది. కలిసొచ్చిన పిచ్‌పై మాజీ చాంపియన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. కానీ రెండాకులు ఎక్కువే తిన్న ఇంగ్లండ్ బౌలర్లు బౌలింగ్‌కు అనుకూలించే వికెట్‌పై నిప్పులు చెరగడంతో మహిళల టి20 ప్రపంచకప్‌ను ఇంగ్లండ్ జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ 'బి'లో శనివారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్ల 7 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 97 పరుగులే చేయగలిగింది.

ఆరంభం అదిరినా...

'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' డానీ వ్యాట్ (40 బంతుల్లో 41; 5 ఫోర్లు), మయా బౌచర్ (18 బంతుల్లో 23; 3 ఫోర్లు) మంచి ఆరంభమే ఇచ్చారు. 48 పరుగుల వద్ద బౌచర్ అవుట్ కావడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ గతి తప్పింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ మినహా నట్ సీవర్ బ్రంట్ (2), కెప్టెన్ హీథర్ నైట్ (6), అలైస్ క్యాప్సీ (9)లను స్వల్ప వ్యవధిలో బోల్తా కొట్టించిన బంగ్లా బౌలర్లు ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్ల తర్వాత ఎమీ జోన్స్ (12 నాటౌట్) ఒక్కరిదే రెండంకెల స్కోరు!

శోభన పోరాడినా...

బంగ్లా ముందున్న లక్ష్యం చిన్నదే. కానీ ప్రత్యర్థి కష్టమైంది. బౌలింగ్ క్లిష్టమైంది. దీంతో బంగ్లా బ్యాటర్ల ఆటలేమి సాగలేదు. వన్‌డౌన్ బ్యాటర్ శోభన మోస్తరి (48 బంతుల్లో 44; 1 ఫోర్, 1 సిక్స్) ఒంటరి పోరాటం చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా (15) కూడా ప్రభావం చూపకపోగా, ఇతర బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. ఆరంభం నుంచే వికెట్లు కోల్పోవడంతో ఓవర్లు గడుస్తున్న కొద్దీ బంగ్లా లక్ష్యానికి దూరమైంది. లిన్సే స్మిత్ (2/11), చార్లీ డీన్ (2/22) ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

దక్షిణాఫ్రికాదే సిరీస్



ఐర్లాండ్‌పై రెండో వన్డేలో ఘన విజయం ● ట్రిస్టన్ స్టబ్స్ మెరుపు సెంచరీ

అబుదాబి: యువ ఆటగాడు ట్రిస్టన్ స్టబ్స్ (81 బంతుల్లో 112 నాటౌట్; 8 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు సెంచరీతో చెలరేగాడు. ఫలితంగా ఐర్లాండ్‌తో జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా భారీ విజయం సాధించి మరో మ్యాచ్ మిగిలుండగానే సిరీస్‌ను కైవసం చేసుకుంది. శుక్రవారం అర్ధరాత్రి దాటాక జరిగిన రెండో వన్డేలో దక్షిణాఫ్రికా 174 పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను చిత్తు చేసింది. టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 343 పరుగులు చేసింది. స్టబ్స్ మెరుపులు మెరిపించగా... కైల్ వెరీనె (64 బంతుల్లో 67; 5 ఫోర్లు) అర్ధశతకం సాధించాడు. కెప్టెన్ తెంబా బవుమా (35; 4 ఫోర్లు, ఒక సిక్సర్), ర్యాన్ రికెల్టన్ (40; 3 ఫోర్లు, ఒక సిక్సర్), డసెన్ (35; 3 ఫోర్లు), ముల్డర్ (43; 3 ఫోర్లు, ఒక సిక్సర్) తలా కొన్ని పరుగులు చేయడంతో దక్షిణాఫ్రికా భారీ స్కోరు చేయగలిగింది. అనంతరం లక్ష్య ఛేదనలో ఐర్లాండ్ 30.3 ఓవర్లలో 169 పరుగులకు ఆలౌటైంది. పదకొండో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన క్రెయిగ్ యంగ్ (21 బంతుల్లో 29 నాటౌట్; 3 ఫోర్లు, ఒక సిక్సర్) టాప్ స్కోరర్ కాగా... తక్కినవాళ్లంతా విఫలమయ్యారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో లిజాడ్ విలియమ్స్ 3... ఇన్‌గిడి, ఫార్చూన్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. సెంచరీతో మెరిసిన స్టబ్స్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు దక్కింది. తొలి వన్డేలోనూ వందకు పైగా పరుగుల తేడాతో ఐర్లాండ్‌ను మట్టికరిపించిన దక్షిణాఫ్రికా 2–0తో సిరీస్ చేజిక్కించుకుంది. ఇరు జట్ల మధ్య నామమాత్రమైన చివరి వన్డే సోమవారం జరగనుంది.



ముకేశ్ పాంచ్ పటాకా

లిమా (పెరూ): ప్రపంచ జూనియర్ షూటింగ్ చాంపియన్‌షిప్‌లో భారత షూటర్ల జోరు కొనసాగుతోంది. శనివారం భారత్ ఖాతాలో మరో రెండు స్వర్ణాలు చేరాయి. మహిళల 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్‌లో మన షూటర్లు క్లీన్‌స్వీప్ చేస్తూ మూడు పతకాలు ఖాతాలో వేసుకోగా... ఆంధ్రప్రదేశ్ షూటర్ ముకేశ్ నేలవల్లి ఓవరాల్‌గా ఐదో పతకంతో సత్తా చాటాడు. ఇప్పటికే ఈ టోర్నీలో నాలుగు స్వర్ణాలు గెలిచిన గుంటూరు జిల్లాకు చెందిన ముకేశ్... పురుషుల 25 మీటర్ల స్టాండర్డ్ పిస్టల్ ఈవెంట్‌లో కాంస్య పతకం సాధించాడు. భారత్‌కే చెందిన సూరజ్ శర్మ 571 పాయింట్లతో బంగారు పతకం కైవసం చేసుకోగా... 568 పాయింట్లతో ముకేశ్ కాంస్యం గెలుచుకున్నాడు. మహిళల ఫైనల్లో దివాన్షి 564 పాయింట్లు సాధించి అగ్ర స్థానం దక్కించుకోగా... భారత్‌కే చెందిన పారిశా గుప్తా 557 పాయింట్లతో రజత పతకం సాధించింది. ఇదే విభాగంలో భారత షూటర్ మాన్వి జైన్ 557 పాయింట్లతో కాంస్యం దక్కించుకోవడంతో మూడు పతకాలు మన ఖాతాలోనే చేరాయి. దీంతో ఈ టోర్నీ చరిత్రలో భారత షూటర్లు తొలిసారి ఒక విభాగంలో మూడు పతకాలను క్లీన్‌స్వీప్ చేసిన ఘనత సాధించారు. దివాన్షికి ఈ పోటీల్లో ఇది ఐదో పతకం కావడం విశేషం. ఈ టోర్నీలో భారత్ 21 పతకాలతో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఇందులో 13 స్వర్ణాలు, రెండు రజతాలు, 6 కాంస్యాలు ఉన్నాయి.

చాంపియన్స్ రితిన్ ప్రణవ్, వైదేహి



ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్

న్యూఢిల్లీ: ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ చాంపియన్‌షిప్‌లో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహి చౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 6–3, 6–3తో మాయా రేవతి (తమిళనాడు)పై విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన తుది పోరులో తొలి గేమ్ కోల్పోయిన వైదేహి ఆ తర్వాత వరుసగా మూడు గేమ్‌లు నెగ్గి ముందంజ వేసింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న వైదేహి.. రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ చాంపియన్‌గా నిలిచింది. పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్ ప్లేయర్ రెథిన్ ప్రణవ్ (తమిళనాడు) 6–4, 2–6, 6–2తో నితిన్ కుమార్ సిన్హా (రైల్వేస్)పై గెలిచి చాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ ప్రణవ్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.

జంషెడ్‌పూర్‌కు మూడో విజయం

ఇండియన్ సూపర్ లీగ్



మోహన్ బగాన్, మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్ మధ్య మ్యాచ్‌లో దృశ్యం

జంషెడ్‌పూర్: ఇండియన్ సూపర్ లీగ్ (ఐఎస్‌ఎల్)లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. శనివారం జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2–0తో ఈస్ట్ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరఫున రెయి తెచికవా (21వ నిమిషంలో), లాల్ చుంగ్‌నుంగా (70వ ని.లో) చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న ఈస్ట్‌బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా.. జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేదించలేకపోయింది. జంషెడ్‌పూర్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం కాగా.. 9 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక నాలుగో పరాజయం మూటగట్టుకున్న ఈస్ట్ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది. శనివారమే జరిగిన మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింట్ 3–0తో మొహమ్మదాన్ స్పోర్టింగ్ క్లబ్‌పై గెలిచింది. మోహన్ బగాన్ తరఫున జేమీ మెక్‌లారెన్ (8వ నిమిషంలో), సుభాశీష్ బోస్ (31వ ని.లో), గ్రెగ్ స్టెవార్ట్ (36వ ని.లో) తలా ఒక గోల్ కొట్టారు. తాజా సీజన్‌లో మోహన్ బగాన్ జట్టుకు ఇది రెండో విజయం కాగా... 7 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆ జట్టు పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొహమ్మదన్ జట్టు రెండో ఓటమి మూటగట్టుకుంది. గత నెల 13న మొదలైన ఐఎస్‌ఎల్‌లో ఇప్పటి వరకు 15 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో ఫలితాలు రాగా... ఏడు మ్యాచ్‌లు 'డ్రా'గా ముగిశాయి. 11 రోజుల విరామం అనంతరం ఈ నెల 17న నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ ఆడనుంది.

ఆర్చరీలో రజత పతకం

ఆసియా యూత్ ఆర్చరీ చాంపియన్‌షిప్



న్యూఢిల్లీ: ఆసియా యూత్ ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో భారత అండర్–18 మహిళల జట్టు రజత పతకంతో సత్తాచాటింది. చైనీస్ తైపీ వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో వైష్ణవి పవార్, ప్రాంజల్ తోలియా, జన్నత్‌తో కూడిన భారత జట్టు ఫైనల్లో చైనీస్ తైపీ చేతిలో షూట్ ఆఫ్‌లో ఓటమి పాలైంది. అంతకుముందు దక్షిణ కొరియాతో జరిగిన సెమీఫైనల్లో షూట్ ఆఫ్‌లో అద్వితీయ ప్రదర్శనతో గెలిచిన భారత త్రయం... తుది పోరులో తడబడింది. భారత జట్టు రజత పతకం సాధించడంలో వైష్ణవి కీలకంగా వ్యవహరించింది. 'అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నా. సెమీఫైనల్లో దక్షిణ కొరియాపై విజయం సాధించడం చాలా ఆనందాన్నిచ్చింది. విలువిద్యలో దక్షిణ కొరియా అద్భుతాలు సాధించింది. అలాంటి జట్టుపై షూట్ ఆఫ్‌లో నెగ్గడం మా ఆత్మవిశ్వాసాన్ని పెంచింది' అని వైష్ణవి పేర్కొంది.

12న భారత్, వియత్నాం ఫుట్‌బాల్ మ్యాచ్

ముక్కోణపు టోర్నీ రద్దుతో ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహణ



న్యూఢిల్లీ: భారత సీనియర్ పురుషుల ఫుట్‌బాల్ జట్టు ఈ నెల 12న వియత్నాంతో అంతర్జాతీయ ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడనుంది. నిజానికి వియత్నాంలో ఈనెల 7 నుంచి 15 వరకు భారత్ ముక్కోణపు టోర్నీలో పాల్గొనాల్సి ఉండగా... మూడో దేశం లెబనాన్ టోర్నీ నుంచి తప్పుకుంది. ప్రస్తుతం లెబనాన్‌లోని హెజ్‌బొల్లా ఉగ్రవాద సంస్థ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర స్థాయిలో వైమానిక దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో లెబనాన్‌లో గగనతల ప్రయాణం క్లిష్టమైంది. దీంతో లెబనాన్ తప్పుకోవాల్సి వచ్చింది. ముక్కోణపు టోర్నీ సాధ్యపడకపోవడంతో ఇరు దేశాల ఫుట్‌బాల్ సమాఖ్యలు ఫ్రెండ్లీ మ్యాచ్ నిర్వహణకు మొగ్గుచూపాయి. 'లెబనాన్ వైదొలగడంతో ముక్కోణపు టోర్నీ రద్దయ్యింది. దీంతో ఆతిథ్య వియత్నాం జట్టుతో భారత సీనియర్ జట్టు ఏకైక ఫ్రెండ్లీ మ్యాచ్‌ను ఆడుతుంది' అని అఖిల భారత ఫుట్‌బాల్ సమాఖ్య (ఏఐఎఫ్ఎఫ్) ఒక ప్రకటనలో తెలిపింది. వియత్నాం రాజధాని హనోయ్‌కి 100 కిలో మీటర్ల దూరంలో ఉన్న థియెన్ తువోంగ్ స్టేడియంలో ఈ నెల 12న ఇరు జట్ల మధ్య మ్యాచ్ జరుగుతుంది. అక్కడికి బయలుదేరే ముందు భారత ఫుట్‌బాల్ ఆటగాళ్లంతా 5న కోల్‌కతాలో కలుసుకుంటారు. హెడ్‌కోచ్ మనోలో మార్కెజ్ నేతృత్వంలో 6న ట్రెయినింగ్ సెషన్‌లో పాల్గొంటారు. ఆ మరుసటి రోజే కోల్‌కతా నుంచి వియత్నాంకు భారత జట్టు పయనమవుతుంది. ఇదివరకే ఈ మ్యాచ్ కోసం 26 మంది సభ్యులతో కూడిన ప్రాబబుల్స్‌ను ప్రకటించారు. వియత్నాం బయలుదేరేముందు తుది 23 సభ్యుల జట్టును ఖరారు చేస్తారు.

జాతీయ అండర్-11 చెస్ చాంపియన్‌షిప్ షురూ



సాక్షి, హైదరాబాద్: జాతీయ అండర్–11 బాల బాలికల చెస్ చాంపియన్‌షిప్ శనివారం ప్రారంభమైంది. హైదరాబాద్‌లోని జీఎంసీ బాలయోగి ఇండోర్ స్టేడియంలో తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివ సేనా రెడ్డి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీల్లో 27 రాష్ట్రాలకు చెందిన 456 మంది బాలురు, 200 మంది బాలికలు పాల్గొంటున్నారు. ఈ టోర్నీలో సత్తాచాటిన ప్లేయర్లు వచ్చే ఏడాది జరగనున్న అండర్–12 ప్రపంచ చాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం జరిగిన బాలుర తొలి రౌండ్ మ్యాచ్‌ల్లో తెలంగాణ ప్లేయర్లు లెల్ల దేవాన్ష్, ర్యాన్ కృష్ణ, లలిత్ శ్రీహాస్, అభిరామ్ పరాజయం పాలయ్యారు.


వరదలో చిక్కుకున్న గజరాజులు

గజరాజుకు వరద కష్టాలు

- థాయిలాండ్ ఏనుగుల సంరక్షణ కేంద్రాన్ని ముంచేసిన వరద
- వంద ఏనుగులను రక్షించిన సిబ్బంది

'యాగి'తుపాను ధాటికి థాయిలాండ్ దిగువ ప్రాంతాల ప్రజలు చివురుటాకులా వణికిపోయారు. గజరాజును సైతం ఈ తుపాను వదల్లేదు. ఉత్తర థాయిలాండ్‌లోని చియాంగ్ మాయిా 'ఎలిఫెంట్ నేచర్ పార్క్'సంరక్షణ కేంద్రాన్ని వరదనీరు ముంచెత్తింది. దీంతో ఇక్కడి ఏనుగులు వరదనీటిలో చిక్కుకున్నాయి. రెండు ఏనుగులు ప్రాణాలు కోల్పోయాయి. అనూహ్య వరద నీటితో అక్కడి పర్యాటకులు ప్రాణభయంతో పరుగులుతీశారు. మావటివాళ్లు హుటాహుటిన ఏనుగులను ఎగువ ప్రాంతాలకు తోలుకెళ్తున్నారు. ఇప్పటికే వంద ఏనుగులను మావటి వాళ్లు ఎగువున ఉన్న అటవీ ప్రాంతాల వైపునకు తరుముతూ తీసుకెళ్లారు. ఇంకా కొన్ని ఏనుగులు వరదనీటిలో చిక్కుకుని సాయం కోసం మౌనంగా ఎదురుచూస్తున్నాయి. ''పింగ్ నది మహోగ్రరూపం దాల్చడంతో ప్రఖ్యాత పర్యాటక ప్రాంతం ఇలా జలమయమైంది. పార్క్ చరిత్రలో ఇంతటి దారుణ వరద పరిస్థితులను ఎన్నడూ చూడలేదు''అని నేచర్ పార్క్ వ్యవస్థాపకురాలు సెంగుడుయాన్ లేక్ చైల్టర్ చెప్పారు. ''వేగంగా వెళ్లండి. పదండి. పదండి''అంటూ ఏనుగులను మావటివాళ్లు తరుముతున్న వీడియోలు వైరల్‌గా మారాయి. ''ఒక అంధ ఏనుగు ఎటు వెళ్లాలో తెలీక వరదనీటిలో పడి మరణించింది. ఇంకో రెండు ఏనుగుల జాడ తెలీడంలేదు. మరో 13 గున్న ఏనుగులు వరదనీటిలోనే ఉన్నాయి. వర్షాల కారణంగా రోడ్లన్నీ మూసేశారు. అటవీప్రాంతం మీదుగానే ఏనుగులను ఎగువ ప్రాంతాలకు తరలించాలి. వాటిని సురక్షితంగా ఉంచేందుకు థాయిలాండ్ ప్రభుత్వం మాకు సాయం చేయాలి. ఇంకా నీటిలోనే ఉన్న ఏనుగులు భయపడకుండా మావటివాళ్లు వాటి పక్కనే ఉండేందుకు చిన్న పడవలను ప్రభుత్వం అందివ్వాలి. వలంటీర్లను పంపించి గజరాజులను ఆదుకోండి. ఇంకెక్కడో తప్పిపోయి, గాయపడిన, అంధ ఏనుగులనూ మేం ఇన్నాళ్లూ సంరక్షించాం. వరదలతో వాటి ఆరోగ్య పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. వర్షాలు, వరదల్లో ఇన్ని ఏనుగులకు తిండి పెట్టడం కూడా చాలా కష్టంగా ఉంది''అని సెంగుడుయాన్ వాపోయారు. పెద్ద సంఖ్యలో సహాయక బృందాలను పంపించామని, కానీ వరద నీటి కారణంగా వాళ్లంతా అక్కడికి చేరుకోలేకపోతున్నారని జాతీయవనాల మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. 1990 దశకంలో ప్రారంభమైన ఈ సంరక్షణా కేంద్రంలో 200కుపైగా ఏనుగులున్నాయి. ఇక్కడ ఇవిగాక కుక్కలు, పిల్లులు, గుర్రాలు, పందులు, కుందేళ్లు ఇలా 5,000 దాకా జీవాలున్నాయి. సమీప మాయిారిమ్ జిల్లాలోనూ యాగి తుపాను బీభత్సం సృష్టించింది. చాలా ప్రాంతాలు మునిగిపోయాయి.

జాతీయ జంతువు ఏనుగు: ఏనుగు థాయిలాండ్ జాతీయ జంతువు. ఏనుగులను అక్కడ ప్రజలు అమితంగా ప్రేమిస్తారు. పర్యాటకం, అనధికారికంగా ఏనుగులను పనుల్లో వినియోగించడం, వేట, వాటి ఆవాసాల్లో గనుల తవ్వకం, మానవ కార్యకలాపాలు వంటి కారణాలతో థాయిలాండ్‌లో ఏనుగుల సంఖ్య క్రమేణా తగ్గుతూ వస్తోంది. 20వ శతాబ్దం తొలినాళ్లలో థాయిలాండ్‌లో లక్షకుపైగా ఏనుగులు ఉండేవి. ఇప్పుడు వాటి సంఖ్య దారుణంగా దాదాపు 4,000 స్థాయికి పడిపోయింది.

– సాక్షి, నేషనల్ డెస్క్


థాయ్‌లాండ్ ఏనుగుల సంరక్షణాలయాన్ని చుట్టుముట్టిన వరద


ఇతర విద్యార్థులతో రోబో స్టూడెంట్

ప్రజెంట్ టీచర్..

విద్యార్థికి బదులు క్లాసుకు హాజరవుతున్న బుల్లి రోబో

ఆడుకునేటప్పుడు దెబ్బ తగలడం వల్లనో, వైరల్ ఫీవర్ వల్లనో, తీవ్ర అస్వస్థత వల్లో పిల్లాడు స్కూలుకు వెళ్లలేదనుకోండి. ఆ రోజు చాలా క్లాస్ వర్క్, హోమ్ వర్క్ పెండింగ్‌లో పడిపోతుంది. వినకపోవడం వల్ల పాఠాలను మిస్ అవుతాడు. ఇలా అనారోగ్యంతో ఇంటికి, ఆస్పత్రికి పరిమితమైన విద్యార్థుల కోసం బుల్లి రోబో రంగంలోకి దిగింది. వాళ్ల తరఫున స్కూలుకు హాజరవుతూ ఎంచక్కా పాఠాలు వింటుంది. టీచర్ బోర్డుపై రాసే నోట్స్‌ను చూస్తూ ఇంట్లోని విద్యార్థికి చక్కగా చూపిస్తుంది. విద్యార్థి ఏదైనా అనుమానం నివృత్తిచేసుకోవాలనుకున్నా, టీచర్ అడిగే ప్రశ్నకు తన వంతుగా బదులు ఇవ్వాలనుకున్నా 'చేయి'ఎత్తిమరీ సమాధానం చెబుతుంది. విద్యార్థి క్లాసులో లేకపోయినా ఉన్నంత పనిచేసే ఈ 'ఏవీ1 రోబో'ను నార్వేకు చెందిన నో ఐసోలేషన్ అనే సంస్థ అభివృద్ధి చేసింది.

ముఖంలోనే ఎమోజీలు: కెమెరా, మైక్రోఫోన్, స్పీకర్ అమర్చిన ఈ రోబో 360 డిగ్రీలు తిరగగలదు. ఇంట్లోని విద్యార్థి తన బదులు తన సీట్లో కూర్చున్న రోబో సాయంతో చుట్టూతా తిరుగుతూ తోటి స్నేహితులతో మాట్లాడుతుంది. రోజుల తరబడి క్లాసుకు, చదువులకు దూరమైన విద్యార్థి.. స్నేహితుల ఎడబాటును తట్టుకోలేడు. ఇలాంటి వారికీ ఈ రోబో ఎంతో సాయపడుతుంది. బ్రిటన్, జర్మనీలో దాదాపు 3,000 మంది విద్యార్థులు ఇప్పుడు వీటిని వినియోగిస్తున్నారు. ఇంట్లోంచే ఆప్ సాయంతో రోబోను నియంత్రించవచ్చు. రోబో తలపై లైట్ వెలిగేలా చేసి టీచర్ అడిగిన ప్రశ్నకు తానూ సమాధానం చెప్పొచ్చు. తన ముఖకవళికలను ఇందులోని ఎమోజీల ద్వారా వ్యక్తంచేయొచ్చు.

అమ్ముతాం... అద్దెకిస్తాం: రోబో వివరాలను తయారీసంస్థ మార్కెటింగ్ డైరెక్టర్ ఫ్లోరెన్స్ సలీస్‌బరీ వెల్లడించారు. ''ప్రతి రోబోకు ఒక పాస్‌వర్డ్ ఉంటుంది. ఆ విద్యార్థి మాత్రమే ఆ రోబోను ఆపరేట్ చేయగలరు. దీని ద్వారా క్లాసు వినొచ్చు, చూడొచ్చు. టీచర్, విద్యార్థులతో మాట్లాడొచ్చు. అనారోగ్య విద్యార్థులకు దీనిని నెలకు 150 పౌండ్లకు అద్దెకిస్తాం. కావాలంటే 3,700 పౌండ్లకు కొనుక్కోవచ్చు. ఏవైనా రిపేర్లు ఉంటే చేసేందుకు ఏడాదికి 780 పౌండ్లు చెల్లించాల్సి ఉంటుంది. క్లాసు మధ్యలో చక్కగా ఒదిగిపోయే ఈ రోబోను తోటి స్నేహితులు ఇష్టపడుతున్నారు. 15 ఏళ్ల వార్‌విక్‌షైర్ అనే పిల్లాడు దీనిని వాడాడు. అతని స్నేహితులు చివరకు ఈ రోబోతోనూ స్నేహంచేశారు. ఇంటర్వెల్, లంచ్ సమయాల్లో పంక్తి భోజనంలా మధ్యలో దీనిని పెట్టి చుట్టూ కూర్చుని తిన్న సందర్భాలున్నాయి ''అని ఫ్లోరెన్స్ చెప్పారు.

20 శాతం మంది పిల్లలు గైర్హాజరు

2023–24 శరత్కాలంలో బ్రిటన్‌లో దాదాపు 20 శాతం మంది పాఠశాల విద్యార్థులు గైర్హాజరయ్యారని తాజా గణాంకాల్లో తేలింది. వీరిలో 7.8 శాతం మంది అనారోగ్యంతో బడికి పోలేదు. ఇది కోవిడ్ కాలంతో పోలిస్తే ఎక్కువ అని వెల్లడైంది. ''కృత్రిమ మేథ కాలంలో ఇలాంటి రోబో కారణంగా అనారోగ్య పిల్లలు బడి వాతావరణాన్ని దగ్గరగా చూస్తారు. పాఠాలు మిస్‌కారు. మళ్లీ బడిలో చేరాక త్వరగా పిల్లలతో కలిసిపోతారు. క్యాన్సర్‌తో బాధపడుతున్న 25 మంది విద్యార్థులు ఈ రోబోను వాడి ఎంతో సంతోషం వ్యక్తం చేశారు''అని బ్రిటన్‌లోని చార్ట్‌వెల్ క్యాన్సర్ ట్రస్ట్ కోశాధికారి మైఖేల్ డగ్లస్ అన్నారు.

– సాక్షి, నేషనల్ డెస్క్


రోబో

బుర్కినా ఫాసోలో నరమేధం

600 మంది అమాయకుల్ని కాల్చి చంపిన ఉగ్రవాదులు • పశ్చిమ ఆఫ్రికా దేశంలో కొనసాగుతున్న మారణహోమం

వాగాడుగు: సైన్యం తిరుగుబాటు తర్వాత సైనిక పాలనలోకి వెళ్లిన బుర్కినా ఫాసో దేశంలో అమాయక ప్రజల ప్రాణాలు గాల్లో దీపాలయ్యాయి. జనవాసాలపై ఎప్పుడు ఏ ఉగ్రవాద ముఠా విరుచుకుపడి డజన్ల కొద్దీ గ్రామస్తులను పొట్టనబెట్టుకుంటుందో తెలియని భయానక పరిస్థితులు అక్కడ రాజ్యమేలుతున్నాయి. మారుమూల చిన్న పట్టణంలో కందకాలు తవ్వుతున్న గ్రామస్తులను ఉగ్రముఠా సభ్యులు పిట్టల్ని కాల్చినట్లు కాల్చిపారేసిన దారుణోదంతం ఇటీవల చోటుచేసుకుంది. ఆగస్ట్‌లో జరిగిన ఈ ఘటన తాలూకు వివరాలు తాజాగా వెల్లడయ్యాయి. ఇటీవలి దశాబ్దాల కాలంలో ఒకే ఉగ్రదాడిలో 600 మంది అమాయకులు చనిపోవడం ఇదే తొలిసారి. వందల మంది చనిపోవడంతో ఇప్పటికైనా అగ్రరాజ్యం, ఐక్యరాజ్యసమితి కలగజేసుకుని బుర్కినా ఫాసోలో ప్రజాస్వామ్య ప్రభుత్వం కొలువుతీరేలా చూడాలని అంతర్జాతీయ సమాజం కోరుతోంది.

కందకాలు తవ్వే సమయంలో వచ్చి..

పౌర ప్రభుత్వం లేకపోవడంతో గ్రామాలు, పట్టణాలపై అల్‌ఖైదా, ఐసిస్ అనుబంధ ఉగ్రసంస్థల దాడులు ఇటీవలి కాలంలో మరింత పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వం స్థానికులను తమ గ్రామాలు, చిన్న పట్టణాల రక్షణ బాధ్యత అక్కడి స్థానికులదేనని తేల్చిచెప్పింది. పట్టణాలు, గ్రామాల చుట్టూ కందకాలు తవ్వుకుని రక్షణ ఏర్పాట్లు చేసుకోవాలని సూచించింది. దీంతో ఆగస్ట్ 24వ తేదీన మారుమూల బార్సాలోఘో అనే చిన్న పట్టణ ప్రజలు తమ పట్టణం చుట్టూతా కందకాలు తవ్వే పనులు ప్రారంభించారు. మాలీ కేంద్రంగా పనిచేస్తూ బుర్కినా ఫాసో, నైగర్ దేశాల్లో క్రియాశీలకంగా ఉన్న అల్‌ఖైదా అనుబంధ జమాత్ నుస్రత్ అల్ ఇస్లామ్ వాల్ ముస్లిమీన్(జేఎన్ఐఎం) ఉగ్రసంస్థ సభ్యులు బైక్‌లమీద ఆ పట్టణం వైపుగా వచ్చారు. కందకాలు తవ్వుతున్న గ్రామస్తులపైకి విచక్షణారహితంగా కాల్పులు జరపడం మొదలెట్టారు. సైన్యం అండతో, సాయుధులైన గ్రామస్తులపైనే కాల్పులు జరిపామని ఉగ్రసంస్థ ప్రకటించుకుంది. ప్రాణభయంతో పారిపోతున్న గ్రామస్తులను వెంటాడి మరీ కాల్చిచంపిన వీడియోలు ఆన్‌లైన్‌లో ప్రత్యక్షమయ్యాయి. ఈ దారుణోదంతాన్ని ఆ ఘటన నుంచి తప్పించుకున్న వ్యక్తి వివరించారు.

అదుపుచేయలేకపోతున్న సైన్యం

పేట్రేగిపోతున్న సాయుధ గ్రూప్‌ల ఆగడాలను అణచివేయడం సైనిక పాలకులకు పెద్ద తలనొప్పిగా మారింది. ఏకంగా సైనికుల కాన్వాయ్‌లపైనా ఉగ్రవాదులు కాల్పులకు తెగబడుతున్నారు. ఇదే ఆగస్ట్ మొదటి వారంలో తవోరీ అనే గ్రామం వద్ద ఆర్మీ వాహనశ్రేణిపై ఉగ్రవాదులు విచక్షణారహితంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో కనీసం 150 మంది సైనికులు చనిపోయారని వార్తలొచ్చాయి. సెప్టెంబర్ 17వ తేదీన సైతం జేఎన్ఐఎం సభ్యులు మాలీ దేశంలోని బమాకో నగరంలో ఎయిర్‌పోర్ట్, సమీప భవనాలపై దాడి చేసి 70 మందిని చంపేశారు. ఈ ఏడాది ఇప్పటిదాకా అల్‌ఖైదా, ఐసిస్ గ్రూప్‌లు దాదాపు 3,800 మందిని చంపేశాయని ఆర్మ్‌డ్ కన్‌ఫ్లిక్ట్ లొకేషన్ అండ్ ఈవెంట్ డేటా(ఏసీఎల్ఈడీ) సంస్థ తన నివేదికలో వెల్లడించింది.


విజేందర్ గుప్తా కాళ్లు పట్టుకున్న భరద్వాజ్

'బస్ మార్షల్స్'పై ఢిల్లీలో హైడ్రామా

- దుమ్మెత్తి పోసుకున్న ఆప్, బీజేపీ

న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రభుత్వ బస్సుల్లో పౌర రక్షక వలంటీర్ల(బస్ మార్షల్స్)ను తిరిగి నియమించడంపై అధికార ఆప్, బీజేపీ మధ్య శనివారం హై డ్రామా నడించింది. పొలిటికల్ డ్రామాలంటూ పరస్పరం దుమ్మెత్తి పోసుకున్నాయి. బస్ మార్షల్స్‌ను తిరిగి నియమించేందుకు ఎల్జీతో మాట్లాడేందుకు తమతో రావాలని కోరగా బీజేపీ నేత విజేందర్ గుప్తా సహా ఆ పార్టీ నేతలు తిరస్కరించారని దీంతో గుప్తా కాళ్ల పట్టుకుని బతిమాలినట్లు ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ తెలిపారు. బస్ మార్షల్స్ ప్రతినిధులను అనుమతించకపోవడంతో ఎల్జీ కార్యాలయం వెలుపలే నిరసన తెలిపామని వెల్లడించింది. అయితే, ఆప్ నేతలు డ్రామాలాడుతున్నారంటూ బీజేపీ మండిపడింది.

హారిస్ వైపు మహిళల మొగ్గు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న వేళ వెల్లడైన తాజా పోల్ సర్వేలో డొనాల్డ్ ట్రంప్ కంటే కమలా హారిస్ వైపు మహిళలు మొగ్గుచూపుతున్నట్లు తేలింది. ద్రవ్యోల్బణం, జీవన వ్యయాల తగ్గింపు అంశాల్లో ట్రంప్ కంటే 15 శాతం అధికంగా మహిళలు కమల వైపు నిలుస్తున్నారని అమెరికన్ యూనివర్సిటీ పోల్‌లో తేలింది. ఆర్థిక వ్యవస్థను కమల చక్కబెడతారని 46 శాతం మంది భావిస్తే, ట్రంప్ వల్లే అది సాధ్యమవుతుందని 38 శాతం మంది భావిస్తున్నారు. ''బైడెన్ రేసులో ఉన్నంతకాలం ట్రంప్ ముందంజలో ఉన్నారు. కమల బరిలోకి దిగాక ఈ అంశంలో ట్రంప్ ఆధిక్యత తగ్గుతూ వస్తోంది.

రిజర్వేషన్లపై పరిమితి తొలగించాల్సిందే

- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ

కొల్హాపూర్: రాజ్యాంగాన్ని కాపాడుకోవాలంటే ప్రస్తుతం రిజర్వేషన్లపై అమల్లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ చెప్పారు. ఈ పరిమితిని పూర్తిగా తొలగించేలా పార్లమెంట్‌లో కొట్లాడుతామని ప్రకటించారు. లోక్‌సభలో, రాజ్యసభలో పోరాటం సాగిస్తామని, రిజర్వేషన్లపై పరిమితిని తొలగించే చట్టాన్ని అడ్డుకొనే శక్తి ఎవరికీ లేదని తేల్చిచెప్పారు. దేశవ్యాప్తంగా కుల గణన కోసం పార్లమెంట్‌లో చట్టాలు తీసుకురావడానికి కాంగ్రెస్, ఇండియా కూటమి కృషి చేస్తాయని అన్నారు. శనివారం మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో 'సంవిధాన్ సమ్మాన్ సమ్మేళన్'లో రాహుల్ గాంధీ మాట్లాడారు. దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశ ఆర్థిక ఆర్థిక వ్యవస్థపై ఏ కులం ప్రభావం ఎంతో ఉందో గుర్తించాలన్నారు. దేశంలో 90 శాతం జనాభాకు పైకి ఎదగడానికి అవకాశాలు దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నత స్థానాల్లో ఉన్న 90 మంది ఐఏఎస్ అధికారులు దేశ బడ్జెట్‌ను నిర్ణయిస్తున్నారని తెలిపారు. దేశ జనాభాలో ఓబీసీల జనాభా 50 శాతానికిపైగా ఉందని, ఆ 90 మంది ఐఏఎస్ అధికారుల్లో ఓబీసీలు కేవలం ముగ్గురే ఉన్నారని వెల్లడించారు. 90 మందిలో ఎస్సీ ఐఏఎస్‌లు ముగ్గురు, ఎస్టీ ఐఏఎస్ ఒక్కరే ఉన్నారని చెప్పారు.

బెంగాల్‌లో బాలిక హత్య

- ఆగ్రహంతో పోలీస్ ఔట్‌పోస్ట్‌కు నిప్పుపెట్టిన గ్రామస్తులు

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని కోల్‌కతాలో ఆర్‌జీ కర్ వైద్యకళాశాలలో జూనియర్ వైద్యురాలి హత్యోదంతంపై ఆగ్రహజ్వాలలు ఆరకముందే రాష్ట్రంలో మరో ఘోరం చోటుచేసుకుంది. కోచింగ్ క్లాసుకు వెళ్లిన టీనేజీ బాలిక ఒంటిమీద గాయాలతో చిత్తడినేలపై విగతజీవిగా కనిపించింది. మాహిష్మతి ఔట్‌పోస్ట్ పరిధిలోని జైనగర్‌లో ఈ ఘటన జరిగింది. పదేళ్ల బాలిక మరణంతో గ్రామస్తుల్లో ఆగ్రహం కట్టలుతెంచుకుంది. మూకుమ్మడిగా ఆందోళనకు దిగారు. పోలీసు ఔట్‌పోస్ట్‌కు నిప్పుపెట్టారు. అక్కడి వాహనాలను తగలబెట్టారు. పోలీసులపైకి రాళ్లు రువ్వారు. దీంతో పోలీసులు అక్కడి నుంచి పారిపోయారు. తర్వాత పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు అదనపు పోలీసు బలగాలు రంగంలోకి దిగాయి. నిరసనకారులను చెదరగొట్టేందుకు భాష్పవాయు గోళాలను పోలీసులు ప్రయోగించారు. ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నాలు చేశారు. రాష్ట్రంలోని దక్షిణ 24 పరగణాల జిల్లాలో శనివారం ఈ ఘటన చోటుచేసుకుంది. బాలిక మృతదేహాన్ని పోస్ట్‌మార్టమ్ కోసం ఆస్పత్రికి తరలించారు.


ఫుడ్ డెలివరీకి భార్యతో బయలుదేరిన గోయల్

డెలివరీ ఇచ్చేందుకు జొమాటో సీఈవో బయల్దేరిన వేళ..

- భార్య గ్రేసియా మ్యూనజ్‌తో కలిసి ఫుడ్ డెలివరీ చేసిన దీపీందర్ గోయల్

ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీకి పర్యాయపదం జొమాటో. జొమాటో డెలివరీ బాయ్స్ కష్టాలు స్వయంగా తెల్సుకునేందుకు ఆ సంస్థ సహవ్యవస్థాపకులు, ప్రస్తుత సీఈఓ దీపీందర్ గోయల్ స్వయంగా రంగంలోకి దిగారు. భార్య గ్రేసియా మ్యూనజ్‌తో కలిసి జొమాటో డెలివరీ బాయ్స్ యునిఫామ్‌లో బైక్‌మీద రయ్యున దూసుకెళ్లారు. హుషారుగా ఫుడ్ పార్సిళ్లను వినియోగదారులకు అందజేశారు. సంబంధిత ఫొటోలు, రీల్స్‌ను సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేశారు. ''గురుగ్రామ్ వీధుల్లో తిరగడం ఎంతో బాగుంది. ఆర్డర్ అందుకుని, కస్టమర్లు ఇచ్చిన లొకేషన్లను వెతుక్కుంటూ వెళ్లి ఫుడ్ అందజేశాం' అంటూ ఆ ఫొటోలు, వీడియోలను ఇన్‌స్టా గ్రామ్‌లో షేర్‌చేశారు. వీటికి వేలాదిగా లైక్లు, షేర్లు వచ్చాయి. ప్రశంసలతోపాటు విమర్శలు వచ్చాయి. కంపెనీ మార్కెటింగ్ ఎత్తుగడ అని కొందరు నెటిజన్లు విమర్శించారు. '' ఒకే ఒక్క రోజు డెలివరీలు చేస్తే సరిపోదు. ఒక నెలపాటు డెలివరీ ఇస్తే డెలివరీబాయ్స్ కష్టాలు మీకు తెలుస్తాయి. మండిపోయే ఎండ, తడిసి ముద్దచేసే వాన, ట్రాఫిక్, దుమ్ము, దూళితో డెలివరీ బాయ్ అసలైన కష్టాలు అప్పుడే మీకు అవగతమవుతాయి'' అని ఒకరు సలహా ఇచ్చారు. ''సైబర్ సిటీ దారుల్లోకాకుండా ఇరుకైన పాత గురుగ్రామ్ వీధుల్లో డెలివరీ ఇచ్చి చూడండి'' అని మరొకరు పోస్ట్‌చేశారు. 2008లో దీపీందర్ జొమాటోను స్థాపించారు.

– గురుగ్రామ్

చెప్పి చెప్పి మాకు ఓపిక పోయింది

- వలస కార్మికులకు రేషన్ కార్డుల జారీలో ఇంత అలసత్వమా?
- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా తప్పుబట్టిన సుప్రంకోర్టు

న్యూఢిల్లీ: కోవిడ్ సంక్షోభం వేళ పనులు లేక, సొంతూళ్లకు వెళ్లలేక తిండికి ఇబ్బంది పడుతున్న కోట్లాది మంది వలస కార్మికులకు తక్షణం ఈ–శ్రమ్ పోర్టల్ ద్వారా రేషన్‌కార్డులు ఇవ్వాలని ఆదేశిస్తే ఇంకా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు తీవ్రంగా ఆక్షేపించింది. ''ఇక మాలో ఓపిక నశించింది. ఉదాసీన వైఖరికి ఇక ఏమాత్రం చోటివ్వబోము. ఇదే మీకు చివరి అవకాశం. నవంబర్ 19వ తేదీలోపు మా ఆదేశాలకు తగ్గట్లు చర్యలు తీసుకోండి. లేదంటే మీ(రాష్ట్రాల) కార్యదర్శులు కోర్టుకు రావాల్సి ఉంటుంది''అని సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సుధాన్షు ధులియా, జస్టిస్ అహ్సనుద్దీన్ అమానుల్లాహ్‌ల ధర్మాసనం స్పష్టంచేసింది. అయితే అంత్యోదయ అన్న యోజన పథకం కింద అర్హులైన కుటుంబానికి ఒక్క రేషన్ కార్డు ఇవ్వడం మాత్రమే సాధ్యమవుతుందని కేంద్ర ప్రభుత్వం తరఫున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటీ వాదించారు. కోవిడ్‌కాలంలో వలస కార్మికుల వ్యథలను 2020లో సూమోటోగా స్వీకరించిన సుప్రీంకోర్టు వలసకార్మికులకు తక్షణం రేషన్‌కార్డులు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సూచిస్తూ 2021లో తీర్పునివ్వడం తెల్సిందే.

వ్యక్తుల విదేశీ అవకాశాలకు గండికొట్టొద్దు

- రెండు వారాల్లోగా పోలీస్ క్లియరెన్స్ ఇవ్వండి: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: పెండింగ్‌లో ఉన్న కేసుల కారణంగా ఆ వ్యక్తి ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న విదేశీ వ్యాపార అవకాశాలను వదులుకోవాల్సిరావడం సహేతుకం కాదని ఢిల్లీ హైకోర్టు అభిప్రాయపడింది. రెండు వారాల్లోపు ఆ వ్యక్తికి వీసా జారీకి అనువుగా పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్(పీసీసీ)ని అందివ్వాలని జస్టిస్ సంజీవ్ నరూల నేతృత్వంలోని ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం సంబంధిత పాస్‌పోర్ట్ అధికారులను ఆదేశించింది. కెనడాలో అంకురసంస్థ ఏర్పాటుచేయాలనుకునే వారికి 'స్టార్టప్ వీసా పథకం'కింద దీర్ఘకాల వీసా మంజూరుచేస్తారు. పిటిషనర్ ఈ వీసా కోసం దరఖాస్తు చేసుకోగా ఢిల్లీ పోలీసులు ఈయనపై 2013లో నమోదుచేసిన రెండు ఎఫ్ఐఆర్‌లను సాకుగా చూపి పీసీసీ ఇవ్వకుండా చాన్నాళ్లుగా పాస్‌పోర్ట్ అధికారులు చుట్టూతిప్పుకుంటున్నారు. దీంతో ఈయన ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ''కేసుల పెండింగ్‌ను కేంద్ర విదేశాంగ శాఖ ఎత్తిచూపడం సబబుగానే ఉంది. కానీ ఆ కారణం వల్ల ఒక వ్యక్తి తన విదేశీ అవకాశాలు, భవిష్యత్తు, హక్కులను కోల్పోవాల్సిన అవసరం లేదు. గతంలో అధికారులు ఆదేశించిన మేరకు రీజనల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ వారి సూచనలను ఈయన పాటించి తగు నగదు మొత్తాలను తిరిగి డిపాజిట్ కూడా చేశారు. దీంతో ఇది వీసా ప్రక్రియలో పారదర్శకతను కెనడా అధికారులు సైతం గుర్తించారు. కాబట్టి ఇకనైనా అక్టోబర్ ఒకటో తేదీ నుంచి రెండు వారాల్లోపు ఈయనకు పీసీసీని జారీచేయండి''అని జడ్జి ఆదేశించారు.

ఈ పర్యటన ఎస్సీఓ సభ్యుడిగానే..

- భారత్–పాక్ సంబంధాలపై చర్చించను: ఎస్.జైశంకర్

న్యూఢిల్లీ: పాకిస్తాన్‌లో రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ నెల 15, 16 జరిగే షాంఘై సహకార సంఘం(ఎస్సీఓ) సదస్సులో భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ పాల్గొనబోతున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ప్రభుత్వంతో ఎలాంటి ద్వైపాక్షిక చర్చలు ఉండవని ఆయన చెప్పారు. ఎస్సీఓ సభ్యుడిగానే పాకిస్తాన్‌లో పర్యటించబోతున్నానని, చర్చల కోసం కాదని వెల్లడించారు. భారత్–పాకిస్తాన్ సంబంధాలపై అక్కడ మాట్లాబోనని చెప్పారు. ఎస్సీఓ సదస్సు అనేది బహుళపక్ష కార్యక్రమం అని గుర్తుచేశారు. ఈ మేరకు జైశంకర్ శనివారం 'ఎక్స్'లో పోస్టు చేశారు. తానొక మర్యాదగల పౌరుడిని కాబట్టి పాకిస్తాన్‌లో ఆ విధంగానే నడుచుకుంటానని పేర్కొన్నారు. సాధారణంగా దేశాధినేతలు పాల్గొనే ఉన్నతస్థాయి సదస్సులకు ప్రధానమంత్రి హాజరవుతుంటారు. పాకిస్తాన్‌లో ఎస్సీఓ భేటీకి విదేశాంగ మంత్రి హాజరవుతుండడం ప్రాధాన్యం సంతరించుకుంది. దీనిపై జైశంకర్ స్పందిస్తూ... కొన్నిసార్లు కొన్ని మార్పులు తప్పవని పేర్కొన్నారు.

కాంగ్రెస్ మహిళా వ్యతిరేకి: బీజేపీ

న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీ అతిపెద్ద మహిళా వ్యతిరేకి అనీ, కీలక నేతలందరూ చూస్తుండగానే ఓ మహిళా నాయకురాలిని వేధించినా ఎవరూ పట్టించుకోలేదని బీజేపీ విమర్శించింది. హరియాణాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమం వీడియోను బీజేపీ నేత షెహజాద్ పూనావాలా శనివారం 'ఎక్స్'లో షేర్ చేశారు. కాంగ్రెస్ ఎంపీ భూపీందర్ హుడా తదితర నేతలందరి సమక్షంలో పార్టీ మహిళను కొందరు నాయకులు వేధించి, దూషించారని పూనావాలా ఆరోపించారు. హరియాణాలో పోలింగ్ వేళ వెలుగు చూసిన ఈ వీడియో కలకలం రేపింది. 'ఈ వీడియోలో ఉన్న సిగ్గుపడాల్సిన విషయం. కాంగ్రెస్ ఎంపీ కుమారి సెల్జా సైతం ధ్రువీకరించారు. పట్టపగలే కాంగ్రెస్ కార్యక్రమాల్లో మహిళలకు రక్షణ లేకుంటే, రాష్ట్రంలోని మహిళలకు రక్షణ ఎక్కడుంటుంది?'అని పూనావాలా ప్రశ్నించారు.

చొరబాటుయత్నం భగ్నం.. ఇద్దరు హతం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి చొరబాటు యత్నాన్ని భద్రతా బలగాలు భగ్నం చేశాయి. ఈ సందర్భంగా జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు హతమయ్యారు. గుగల్ధార్ ప్రాంతంలో అనుమానాస్పద కదలికలను పసిగట్టిన బలగాలు అప్రమత్తమయ్యాయని శ్రీనగర్ కేంద్రంగా పనిచేసే చినార్ కార్ప్స్ శనివారం తెలిపింది.

ఎలక్టోరల్ బాండ్ల పిటిషన్లు కొట్టివేత

న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలన్న వినతిని సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఈ పథకాన్ని రద్దు చేస్తూ అత్యున్నత న్యాయస్థానం ఈ ఏడాది ఫిబ్రవరి 15న తీర్పు వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ తీర్పును మళ్లీ సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం శనివారం విచారణ చేపట్టింది. ఎలక్టోరల్ బాండ్ల పథకం రద్దు చేస్తూ ఇచ్చిన తీర్పులో ఎలాంటి పొరపాటు లేదని స్పష్టంచేసింది. పిటిషన్లు కొట్టివేస్తూ సెప్టెంబర్ 25న ఉత్తర్వు జారీ చేసింది.

ఇరాన్ అణుస్థావరాలపై దాడి చేయాలి: ట్రంప్

వాషింగ్టన్: ఇరాన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తున్న ఇజ్రాయెల్ వ్యూహరచనపై అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణుస్థావరాలపై ఇజ్రాయెల్ దాడి చేస్తే మంచిదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ఫయట్‌విల్లేలో జరిగిన ఒక ప్రచారసభలో ట్రంప్ మాట్లాడారు. ఇరాన్ అణుస్థావరాలపై దాడి చేయొచ్చా? అని ఇటీవల అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌ను విలేఖరులు ప్రశ్నించారు. ఇదే ప్రశ్నను కొందరు ట్రంప్‌ను అడిగారు. ''అణుస్థావరాలపైకాకుండా వేరే ప్రత్యామ్నాయ స్థలాల్లో దాడి చేయాలని బైడెన్ తప్పు సమాధానం చెప్పారు. నేనైతే అణుస్థావరాలపైనే దాడి చేయాలని ఇజ్రాయెల్‌కు సూచిస్తాం''అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

ప్రవక్తపై వివాదాస్పద వ్యాఖ్యలు

- యతి నర్సింగానంద్‌పై కేసు

గాజియాబాద్/అమరావతి: వివాదాస్పద పూజారి యతి నర్సింగానంద్ మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. మహ్మద్ ప్రవక్తపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసులు నమోదయ్యాయి. ఇందుకు సంబంధించిన వీడియోలు వెలుగులోకి రావడంతో దేశవ్యాప్తంగా భారీగా నిరసనలు వ్యక్తమవుతున్నాయి. నర్సింగానంద్‌ను శనివారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారని ఆయన సహాయకులు ఆరోపించారు. దీనిపై మజ్లిస్ చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఫిర్యాదు మేరకు హైదరాబాద్‌లో కేసులు నమోదయ్యాయి.

రష్యా ఫైటర్ జెట్‌ను కూల్చేశాం: ఉక్రెయిన్

కీవ్: రష్యా యుద్ధ విమానాన్ని తమ బలగాలు కూల్చేసినట్లు ఉక్రెయిన్ ప్రకటించుకుంది. డొనెట్స్క్‌లోని కొస్టియాంటినివ్‌కాలోని ఓ ఇంటిపై పడిన యుద్ధ విమానం శకలాల దృశ్యాలను శనివారం ప్రభుత్వ టీవీలో ప్రచారం చేసింది. ఘటనలో ఆ నివాసం బుగ్గి అయినట్లు తెలిపింది.

భవిత
స్పర్ధయా వర్ధతే విద్య

టీజీపీఎస్సీ/ఏపీపీఎస్సీ గ్రూప్–2 స్టడీమెటీరియల్,
బిట్‌బ్యాంక్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స్,
సిలబస్, మోడల్ పేపర్స్, గైడెన్స్ మొదలైన వాటి కోసం
ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి..
మీకు కావాల్సిన సమాచారం తెలుసుకోండి..

సాక్షి ప్లస్
ఆదివారం। 6-10-2024

కాకతీయ రాజ్యాన్ని నిలబెట్టిన వంశం ఏది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ చరిత్ర

కాకతీయుల సామంతులు

చెరకురెడ్డి వంశం

కాకతీయ సేనానులు, సామంతుల్లో చెరకురెడ్డి వంశీయులు ప్రసిద్ధి చెందినవారు. వీరు రుద్రదేవుడు, మహాదేవుడు, గణపతిదేవుడు, రుద్రమదేవి, ప్రతాపరుద్రుల కాలంలో సామంతులుగా పనిచేశారు. నల్గొండ జిల్లాలోని జమ్మలూరు, మహబూబ్‌నగర్ జిల్లాలోని అమరాబాద్, కర్నూలు జిల్లాలోని వేల్పూరు ప్రాంతాలను పాలించారు.

నల్గొండ జిల్లాలోని దేవరకొండ, నకిరేకల్ తాలూకాల్లో ఉన్న చెరకుపల్లి గ్రామాలు వీరి తొలి నివాసమని భావిస్తున్నారు. వీరి తొలి రాజధాని జమ్మలూరు. నల్గొండ జిల్లా తిరుమలగిరి మండలంలోని జలాలుపురమే జమ్మలూరు కావచ్చు. జలాలుపురంలో చెరకు బొల్లయ్యరెడ్డి తన వంశీయుల పేరుమీద నిర్మించిన కేతేశ్వర, కోటేశ్వర, మారేశ్వర, సూర్యదేవర ఆలయాలే ఇందుకు నిదర్శనం. వీరు 1158 నుంచి 1323 వరకు పరిపాలించారు. ఈ వంశానికి ఆద్యుడు కాటసేనాని(1080-1140). జలాలుపురం శాసనంలో ఇతడి ప్రస్తావన ఉంది. పొలవాస మేడరాజు,కొలనుపాక జగద్దేవుడు కాకతీయ రాజ్యంపై దండెత్తగా.. వీరిని ఓడించడంలో రెండో బేతరాజుకు కాటసేనాని తోడ్పడ్డాడు. యుద్ధంలో సహాయం చేసిన కాటసేనానికి బేతరాజు చెరకుపల్లి సహా 12 గ్రామాలను ఇచ్చాడు. చెరకుపల్లి ప్రాంతాన్ని పాలించినందువల్ల ఈ వంశీయులు చెరకు రెడ్లు అయ్యారు.

కాటసేనాని పెద్దకుమారుడు కేతసేనాని. ఇతడి మొదటి భార్యకు కాట, మార, ఎర్ర అనే ముగ్గురు కుమారులు. చెరకు రెడ్ల సైనిక సహకారానికి మెచ్చిన రుద్రదేవుడు వారికి గుండియపూండి, బెరపూడి, గొట్టిపల్లి, పసువల, తొర్రూరు గ్రామాలను ఇచ్చాడు. కేతసేనాని రెండో భార్యకు కాట, మార, బొల్ల అనే కుమారులు ఉన్నారు. కేతసేనాని, ఈ ముగ్గురు కుమారులు కందూరు చోడులను ఓడించడంలో రుద్రదేవుడికి సహకరించారు. అందువల్ల రుద్రదేవుడు వీరికి జమ్మలూరు రాజ్యమిచ్చి సామంతులుగా నియమించాడు. ఈ ముగ్గురిలో చివరివాడైన బొల్లయరెడ్డి ప్రసిద్ధుడు. తండ్రి తర్వాత ఇతడు జమ్మలూరు రాజ్యాధిపతి అయ్యాడు.

సంక్షోభంలో కూరుకుపోయిన కాకతీయ రాజ్యాన్ని రక్షించడంలో రేచర్ల రుద్రసేనానికి బొల్లయరెడ్డి సహాయం చేశాడు. అందుకే గణపతిదేవుడు సింహాసనం అధిష్ఠించగానే బొల్లయరెడ్డిని జమ్మలూరు రాజ్యంతోపాటు అమరాబాద్, వేల్పూరు రాజ్యాలకు సామంతుడిగా నియమించాడు. తర్వాత ఇతడి పెద్ద సోదరుడి కుమారులు, మనుమలు, మునిమనమలు ఈ రాజ్యాలను పాలించారు. వీరు ఈ ప్రాంతాల్లో 22 శాసనాలు వేయించారు. జలాలుపురం, కలువకొలను, అమరాబాద్, ఉడిమళ్ల, కూరెళ్ల తదితర ప్రాంతాల్లో దేవాలయాలను నిర్మించారు. వీరి శాసనాలు నాటి తెలుగు భాషా స్వరూపాన్ని తెలుపుతున్నాయి. వీరు శైవ మతాన్ని అవలంభించారు.

కాకతీయ రాజ్యంపై దండెత్తిన పొలవాస మేడరాజు, కొలనుపాక జగద్దేవుడిని ఓడించడంలో రెండో బేతరాజుకు కాటసేనాని తోడ్పడ్డాడు. యుద్ధంలో సహాయం చేసిన కాటసేనానికి బేతరాజు చెరకుపల్లి సహా 12 గ్రామాలను ఇచ్చాడు. చెరకుపల్లి ప్రాంతాన్ని పాలించినందువల్ల ఈ వంశీయులు చెరకు రెడ్లు అయ్యారు.



మల్యాల వంశం

మల్యాల వంశీయులు కాకతీయులకు విధేయులుగా ఉన్నారు. ఎన్నో యుద్ధాల్లో పాల్గొని కాకతీయుల విజయ సాధనకు తోడ్పడ్డారు. వీరు దుర్జయ కులస్థులు. ఈ వంశానికి ఆద్యుడు దన్నసేనాని. కటుకూరు, కొండిపర్తి, బూదపూర శాసనాలు ఇతడిని కాకతీయ సేనానిగా పేర్కొంటున్నాయి. దన్నసేనానికి ఇద్దరు కుమారులు. పెద్దవాడైన సబ్బసేనాని సంకీసపుర రాజ్యాన్ని, రెండోవాడైన బాచసేనాని బూదపూర రాజ్యాన్ని పొందారు. సబ్బ సేనాని కుమారుడు కాటసేనాని. ఇతడికి ఇద్దరు కుమారులు. చిన్నవాడైన చౌండసేనాని ప్రసిద్ధుడు. ఇతడు గణపతి దేవుడి ఆజ్ఞ మేరకు దివిసీమపై దండెత్తి చోడియ రాజును ఓడించాడు. వెలనాటి పృథ్వీశ్వరుడి కోశాగారాన్ని గణపతిదేవుడికి అప్పగించాడు. విరియాల వంశానికి చెందిన మైలమను వివాహమాడి మల్యాల రాజ్యంతో పాటు విరియాల రాజ్యాన్ని కూడా పాలించాడు. చౌండసేనాని మల్యాల రాజ్య పాలకుడైనప్పటికీ ఓరుగల్లు దుర్గ రక్షణ కోసం ఉంచిన సైన్యాధ్యక్షుడిగా కొండపర్తిలో ఉండేవాడు. రాజ్యపాలనా వ్యవహారాలను ఇతడి అన్న పోతసేనాని చూసుకునేవాడు. బాచసేనాని కుమారుడు గుండ దండాధీశుడు కూడా ఈ వంశంలో ప్రసిద్ధుడు. ఇతడు గణపతిదేవుడు, రుద్రమదేవి కాలంలో సామంతుడిగా, దండనాయకుడిగా పనిచేశాడు. బూదపుర, వర్ధమానపుర ప్రాంతాలపై ఆధిపత్యం వహించి కృష్ణానది ఉత్తర ప్రాంతాలను పాలించాడు. ఇతడి భార్య గోన గన్నారెడ్డి సోదరి అయిన కుప్పాంబిక(కవయిత్రి). 1276లో ఈమె వేయించిన బూదపూర శాసనాన్ని బట్టి గుండ దండాధీశుడు అప్పటికే మరణించాడని తెలుస్తోంది. తర్వాత ఇతడి కుమారులు రాజ్యపాలన చేశారు.

విరియాల వంశం

కాకతీయ మొదటి బేతరాజుకు రాజ్యాన్ని ఇప్పించి కాకతీయ రాజ్యాన్ని నిలబెట్టింది వీరే. ఈ వంశీయులు వీరులైనప్పటికీ స్వతంత్ర పాలకులు కాలేదు. రాష్ట్ర కూటులు, కల్యాణీ చాళుక్యుల వద్ద సామంతులుగా, దండనాయకులుగా పనిచేశారు. వీరు కూడా దుర్జయ కులస్థులే. విరియాల వంశానికి ఆద్యుడు పోరంటి వెన్న సేనాని. ఇతడి తర్వాత ఎర్ర భూపతి, భీముడు రాష్ట్ర కూటసేనానులుగా పనిచేశారు. భీముడి కుమారుడైన ఎర్రనరేంద్రుడు విరియాల వంశంలో ప్రసిద్ధుడు. ఇతడి కాలంలోనే రెండో తైలపుడు రాష్ట్రకూటులను ఓడించి 973లో కల్యాణీ చాళుక్య రాజ్యాన్ని స్థాపించాడు. ఎర్రనరేంద్రుడు ఇతడి సేనాని అయ్యాడు. ఆ సమయంలో ముదిగొండ చాళుక్యులు, తొలి కాకతీయులు పరస్పరం ఘర్షణ పడేవారు. అంతకు ముందే కాకతీయ నాలుగో గుండరాజు ముదిగొండ చాళుక్య బొట్టు బేతరాజును ఓడించి తమ పూర్వ రాజ్యమైన కొరవి సీమను ఆక్రమించాడు.

తైలపుడు చక్రవర్తి కాగానే బొట్టు బేతరాజు అతడిని ఆశ్రయించాడు. చక్రవర్తి ఆజ్ఞ మేరకు విరియాల ఎర్రనరేంద్రుడు కాకతీయ నాలుగో గుండరాజును సంహరించి చాళుక్యబొట్టు బేతరాజును కొరవి సీమకు రాజును చేశాడు. ఎర్రనరేంద్రుడి భార్య అయిన కామసాని సోదరుడే గుండరాజు. కామసాని తన భర్త సహకారంతో మేనల్లుడైన మొదటి బేతరాజు(గరుడ)కు రెండో తైలపుడి నుంచి అనుమకొండ రాజ్యాన్ని ఇప్పించింది. ఈ విధంగా విరియాల వంశం కాకతీయ రాజ్యాన్ని నిలబెట్టింది.

ఎర్రసేనాని(నరేంద్రుడు) తర్వాత ఇతడి వంశీయులైన సూరసేనాని, బేతన, రుద్రయ రాజు, సూరన్నపతి, మల్లచమూపతి, అన్నయ మొదలైనవారు సేనానులుగా పనిచేశారు. వీరిలో కొందరు కాకతీయుల దగ్గర పనిచేశారని బి.ఎస్.శాస్త్రి తెలిపారు. కానీ ఇందుకు ఆధారాలు లభించలేదు.

యాదవ రాజులు

తెలంగాణకు పశ్చిమ–ఉత్తరంగా ఉన్న ప్రాంతాన్ని దేవగిరి రాజధానిగా యాదవరాజులు పాలించేవారు. వీరు 9వ శతాబ్దం నుంచి 13వ శతాబ్దం వరకు అధికారంలో ఉన్నారు. కాకతీయుల కాలంలో హొయసాల, దేవగిరి బలమైన రాజ్యాలు. దేవగిరి యాదవరాజులు కొంతకాలం కాకతీయులకు పక్కలో బల్లెంలా ఉండేవారు. దేవగిరి యాదవ రాజ వంశానికి చెందిన ఒక శాఖ కాకతీయుల సామంతులుగా కొన్ని ప్రాంతాలను పాలించింది.

అద్దంకి శాఖకు చెందిన యాదవ రాజుల్లో మొదటి వాడు మొదటి సారంగధరుడు. ఇతడు కాకతీయ రుద్రదేవుడికి యుద్ధాల్లో తోడ్పడ్డాడు. ప్రతిఫలంగా కాకతీయులు ఇతడిని అద్దంకి రాజ్యానికి సామంతుడిగా నియమించారు. ఈ శాఖకు చెందిన మాధవ దేవుడు, సింగల దేవుడు, రెండో సారంగ దేవుడు వేయించిన శాసనాలను బట్టి వీరు గణపతి దేవుడికి సామంతులుగా ఉన్నారని తెలుస్తోంది.

దేవగిరి యాదవరాజు జైతుగీ(జైత్రపాలుడు) కాకతీయ రాజైన మహాదేవుడిని సంహరించాడు. సింఘన ఇతడి కుమారుడు. సింఘన మూడో కుమారుడైన సారంగపాణి దేవుడు తెలంగాణకు వచ్చి రుద్రమదేవి సామంతుడిగా పానగల్లు రాజధానిగా పరిసర ప్రాంతాలను పాలించాడు. ఇతడు వేయించిన పానగల్లు శాసనం(క్రీ.శ.1267) ద్వారా ఈ విషయాలు తెలుస్తున్నాయి. ఇతడి వంశీయులు పానగల్లు, సూర్యాపేట పరిసర ప్రాంతాలను పాలించారని పాతర్లపాడు శాసనం తెలుపుతోంది.

నాగ వంశస్థులు

ఈ వంశీయులు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలను పాలించారు. ఈ వంశంలోని కొందరు నల్గొండ జిల్లా, కోదాడ ప్రాంతాలను పాలించినట్టు అనంతగిరి శాసనం ద్వారా తెలుస్తోంది.

మాదిరి ప్రశ్నలు

1. పానగల్లు శాసన కాలం?
   1) 1263 2) 1267
   3) 1265 4) 1269
2. నతవాడి వంశ మూలపురుషుడు?
   1) దన్నసేనాని 2) పోరంటి వెన్న
   3) సారంగధరుడు 4) బేతరాజు
3. గణపతిదేవుడి సోదరి 'మైలాంబ'ను వివాహమాడింది ఎవరు?
   1) వక్కడి మల్లరుద్రుడు 2) బుద్ధరాజు
   3) దుర్గరాజు 4) బేతరాజు
4. అనంతగిరి శాసనం ఏ వంశ పాలకుల గురించి తెలుపుతోంది?
   1) గోనవంశం 2) నాగవంశం
   3) వావిలాల వంశం 4) నతవాడి వంశం
5. 1259లో బూదపూర శాసనాన్ని వేయించింది ఎవరు?
   1) గోనబుద్ధ 2) గోన గన్నారెడ్డి
   3) గుండ దండాధీశుడు
   4) గోన విటయ
6. 1276లో గుండేశ్వరాలయాన్ని నిర్మించినవారు?
   1) గోనబుద్ధ 2) గోనగన్నారెడ్డి
   3) గుండ దండాధీశుడు 4) కుప్పాంబిక
7. కాయస్థ వంశ మూలపురుషుడు?
   1) బేతరాజు 2) గంగయ సాహిణి
   3) ఎర్రనరేంద్రుడు 4) సారంగధరుడు
8. తొలి కాకతీయులు అవలంభించిన మతం?
   1) బౌద్ధం 2) జైనం
   3) శైవం 4) వైష్ణవం
9. సమ్మక్క భర్త?
   1) మేడరాజు 2) గోవిందరాజు
   3) పగిడిద్దరాజు 4) జంపన్న
10. 'ముప్పిడినాయకుడు' ఎవరి మహాప్రధాని?
   1) గణపతిదేవుడు 2) రుద్రదేవుడు
   3) రుద్రమదేవి 4) ప్రతాపరుద్రుడు
11. ప్రతాపరుద్రుడి కాలంలో నాయంకరుల సంఖ్య?
   1) 70 2) 75 3) 80 4) 85
12. కాకతీయుల కాలంలో 'ఆయగార్లు' ఏ విభాగ పాలకులు?
   1) స్థలాలు 2) సీమ
   3) గ్రామాలు 4) నాడులు
13. కాకతీయుల కాలంనాటి 'ఆయగార్ల' సంఖ్య?
   1) 10 2) 25 3) 12 4) 17
14. కాకతీయుల కాలంలో దేశీయ వాణిజ్యానికి ప్రధాన కేంద్రం?
   1) మంథెన 2) పిల్లలమర్రి
   3) ఓరుగల్లు 4) పేరూరు
15. కాకతీయుల కాలంలో విదేశీ వాణిజ్యానికి ప్రసిద్ధి చెందిన రేవు పట్టణం?
   1) మోటుపల్లి 2) మంథెన
   3) ఓరుగల్లు 4) పేరూరు
16. క్రీడాభిరామం రచయిత?
   1) ఏకామ్రనాథుడు
   2) పాల్కురికి సోమన
   3) ప్రతాపరుద్రుడు
   4) వినుకొండ వల్లభరాయుడు
17. కాకతీయుల కాలంలో 'సమయములు' అని వేటిని వ్యవహరించేవారు?
   1) వ్యాపార కేంద్రాలు 2) కుల సంఘాలు
   3) గ్రామాలు 4) నగరాలు
18. బౌద్ధమతం కాలక్రమంలో ఏ మతంలో కలిసి పోయిందని చరిత్రకారుల అభిప్రాయం?
   1) హిందూ 2) జైన
   3) వైష్ణవ 4) ఏదీకాదు
19. కిందివారిలో జైనమతాన్ని అవలంభించిన కాకతీయ రాజులు?
   1) మొదటి బేతరాజు, ప్రోలరాజు
   2) రుద్రదేవుడు, గణపతిదేవుడు
   3) రుద్రదేవుడు, ప్రతాపరుద్రుడు
   4) ప్రతాపరుద్రుడు, ప్రోలరాజు
20. కాకతీయల కాలంలో జైనమత కేంద్రం?
   1) హనుమకొండ 2) పానగల్లు
   3) జోగిపేట 4) కొలనుపాక
21. కాకతీయుల కాలంలో ప్రజాదరణ పొందిన శైవమత శాఖ?
   1) కాలాముఖ 2) వీరశైవం
   3) పాశుపతం 4) కాపాలికం

సమాధానాలు

1) 2 2) 4 3) 1 4) 2 5) 3
6) 4 7) 2 8) 2 9) 3 10) 4
11) 2 12) 3 13) 3 14) 3 15) 1
16) 4 17) 2 18) 1 19) 1 20) 3
21) 3

విద్యార్థి సామర్థ్యాన్ని సూచించేవి?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

ఎస్జీటీ - సైన్స్ మెథడాలజీ

విజ్ఞానశాస్త్ర బోధన లక్ష్యాలు

- సాధారణంగా ఉద్దేశాలు, గమ్యాలు, లక్ష్యా లు అనే పదాలను పర్యాయపదాలుగా వాడతారు.
- **గమ్యాలు:** విశాలమైన, దీర్ఘకాలిక అంతిమ ప్రయోజనాన్ని తెలిపేవి గమ్యాలు.
  ఉదా: విద్యకు పరమార్థం మోక్షం.
  - ఉపనిషత్తులు
- **ఉద్దేశాలు:** గమ్యాల నుంచి ఏర్పడినవి ఉద్దేశాలు. ఇవి గమ్యాల కంటే నిర్దిష్టమైనవే కాకుండా విద్యా దిశలను కూడా సూచి స్తాయి.
  ఉదా: విద్యార్థుల్లో విజ్ఞానశాస్త్ర జ్ఞానం కలిగించడం.
- **లక్ష్యాలు:** స్వల్పకాలంలో చేరగలిగే గమ్యాలను లక్ష్యాలనవచ్చు.
  ఉదా: డీఈడీ పరీక్ష పాసవడం.

విజ్ఞానశాస్త్ర అధ్యయన విలువలు:

1. సామాజిక విలువలు
2. సాంస్కృతిక విలువలు
3. నైతిక విలువలు
4. వృత్తిపరమైన విలువలు
5. ఔపయోగిక విలువలు

సామాజిక విలువలు- రకాలు:

1. బౌద్ధిక విలువ 2. సృజనాత్మక విలువ 3. సౌందర్య విలువ.

విద్యా లక్ష్యాలు
↓
స్థాయిలవారీగా విద్యా లక్ష్యాలు
↓
సబ్జెక్టుల వారీగా విద్యా లక్ష్యాలు
↓
తరగతుల వారీగా విద్యా లక్ష్యాలు

విద్యా లక్ష్యాలను ఈ కింది విధంగా చూపొచ్చు

- **గాగ్నే అనే విద్యావేత్త సూచించిన వర్గీకరణ:** గాగ్నే అభ్యసనాన్ని వివిధ రకాలుగా విడమర్చి చెప్పారు. అవి..

సూచీ అభ్యసనం- ఉద్దీపన- ప్రతిస్పందన అభ్యసనం, భావనాభ్యసనం, సూత్రాల అభ్యసనం, సమస్యా పరిష్కారం. ఇవి సరళం నుంచి సంక్లిష్టం వరకు ఒక క్రమ పద్ధతిలో అమిరి ఉంటాయి.

- **బెంజిమన్ బ్లూమ్, క్రాత్‌హోల్, డేవిడ్ సూచించిన వర్గీకరణ:** వీరు విద్యా లక్ష్యాలను మూడు వర్గాలుగా విభజించారు. అవి..
  ఎ) జ్ఞానాత్మక రంగం
  బి) భావావేశ రంగం
  సి) మానసిక చలనాత్మక రంగం
- జ్ఞానాత్మక రంగంపై బెంజిమన్ బ్లూమ్, భావావేశ రంగంపై డేవిడ్.ఆర్. క్రాత్‌హోల్, మానసిక చలనాత్మక రంగంపై ఎలిబత్ సింప్సన్, ఆర్.హెచ్. దవే కృషి చేశారు.
- జ్ఞానాత్మక రంగం మెదడుకు, భావావేశ రంగం హృదయానికి, మానసిక చలనా త్మక రంగం మనసుకు, శరీరానికి సంబం ధించినవి.
- ఏ అంశం గురించి అయినా ఈ మూడు రంగాల్లో విద్యార్థులను అభివృద్ధి చేయాలి.

విజ్ఞాన శాస్త్రంలో లక్ష్యాలు - స్పష్టీకరణలు -వివరణలు

ఎ. జ్ఞాన రంగంలో లక్ష్యాలు:

- జ్ఞప్తికి తెచ్చుకోవడం • గుర్తించడం

లక్ష్యం-I

1. **జ్ఞప్తికి తెచ్చుకోవడం :** విద్యార్థి విజ్ఞానశాస్త్ర సంబంధమైన పదాలు, సత్యాలు, భావన లు, సూత్రాలు, నిర్వచనాలు, నియమాలు పద్ధతులు జ్ఞప్తికి తెచ్చుకొంటాడు.
   ఉదా: చంద్ర గ్రహణం అంటే ఏమిటి?
2. **గుర్తించడం:** విద్యార్థి విజ్ఞానశాస్త్ర సం బంధమైన సత్యాలు, భావనలు, సూత్రా లు, నియమాలు, పద్ధతులు గుర్తిస్తాడు.
   ఉదా: కుంభాకార, పుటాకార దర్పణాల్లో భేదాలను గుర్తించడం.

లక్ష్యం-II అవగాహన:

విద్యార్థి విజ్ఞానశాస్త్ర సంబంధమైన పదా లు, సత్యాలు, భావనలు మొదలైన వాటిని అవగాహన చేసుకుంటాడు.

స్పష్టీకరణలు:

- భావనలు, నియమాలు, సూత్రాలకు ఉదాహరణలిస్తాడు.
  ఉదా: సజీవులకు ఉదాహరణనిస్తాడు.
- వివిధ భావనలు, సూత్రాలు, నియమాలను వివరిస్తాడు.
- ఇచ్చిన వాక్యంలోని దోషాన్ని సవరించి సరి చేస్తాడు.
- వివిధ భావనలు, సూత్రాలు నియమా లను సరి చేస్తాడు.
- చిత్రపటాలకు, రేఖా పటాలకు, దత్తాంశాలకు వ్యాఖ్యానం రాస్తాడు.
- విజ్ఞాన సూత్ర సత్యాలను, భావాలను వర్గీకరిస్తాడు.
- సమస్యలను సాధిస్తాడు.
- విజ్ఞానశాస్త్ర పరికరాలను, రసాయనాలను ఎంపిక చేసుకుంటాడు.
- భౌతిక రాశులకు సరైన ప్రమాణాలు తెలుపుతాడు.
- శాస్త్ర సత్యాలు, భావనలను, ప్రక్రియలను సరిపోల్చుతాడు.

లక్ష్యం - III వినియోగం: విద్యార్థి తాను నేర్చుకున్న విజ్ఞానశాస్త్ర విజ్ఞానాన్ని పరిస్థితులకనుగుణంగా వినియోగిస్తాడు.

స్పష్టీకరణలు:

- భావనలు, సూత్రాలు, నియమాలు మొదలైన వాటిని విశ్లేషిస్తాడు.
- విద్యార్థులు నేర్చుకున్న జ్ఞానాన్ని నేరుగా వినియోగిస్తారు.
- శాస్త్ర ప్రక్రియలకు, దృగ్విషయాలకు కారణాలను తెలుపుతాడు.
- కారణానికి, ఫలితానికి మధ్య సంబం ధాన్ని ఏర్పరుస్తాడు.
- శాస్త్ర పరిశీలనలను వ్యాఖ్యానిస్తాడు.
- సామాన్యీకరణలను ప్రతిపాదిస్తాడు.
- సరైన ప్రయోగ విధానాలు, పరికరాలను సూచిస్తాడు.
- ప్రాగుక్తీకరించగలడు.
- దత్తాంశం ఆధారంగా నిర్ణయం తీసుకుంటాడు.

భావావేశ రంగం లక్ష్యాలు:

లక్ష్యం I: శాస్త్రీయ వైఖరుల అభివృద్ధి
లక్ష్యం II: అభిరుచి
లక్ష్యం III: అభినందన

మానసిక చలనాత్మక రంగ లక్ష్యాలు

లక్ష్యం I: చిత్రలేఖన నైపుణ్యం
లక్ష్యం II: హస్త నైపుణ్యాలు
లక్ష్యం III: పరిశీలన నైపుణ్యాలు
లక్ష్యం IV: అభివ్యంజన నైపుణ్యాలు
లక్ష్యం V: నివేదన నైపుణ్యాలు

విజ్ఞాన శాస్త్రం- సహ సంబంధం

సహ సంబంధం ఆవశ్యకత:

- జ్ఞానాన్ని సంయుక్తపరచడం
- సమర్థవంతమైన అభ్యసనం
- శ్రమ ఆదా
- అభ్యసన బదలాయింపు

సహ సంబంధం- రకాలు:

- సహజసిద్ధం
- కృత్రిమ సహ సంబంధం
- వ్యవస్థీకృత సహ సంబంధం
- విజ్ఞానశాస్త్రానికి విద్యా ప్రణాళికలోని ఇతర పాఠ్యవిషయాలకు సంబంధం
- విజ్ఞానశాస్త్రం- భాష
- విజ్ఞానశాస్త్రం - చరిత్ర
- విజ్ఞానశాస్త్రం - భౌగోళిక శాస్త్రం
- విజ్ఞానశాస్త్రం- గణితం
- విజ్ఞానశాస్త్రం - చిత్రలేఖనం
- విజ్ఞాన శాస్త్రం - చేతిపని
- విజ్ఞాన శాస్త్రం-దైనందిన జీవితానికి సంబంధం

విద్యా లక్ష్యాలు

జ్ఞాన రంగం	భావావేశ రంగం	మానసిక చలనాత్మక రంగం
జ్ఞానానికి సంబంధించిన వాటిని జ్ఞప్తికి తెచ్చుకోవడం, గుర్తించడం, మానసిక సామర్థ్యాలు, నైపుణ్యాలను అభివృద్ధి పరచడం.	ఆసక్తులు, విలువల్లో మార్పులు, అభినందనను పెంపొందించడం	హస్తలాఘవ, మోటార్ నైపుణ్యాలు అభివృద్ధి చేయడం

బ్లూమ్ సూచించిన లక్ష్యాల వర్గీకరణ

శిశువు (ప్రవర్తన)

జ్ఞాన రంగం	భావావేశ రంగం	మానసిక చలనాత్మక రంగం
1. జ్ఞానం	1. గ్రహించడం	1. అనుకరణ
2. అవగాహన	2. ప్రతిస్పందించడం	2. హస్తలాఘవం
3. వినియోగం	3. విలువకట్టడం	3. సునిశితత్వం
4. విశ్లేషణ	4. వ్యవస్థాపనం	4. ఉచ్ఛారణ
5. సంశ్లేషణ	5. శీలస్థాపనం	5. స్వాభావీకరణం
6. మూల్యాంకనం		

గతంలో అడిగిన ప్రశ్నలు

1. విద్యార్థులు చేసే ప్రయోగాలకు కావాల్సిన పరికరాలను, వస్తు సామగ్రిని వారే తయారుచేసుకోవడాన్ని సూచించే విలువ? (డీఎస్సీ-2008)
   ఎ) క్రమశిక్షణ విలువ
   బి) ఉపయోగిత విలువ
   సి) సృజనాత్మక విలువ
   డి) వృత్తిపరమైన విలువ
2. అవగాహనలో ప్రవర్తనాత్మకమైన స్పష్టీకరణం ఎక్స్‌ట్రాపొలేషన్‌కు ఉదాహరణ? (డీఎస్సీ-2008)
   ఎ) కార్యనిర్వాహక సంబంధం తెలపడం
   బి) అన్వయం చేయడం, వర్ణించడం
   సి) పోల్చడం, తేడాలు చెప్పడం
   డి) ఒక పరిష్కారం నుంచి మరొక పరిష్కారానికి
3. సామర్థ్యాలను స్పష్టీకరించడంలో ఒక మౌలికాంశం? (డీఎస్సీ-2006)
   ఎ) అభ్యసన ఔచిత్యం బి) పరిస్థితులు
   సి) పరిసరాల అనుగుణ్యత
   డి) పాఠ్యాంశాలు
4. మానసిక చలనాత్మక రంగంలోని లక్ష్యాల క్రమం? (డీఎస్సీ-2006)
   ఎ) అనుకరణ, నిర్వహణ, సునిశితత్వం, సమన్వయం, స్వాభావీకరణం
   బి) అనుకరణ, ప్రతిస్పందన, విలువ, సమన్వయం, శీలస్థాపనం
   సి) గ్రహించడం, నిర్వహణ, సునిశితత్వం సమన్వయం, శంకుస్థాపన
   డి) గ్రహించడం, ప్రతిస్పందన, విలువ, సమన్వయం, స్వాభావీకరణం
5. ఇందులో ఒకటి మానసిక చలనాత్మక రంగంలోని లక్ష్యం? (డీఎస్సీ-2001)
   ఎ) పరిసరాల్లో ఉన్న వాటిపై ఆసక్తి ప్రదర్శించడం
   బి) శాస్త్ర సంబంధమైన భావనలు గుర్తించడం
   సి) పటాలు గీయడంలో నైపుణ్యం
   డి) శాస్త్ర జ్ఞానాన్ని వినియోగించడం
6. మన ప్రకృతి సంపదను, వనరులను సద్వినియోగం చేసుకోవడం అనేది శాస్త్రపరంగా ఏ విలువను పెంపొందిస్తుంది? (డీఎస్సీ-2001)
   ఎ) బౌద్ధిక విలువ బి) సౌందర్య విలువ
   సి) ఉపయోగిత విలువ డి) వృత్తి విలువ
7. విద్యార్థి గడించిన సామర్థ్యాలను సూచించేవి? (డీఎస్సీ-2001)
   ఎ) ఉద్దేశాలు బి) లక్ష్యాలు
   సి) నైతిక విలువలు డి) స్పష్టీకరణలు
8. విజ్ఞానశాస్త్రాన్ని ఇతర సబ్జెక్టులతో సహసంబంధం కలిగించడం? (డీఎస్సీ-2000)
   ఎ) కష్టం బి) సులువు
   సి) ఇవేవీ కావు డి) మౌలికమైంది
9. ప్రయోగాలు/ కృత్యాలు చేయడం దేనికి సంబంధించింది? (డీఎస్సీ-2000)
   ఎ) అవగాహన బి) జ్ఞానం
   సి) నైపుణ్యం డి) అభినందన
10. క్షేత్ర పర్యటన ఏ రంగంలోనిది? (డీఎస్సీ-1998)
   ఎ) జ్ఞానాత్మక రంగం
   బి) మానసిక చలనాత్మక రంగం
   సి) భావావేశ రంగం డి) పైవేవీ కావు
11. 'విద్యార్థి నమ్మకంగా తన పరిశీలనలను నమోదు చేయడం' ఏ ముఖ్య లక్షణాన్ని సూచిస్తుంది? (డీఎస్సీ-1994)
   ఎ) అవగాహన బి) వైఖరి
   సి) నైపుణ్యం డి) జ్ఞానం

సమాధానాలు

1) సి; 2) ఎ; 3) ఎ; 4) ఎ;
5) సి; 6) సి; 7) డి; 8) డి;
9) సి; 10) సి; 11) సి.

మాదిరి ప్రశ్నలు

1. విద్యా విషయక లక్ష్యాలను వర్గీకరించింది?
   ఎ) R.C. రాస్ బి) C.P.S. నాయర్
   సి) బ్లూమ్ డి) స్మిత్
2. ఎక్స్‌ట్రాపొలేషన్ దేనికి సంబంధించింది?
   ఎ) అనునాదం బి) అవగాహన
   సి) పరికల్పన డి) హేతుకీకరణ
3. 'Taxonomy of Educational Objectives'.. ఎవరి రచన?
   ఎ) బ్లూమ్ బి) థార్న్‌డైక్
   సి) అరిస్టాటిల్ డి) గాగ్నే
4. ఎత్తుకు, గురుత్వ త్వరణానికి సంబంధం తెలపడం ____
   ఎ) వినియోగం బి) జ్ఞానం
   సి) అవగాహన డి) సంశ్లేషణ
5. బొమ్మలు గీయడం ఏ రంగానికి చెందింది?
   ఎ) భావావేశ బి) జ్ఞానాత్మక
   సి) మానసిక చలనాత్మక డి) ఏదీకాదు
6. భావావేశ రంగాన్ని వివరించినవారు?
   ఎ) గేట్స్ బి) విలియమ్స్
   సి) క్రాత్‌హోల్ డి) బ్లూమ్

సమాధానాలు

1) సి; 2) బి; 3) ఎ; 4) సి; 5) సి; 6) సి.

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

సాక్షి ప్లస్
ఆదివారం 6-10-2024

హెల్మెట్ల తయారీలో వాడే మిశ్రమ లోహం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

రసాయన శాస్త్రం

ప్రకృతిలో బంగారం, ప్లాటినం లాంటి లోహాలు మాత్రమే స్వేచ్ఛాస్థితిలో లభిస్తాయి. మిగిలినవి ఆక్సైడ్‌లు, సల్ఫైడ్‌లు, కార్బొనేట్లు, బై కార్బొనేట్లు లాంటి సమ్మేళనాల రూపంలో లభిస్తాయి. వీటి నుంచి స్వచ్ఛమైన లోహాన్ని నిష్కర్షణ (వెలికితీసే పద్ధతి) చేసే ప్రక్రియల గురించి చర్చించేదే లోహశాస్త్రం.

లోహశాస్త్రం

ప్రకృతిలో లోహం లభించే వివిధ సమ్మేళనాలనే 'ఖనిజాలు' అంటారు. ఖనిజాలన్నింటిలో దేని నుంచి వ్యాపారాత్మకంగా లాభదాయకమైన పద్ధతిలో లోహాన్ని వెలికితీయగలమో దాన్ని 'ధాతువు' అంటారు. అంటే ఖనిజాలన్నీ ధాతువులు కావు. ఉదాహరణకు అల్యూమినియం ఖనిజాలు – కోరండం, బాక్సైట్, క్రయొలైట్. వీటిలో బాక్సైట్ నుంచి మాత్రమే వ్యాపార సరళిలో అల్యూమినియం లోహాన్ని ఉత్పత్తి చేస్తారు. కాబట్టి అల్యూమినియం ధాతువు బాక్సైట్. ధాతువులో ఉండే మలినాలను 'గాంగ్' లేదా 'మాట్రిక్స్' అంటారు.

కొన్ని లోహాల ముఖ్య ఖనిజాలు

లోహం	ఖనిజం
అల్యూమినియం	బాక్సైట్, కోరండం క్రయొలైట్
ఇనుము	హెమటైట్, మాగ్నటైట్, సిడిరైట్, లియొనైట్, ఐరన్ పైరెటీస్
రాగి (తామ్రం)	కాపర్ గ్లాన్స్, కాపర్ పైరెటీస్ మాలకైట్
సీసం (లెడ్)	గెలీనా, సెరలైట్
పాదరసం	సిన్నబార్
యురేనియం	పిచ్‌బ్లెండ్
జింక్	జింక్ బ్లెండ్ (స్ఫాలరైట్) కాలమైన్, జింకైట్ (ఫిలాసఫర్ ఊల్)

- ధాతువును గాలి లేకుండా బాగా వేడిచేసి బాష్పశీల మలినాలను తొలగించడాన్ని భస్మీకరణం (Calcination) అంటారు. ఉదాహరణకు లైమ్‌స్టోన్ ($CaCO_3$)ను వేడిచేస్తే విఘటనం చెంది CO_2 విడుదల చేస్తూ కాల్షియం ఆక్సైడ్‌ను ఏర్పరుస్తుంది.
- ధాతువును గాలి సమక్షంలో అధిక ఉష్ణోగ్రతలకు వేడి చేయడాన్ని భర్జనం (Roasti-ng) అంటారు.
- సాధారణంగా ధాతువు అనేది లోహం మాత్రమే కాకుండా రాళ్లు, ఇసుక, బంకమన్ను, మైకా, క్వార్ట్జ్ మొదలైన మలినాలతో కలిసి ఉంటుంది.
- ఒక ధాతువును ద్రవకారి (ద్రవీభవన ఉష్ణోగ్రత తగ్గించేది)ని కలిపి లేదా కలపకుండా అధిక ఉష్ణోగ్రత వద్ద వేడి చేయడం ద్వారా లేదా సల్ఫైడ్ ఖనిజాన్ని ద్రవస్థితిలో పొందడాన్ని 'ప్రగలనం' అంటారు.
- శుద్ధలోహం కంటే మిశ్రమలోహం ఉపయోగకర గుణాలు అధికం. ఉదాహరణకు స్వచ్ఛమైన బంగారానికి కొద్దిగా రాగిని కలిపితే దాని గట్టితనం పెరుగుతుంది.



మాదిరి ప్రశ్నలు

1. అత్యంత సాగే గుణం ఉన్న లోహం ఏది?
   1) వెండి 2) బంగారం
   3) రాగి 4) ఇనుము
2. కిందివాటిలో అల్యూమినియం ధాతువు ఏది?
   1) హెమటైట్ 2) సిన్నబార్
   3) గెలీనా 4) బాక్సైట్
3. జతపరచండి.

లోహం	ఖనిజం
ఎ) ఇనుము	1. గెలీనా
బి) రాగి	2. సిన్నబార్
సి) సీసం	3. మాగ్నటైట్
డి) మెర్క్యురీ	4. మాలకైట్

	ఎ	బి	సి	డి
1)	1	3	2	4
2)	3	1	4	2
3)	3	4	1	2
4)	2	4	3	1

4. ఇనుమును శుద్ధి చేసే బ్లాస్ట్ కొలిమిలో కార్బన్ మోనాక్సైడ్ సమక్షంలో ఐరన్ ఆక్సైడ్‌పై జరిగే ప్రక్రియ?
   1) ఆక్సీకరణం 2) క్షయకరణం
   3) జలవిశ్లేషణ 4) విద్యుద్విశ్లేషణ
5. బ్లాస్ట్ కొలిమిలో ఉపయోగించే గరిష్ఠ ఉష్ణోగ్రత?
   1) 500 °C 2) 1500 K
   3) 1500 °C 4) 750 °C
6. గుల్లబారి ఉండే ఇనుమును ఏమంటారు?
   1) పిగ్ ఐరన్ 2) స్పాంజ్ ఐరన్
   3) కాస్ట్ ఐరన్ 4) పోరస్ ఐరన్
7. లైమ్‌స్టోన్‌లో లభించే ప్రధాన ఖనిజం?
   1) మెగ్నీషియం 2) సోడియం
   3) కాల్షియం 4) బేరియం
8. పొటాషియంతో పాటు మెగ్నీషియం లభించే ఖనిజం?
   1) కార్నలైట్ 2) హెమటైట్
   3) మాగ్నసైట్ 4) మాగ్నటైట్
9. జతపరచండి.

ఎ) కార్బొనేట్ ఖనిజం	1. కార్నలైట్
బి) సల్ఫైడ్ ఖనిజం	2. పిచ్ బ్లెండ్
సి) ఆక్సైడ్ ఖనిజం	3. కాపర్ పైరెటీస్
డి) క్లోరైడ్ ఖనిజం	4. లైమ్ స్టోన్

	ఎ	బి	సి	డి
1)	2	1	3	4
2)	1	3	2	4
3)	4	3	2	1
4)	3	2	4	1


10. మోనోజైట్ ఇసుకలో ప్రధానంగా లభించేది?
    1) థోరియం 2) రేడియం
    3) ఫ్రాన్షియం 4) పొలోనియం
11. ఇనుము రకాలలో అత్యంత శుద్ధమైంది?
    1) పోత ఇనుము 2) చేత ఇనుము
    3) స్పాంజ్ ఇనుము 4) దుక్క ఇనుము
12. గాలి లేకుండా ధాతువును వేడిచేసే ప్రక్రియను ఏమంటారు?
    1) భర్జనం 2) భస్మీకరణం
    3) నిక్షాళనం 4) ప్రగలనం
13. భూ పటలంలో పుష్కలంగా లభించే లోహం ఏది?
    1) జింక్ 2) ఇనుము
    3) అల్యూమినియం 4) రాగి
14. తన ద్వారా విద్యుత్తును ప్రవహింపజేయ నివ్వనప్పటికీ (అథమ విద్యుత్ వాహకం) ఉష్ణాన్ని ప్రవహింపజేయనిచ్చేది (ఉష్ణవాహకం) ఏది?
    1) ఆస్బెస్టాస్ 2) మైకా (అభ్రకం)
    3) సెల్యులాయిడ్ 4) స్టీల్
15. స్టెయిన్‌లెస్ స్టీల్ వేటి మిశ్రమ లోహం?
    1) ఐరన్ 2) కార్బన్
    3) క్రోమియం 4) పైవన్నీ
16. ఇత్తడి (బ్రాస్) ఏయే లోహాల మిశ్రమ లోహం?
    1) జింక్, రాగి 2) నికెల్, ఐరన్
    3) నికెల్, జింక్ 4) నికెల్, రాగి
17. కంచు (బ్రాంజ్) వేటి మిశ్రమ లోహం?
    1) కాపర్, టిన్ 2) జింక్, రాగి
    3) నికెల్, జింక్ 4) ఐరన్, కార్బన్
18. సౌరశక్తి పానెల్‌లో ఉపయోగించే మూలకం ఏది?
    1) టైటానియం 2) ఐరన్
    3) సిలికాన్ 4) టిన్
19. గన్ మెటల్‌లో ఉండే లోహాలేవి?
    1) ఇనుము, నికెల్ 2) ఇనుము, తగరం
    3) రాగి, తగరం 4) రాగి, జింక్
20. పాదరసం ఒక అనుఘటకంగా ఉన్న మిశ్రమ లోహం?
    1) అమాల్గం 2) స్టీల్
    3) ఎమల్షన్ 4) పాలీమర్
21. మిశ్రమ లోహం అనేది?
    1) ద్రావణం 2) ఎమల్షన్
    3) కొల్లాయిడ్ 4) పాలీమర్
22. లోహంలో ధాతువుతో పాటు ఉండే మలినాలను ఏమంటారు?
    1) ఖనిజం 2) గాంగ్
    3) ద్రవకారి 4) ఫ్లక్స్
23. ఇనుము సల్ఫైడ్ ధాతువు ఏది?
    1) మాగ్నటైట్ 2) హెమటైట్
    3) ఐరన్ పైరెటీస్ 4) మాలకైట్
24. లోహ నిష్కర్షణలో ఉపయోగించే చార్జ్ అనేది?
    1) విద్యుదావేశ ఎలక్ట్రోడ్
    2) ధాతువు + కోక్
    3) ధాతువు + సున్నపురాయి + కోక్
    4) ధాతువు + సున్నపురాయి
25. చేత ఇనుములో ఉండే కార్బన్ శాతం?
    1) 0.1% 2) 0.2%
    3) 1% 4) 2%
26. కిందివాటిలో సిల్వర్ అనుఘటకంగా లేని మిశ్రమ లోహం ఏది?
    1) హార్న్ సిల్వర్ 2) జర్మన్ సిల్వర్
    3) రూబి సిల్వర్ 4) స్టెర్లింగ్ సిల్వర్
27. హెల్మెట్ల తయారీలో వాడే మిశ్రమ లోహం?
    1) మాగ్నాలియం 2) క్రోమ్ స్టీల్
    3) మాంగనీస్ స్టీల్ 4) నికెల్ స్టీల్
28. ముడి ఖనిజంలో లోహంతో పాటు ఇసుక, రాళ్లు, బంకమన్ను మొదలైన మలినాలతో ఉండే మిశ్రమాన్ని ఏమంటారు?
    1) ఫ్లక్స్ 2) గాంగ్
    3) పోలింగ్ 4) లోహ మలం
29. జర్మన్ సిల్వర్‌లో ఉండే లోహాలేవి?
    1) కాపర్ 2) నికెల్
    3) జింక్ 4) పైవన్నీ
30. కిందివాటిలో కాయినేజ్ లోహాలు ఏవి?
    1) కాపర్ 2) బంగారం
    3) వెండి 4) పైవన్నీ
31. బ్లేడ్ల తయారీలో వాడే స్టీల్ ఏది?
    1) క్రోమ్ స్టీల్ 2) మాంగనీస్ స్టీల్
    3) ఇన్వార్ స్టీల్ 4) టంగ్‌స్టన్ స్టీల్
32. శస్త్ర చికిత్స సాధనాల తయారీలో ఉపయోగించే మిశ్రమ లోహం?
    1) స్టెయిన్‌లెస్ స్టీల్ 2) మాంగనీస్ స్టీల్
    3) నిక్రోమ్ 4) మాగ్నాలియం
33. ఉక్కు (స్టీల్) తుప్పు పట్టకుండా నిరోధించేది?
    1) నికెల్ 2) ఇనుము
    3) క్రోమియం 4) కార్బన్
34. స్టెయిన్‌లెస్ స్టీల్‌లో ఎంతశాతం క్రోమియం ఉంటుంది?
    1) 5–8 2) 12–20
    3) 10–15 4) 1–5
35. అయస్కాంతాల తయారీకి వాడే మిశ్రమ లోహం?
    1) స్టీల్ 2) నిక్రోమ్
    3) ఆల్నికో 4) స్టెయిన్‌లెస్ స్టీల్
36. అమాల్గం ఏర్పరచని లోహం ఏది?
    1) ఐరన్ 2) ప్లాటినం
    3) సోడియం 4) 1, 2
37. వంటపాత్రల తయారీకి వాడే స్టీలు ఏది?
    1) ఎక్కువ కార్బన్ ఉన్న స్టీల్
    2) ఎక్కువ క్రోమియం ఉన్న స్టీల్
    3) ఇన్వార్ స్టీల్
    4) ఎక్కువ నికెల్ ఉన్న స్టీల్
38. స్టెయిన్‌లెస్ స్టీల్ ఏ లోహాల మిశ్రమం? *(పోలీస్ కానిస్టేబుల్-2011)*
    1) ఇనుము + కార్బన్ + నికెల్
    2) ఇనుము + క్రోమియం + నికెల్
    3) ఇనుము + క్రోమియం + జింక్
    4) ఇనుము + లెడ్
39. ఫ్యూజులు, నిరోధక తీగల తయారీలో వాడే మిశ్రమం?
    1) నిక్రోమ్ 2) ఇన్వార్ స్టీల్
    3) బెల్ మెటల్ 4) కంచు
40. గేర్లు, బేరింగ్‌ల తయారీలో వాడే మిశ్రమ లోహం?
    1) గన్ మెటల్ 2) ఎలక్ట్రాన్
    3) మాగ్నాలియం 4) బెల్ మెటల్

సమాధానాలు

1) 2; 2) 4; 3) 3; 4) 2; 5) 3; 6) 2; 7) 3; 8) 1; 9) 3; 10) 1; 11) 2; 12) 2; 13) 3; 14) 2; 15) 4; 16) 1; 17) 1; 18) 3; 19) 3; 20) 1; 21) 1; 22) 2; 23) 3; 24) 3; 25) 2; 26) 2; 27) 3; 28) 2; 29) 4; 30) 4; 31) 1; 32) 1; 33) 3; 34) 2; 35) 3; 36) 4; 37) 2; 38) 2; 39) 1; 40) 1.

Simple problem must have..

Reasoning based on logic contains of the following topics..



Statements And Assumptions:

Questions of this type are a regular feature of all the competitive examinations, these days. In these questions, a statement is followed by two or more assumptions. The candidate is required to assess the given statement and decide which of the given assumptions is implicit in the statement. To understand the pattern of these questions, it is very essential to know what the terms statement and assumption stand for. Whenever we communicate with others, we make several statements. Therefore, statement is a part of our speech or what we speak to others.

In the process of communication, most of the ideas remain unuttered. As a result, these ideas may not find expression in the statement. However, this unuttered message is very much implied in a statement. Implied, an assumption is something that can be supposed or assumed on the basis of a given statement.

Statements And Course Of Action:

Course of action is a decision which a person makes invariably in his life following a problem. In these questions a problem is given in the form of a statement and is followed by two or more decisions in the form of course of action.

For solving these questions, remember the following points:

1. Correct course of action should either lessen the problem or improve the situation created by the problem.
2. Simple problem must have simple course of action and not a complex one which may create more problems than to solve or reduce it.
3. Course of action should be feasible and should relate with the practical aspect of life.

Cause and Effect:

Any occurrence of incident definitely has a cause behind it. The occurrence is called event and the reason behind this occurrence is its cause.

- **Principal Cause:** This is major condition that governs occurrence or non occurrence of an event. Though only its presence does not guarantee happening of that event (as event might need some more occurrences too) but its absence would definitely lead to non-occurrence of this event.
- **Immediate Cause:** This is the condition that triggers the event, so is an important cause that has just happened before occurrence of an event, and caused the event to happen.
- **Principal and Immediate cause:** Generally, examinations have questions to find principal and immediate cause. These are causes that are most proximate in time and one of the most important reasons for the occurrence of this 'event'.

Statements and Arguments:

Question based on statement and arguments are the common features of all competitive examinations. In these questions a statement is followed by two arguments. Candidates are required to distinguish between the strong and weak arguments. Generally, both the arguments are contrary to each other and refer to the positive and negative results of the action as mentioned in the statement. A strong argument is that which touches the practical and real aspect of the situation as described in the statement. A weak argument is very simple, superfluous, ambiguous and long drawn one.

Following points should be taken into consideration while choosing a strong argument.

1. A strong argument should give the realistic diagnosis while choosing a strong argument.
2. A strong argument should be the deep analysis of the topic dealt within the statement.
3. A strong argument should relate with the statement and be supported up by facts or established notations.
4. A strong argument should not be mere reiteration of the situation given in the statement.
5. **Statements and Inferences:** An inference is something which is not directly stated but can be inferred from the given facts.

Read the following information carefully and answer the given questions:

The convenience of online shopping is what I like best about it. Where else can you shop even at midnight wearing your night suit? You do not have to wait in a line or wait till the shop assistant is ready to help you with your purchases. It is a much better experience as compared to going to a retail store. - A consumer's view

1. **Which of the following can be a strong argument in favour of retail store owners?**
   1) Online shopping portals offer a great deal of discounts which retail stores offer only during the sale season.
   2) One can compare a variety of products online which cannot be done at retail stores.
   3) Many online shopping portals offer the 'cash on delivery' feature which are sceptical about online payments.
   4) Many consumers prefer shopping at retail stores which are nearer to their houses.
   5) In online shopping the customer may be deceived as he cannot touch the product he is paying for.

A: 5; The argument in favour of the retail store owners should highlight short-comings or disadvantages of the online shopping and same is effectively done by the argument given in option (5).

2. **Which of the following can be inferred from the given information? (An inference is something that is not directly stated but can be inferred from the given information)**
   1) One can shop online only at night.
   2) Those who are not comfortable using computers can never enjoy the experience of online shopping.
   3) All retail stores provide shopping assistants to each and every customer.
   4) The consumer whose view is presented has shopped at retail stores as well as online.
   5) The consumer view is presented does not have any retail stores in her vicinity.

A: 4; The statement given by the consumer highlights the advantages of online shopping in comparison to shopping in a retail store. Therefore it can be inferred that the consumer has shopped at both retail stores and on online.

Read the following information carefully and answer the given question:

Many manufacturing companies are now shifting base to the rural areas of the country as there is a scarcity of space in urban areas. Analysts say that this shift will not have a huge impact on the prices of the products manufactured by these companies as only about 30% consumers live in urban areas.

3. **Which of the following may be a consequence of the given information?**
   1) The prices of such products will decrease drastically in the urban areas.
   2) People living in urban areas will not be allowed to work in such manufacturing companies.
   3) These manufacturing companies had set-ups in the urban areas before shifting base.
   4) Those who had already migrated to the urban areas will not shift back to rural areas.
   5) The number of people migrating from rural to urban areas in search of jobs may reduce.

A: 5; As the manufacturing companies are shifting their base to rural areas, the educated and eligible rural youth will get the jobs in rural areas thereby reducing the migration to urban areas.

Read the following information carefully and answer the given questions:

Despite repeated announcements that mobile phones were not allowed in the examination hall, three students were caught with their mobile phones.

A) Mobile phones nowadays have a lot of features and it is easy to cheat with their help.
B) The invigilator must immediately confiscate the mobile phones and ask the students to leave the exam hall immediately.
C) Mobile phones are very expensive and leaving them in bags outside the exam hall is not safe.
D) There have been incidents where students who left the exam hall early stole the mobile phones kept in the bags of the students who were writing the exam.
E) The school authorities must ask the students to leave their phones in the custody of the invigilator before the exam in order to avoid thefts of mobile phones.
F) None of the other students were carrying their phones in the exam hall.

4. **Which of the following among A, B, E and F may be the reason behind the school making such announcements before the exam?**
   1) Only B 2) Both B& E
   3) Only F 4) Only A
   5) Both E & F

A: 4; As the mobile phones have a lot of features, the students can cheat in the examination by getting the answers through the tools using internet and google search engines. This is the reason behind such announcement.

5. **Which of the following among A, B, D and F can be an immediate course of action for the invigilator?**
   1) Only B 2) Both A & D
   3) Only A 4) Both D & F
   5) Only F

A: 1; As the most practical solution is asking the students to deposit the mobile phones with the invigilator or else confiscate the same whenever they enter.